
సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+12 వెల: ₹ 5.50
సంపుటి: 16
సంచిక: 71
శుక్రవారం 2-6-2023
SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


'రిలయన్స్ గ్యాస్ అందుబాటులోకి వస్తే
మూడో పంటకు కూడా విద్యుత్ సరఫరా చేస్తాం.
అప్పుడిక ప్రతి రైతు ఇంట రోజూ సంక్రాంతే'

దశ దిశలా.. తెలంగాణ వికాస హేల
- ఐటీ ఎగుమతులు 26%, ఉద్యోగాలు 24% వృద్ధి
- ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 లక్షల మందికి ఉపాధి
- మనవాళ్లకు ఉద్యోగాలు దక్కేలా సర్కారు చర్యలు
- దేశంలో స్టార్టప్ క్యాపిటల్‌గా నిలిచిన తెలంగాణ
- భారీగా పెరిగిన పెట్టుబడులు.. రెట్టింపైన కొలువులు
- ద్వితీయ శ్రేణి నగరాలకూ విస్తరించిన సాఫ్ట్‌వేర్

ఐటీలో మేటి..
...నా తెలంగాణ
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 2014 - 2023

GOVERNMENT OF TELANGANA

ప్రగతి రతనాల వీణ
...పదేండ్ల నా తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర అవతరణ
దశాబ్ది ఉత్సవాలు
2014 - 2023

అస్తిత్వం కోసం ఒక జాతి కన్న కల
అలుపెరుగని దశాబ్దాల పోరాటం
అవిశ్రాంత ఆకాంక్షలే ఆయుధం
ఫలితం స్వరాష్ట్ర సాకారం!

అభివృద్ధి కోసం నిరంతర ఆరాటం
సకల జనుల సంక్షేమ సమాహారం
వ్యవసాయ వేదం.. కష్టజీవుల స్వేదం
ఫలితం తెలంగాణ పురోగమనం!





జమ్మిచెట్టు ఆకులంత
'బంగారం'.. తెలంగాణ!
సమ్మక్కకు నిలువెత్తు
'బంగారం'.. తెలంగాణ!
నికార్సైన ప్రేమల నిలువెత్తు
'బంగారం'.. తెలంగాణ!
ఇది కట్ల పువ్వు..
ఇది ఊట చెలిమె..
సంతోషం వాకిట్ల
పరుచుకున్న రంగురంగుల
సింగిడి తెలంగాణ!

పదేండ్లలో
వందేండ్ల
అభివృద్ధికి
బాట

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు
జూన్ 2 నుంచి 22 దాకా..

హైదరాబాద్‌లోని గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్‌రావు గారు ఈ వేడుకలను ప్రారంభిస్తారు. సచివాలయ ప్రాంగణంలో
జాతీయపతాకాన్ని ఆవిష్కరించి జాతికి సందేశం ఇస్తారు.

నున్నగ మెరుస్తున్న రోడ్డు పక్కన మోదుగుపూలు మెరుస్తున్నయి. ఊరి చెరువు నీళ్లల్ల కలువలు కాంతులీనుతున్నయి. చెక్‌డ్యామ్‌ల చేపలు ఎగిరెగిరి మురుస్తున్నయి. పొలంకాడి బోరుబాయి జోరుగ నీళ్లు పోస్తున్నది. పాలపిట్ట పరవశించిపోతుంటే.. పంటచేను పాల కంకులు కంటున్నది. ఎడ్ల బండ్లన్నీ వడ్ల బండ్లు అవుతున్నయ్. కట్ట మైసమ్మ ముందు కోడిని కోసి బోనమెత్తిన పాట.. నడిఊర్ల బతుకమ్మై ఆడుతున్నది. స్వరాష్ట్రం కోసం మహోద్యమమైన తెలంగాణ.. నేడు మహోజ్వలమై వెలుగుతున్నది.. సబ్బండవర్గాల సంక్షేమ సమాహారంగా సంబురం జరుపుకుంటున్నది.

ఇది పదేండ్లల్ల పల్లెపల్లెనా రాశిబోసిన సంపతి!
ఇది ప్రతి ఇంటికీ చేరుకున్న సంక్షేమ ప్రగతి!

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ

దశ దిశలా.. తెలంగాణ వికాస హేల



ప్రభుత్వం అందించిన హార్వెస్టర్లతో దళితబంధు లబ్ధిదారులు

సంక్షేమ జయ కేతనం.. ..నా తెలంగాణ



సగటున ప్రతి సంవత్సరం రూ. **25,489.46** కోట్లు వెచ్చిస్తున్నది

9 ఏండ్లలో రెండింతల కంటే అధికంగా పెరిగిన బడ్జెట్ కేటాయింపులు

ప్రతి పథకమూ ఆదర్శం.. రూపకల్పనలో వినూత్నం.. అమలులో విప్లవాత్మకం

పేదల అభ్యున్నతే లక్ష్యం.. అన్నింటా కేసీఆర్ మార్కు

అది కల్యాణలక్ష్మి అయినా.. మొన్నమొన్నటి దళితబంధైనా



ఎట్లుండె తెలంగాణ..
సంక్షేమం అంటే తెల్వదు..
చేతివృత్తులు చేజారినయ్..
సబ్బండ వర్గాలు చచ్చుబడ్డయ్..
పొద్దులు వడ్డంక పోయిన పానాలు..
చేతిలో పసిగుడ్డుల మరణాలు..
ఊరూరా జీవన విధ్వంసమే..

ఇప్పుడెట్లున్నది తెలంగాణ..
బడుగులు బాగుపడ్డరు..
బలహీనులు బలవంతులైనరు..
ముసలోళ్లకు ఆసరా అందుతున్నది..
అభాగ్యులకు ఆర్థిక భరోసా
కలుగుతున్నది..
సంక్షేమం పరుగులు పెడుతున్నది..
దేశం తెలంగాణను అనుసరిస్తున్నది!



కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్‌తో లబ్ధిదారుల ఆనందం

హైదరాబాద్: బతుకు అంటేనే దుర్భరం అన్న రోజుల నుంచి సంక్షేమం అంటే ఇదే అన్న స్థితికి చేరింది తెలంగాణ. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం రూపకల్పనలో వినూత్నమైనది, అమలులో విప్లవాత్మకమైనది. ప్రతీది పేదల అభ్యున్నతికి తీసుకొచ్చిందే. పథకాల రూపకల్పనలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు తన మార్కు చూపించారు. దిక్కులేనివాళ్లకు దిక్కైంది. ఆడపిల్ల పెండ్లికి మేనమామ అయ్యింది. ఒంటరి మహిళకు అన్నలా మారింది. గురుకుల విద్యార్థులకు గురువైంది. వలసెల్లిన బిడ్డలను వేలుపట్టుకొని ఊరికి తోలుకొచ్చి, పడావుబడ్డ పల్లెల్లో పచ్చని జెండా అయి ఎగిరింది. మొత్తంగా తెలంగాణను సంక్షేమ రాష్ట్రంగా మార్చుతున్నరు. తెలంగాణ ప్రభుత్వ తొలి నాలుగున్నరేండ్ల పాలనలో దేశంలో ఎక్కడాలేని విధంగా, గతంలో ఏ రాజకీయ పార్టీ చేపట్టని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సబ్బండ వర్గాలకు అండగా నిలబడ్డది. ఆసరా పింఛన్ల నుంచి మొదలు అన్ని రంగాల్లో సంక్షేమం ఆకాశమంత విస్తరించి దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నది. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల విద్యాలయాలు, ఉచిత విద్యుత్తు, గొర్ల పంపిణీ, చేపల పంపిణీ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకు అమలు చేస్తున్నది. ఇక రెండోసారి అధికారంలోకి వచ్చాక గత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, దేశంలో ఎవరికీ సాధ్యం కాని కొత్త పథకాలకు శ్రీకారం చుట్టింది. ఎస్సీల అభివృద్ధి కోసం దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టింది. షరతులు లేకుండానే స్వయం ఉపాధి కల్పించేలా రూ.10 లక్షల ఆర్థికసాయాన్ని అందజేస్తున్నది. రజకులకు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్తు తదితర పథకాలకు శ్రీకారం చుట్టింది. వైన్‌షాపుల్లో ఎస్సీలకు, గౌడ కులస్థులకు రిజర్వేషన్లు కల్పించింది. ఏ రాష్ట్రంలో లేనివిధంగా గౌడ కులస్థులే నీరా తీయడం, విక్రయం చేయాలని నీరా పాలసీ రూపొందించింది. 41 బీసీ కులాలకు ఆత్మగౌరవ భవనాలకు స్థలాలను కేటాయించడంతోపాటు, భవన నిర్మాణానికి రూ.కోటి చొప్పున నిధులను కేటాయించింది. ప్రతి వర్గానికి ఏదో ఒక లబ్ధి చేకూర్చేలా పథకాలను రూపొందించి అమలు చేస్తున్నది.




ఇంతకన్నా సంతృప్తి ఏముంటది?

పిల్లల నిరాదరణకు గురైన వృద్ధులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు ఇలా ఎందరో ఇబ్బందుల్లో ఉన్నరు. వాళ్ల అవసరాలు తీర్చేలా పెన్షన్ ఇస్తే అర్థం, పరమార్థం ఉంటదని 2014లో వెయ్యి రూపాయల పెన్షన్ ఇయ్యాలని నిర్ణయించినం. రాష్ట్రం పరిస్థితి బాగైతే దాన్ని పెంచుకుందామని అనుకున్నం. ఇప్పుడు రెండింతలు చేసి 2,016 ఇస్తున్నం. 'రూ.2,016 పింఛన్ వస్తుంది. మంచిగ బతుకుతున్నం బిడ్డ' అని చాలామంది చెబుతున్నారు. ఇంతకన్నా సంతృప్తి ఏముంటది!

-ముఖ్యమంత్రి కేసీఆర్





గత ఏడాది సంక్షేమానికి కేటాయించిన నిధులు

(చిన్న రాష్ట్రం అయిన తెలంగాణ రూ.**33,443.14** కోట్లు కేటాయించింది)









ప్రతి పైసాకూ ప్రతిఫలం

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలపై చేస్తున్న ప్రతి పైసాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రతిఫలం దక్కుతున్నది. ఆసరా పింఛన్లతో వయోవృద్ధులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా దక్కడంతోపాటు, కుటుంబంలోనూ ఆదరణ పెరిగింది. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో బాల్య వివాహాలకు అడ్డుకట్ట పడింది. మాతా శిశు మరణాల రేటు కూడా గణనీయంగా తగ్గింది. గొర్ల పంపిణీ పథకం ద్వారా రాష్ట్రంలో మాంసం ఉత్పత్తి గతంతో పోల్చితే 22 శాతం పెరిగింది. చేపల ఉత్పత్తిలోనూ దూసుకుపోతున్నది. గురుకుల విద్యాలయాల స్థాపన ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల విద్యాభివృద్ధిలో నవశకం మొదలైంది. డ్రాపౌట్స్ తగ్గి, ఉన్నత చదువులు చదివే బాలికల సంఖ్య పెరిగింది. మైనారిటీ బాలికల విద్యలో దేశంలోనే తెలంగాణ నంబర్ 1గా నిలవటం గర్వకారణం. దళితబంధు నిరుపేద దళితుల్లో కొత్త కాంతులను నింపుతున్నది. కూలీలను ఓనర్లుగా మార్చుతున్నది. ఒక్కటని కాదు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకం ఆశించిన స్థాయికి మించి సత్ఫలితాలను ఇస్తున్నది. సంక్షేమ పథకాల అమలులో దేశానికే తెలంగాణ రోల్ మాడల్‌గా నిలుస్తున్నది.



ఏ సంక్షేమ పథకం... ఎంతమందికి..

ఆసరా పింఛన్లు	44,82,682
మహిళలకు (పౌష్టికాహారం)	4,77,922
కల్యాణలక్ష్మి/షాదీముబారక్	12,69,843
ఉచిత విద్యుత్తు (రజకులు/నాయీబ్రాహ్మణులు)	1,07,352
గురుకులాల విద్యార్థులు	9,47,200
దళితబంధు	38,323
అన్న కార్పొరేషన్ల ద్వారా	18,82,832
కేసీఆర్ కిట్	13,91,000

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ



దశ దిశలా.. తెలంగాణ వికాస హేల

చదువుల తల్లి.. ..నా తెలంగాణ

దేశానికి రోల్‌మాడల్‌గా గురుకులాలు

గురుకులాల ఘన చరిత్ర

గురుకులాలు సృష్టించిన సంపద:
930 మంది డాక్టర్లు, 1,517 మంది ఇంజినీర్లు

నీట్, జేఈఈ శిక్షణ
66 సెంటర్లు

ఎనిమిదేండ్లలో ఉన్నత విద్యాసంస్థల్లో చేరినవారు:
5,450 మంది

విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం పాఠాలు

నీట్, జేఈఈ పరీక్షలకు శిక్షణ.. 'మన ఊరు - మన బడి'తో బడులకు మహర్దశ

సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం.. కొత్తగా మహిళా, సంస్కృత వర్సిటీలు

బోధన, బోధనేతర పోస్టుల భర్తీకి కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు

అన్ని విద్యలకు స్టడీ గ్యారేజ్‌గా రాష్ట్రం



నాడు భూత్‌బంగ్లాల్లా బడులు..
నేడు కార్పొరేట్ భవనాలు!
నాడు నెర్రెలిచ్చిన గోడలు..
నేడు కలర్‌ఫుల్ చిత్రాలు!
నాడు విరిగిన బెంచీలు..
నేడు అధునాతన డెస్కులు!
నాడు ఖరాబైన నల్ల బోర్డులు..
నేడు మెరిసే డిజిటల్ స్క్రీన్లు!
నాడు విద్యాబోధనకు వలంటీర్లు..
నేడు అర్హులైన రెగ్యులర్ టీచర్లు!
ఇది స్వరాష్ట్ర పాలన విద్యావిజయం!
చదువుల తల్లికి అగ్రతాంబూలం!!

హైదరాబాద్: ఇంగ్లిష్ మీడియం చదువులు.. గురుకులాలు.. గ్రంథాలయాలు.. బోధన, బోధనేతర పోస్టులకు కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు.. మహిళా వర్సిటీ.. సంస్కృత వర్సిటీ.. ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ రాష్ట్రం ఒక స్టడీ గ్యారేజ్ అని అనాల్సిందే. అవును! తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న గురుకుల విద్య ఇప్పుడు దేశానికే రోల్‌మాడల్. సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు మన ఊరు-మన బడి పథకాన్ని తీసుకొచ్చి వాటి రూపురేఖలే మార్చేస్తున్నది. ఇంగ్లిష్ మీడియం చదువులను ప్రారంభించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నది. ఎక్కడికక్కడ గ్రంథాలయాలు నెలకొల్పుతున్నది. ఇటీవలే కొత్తగా తెలంగాణ మహిళా వర్సిటీని ఏర్పాటు చేసింది. సంస్కృత వర్సిటీ ఏర్పాటుకు నిర్ణయించింది. ఇక, వర్సిటీల్లో బోధన, బోధనేతర పోస్టులను పారదర్శకంగా భర్తీ చేసేందుకు కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేసింది.



- ప్రతి విద్యార్థికి రూ.600 చొప్పున వెచ్చించి 2 జతల యూనిఫాంలు ఉచితంగా ఇస్తున్నది. ఇందుకు గతేడాది రూ.108 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఏడాది రూ.140 కోట్ల వరకు వెచ్చించనున్నది.

> సర్కారు స్కూళ్లలోని 1-10 తరగతుల 26 లక్షల పైచిలుకు విద్యార్థులకు ఏటా రూ.32 కోట్లతో ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందజేస్తున్నది.

- ఉన్నత విద్యలో తెలంగాణలో పనితీరు మెరుగ్గా ఉన్నది. జాతీయంగా లక్ష విద్యార్థులకు 28 కాలేజీలే ఉండగా, తెలంగాణలో లక్ష మందికి 50 కాలేజీలున్నాయి.
- రాష్ట్ర బడ్జెట్‌లో 7.4 శాతం నిధులను విద్యకు కేటాయించింది. ఈ ఏడాది రూ.11,693 కోట్లు కేటాయించగా, సగటున ఒక్కో విద్యార్థిపై రూ.50,238 ఖర్చుచేస్తున్నది.
- వర్సిటీలకు కేటాయించే బ్లాక్ గ్రాంట్ నిధులను సైతం ప్రభుత్వం పెంచుతున్నది. 2006-07లో అన్ని వర్సిటీలకు రూ.173.80 కోట్లు వెచ్చించగా, 2018-19లో రూ.812.43 కోట్లకు పెంచారు.
- తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా 35 గురుకుల పాఠశాలలు నడుస్తున్నాయి. వాటికి 2019-20లో రూ.147 కోట్లు, 2020-21లో రూ.160 కోట్లు, తాజాగా 172 కోట్లు ఇచ్చారు.
- డిజిటల్ క్లాసులకు కోసం సైట్ సంస్థ ద్వారా పెద్దఎత్తున నిధులను ఖర్చు చేస్తున్నది. 2014కు ముందు సైట్ బడ్జెట్ రూ.300 కోట్లే కాగా, ప్రస్తుతం రూ.451 కోట్లకు చేరింది.
- తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఏటా లక్ష విద్యార్థులు లబ్ధి పొందుతుండగా, గతంలో ఈ సంస్థ బడ్జెట్ రూ.144.14 కోట్లు కాగా, బడ్జెట్‌ను ప్రభుత్వం రూ.157.64 కోట్లకు పెంచింది.
- ప్రభుత్వ బడుల్లో ప్రాథమిక తరగతులకు తొలిమెట్టు కార్యక్రమం, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ కార్యక్రమాన్ని చేపట్టారు.
- సాంకేతిక విద్యకు ప్రాధాన్యతనిచ్చి కొత్తగా 12 పాలిటెక్నిక్ కాలేజీలను మంజూరుచేసింది. 15 పాలిటెక్నిక్ కాలేజీలకు సొంత భవనాలు నిర్మించింది. 22 హాస్టళ్లను నిర్మించింది.



తెలంగాణ విద్యావ్యవస్థ సమగ్ర రూపం (2022-23)

మేనేజ్‌మెంట్	స్కూళ్లు	ఎన్‌రోల్‌మెంట్(శాతం)		టీచర్లు
ప్రభుత్వ, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు	26,815	23,35,952	(39.22)	1,12,298
సంక్షేమ గురుకుల పాఠశాలలు	1,232	4,19,830	(7.05)	10,091
సంక్షేమ పాఠశాలలు	1,425	22,949	(0.38)	1,453
ఎన్‌సీఎల్‌పీ	25	1,207	(0.02)	71
కేంద్ర ప్రభుత్వ స్కూళ్లు	51	41,213	(0.69)	969
ఎయిడెడ్ స్కూళ్లు	671	76,525	(1.29)	2,991
ప్రైవేట్ స్కూళ్లు	11,051	30,58,450	(51.35)	1,54,940
మొత్తం	41,270	59,56,126	(100)	2,82,813



మోడల్ స్కూళ్లకు బడ్జెట్

తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో 2013-14 నుంచి ఇంగ్లిష్ మీడియం బోధన ప్రారంభించారు. 194 మోడల్ స్కూళ్లు నడుస్తుండగా వీటిని 60:40 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుచేయాల్సి ఉండగా, 2016 తర్వాత కేంద్రం మోడల్ స్కూళ్లను ఎత్తివేసింది. ఫలితంగా వీటిని మూసివేయాల్సిన పరిస్థితి తలెత్తగా, రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా సొంత నిధులతో నడుపుతున్నది. 2014లో రూ.140 కోట్లున్న మోడల్ స్కూళ్ల బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాదికి రూ.368 కోట్లకు పెంచింది.



ముస్లిం బాలికల ప్రవేశాలు 26 శాతం వృద్ధి

2014-15, 2019-20లో నిర్వహించిన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే గణాంకాలు తెలంగాణ ముస్లిం బాలికల విద్యాభివృద్ధికి అద్దం పడుతున్నాయి. ఆ రెండు సర్వేల గణాంకాలపై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ దళిత్ స్టడీస్ చేసిన అధ్యయనంలో.. ముస్లిం బాలికల కళాశాల విద్యలో తెలంగాణ దేశంలోనే తొలిస్థానంలో నిలిచింది. గత ఏడేండ్లలో కళాశాల విద్యలో ముస్లిం బాలికల ప్రవేశాల వృద్ధి రేటు జాతీయ సగటు 3 శాతం కాగా, తెలంగాణ వృద్ధి రేటు 26 శాతంగా నమోదైంది.

మన ఊరు - మన బడి

సర్కారు బడుల స్వరూపాన్ని సమగ్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి కార్యక్రమాన్ని చేపట్టింది. మూడు విడుతల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, 2022-23లో మొదటి విడతలో 1,240 బడులు సిద్ధమయ్యాయి. అందులో పూర్తయినవి పూర్తయినట్టు ప్రారంభోత్సవాలు చేశారు. మొత్తం 3 విడతల్లో 3,41,265 డ్యూయల్ డెస్కుబల్లలు, 1,39,585 గ్రీన్ చాక్‌పీస్ బోర్డులను అమర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 200కు పైగా విద్యార్థులున్న బడులకు సోలార్ విద్యుత్తు కనెక్షన్ ఇవ్వనుండగా, మొదటి విడతలో 1,521 బడుల్లో సోలార్ ప్యానళ్లు బిగించారు. ప్రభుత్వం ప్రకటించిన 12 అంశాలే కాకుండా పాఠశాలలకు స్వాగత తోరణాలు, గ్రీనరీ, పాత్‌వే(నడకదారుల)ను సైతం ఏర్పాటు చేస్తున్నారు. డిజిటల్ విద్యలో భాగంగా సర్కారు బడుల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానళ్లు సమకూర్చాలని నిర్ణయం తీసుకోగా, మొత్తంగా 13,983 ప్యానళ్లు అందజేయాలని నిర్ణయించారు. ఇటీవలే వీటిని బిగించే పనులు ప్రారంభమయ్యాయి.

మధ్యాహ్న భోజన పథకం:

- తెలంగాణ, ఏపీ, కర్ణాటక మాత్రమే 9, 10 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందజేస్తున్నాయి. మిగతా రాష్ట్రాలన్నీ 1-8 తరగతుల వారికి మాత్రమే అందజేస్తున్నాయి. తెలంగాణ, ఏపీలో మాత్రమే విద్యార్థులకు నెలకు 12 ఉడకబెట్టిన కోడిగుడ్లు అందజేస్తున్నారు. తెలంగాణ మాత్రమే సన్నబియ్యంతో అన్నం పెడుతున్నది.

> 1-8 తరగతుల విద్యార్థులవరకు వ్యయంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం చొప్పున నిధులను భరిస్తుండగా. తెలంగాణ సర్కారు ఒక అడుగుముందుకేసి 9, 10 తరగతుల విద్యార్థులకు 100 శాతం రాష్ట్రప్రభుత్వ నిధులతో మధ్యాహ్న భోజనాన్ని సమకూరుస్తున్నది.

- ఈ పథకంలో భాగంగా విద్యార్థులకు వారానికి 3 ఉడకబెట్టిన కోడిగుడ్ల చొప్పున, నెలకు 12 కోడిగుడ్లను అందజేస్తున్నది.

> రక్తహీనత నివారణ, అదనపు పోషకాహారాన్ని అందజేయడంలో భాగంగా విద్యార్థులకు రాగిజావ, చిక్కి, బెల్లం, తేనెముద్దలను అందిస్తున్నది.

మన ఊరు - మన బడి అమలు తీరు

విడత	స్కూళ్లు	విద్యార్థులు	బడ్జెట్ (కోట్లలో)
మొదటి	9,123	14,71,684	3,497.62
రెండో	9,123	6,81,924	2,516.45
మూడో	7,819	1,84,046	1,275.48
మొత్తం	26,065	23,37,654	7,289.54



ఉన్నత విద్యలో ఉత్తమం

- రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దోస్త్ పేరుతో సింగిల్ విండో వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ వెబ్‌సైట్ ద్వారా రాష్ట్రంలోని 8 వర్సిటీల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు.

> సాంకేతిక విద్యకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నది. నిధులను పెద్ద ఎత్తున ఖర్చుపెడుతున్నది. 2014-15లో 8 భవనాల నిర్మాణాలకు రూ.20.05 కోట్లు ఇచ్చింది.

- ఫలక్‌నుమా ప్రభుత్వ జూనియర్ కాలేజీని డిగ్రీ కాలేజీగా అప్‌గ్రేడ్ చేసింది. 2021-22కి గాను వికారాబాద్, పరిగి, ఉప్పల్, మహేశ్వరంలో కొత్తగా నాలుగు డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసింది.
- ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. రూ.50 కోట్లతో ఈ యూనివర్సిటీని నిర్మించి ఇటీవలే ప్రారంభించింది. సాంకేతిక విద్యాశాఖ ద్వారా 11 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను ప్రారంభించింది.

> సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో రూ.146 కోట్లతో ప్రపంచస్థాయి ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 20 ఎకరాల్లో బాలికలు, 40 ఎకరాల్లో బాలుర కోసం ఎడ్యుకేషన్ హబ్‌ను నిర్మించింది.

- ఇంటర్ విద్యార్థులకు రూ.10 కోట్లతో ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేస్తున్నది. ప్రభుత్వ కాలేజీల్లో అడ్మిషన్లు, లైబ్రరీ, స్పోర్ట్స్ వంటి ఫీజులను రద్దు చేసింది.
- రూసా పథకం కింద రూ.507 కోట్లు ఖర్చు చేసి, డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీల అభివృద్ధికి చర్యలు చేపట్టింది.
- కరోనా కష్టకాలంలో 1.2 లక్షల ప్రైవేట్ టీచర్లు, సిబ్బందికి రూ.2 వేలు, 25 కిలోల బియ్యాన్ని 3 మాసాల పాటు అందజేసింది.
- తెలంగాణ ఏర్పాటు తర్వాత 8,792 వేలకు పైగా టీచర్ పోస్టులను భర్తీ చేసింది. స్కూల్ అసిస్టెంట్లు 1,745, ఉర్దూ మీడియం స్కూల్ అసిస్టెంట్లు 196, సెకండరీ గ్రేడ్ టీచర్లు 4,779, ఉర్దూ మీడియం సెకండరీ గ్రేడ్ టీచర్లు 636, భాషాపండితులు 985, ఉర్దూ మీడియం భాషాపండితులు 26, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు 374, మరో 61 పోస్టులను భర్తీ చేసింది.

బడుల్లోని సౌకర్యాలు (2023)

1,01,812 అదనపు తరగతి గదులు
24,623 తాగునీటి వసతి
24,084 విద్యుత్తు సౌకర్యం
59,945 టాయిలెట్లు
17,578 ప్రహరీ గోడలు

ఆంగ్లమాధ్యమం ఆశాదీపం

తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంగ్లిష్ మీడియంలో చదివించాలని చూస్తున్నారు. సర్కారు బడుల్లో తెలుగు మీడియంలోనే బోధించడంతో ఇలాంటి వారికి ప్రైవేట్ చదువులే దిక్కవుతున్నాయి. దీంతో ఫీజు భారం మోయక తప్పని పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని 26 వేల సర్కారు బడుల్లో 1-8 తరగతులకు ఇంగ్లిష్ మీడియం చదువులను ప్రారంభించారు. రాబోయే విద్యాసంవత్సరం నుంచి 9వ తరగతి వరకు విస్తరించనున్నారు.

సాక్షర భారత్

సంవత్సరం	లబ్ధిదారులు	వెచ్చించినది (రూ.కోట్లలో)
2014-15	6,32,822	36.43
2015-16	8,41,381	32.91
2016-17	3,59,353	31.60
2017-18	1,98,357	79.35
2020-21	2,20,000	30.00

సాక్షరభారత్ పథకం 2018లో ముగియగా, 2020-21 విద్యాసంవత్సరం నుంచి పఢ్ నా-లిఖ్ నా అభియాన్ చేపట్టారు. ఈ పథకం మూడు జిల్లాల్లోనే అమలవుతున్నది.

మధ్యాహ్న భోజన పథకం

మొత్తం (కోట్లలో)

సంవత్సరం	మొత్తం
2014-15	246.88
2015-16	244.15
2016-17	329.8
2017-18	268.55
2018-19	276.07
2019-20	234.62
2020-21	282.63
2021-22	159.90 (కరోనా)
2022-23	286.26



2023-24 | రూ.323.71 కోట్లు



రాష్ట్రంలోని గురుకులాలు గతంతో పోల్చితే

క్యాటగిరీ	బాలికలు	బాలురు	ఇంటర్ వరకు	డిగ్రీ	మొత్తం	2014కు ముందున్నవి
బీసీ	156	154	142	16	310	19
ఎస్సీ	175	93	111	30	268	134
ఎస్టీ	103	79	109	22	183	96
మైనారిటీ	97	107	204	0	204	12
జనరల్	20	17	37	0	37	37
మొత్తం	551	450	603	68	1,002	298



జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ



దశ దిశలా.. తెలంగాణ వికాస హేల



ఆధ్యాత్మిక వైభవం..

కనీవినీ ఎరుగని రీతిలో ఆలయాల అభివృద్ధి | ..నా తెలంగాణ

తెలంగాణ రాష్ట్రం ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకున్నది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఓ ప్రణాళికాబద్ధంగా ఆలయాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. దేశంలోనే అత్యంత పురాతన పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా పేరొందిన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని దాదాపు రూ.1,200 కోట్ల వ్యయంతో పునర్నిర్మించిన ప్రభుత్వం, ఇదే క్రమంలో రాష్ట్రంలోని ఇతర ప్రముఖ ఆలయాలను సైతం క్రమంగా అభివృద్ధి చేస్తున్నది. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్(ఎస్‌డీఎఫ్) పథకం కింద జిల్లాల్లో ఆలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఇదివరకే ప్రభుత్వం 16 ఆలయాల్లో సుమారు రూ.170 కోట్ల వ్యయమయ్యే పనులు మంజూరు చేయగా, కొత్తగా మరో ఐదు ఆలయాలకు రూ.136 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో వేములవాడ రాజరాజేశ్వర స్వామి, కాళేశ్వరం శ్రీకాళేశ్వర, శ్రీ ముక్తీశ్వర స్వామి, బాసర జ్ఞానసరస్వతి, ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి, దుబ్బాక శ్రీ వెంకటేశ్వరస్వామి, కామారెడ్డి జిల్లా తిమ్మాపూర్ శ్రీ వెంకటేశ్వరస్వామి, ఖమ్మం జిల్లా ముత్తారం శ్రీ సీతారామచంద్రస్వామి, మహబూబాబాద్ శ్రీరామమందిరం, సూర్యాపేట అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి, మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట శ్రీ వెంకటేశ్వరస్వామి, మహబూబాబాద్ జిల్లా ఉగ్గంపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి, సిద్దిపేట చింతమడక శివాలయం, సిద్దిపేట కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి, సిద్దిపేట కోనాయిపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి, సూర్యాపేట దూరాజ్‌పల్లి శ్రీ లింగమంతుల స్వామి, కామారెడ్డి సలాబత్‌పూర్ శ్రీ మారుతీ మందిర్ తదితర ఆలయాలను అభివృద్ధి చేస్తున్నది. కొండగట్టు అంజనేయస్వామి తదితర ఆలయాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కాగా, పనులు చేపట్టేందుకు దేవాదాయ శాఖ సన్నాహాలు చేస్తున్నది.

2 కోట్ల ఎకరాల మాగాణ..

ధాన్యం కొనుగోలు రూ.1.23 లక్షల కోట్లు

ప్రత్యక్షంగా రైతులకు అందించిన మొత్తం రూ.1.50 లక్షల కోట్లు

ఏముండె తెలంగాణల..
కరెంటు లేని ఊర్లుండె..
తాండవించిన కరువుండె..
ముళ్ల కంపలున్న బావులుండె..
పల్లేర్లు మొలిచిన భూములుండె..
ఆకలికి ఏడ్చిన కడుపులుండె..
అన్నదాతల ఆర్తనాదాలుండె..

ఇప్పుడేమున్నది తెలంగాణల..
రైతు బంధువొచ్చిందు..
బీమాతో ధీమా వచ్చింది..
ఉచిత కరెంటొచ్చింది..
కాళేశ్వరం కదిలొచ్చింది..
ధాన్యపు రాశులు గుట్టలైనయ్..
పల్లెలన్నీ అలరారుతున్నయ్..
నా తెలంగాణ.. అన్నపూర్ణ!

- దండుగ అన్న ఎవుసం పండుగైంది
- ఏడేండ్లలో కోటి ఎకరాలకు సాగు
- రూ.లక్ష కోట్లకు వ్యవసాయ సంపద
- ఠంచనుగా అందిన పెట్టుబడి సాయం
- ఉచిత కరెంటు నుంచి కాళేశ్వరం దాకా
- రైతుబంధు నుంచి రైతు బీమా దాకా
- మద్దతు ధర నుంచి కొనుగోళ్ల దాకా
- రైతన్న ప్రతి అడుగులో రాష్ట్ర సర్కారు
- స్వరాష్ట్రంలో సగర్వంగా రైతాంగం
- పదేండ్ల పొద్దులో పచ్చని పరిమళాలు

..నా తెలంగాణ

హైదరాబాద్: నాడు బీడు భూములు.. నేడు పచ్చని భూములు, నాడు కరెంటు కోతలు.. నేడు నిరంతర వెలుగులు, నాడు క్షామం.. నేడు క్షేమం. ఇదీ తెలంగాణ సాధించిన విజయం, తెలంగాణ రైతన్న గడించిన ఘనవిజయం. రెండు కోట్ల ఎకరాల మాగాణం అని గర్వంగా చెప్పుకొనే గెలుపు. రూ.లక్ష కోట్ల సంపద సృష్టించాం అని పండుగ చేసుకొనేంత సంబురం. శభాష్! అని రైతన్న జబ్బ చరుచుకొనేంత గొప్ప కాలం.. పదేండ్ల ఈ పొద్దు. ఒకప్పుడు వ్యవసాయం దండగ అన్న చోటే, నేడు పండుగలా మారింది. 'పల్లెపల్లెన పల్లేర్లు మొలిచే నా తెలంగాణలోనా!' అని విషాద గీతాలు పాడుకున్న మనం 'గలగలపారేటి గంగమ్మ తల్లి నల్లరేగళ్లకు మళ్లింది' అని ఘనంగా చెప్పుకుంటున్నామంటే అంతా సీఎం కేసీఆర్ ఆలోచనలు, బీఆర్‌ఎస్ ప్రభుత్వ కృషి అనే చెప్పాలి. రాష్ట్రం ఏర్పడ్డాక వ్యవసాయంలో నెలకొన్న సమస్యలను సీఎం కేసీఆర్ ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వచ్చారు. 24 గంటల ఉచిత విద్యుత్తు మొదలుకొని.. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ, రైతు వేదికలు, రైతుబంధు, రైతుబీమా పథకాలతో రైతులకు అండగా నిలిచారు. వారి ప్రతి అడుగులో తోడయ్యారు. ఫలితంగా వ్యవసాయ రంగంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నది తెలంగాణ. రాష్ట్రంలో ఈ రంగంలో వచ్చిన మార్పులు, రైతాంగం సాధించిన ఘన విజయాలు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చును ఓసారి పరిశీలిస్తే..



గుట్టలుగా ధాన్యపు రాశులు

తినడానికి సరిపడా పంట పడితే చాలనుకున్న తెలంగాణ.. ఇప్పుడు దేశానికి అన్నం పెట్టే స్థాయిలో ధాన్యం ఉత్పత్తి చేస్తున్నది. ఒకప్పుడు ధాన్యం కొనుగోళ్లలో 14వ స్థానంలో ఉన్న రాష్ట్రం ఇప్పుడు రెండో స్థానానికి చేరింది. పంజాబ్ తర్వాత అత్యధిక ధాన్యం ఉత్పత్తి, కొనుగోలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణే. 2014లో రాష్ట్రంలో 68 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగా ప్రస్తుతం ఇది 2.60 కోట్ల టన్నులకు పెరిగింది. అంటే కొనుగోళ్లు 400 శాతం పెరిగాయన్న మాట. దేశవ్యాప్తంగా చూస్తే రాష్ట్ర వాటా 14 శాతంగా ఉన్నది. 2014-15లో వరిసాగు రెండు సీజన్లలో కేవలం 34.98 లక్షల ఎకరాల్లో సాగైతే, 2022-23లో ఏకంగా 1.21 కోట్ల ఎకరాల్లో సాగైంది.

ధాన్యం కొనుగోలు వివరాలు

సంవత్సరం	మొత్తం ధాన్యం	మొత్తం విలువ
2014-15	24.29	3,353
2015-16	23.56	3,369
2016-17	53.69	8,000
2017-18	53.98	8,476
2018-19	77.46	13,633
2019-20	111.25	20,304
2020-21	141.11	26,500
2021-22	120.33	23,466
2022-23	81.94	16,853
మొత్తం	687.61	1,23,954

(నోట్: ధాన్యం-లక్షల టన్నులు, విలువ- రూ.కోట్లలో)

మద్దతు ధర, కొనుగోలు కేంద్రాలు

రైతులు పండిస్తున్న ప్రతి గింజకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే. ధాన్యం మాత్రమే కాకుండా, ఇతర పంటలను కూడా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నది. కందులు, మక్కలు, జొన్నలు, శనగలు, పొద్దుతిరుగుడు వంటి పంటలను కొంటున్నది. 2014 నుంచి ఇప్పటి వరకు రూ.10,805 కోట్ల విలువైన 41.09 లక్షల టన్నుల ఉత్పత్తులను ప్రభుత్వం కొన్నది.



ఉచిత విద్యుత్తు

తెలంగాణ వ్యవసాయ రంగానికి సాగునీటితో పాటు విద్యుత్ మరో పెద్ద సమస్య. తెలంగాణ ఏర్పడితే ఈ ప్రాంతం అంధకారం అవుతుందని హేళన చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో సీఎం కేసీఆర్ తన చాతుర్యంతో రాష్ట్రాన్ని, రైతులను విద్యుత్తు సంక్షోభం నుంచి గట్టెక్కించారు. 2016 ఏప్రిల్ 1 నుంచి 9 గంటల ఉచిత విద్యుత్తును, 2018 జనవరి 1 నుంచి 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్తును తెలంగాణ సర్కారు అందిస్తున్నది. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే. ఇందుకోసం ఏటా రూ.5 వేల కోట్లు భరిస్తున్నది. 2014 నుంచి ఇప్పటి వరకు రూ.36,889 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం భరించింది. ఇది కాకుండా రూ.38 వేల కోట్లతో విద్యుత్తు సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్స్, వైర్‌లైన్ల మరమ్మతులు, కొత్తవాటి నిర్మాణం వంటి ఆధునీకరణ పనులను చేపట్టింది. మొత్తం విద్యుత్తులో 40 శాతం వ్యవసాయ రంగానికే అందిస్తున్నది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 8.17 లక్షల కొత్త వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు 27.20 లక్షలు ఉన్నాయి.

ఉచిత విద్యుత్తు సబ్సిడీ వివరాలు: (రూ.కోట్లలో)

సంవత్సరం	సబ్సిడీ
2014-15	2,229
2015-16	2,635
2016-17	3,305
2017-18	3,236
2018-19	4,687
2019-20	4,687
2020-21	4,687
2021-22	4,687
2022-23	6,736
మొత్తం	36,889



'రైతుబంధు'

ఉమ్మడి రాష్ట్రంలో కరువు, పేదరికంతో అల్లాడిన తెలంగాణ రైతన్న.. సాగుకు పెట్టుబడి కూడా పెట్టలేని దుస్థితికి చేరాడు. పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి, అధిక వడ్డీల బారిన పడి ప్రాణాలు తీసుకున్నాడు. ఈ పరిస్థితిని తరిమికొట్టేందుకు సీఎం కేసీఆర్ రైతుబంధుకు శ్రీకారం చుట్టారు. ప్రతి రైతుకు ఎంత భూమి ఉంటే అంత భూమికి ఏటా ఎకరాకు రూ.10 వేలు చొప్పున 65 లక్షల మందికి పెట్టుబడి సాయం అందిస్తున్నారు. 2018 వానకాలం సీజన్ నుంచి ఇప్పటి వరకు 10 సీజన్లలో ఏకంగా రూ.65,192 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. ఇంత భారీ మొత్తం రైతుల ఖాతాల్లో జమ చేసిన ఏకైక ప్రభుత్వం దేశంలో తెలంగాణ మాత్రమే. ఈ పథకాన్ని ఆదర్శంగా తీసుకొని కేంద్రం 'పీఎం కిసాన్'ను తీసుకొచ్చింది. ఒడిశా, పశ్చిమబెంగాల్, ఏపీ, జార్ఖండ్ ఈ తరహా పథకాన్ని అమలు చేస్తున్నాయి.

- మిషన్ ఆయిల్‌పామ్:

మార్కెట్లో డిమాండ్ గల పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మిషన్ ఆయిల్‌పామ్‌ను అమలు చేస్తున్నది. మూడేండ్లలో 20 లక్షల ఎకరాల్లో ఈ పంటను సాగు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు అనుగుణంగా రైతులను ప్రోత్సహించేందుకు రుణాలతో పాటు సబ్సిడీలను అందిస్తున్నది. గత ఏడాది రికార్డు స్థాయిలో 82 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్‌ను సాగు చేయించింది. దీంతో రాష్ట్రంలో ఇప్పటి వరకు మొత్తం ఆయిల్‌పామ్ సాగు 1.42 లక్షల ఎకరాలకు పెరిగింది. ఈ ఏడాది మరో 2 లక్షల ఎకరాల్లో సాగును లక్ష్యంగా పెట్టుకున్నది.

యాంత్రీకరణ: వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తూ రైతులకు పలు రకాల [illegible] సబ్సిడీలో అందజేస్తున్నది. ఇప్పటి వరకు [illegible] లక్షల మంది రైతులకు రూ.[illegible] కోట్లతో పలు యంత్రాలను అందించింది.

- అగ్రిహబ్: వ్యవసాయానికి టెక్నాలజీని జోడించేందుకు ఐటీ, వ్యవసాయశాఖ సంయుక్తంగా వ్యవసాయ యూనివర్సిటీలో రూ.9 కోట్ల వ్యయంతో అగ్రిహబ్‌ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా వ్యవసాయ స్టార్టప్‌లను ప్రోత్సహించి రైతులకు మేలైన సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు.


పీడీ యాక్ట్: [illegible] తీసుకున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే.

- రాయితీపై విత్తనాలు: గత ఏడేండ్లలో 43.26 లక్షల మందిని రైతులకు రూ.857.27 కోట్లతో 38.34 లక్షల క్వింటాళ్ల వివిధ రకాల పంటల విత్తనాలు రాయితీపై సరఫరా చేసింది.

కోటి ఎకరాలు పెరిగిన సాగు

తెలంగాణ రైతులకు సాగు అంటే సవాళ్లతో కూడుకున్న పని. వానకాలం ఆ వానదేవుడు కరుణిస్తేనే పంటలు సాగయ్యేవి. యాసంగిలో భూమి బీడుగా ఉండేది. ఈ ప్రాంతంలో కోరలు చాచిన కరువు, సాగునీటి వసతి లేకపోవడమే కారణం. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ సాగునీటి గోస తీర్చడంపై దృష్టి పెట్టారు. ఇందులో భాగంగానే తొలుత మిషన్ కాకతీయతో చెరువులకు పునరుజ్జీవం తెచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టును మూడేండ్లలోనే పూర్తి చేసి గోదావరి జలాలను బీడు భూముల్లో పారించారు. దాంతో కరువు ప్రాంతం నీళ్లతో కళకళలాడుతున్నది. బీడు భూముల్లో పసిడి పంటలు పండాయి. సాగు విస్తీర్ణం అమాంతం రెట్టింపయ్యింది. 2014-15లో యాసంగి, వానాకాలం కలిపి 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం, 2022-23లో 2.09 కోట్ల ఎకరాలకు పెరిగింది. అదనంగా ఏటా 15-20 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి.

వానకాలం, యాసంగి కలిపి మొత్తం సాగు విస్తీర్ణం (కోట్ల ఎకరాలు)



వ్యవసాయ, అనుబంధ రంగాల ఆదాయం (రూ. కోట్లలో)

సంవత్సరం	పంటలు	లైవ్‌స్టాక్	ఫిషరీష్	మొత్తం
2014-15	41,706	29,282	2,670	73,658
2015-16	36,805	33,755	2,649	73,209
2016-17	43,529	39,816	2,275	85,620
2017-18	47,457	46,595	3,654	97,706
2018-19	48,510	57,518	4,042	1,10,070
2019-20	77,829	68,858	4,694	1,51,381
2020-21	80,574	94,211	5,254	1,80,039

లక్ష కోట్లు పెరిగిన వ్యవసాయ సంపద

తెలంగాణ రైతాంగం సాధించిన విజయానికి ఈ లెక్కలే తార్కాణం. ఏడేండ్ల కాలంలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తుల నుంచి రూ.లక్ష కోట్లకు పైగా విలువైన సంపద పెరగటం గమనార్హం. 2014-15లో పంటలు, పశు సంపద, చేపల నుంచి వచ్చిన ఆదాయం రూ.73,658 కోట్లు మాత్రమే. ఇందులో పంటల వల్ల వచ్చిన ఆదాయం రూ.41,706 కోట్లు. అదే 2020-21లో వ్యవసాయం, అనుబంధ రంగాల నుంచి వచ్చిన మొత్తం ఆదాయం రూ.1.80 లక్షల కోట్లు. ఇందులో పంటల నుంచి వచ్చిన ఆదాయం రూ.80 వేల కోట్లు. అంటే ఏడేండ్ల కాలంలో లక్ష కోట్ల ఆదాయం పెరిగింది.

రుణమాఫీ

2014-2018 వరకు 35.31 లక్షల రైతులకు సంబంధించిన రూ.16,144 కోట్ల పంట రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసింది. అదే విధంగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.36 వేల లోపు రుణాలు గల 5.43 లక్షల మంది రైతుల రూ.1,207.37 కోట్ల రుణాలను మాఫీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు 40.74 లక్షల మంది రైతుల రుణాలను మాఫీ చేసింది. ఇందుకోసం రూ.17,351 కోట్ల భారాన్ని భరించింది. మిగిలిన రుణాల మాఫీకి ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.6,385 కోట్లు కేటాయించింది. దీని ద్వారా 10.92 లక్షల మంది రైతుల రూ.94 వేల వరకు గల రుణాలను మాఫీ చేయనున్నది.



పంట రుణాల మాఫీ వివరాలు : (రైతుల సంఖ్య: లక్షల్లో , మాఫీ రుణం: రూ.కోట్లలో)

సంవత్సరం/స్లాబ్	రైతుల సంఖ్య	మాఫీ చేసిన రుణం
2014	35.31	16,144.10
2018లో		
రూ. 25 వేల వరకు	2.97	408.38
రూ. 36 వేల వరకు	2.46	798.99
మొత్తం	40.74	17,351.45

బీమాతో ధీమా

రైతు ఏ కారణం చేత మరణించినా ఆ కుటుంబానికి ఆర్థిక అండ కల్పించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఇందుకోసం రైతుబీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా ఆ రైతుకుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నారు. దీనికి బీమా పాలసీ మొత్తాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తున్నది. ఇలా నాలుగేండ్లలో 1,00,782 రైతు కుటుంబాలకు రూ.5,039 కోట్లు పరిహారంగా చెల్లించింది.

కొత్తగా 70 మార్కెట్ షెడ్లు

రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల ఖర్చుతో ప్రతి జిల్లా మార్కెట్ యార్డుల్లో నాలుగైదు కొత్త షెడ్లను నిర్మించింది. 1.12 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణం గల 70 కొత్త షెడ్లను నిర్మించింది. రాష్ట్రం ఏర్పాటుకు ముందు 2.78 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణం గల 581 షెడ్లు ఉండగా, ప్రస్తుతం ఇది 3.90 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణం గల 651 షెడ్లకు పెరిగాయి. ప్రతి మార్కెట్ యార్డులో రైతులు తమ ఉత్పత్తులను ఆరబెట్టుకునేందుకు సిమెంట్‌తో బెడ్ పోయించింది.

స్వరాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో గోదాములు ఎక్కడుండేవో తెల్వదు. వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులతో అందుకనుగుణంగా మార్కెటింగ్ శాఖ సన్నద్ధమైంది. పంటల నిల్వకు రెండు, మూడు గ్రామాలకో గోదాం ఉండేలా వాటి సామర్థ్యాన్ని రెట్టింపు చేసింది. తొలినాళ్లలో 39 లక్షల టన్నుల సామర్థ్యం గల 700 గోదాములు మాత్రమే ఉండేవి. కొత్తగా మరో 800 గోదాములు నిర్మించిన ప్రభుత్వం ఈ సామర్థ్యాన్ని 74 లక్షల టన్నులకు పెంచింది.



రైతు వేదికలు: అసంఘటితంగా ఉన్న రైతులను ఏకం చేసేందుకు ప్రభుత్వం రైతు వేదికలను నిర్మించింది. ప్రతి 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసి ప్రతి క్లస్టర్‌కు ఒకటి చొప్పున 2,601 రైతు వేదికల్ని ప్రభుత్వం నిర్మించింది. ఇందుకు రూ.572 కోట్లు ఖర్చు చేసింది. ఈ రైతు వేదికల ద్వారా రైతులను సంఘటితం చేసి మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను పండించేలా, ఆ పంటలను రైతులే మార్కెటింగ్ చేసుకునేలా ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించింది. రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ప్రతి క్లస్టర్‌కు ఒక వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో)ని నియమించింది. ఈ రైతు వేదికల ద్వారా ఇప్పటి వరకు 23 లక్షల మంది రైతులకు సాగుపై శిక్షణ ఇచ్చారు.



జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ

దశ దిశలా.. తెలంగాణ వికాస హేల



నిండు కుండ..

9 ఏండ్లలోనే తీరిన సాగునీటి గోస

- రాష్ట్ర సాగునీటి రంగానికి నవ శకం
- రాష్ట్రానికి గుండెకాయలా కాళేశ్వరం
- వాగుల పునరుజ్జీవంతో సత్ఫలితాలు
- భారీగా పెరిగిన భూగర్భ జలాలు

నాడు గోదారి తల్లి గొడగొడ ఏడ్చింది..
నేడు ఆ గంగమ్మ ఎదురెక్కి నిలిచింది..
నాడు కృష్ణమ్మ కండ్లకే కానరాలె..
నేడు కర్షకుల కాళ్ల దగ్గరకు కదిలొచ్చె..
నాడు చెరువులు, వాగులు వట్టిపోయినయ్..
నేడు వేసవిలోనూ మత్తళ్లు దుంకుతున్నయ్..
కాళేశ్వరంతో భూతల్లి తనువు తడిసింది!
పంటలతో తెలంగాణ పల్లె మురిసింది!!
ఇది వ్యవసాయ విప్లవం! 9 ఏండ్ల అద్భుతం!!



..నా తెలంగాణ

హైదరాబాద్: మండు వేసవిలో చెరువుల మత్తళ్లు.. ఇది కదా తెలంగాణ అభివృద్ధి అంటే. చివరి ఆయకట్టుకూ సాగు నీళ్లు.. ఇది కదా తెలంగాణ అభివృద్ధి అంటే. 9 ఏండ్లలోనే తెలంగాణ జలమాగాణం అయ్యింది. కారణం.. సీఎం కేసీఆర్ కార్యదక్షత, దూరదృష్టి. ప్రాజెక్టుల రీ ఇంజినీరింగ్, రీ డిజైన్‌తో తెలంగాణ సాగునీటి రంగంలో నవశకం ప్రారంభమైంది. పాతాళ గంగమ్మ పైపైకి ఎగిసి వస్తున్నది.

ఆ జలవిజయంలో సీఎం మానసపుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టుది కీలక భూమిక. రికార్డు సమయంలో భారీ ప్రాజెక్టును పూర్తిచేయడం ఒక విశేషమైతే, దాని ఫలాలు తెలంగాణ అంతటికీ అందించటం మరో విశేషం. కాళేశ్వరం ప్రాజెక్టుకు 2016 మే 2న శంకుస్థాపన చేయగా, మూడేండ్లలోనే పూర్తి చేసి 2019 జూన్ 21న సీఎం కేసీఆర్ ప్రారంభించారు. అప్పటి వరకు గోదావరి నుంచి 90 టీఎంసీలను కూడా పూర్తిస్థాయిలో వాడుకోలేని దుస్థితి. నేడు గరిష్ఠంగా 400 టీఎంసీలకు పైగా వినియోగించుకునే స్థాయికి ఎదిగామంటే సాధించిన ప్రగతి ఎంతో అర్థం చేసుకోవచ్చు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు చరిత్రలో తొలిసారిగా కాకతీయ కాల్వ చిట్ట చివరి భూముల వరకు గోదావరి జలాలు పుష్కలంగా అందుతున్నాయి. మరోవైపు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను సైతం ప్రాధాన్య క్రమంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తి చేస్తున్నది. పాలమూరు జిల్లాను తీసుకుంటే ఇక్కడ ఏకంగా 4 ప్రాజెక్టులు అందుబాటులోకి రావడంతో 8 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీరు అందుతున్నది. కోయిల్‌సాగర్ ద్వారా 50,250 ఎకరాలకు సాగునీరు అందుతున్నది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 3.65 లక్షల ఎకరాలకు జీవం వచ్చింది. రాజీవ్ భీమా ద్వారా 2.03 లక్షల ఎకరాలు, నెట్టెంపాడు కింద మరో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్నది.

తద్వారా ఈ నాలుగు ప్రాజెక్టుల ద్వారానే ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా బీడు భూములకు జీవం వచ్చింది. [illegible]



తెలంగాణ సాగునీటి చరిత్ర

2004-14 వరకు పదేండ్లలో తెలంగాణ ప్రాజెక్టులపై ఉమ్మడి సర్కారు పెట్టిన ఖర్చు
రూ.38,405.2 కోట్లు

9 ఏండ్లలో ప్రాజెక్టులపై తెలంగాణ సర్కారు వెచ్చించిన మొత్తం
రూ.1.69 లక్షల కోట్లు

75 ఏండ్లలో దేశవ్యాప్తంగా పెరిగిన సాగు విస్తీర్ణ శాతం
7.7%

9 ఏండ్లలో తెలంగాణలో పెరిగిన సాగు విస్తీర్ణ శాతం
117%

9 ఏండ్లలో పెరిగిన సగటు భూగర్భ జల మట్టం
4.14 మీటర్లు

ఏడేండ్లలో తెలంగాణ సర్కారు పూర్తి చేసిన పెండింగ్ ప్రాజెక్టులు

- కల్వకుర్తి, రాజీవ్ భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, మిడ్‌మానేర్, సింగూరు కెనాల్స్, ఎల్లంపల్లి, కిన్నెరసాని, పాలెంవాగు, కుమ్రంభీం, మత్తడివాగు, నీల్వాయి, జగన్నాథపూర్

తెలంగాణ ఏర్పాటు తరువాత మొదలుపెట్టి పూర్తిచేసిన ప్రాజెక్టులు

- కాళేశ్వరం, చనాకా కొరాట బరాజ్, సమ్మక్కసారక్క బరాజ్, భక్తరామదాసు, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం





మిషన్‌కాకతీయ

రాష్ట్రవ్యాప్తంగా 46,531 చెరువులను దశలవారీగా పునరుద్ధరించాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ఇప్పటికే 4 దశల్లో 27,627 చెరువులకు జీవం పోసింది. మొత్తంగా 15.05 లక్షల ఆయకట్టును స్థిరీకరించారు. కొత్తగా 1.05 లక్షల ఎకరాలు సాగు కిందికి వచ్చాయి. ఇక చెరువుల్లోనే 9.61 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం పెరిగింది. ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టాలని సంకల్పించిన ప్రభుత్వం.. సుమారు 1,200 చెక్‌డ్యామ్‌లను నిర్మించాలని నిర్ణయించింది. వాగుల పునరుజ్జీవ పథకం కింద కృష్ణ బేసిన్‌లోని వాగులపై 188, గోదావరి బేసిన్‌లో వాగులపై 444 చెక్‌డ్యామ్‌లను నిర్మించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసింది. ఇప్పటికే చాలా చోట్ల వేగవంతంగా చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి.



పరిపాలన సంస్కరణలు

గతంలో సాగునీటి రంగం 3 విభాగాలుగా ఉండేది. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్‌గా విభజించి ఉండేవి. గతంలో ఒక భారీ ప్రాజెక్టు మొత్తానికి ఒకే చీఫ్ ఇంజినీర్ బాధ్యుడిగా ఉండేవారు. ముగ్గురు ఈఎన్సీలు ఉండేవారు. అదీగాక ప్రాజెక్టులు, చెరువులకు సంబంధించి చిన్న చిన్న మరమ్మతు పనులకు సైతం ఇంజినీర్ ఇన్ చీఫ్ అనుమతులు పొందాల్సి వచ్చేది. దాంతో పనులు సకాలంలో పూర్తికాకపోయేవి. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ సాగునీటి రంగంలో విప్లవాత్మక సంస్కరణలను చేపట్టారు. మేజర్, మీడియం, సూక్ష్మస్థాయి ఇరిగేషన్ ప్రాజెక్టులను అన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చారు. టెరిటోరియల్ కేంద్రంగా ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. ఫలితంగా ఒక భారీ ప్రాజెక్టుకు ఇద్దరు లేదంటే ముగ్గురు చీఫ్ ఇంజినీర్లు అందుబాటులోకి వచ్చారు. అదేవిధంగా ప్రాజెక్టులు, పంప్‌లు, కాల్వలు, తూముల నిర్వహణ బాధ్యతల పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఒక చీఫ్ ఇంజినీర్‌ను ఏర్పాటు చేశారు. ఇలా మొత్తంగా ప్రస్తుతం ఆరుగురు ఈఎన్సీలు, 19 మంది సీఈలు ప్రాజెక్టులను సమర్థంగా పర్యవేక్షిస్తున్నారు. చిన్నచిన్న మరమ్మతులు, అత్యవసర పనులకు ఈఎన్సీల అనుమతి లేకుండానే ఈఈ, డీఈల స్థాయిలోనే పనుల నిర్వహణకు నిధులను కేటాయించారు. ఇంజినీర్లందరికి కలిపి ఏటా రూ.280 కోట్లకు పైగా కేటాయిస్తున్నారు.



9 ఏండ్లలో తెలంగాణ సాధించిన కొత్త ఆయకట్టు

రిజర్వాయర్ పేరు	ఆయకట్టు (ఎకరాల్లో)
మొత్తం	17.23 లక్షలు

స్థిరీకరించిన ఆయకట్టు (ఎకరాలు)

మొత్తం	31.50 లక్షలు

మిషన్‌కాకతీయ

మొత్తం చెరువులు:	46,531
పునరుద్ధరించినవి:	27,627
ఖర్చు	రూ.9,155.97 కోట్లు
తొలగించిన పూడిక	2,384.35 లక్షల క్యూబిక్ మీటర్లు
పునరుద్ధరించిన నీటి నిల్వ సామర్థ్యం	9.61 టీఎంసీలు
ఆయకట్టు స్థిరీకరణ	15.05 లక్షల ఎకరాలు

- చెరువుల కింద కొత్తగా సాగులోకి వచ్చిన ఆయకట్టు 1.05 లక్షల ఎకరాలు
- 165 చిన్న నీటి ఎత్తిపోతల పథకాల కింద కొత్తగా 1.23 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం

వాగుల పునరుజ్జీవ పథకం

నిర్మించాల్సిన చెక్‌డ్యామ్‌లు మొత్తం 1,210 మొదటి విడత-635 (రూ.1,975 కోట్లు) పనులు తుది దశకు చేరుకున్నాయి.

400 చెక్‌డ్యామ్‌లు పూర్తయ్యాయి. మిగతావి 80 శాతం పూర్తయ్యాయి. సెకండ్ ఫేజ్ – 585 (రూ.1,850 కోట్లు) పనుల ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి.

నీటి పారుదల సంభావ్యత

సంవత్సరం	ఎకరాలు
2014-15	23.44 లక్షలు
2015-16	26.68 లక్షలు
2016-17	46.63లక్షలు
2017-18	49.86లక్షలు
2018-19	51.85లక్షలు
2019-20	70.54లక్షలు
2020-21	91.24లక్షలు
2021-22	97.16 లక్షలు
2022-23	1.03 కోట్లు

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ



దశ దిశలా.. తెలంగాణ వికాస హేల



భువన భవన విజయం.. ..నా తెలంగాణ

102 లక్షల చదరపు అడుగుల భవనాలు

8,578 కిలోమీటర్ల కొత్త రహదారులు.. 382 కొత్త వంతెనలు, 141 చెక్ డ్యామ్‌లు

ప్రతి జిల్లాకో సమీకృత కలెక్టరేట్ భవనం.. రూ.617 కోట్లతో సచివాలయ నిర్మాణం

ఆకాశమంత ఎత్తులో రాష్ట్ర సెక్రటేరియట్..
125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం..
చేతులెత్తి స్మరించుకోవే అమరుల చిహ్నం..
రాజధానిలో కండ్లు తిప్పుకోనీయని కట్టడాలు..
చెప్పుకుంటూపోతే జిల్లాలో పాలనాభవనం..
కేవలం 9 ఏండ్లలో అత్యద్భుత ప్రగతి..
ఇది మన విజయం! తెలంగాణ వైభవం!!

హైదరాబాద్: తెలంగాణలో రోడ్లు, భవనాల శాఖ అద్వితీయమైన విజయాలను నమోదు చేసింది. తొమ్మిదేండ్లలోనే 102లక్షల చదరపు అడుగుల మేర భవనాలు, 8,578 కిలోమీటర్లమేర రోడ్లు, 382 వంతెనలను నిర్మించి తనకు మరే రాష్ట్రమూ సాటిరాదని నిరూపించింది. నూతన సచివాలయం, 125 అడుగుల పొడవైన అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్మారక చిహ్నం వంటి కట్టడాలను నిర్మించింది. తెలంగాణ ఏర్పాటుకు ముందు కేవలం 30.43 లక్షల చదరపు అడుగుల ప్రభుత్వ భవనాలు ఉండగా, తెలంగాణ ఏర్పాటైన తర్వాత తొమ్మిదేండ్లలో 300 రెట్లు అధికంగా.. అంటే 102.02 లక్షల చదరపు అడుగుల మేర కొత్త నిర్మాణాలు పూర్తి చేసింది. రాష్ట్రం ఏర్పడే నాటికి రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా ఉండేది. జాతీయ రహదారులు తక్కువగా ఉండేవి. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ రహదారుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిచ్చారు. గ్రామాల్లోని రోడ్లతో పాటు మండలాల నుంచి జిల్లాకేంద్రాలకు, జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి రోడ్లను అభివృద్ధి చేశారు. ఫలితంగా రాష్ట్రంలో అన్ని రకాల రోడ్లు 1,09,260 కిలోమీటర్లకు చేరుకున్నాయి.

సమీకృత కమాండ్ కంట్రోల్ సెంటర్

నేరాలపై నిఘా సహా బహుళ ప్రయోజనాలను కాంక్షిస్తూ ప్రభుత్వం బంజారాహిల్స్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూ.585 కోట్లతో సమీకృత కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను నిర్మించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను దీనితో అనుసంధానం చేసింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇది పని చేస్తున్నది. ప్రకృతి విపత్తులు, వర్షాల సందర్భంగా వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకొనేలా ఇందులో సౌకర్యాలు కల్పించారు.





తెలంగాణ అమరుల చిహ్నం

సచివాలయానికి ఎదురుగా లుంబినీ పార్కు సమీపంలో అమరవీరుల స్మారక చిహ్నాన్ని రూ.177.50 కోట్లతో నిర్మించింది. తెలంగాణ ఉద్యమ ఘట్టాలను వివరించే మ్యూజియంతోపాటు అనేక సౌకర్యాలను ఏర్పాటు చేశారు. త్వరలో ప్రారంభించనున్నారు.

బీఆర్ అంబేద్కర్ సచివాలయం

రూ.617 కోట్లతో ప్రభుత్వం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మించింది. 28 ఎకరాల్లో 7,79,982 చదరపు అడుగుల విస్తీర్ణంలో 7 అంతస్తుల్లో 265 అడుగుల ఎత్తుతో దీనిని నిర్మించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఆయా శాఖల ముఖ్య అధికారులు, ఆయా శాఖల కార్యాలయాలను విశాలంగా నిర్మించారు. అన్ని శాఖలూ ఒకే సముదాయంలో ఉండటం దీని ప్రత్యేకత. ఇంత ఎత్తయిన సచివాలయం ఏ రాష్ట్రంలోనూ లేదు. 26 నెలల రికార్డు సమయంలో దీని నిర్మాణాన్ని పూర్తి చేశారు.





ఆర్అండ్‌బీ పునర్‌వ్యవస్థీకరణ

రోడ్లు భవనాలశాఖ సేవలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు రోడ్ల నిర్వహణ సమర్థంగా చేపట్టాలనే లక్ష్యంతో ఆర్అండ్‌బీ శాఖను పునర్‌వ్యవస్థీకరించారు. రెండు చీఫ్ ఇంజినీర్(సివిల్), ఒక చీఫ్ ఇంజినీర్(ఎలక్ట్రికల్), 10 సివిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్, రెండు ఎలక్ట్రికల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ పోస్టులు సహా 472 కొత్త పోస్టులను ఖరారు చేశారు. ఇందుకోసం మొత్తం 328 ఆఫీసులను రాష్ట్రం ఏర్పడిన రోజైన జూన్ 2న ప్రారంభించాలని నిర్ణయించారు.

సమీకృత కలెక్టరేట్ల నిర్మాణం

రాష్ట్రంలోని 30 జిల్లాల్లో రూ.1,649.62 కోట్లతో ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్సెస్(ఐడీఓసీ) నిర్మాణాన్ని చేపట్టింది. ఇప్పటివరకు రూ.1058.04 కోట్ల పనులు పూర్తయ్యాయి. హైదరాబాద్, సంగారెడ్డి, నల్లగొండ కలెక్టరేట్ భవనాలు ఇదివరకే ఉండగా సిద్దిపేట, కామారెడ్డి, హనుమకొండ, రాజన్న సిరిసిల్ల, జనగామ, యాదాద్రి భువనగిరి, వనపర్తి, మేడ్చల్, రంగారెడ్డి, పెద్దపల్లి, నిజామాబాద్, మహబూబ్‌నగర్, జగిత్యాల, వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ కలెక్టరేట్లు ప్రారంభమయ్యాయి. నిర్మల్, గద్వాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, మెదక్, కరీంనగర్‌లో తుదిదశకు చేరుకున్నవి.

అధికారుల క్వార్టర్లు ఇలా..

కలెక్టరేట్‌లతోపాటు కలెక్టర్ బంగ్లా, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, ఇతర జిల్లా అధికారులకు క్వార్టర్స్ నిర్మిస్తున్నారు. ఇప్పటివరకు జగిత్యాల, కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో అందుబాటులోకి వచ్చాయి.

- కలెక్టర్ బంగ్లా 6,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో, జాయింట్ కలెక్టర్ బంగ్లా 3,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ+1గా ఉంటాయి.
- జిల్లా రెవెన్యూ అధికారి క్వార్టర్లను 2,130 చదరపు అడుగుల విస్తీర్ణం, జిల్లాస్థాయి అధికారులకు 1,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో డిజైన్ చేశారు.

ఎమ్మెల్యేల నివాస–కార్యాలయ భవనాలు

ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండేలా అన్ని నియోజకవర్గాల్లో రూ.139 కోట్లతో రెసిడెన్షియల్ కమ్ ఆఫీస్ భవనాల నిర్మాణం చేపట్టారు. 112 భవనాలను మంజూరుచేయగా, 95 ఇప్పటికే పూర్తయ్యాయి. మిగిలిన వాటి పనులు పురోగతిలో ఉన్నాయి.

అనీస్–ఉల్–గుర్బా

అనాథలైన మైనారిటీ బాలురు, బాలికల కోసం 39 కోట్లతో నాంపల్లిలో అనీస్–ఉల్–గుర్బా పేరుతో ఓ అనాథ శరణాలయాన్ని నిర్మిస్తున్నది. ఇందులో ఆఫీసు కార్యాలయంతోపాటు బాలురు, బాలికలకు విడివిడిగా వసతి గృహాలుంటాయి.

సమీకృత కలెక్టరేట్ భవనాల విశేషాలు

- సుమారు 1.39–1.59 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ+2గా డిజైనింగ్
- 46 శాఖలు కొలువుదీరే విధంగా తగినన్ని గదులు
- మొదటి అంతస్థులో జిల్లా మంత్రి చాంబర్
- అత్యవసర సమయాల కోసం హెలిప్యాడ్
- కనీసం 100 మంది పట్టేలా సెమినార్ హాల్, ఆధునిక వీడియో కాన్ఫరెన్స్ హాల్
- 500 మంది కూర్చునేలా సమావేశ మందిరం



రీజనల్ రింగ్ రోడ్డు

హైదరాబాద్ శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతున్నది. జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో పనులు చేపడుతుండగా, రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణకు అవసరమైన నిధులను భరిస్తున్నది. దీని వల్ల ట్రాఫిక్ రద్దీ తగ్గటంతో పాటు జిల్లాల నుండి హైదరాబాద్‌కు మెరుగైన రవాణా సౌకర్యం కలగనున్నది. ప్రస్తుత ఔటర్ రింగ్ రోడ్‌కు 30 కిలోమీటర్ల అవతల 340 కిలోమీటర్ల పొడవున రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేపడుతుండగా, భూసేకరణకు ఇటీవలే రూ.100 కోట్లు మంజూరు చేసింది.



వనపర్తి జిల్లా సమీకృత కలెక్టరేట్



వనపర్తి జిల్లా ఎస్పీ ఆఫీస్

జారీచేసిన వారు: కమిషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ



దశ దిశలా.. తెలంగాణ వికాస హేల



విశ్వ నగర దృశ్యం

తొమ్మిదేండ్లలో అగ్రగామిగా జీహెచ్‌ఎంసీ

ప్రజా రవాణాలో విప్లవాత్మక మార్పులు

..నా తెలంగాణ

ఎస్‌ఆర్‌డీపీతో ట్రాఫిక్ సమస్యలకు చెక్.. తొమ్మిదేండ్లలో సిగ్నల్‌రహితంగా 35 ప్రాంతాలు

హైదరాబాద్ : దేశంలో ఐదో పెద్ద నగరం.. నాలుగు జిల్లాల పరిధి.. ఐదు పార్లమెంట్ స్థానాలు.. 25 అసెంబ్లీ నియోజకవర్గాలు.. కోటికిపైగా జనాభా.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్వరూపమిది. ఇంతటి మహానగరానికి మౌలిక సదుపాయాలు కల్పించటం అంటే మాటలా.. అలాంటిది హైదరాబాద్‌ను దేశంలో అగ్రభాగాన నిలిపింది తెలంగాణ ప్రభుత్వం. తొమ్మిదేండ్లలోనే బెస్ట్ సిటీగా మార్చి ప్రపంచ దేశాలను హైదరాబాద్ వైపు తిప్పింది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు జీహెచ్‌ఎంసీ విశేష కృషి చేస్తున్నది. సిగ్నల్‌రహిత రవాణా, మెరుగైన రోడ్డు వ్యవస్థ, లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపు నివారణ, సామాజిక అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నది. ఈ విషయంలో ప్రభుత్వ సహకారం, రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ వ్యూహాలు కీలకంగా మారుతున్నాయి. కేటీఆర్ మార్గదర్శకత్వంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు, కమిషనర్ డీఎస్ లోకేశ్ కుమార్ బృందంగా జీహెచ్‌ఎంసీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నది. తొమ్మిదేండ్లలో జీహెచ్‌ఎంసీ గణనీయమైన ప్రగతి సాధించింది. 2014 నుంచి రూ.7,644.55 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టింది. ముంబై, బెంగళూరు, ఢిల్లీ నగరాలకు దీటుగా అభివృద్ధిలో దూసుకుపోతున్నది.

మత ఘర్షణలు..
అల్లర్లు, హత్యలు..
ఉగ్ర దాడులు..
దొంగతనాలు, దోపిడీలు..
ఇదీ ఒకప్పటి హైదరాబాద్

ఐటీ ఫ్రెండ్లీ సిటీ..
వర్క్ ఫ్రెండ్లీ సిటీ..
బిజినెస్ ఫ్రెండ్లీ సిటీ..
లివింగ్ ఫ్రెండ్లీ సిటీ..
ఇదీ ఇప్పటి హైదరాబాద్

వరద ముంపునకు శాశ్వత పరిష్కారం

వందేండ్ల తర్వాత 2020 అక్టోబర్‌లో కురిసిన వర్షాలు నగర జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. వరద ముంపునకు శాశ్వత పరిష్కారం చూపాలని సర్కారు సంకల్పించింది. వ్యూహాత్మక నాలా అభివృద్ధి పథకం (ఎస్‌ఎన్‌డీపీ) తొలి విడతకు శ్రీకారం చుట్టింది. నాలాల అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నది. ఒకటి, రెండు చోట్ల మినహా రూ.985.45 కోట్ల పనులు 85 శాతం మేర పూర్తయ్యాయి. చార్మినార్, ఎల్బీనగర్, ముషీరాబాద్, కుత్బుల్లాపూర్, సికింద్రాబాద్, రాజేంద్రనగర్ పరిధిలో 100 శాతం పనులు పూర్తయ్యాయి. 13 చోట్ల నాలా అభివృద్ధి పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఎస్ఎన్‌డీపీ రెండో దశలో రూ.5,135.15 కోట్లతో అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేశారు. ఇందులో జీహెచ్‌ఎంసీకి సంబంధించి రూ.2,141.22 కోట్లతో 148 పనులు, రూ.2,993.93 కోట్లతో శివారులోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధుల్లో 267 చోట్ల పనులు చేపట్టేందుకు ప్రతిపాదించారు. ప్రభుత్వ పరిపాలన అనుమతులు రాగానే పనులు ప్రారంభం కానున్నాయి.

పేదలకు అక్షయపాత్రగా రూ.5 భోజనం

ఆకలితో ఏ ఒక్కరూ అలమటించకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.5కే భోజనం అందిస్తున్నది. అన్నపూర్ణ భోజన పథకం ద్వారా 10.50 కోట్ల మందికిపైగా భోజనం అందించారు. ఇందుకోసం రూ.210 కోట్లు ఖర్చు చేశారు. 2014 మార్చి 1న 8 కేంద్రాలతో ప్రారంభమైన క్యాంటీన్లు.. 150కి చేరాయి. ప్రతి రోజు 45 వేల భోజనాలు అందిస్తున్నారు.

ఎస్‌ఆర్‌డీపీకి అడుగులు ఇలా..

జీహెచ్‌ఎంసీ 2015లో ఎస్‌ఆర్‌డీపీని ప్రారంభించింది. రూ.26 వేల కోట్ల అంచనా వ్యయంతో నగరంలోని వివిధ రద్దీ జంక్షన్లలో సిగ్నల్ ఫ్రీ రవాణా మార్గాలు ఏర్పాటు చేసి ప్రయాణ సమయాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

ఎస్‌ఆర్‌డీపీ అసలు స్వరూపం (కి.మీ.)

ప్రాజెక్టు	పొడవు
7 స్కైవేలు	135
11 మేజర్ కారిడార్స్	166
68 మేజర్ రోడ్స్	348
ఇతర రోడ్లు	1400
గ్రేడ్ సెపరేటర్స్	54

చెత్త నుంచి 100.5 మెగావాట్ల విద్యుత్తు

చెత్తతో సంపద సృష్టించేందుకు జీహెచ్‌ఎంసీ విడతలవారీగా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను నెలకొల్పుతున్నది. జవహర్‌నగర్‌లో 19.5 మెగావాట్ల విద్యుత్తు ప్లాంట్‌ను స్థాపించగా, ఇటీవల సామర్థ్యాన్ని 24 మెగావాట్లకు పెంచారు. ఇక్కడే మరో 24 మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా ప్లాంటు ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఒక్క జవహర్‌నగర్‌లోనే 48 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి జరగనున్నది. ఇప్పటి వరకు 6.35 లక్షల ఆర్‌డీఎఫ్ వినియోగించి 225 మెగా యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు. దుండిగల్‌లో 14.5 మెగావాట్ల విద్యుత్తు ప్లాంట్ త్వరలోనే అందుబాటులోకి రానున్నది. సంగారెడ్డి జిల్లా ప్యారానగర్‌లో జీహెచ్‌ఎంసీ ద్వారా 15 మెగావాట్ల విద్యుత్తు ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించారు. బీబీ నగర్‌లో 11 మెగావాట్ల వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం పూర్తయింది. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ద్వారా మొత్తం 100.5 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నది. జవహర్‌నగర్‌లో కాలుష్య శుద్ధి ప్లాంటును ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చారు.



బహు ప్రయోజనాల లింకు రోడ్లు

ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రయాణ దూరం తగ్గించటమే లక్ష్యంగా ప్రభుత్వం రహదారులను అభివృద్ధి చేస్తున్నది. ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున లింక్ రోడ్లను నిర్మిస్తున్నది. రూ.2,140 కోట్లతో హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్‌ఆర్‌డీసీఎల్) లింకు రోడ్లను అభివృద్ధి చేస్తూ ట్రాఫిక్‌రహిత నగరంగా తీర్చిదిద్దుతున్నది. తొలి విడతలో రూ.275.53 కోట్లు ఖర్చు చేసి 22 చోట్ల కలిపి 24.30 కిలోమీటర్ల మేర లింకు రోడ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. కోర్ సిటీలోనూ రూ.207.26 కోట్లతో 20.16 కిలోమీటర్ల మేర పనులు చేపట్టగా, 70 శాతం పనులు పూర్తయ్యాయి. తాజాగా ఫేజ్-3కి శ్రీకారం చుట్టారు. 50 రోడ్లను 120.92 కిలోమీటర్ల మేర నిర్మించేందుకు రూ.1,500 కోట్లతో పనులు చేపట్టారు. శివారు మున్సిపాలిటీల్లో పనులు పట్టాలెక్కగా, మిగిలినచోట టెండర్ దశలో ఉన్నాయి. వచ్చే 50 ఏండ్ల వరకు ట్రాఫిక్ సాఫీగా సాగిపోయేలా రోడ్ నెట్‌వర్క్‌ను హెచ్‌ఆర్‌డీసీఎల్ అభివృద్ధి చేస్తున్నది.

భవన వ్యర్థాలకు ఓ అర్థం

భవన నిర్మాణాల వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి రీయూజ్‌లోకి తీసుకొచ్చేందుకు నగరం నలువైపులా నాలుగు చోట్ల ప్రభుత్వం (కన్‌స్ట్రక్షన్స్ అండ్ డిమాలిషన్) ప్లాంట్‌ను నెలకొల్పాలని నిర్ణయించింది. జీహెచ్‌ఎంసీ సారథ్యంలో 'రీ సస్టైనబులిటీ సంస్థ (రాంకీ) ఆధునిక వెట్ టెక్నాలజీతో 2020 నవంబర్‌లో జీడిమెట్ల కేంద్రం, 2021 జూన్‌లో ఫతుల్లాగూడ కేంద్రం అందుబాటులోకి వచ్చాయి. సికింద్రాబాద్ జోన్ వైపు శామీర్‌పేట మండలం తూంకుంట, చార్మినార్ జోన్‌వైపు శంషాబాద్ మండలం సాతంరాయికుంటలోని యూనిట్లు ఒక్కోటి 500 మెట్రిక్ టన్నులను రీసైక్లింగ్ చేస్తున్నాయి. జీహెచ్‌ఎంసీ పరిధిలో 2,000 మెట్రిక్ టన్నుల వ్యర్థాల రీసైక్లింగ్ సామర్థ్యం ప్లాంట్లు ఉంటాయి.

పాదచారులకు రక్షణ

పాదచారుల భద్రత, ప్రమాదాల నివారణకు ఈ ఏడాది రూ.32.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 10 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. మదీనాగూడ, మియాపూర్, పంజాగుట్ట, బాలానగర్, సికింద్రాబాద్, రాజేంద్రనగర్, నేరెడ్‌మెట్ బస్టాండ్, ఈఎస్ఐ హాస్పిటల్ ఎర్రగడ్డలో ఇవి అందుబాటులోకి వచ్చాయి.

వంద శాతం ఇంటింటి చెత్త సేకరణ

జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రతి రోజు ఆరు వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి. వీటిని 4,500 స్వచ్ఛ ఆటోల ద్వారా ఇంటింటి నుంచి, కమర్షియల్ ప్రాంతాల నుంచి సేకరిస్తున్నారు. వీటిని నగరంలోని 17 ట్రాన్స్‌ఫర్ స్టేషన్లకు తరలిస్తున్నారు.

నిరుపేదలకు ఆత్మగౌరవ ఇండ్లు

నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకాలన్న సీఎం కేసీఆర్ ఆశయం త్వరలో నెరవెరబోతున్నది. జీహెచ్‌ఎంసీ పరిధిలో 111 ప్రాంతాల్లో లక్ష రెండు పడకల గదుల ఇండ్లను మంజూరు చేశారు. అందులో 109 ప్రాంతాల్లో 98,576 గృహాల నిర్మాణాలను చేపట్టారు. ఇప్పటి వరకు 68 లొకేషన్లలో 67,782 రెండు పడకల గదులు పూర్తయ్యాయి. అందులో 29 ప్రాంతాల్లో 6 వేల గృహాలు పంపిణీ చేశారు. ఇంకా 30,794 గృహాల నిర్మాణాలు తుదిదశలో ఉన్నాయి. మరో రెండు చోట్ల 1,424 గృహాలు వివిధ కారణాలతో పనులు ప్రారంభించలేదు.

147% పెరిగిన అటవీ విస్తీర్ణం

తెలంగాణకు హరితహారంలో భాగంగా హైదరాబాద్ మహానగర పరిధిలో 147 శాతం అటవీ విస్తీర్ణం పెరిగింది. గతంలో 33.15 చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం ఉండగా, ప్రస్తుతం 81.81 చదరపు కిలోమీటర్లకు పెరిగిందని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించినట్లు జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. యాదాద్రి మోడల్ మియావాకి, వర్టికల్, థీమ్ పార్కులు, మెరిడియన్, అవెన్యూ ప్లాంటేషన్, జంక్షన్ సుందరీకరణ, ట్రీ పార్క్‌ల లాంటి సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. 2020లో హైదరాబాద్‌కు ట్రీ సిటీ ఆఫ్ వరల్డ్ గుర్తింపు దక్కింది.



రహదారుల అభివృద్ధిలో వ్యూహాత్మకం

జీహెచ్‌ఎంసీలో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకాన్ని చేపట్టిన ప్రభుత్వం అనతి కాలంలోనే రవాణా వ్యవస్థను సిగ్నల్ రహితంగా మార్చింది. తొలి విడతలో రూ.5,937 కోట్లతో 48 చోట్ల ఎస్‌ఆర్‌డీపీ ప్రాజెక్టులతో తొమ్మిదేండ్లలోనే 35 చోట్ల (రూ.3,248.53 కోట్లు) ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, ఆర్వోబీలు, ఆర్‌యూబీలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మరో 13 చోట్ల రూ.3,515.33 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయి.

ఎస్‌ఆర్‌డీపీ ప్రాజెక్టు విజయాలు:

- హైదరాబాద్ జనాభా 1.15 కోట్లు (అంచనా)
- నగరంలో 1.36 కోట్ల మంది ప్రయాణిస్తున్నారు. 1.08 కోట్ల మంది వాహనాల ద్వారా ప్రయాణిస్తున్నారు.
- సీటీఎస్ అధ్యయనం ప్రకారం 10.92 కిలోమీటర్లు సగటున ప్రయాణం చేస్తున్నారు.
- ఎస్‌ఆర్‌డీపీ ప్రాజెక్టు కంటే ముందు గంటకు సగటు ప్రయాణ వేగం 14.16 కిలోమీటర్లుగా ఉన్నది.
- ఎస్‌ఆర్‌డీపీ ప్రాజెక్టు వచ్చాక సగటు ప్రయాణ వేగం 16.34 కిలోమీటర్లకు పెరిగింది.
- 2014లో 44.71 లక్షల వాహనాలు రిజిస్టర్ కాగా, 2023 నాటికి 77.65 లక్షల వాహనాలు రిజిస్టర్ అయి ఉన్నాయి. ఏటా వృద్ధి రేటు 18 శాతంగా ఉన్నది.
- 18,700 కిలోమీటర్ల మేరలో రహదారి వ్యవస్థ ఉన్నది.
- ఎస్‌ఆర్‌డీపీ రోడ్లతో ప్రతి రోజు ఆదా అవుతున్న మొత్తం రూ.55.48 కోట్లు. ఈ లెక్కన ఏడాదికి రూ.16,644 కోట్లు ఆదా అవుతున్నది.

గర్వించేలా సామాన్యుడి వేడుక

పేదలు కూడా పెద్ద పెద్ద ఫంక్షన్ హాళ్లలో పెండ్లిళ్లు చేసుకోవాలనే కోరికను జీహెచ్‌ఎంసీ నేరవేర్చుతున్నది. రూ.95.70 కోట్ల అంచనా వ్యయంతో 25 మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల నిర్మాణం చేపట్టగా అందులో రూ.30.10 కోట్ల వ్యయంతో 9 ఫంక్షన్ హాళ్లు అందుబాటులోకి వచ్చాయి. రూ.31.89 కోట్ల విలువైన 9 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ ఫంక్షన్ హాళ్లలో అత్యాధునిక కిచెన్, పార్కింగ్ సౌకర్యం, తాగు నీటి వసతి, పెళ్లి కూతురు, పెళ్లి కుమారుడు బట్టలు మార్చుకునేందుకు గదులు, ప్రత్యేక స్నానాల గదులు, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాల్, రెండంతస్థుల భవనాలు నిర్మించారు.

మైండ్‌స్పేస్ జంక్షన్

బై డైరెక్షన్ ఫ్లైఓవర్, బై డైరెక్షన్ అండర్‌పాస్ నిర్మాణం జరిగింది. మైండ్‌స్పేస్ జంక్షన్, టీఐఎస్ ఫ్లై ఓవర్‌తో పాటు అండర్‌పాస్‌ల నిర్మాణంతో ట్రాఫిక్ తగ్గింది. ఐటీ కారిడార్‌లో అత్యంత రద్దీగా ఉండే జంక్షన్లలో ఇది ప్రధాన కారిడార్.

బయో డైవర్సిటీ జంక్షన్


బయో డైవర్సిటీ జంక్షన్ 1, 2 లెవల్ ఫ్లైఓవర్‌తో గచ్చిబౌలి నుంచి జేఎన్టీయూ వరకు, గచ్చిబౌలి నుంచి మెహిదీపట్నం వరకు ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.

మాదాపూర్ కేబుల్ బ్రిడ్జి

ఇనార్బిట్ మాల్ సమీపంలో మాదాపూర్ వద్ద నిర్మించిన దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి ప్రపంచంలోనే అతిపొడవైన 233 మీటర్ల సింగిల్ స్పాన్ కలిగిన ఎక్స్‌ట్రా డోస్డ్ కేబుల్ స్టేడ్ బ్రిడ్జి. 'మేక్ ఇన్ ఇండియా'ను దృష్టిలో పెట్టుకొని ఈ వంతెన పూర్తిగా ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) పద్ధతిలో ఎల్‌అండ్‌టీ సంస్థ చేపట్టింది. దీని వల్ల ఇతర ప్రాంతాల నుంచి మాదాపూర్‌కు లింక్ ఏర్పడింది. హైదరాబాద్‌లో తొలి వేలాడే వంతెనగా నిలిచింది.



ఎల్బీనగర్ ఫ్లైఓవర్, అండర్‌పాస్



ఎల్బీనగర్, నాగోల్, కామినేని జంక్షన్, బైరామల్‌గూడ జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్‌తో ఉప్పల్ నుండి విమానాశ్రయం వరకు ప్రయాణికులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా 30 కిలోమీటర్ల మేర ప్రయాణం సజావుగా సాగుతుంది

శిల్పా లేఅవుట్ ఫ్లైఓవర్

ఓఆర్ఆర్ నుండి హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ వరకు అనుసంధానం చేస్తూ అందుబాటులోకి వచ్చిన ఈ ఫ్లై ఓవర్ ఐటీ రంగంతో పాటు స్థానికవాసులకు ఉపశమనం లభించింది.

షేక్‌పేట ఫ్లైఓవర్

ఓయూ కాలనీ ఫ్లైఓవర్ నాలుగు జంక్షన్లను దాటుతుంది. రేతిబౌలి నుంచి గచ్చిబౌలి వరకు ట్రాఫిక్‌కు ఉపశమనం లభించింది. మెహిదీపట్నం ఇన్నర్ రింగ్ రోడ్డు నుంచి ఓఆర్ఆర్ గచ్చిబౌలికి కలుపుతూ ఈ నిర్మాణం జరిగింది. కోర్ సిటీతో పాటు ఐటీ హబ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు ట్రాఫిక్ నుంచి ఉపశమనం కలిగింది.

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ



దశ దిశలా.. తెలంగాణ వికాస హేల



ప్రస్తుతం పడకలు	1,489
అదనపు పడకలు	2,000
మొత్తం	3,489
కేటాయించిన విస్తీర్ణం	33 ఎకరాలు
ప్రాజెక్టు వ్యయం	రూ.1571 కోట్లు

అందుబాటులోకి వచ్చే పడకలు

ఆక్సిజన్ బెడ్లు	1,200
పేయింగ్ రూమ్స్	300
ఐసీయూ బెడ్లు	500
మొత్తం	2,000

నిమ్స్ విస్తరణ

నిమ్స్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1,571 కోట్లు ఖర్చు చేస్తున్నది. భవిష్యత్తులో పెరుగనున్న రద్దీ, విస్తృతం కానున్న స్పెషాలిటీ సేవలను దృష్టిలో పెట్టుకొని ఏకంగా ఎనిమిది అంతస్తుల్లో ఓపీ బ్లాక్‌ను నిర్మించనున్నారు. ఎమర్జెన్సీ సేవల కోసం 8 అంతస్తులతో బ్లాక్‌ను నిర్మిస్తున్నారు. ఇన్ పేషెంట్ల కోసం 13 అంతస్తులతో మరో బ్లాక్ ఏర్పాటు చేయనున్నారు. కొత్త భవనంలో మొత్తం 30 ఆపరేషన్ థియేటర్లు ఉంటాయి. 2,000 పడకలు అందుబాటులోకి వస్తుండగా అన్నింటికీ ఆక్సిజన్ సరఫరా ఉంటుంది.



వరంగల్‌లో నిర్మితమవుతున్న మెడికల్ సిటీ

సూపర్ స్పెషాలిటీ దవాఖానలు

సూపర్ స్పెషాలిటీ సేవలంటే ఇప్పటికీ గాంధీ, ఉస్మానియా, నిమ్స్ దవాఖానలే దిక్కు. ఆయా దవాఖానలపై ఒత్తిడి విపరీతంగా పెరిగిపోయింది. దీంతో సూపర్ స్పెషాలిటీ సేవలను పెంచాలని, అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు హైదరాబాద్ నలువైపులా నాలుగు సూపర్ స్పెషాలిటీ దవాఖానలకు శ్రీకారం చుట్టారు. అల్వాల్, గచ్చిబౌలి, ఎల్బీనగర్, సనత్‌నగర్‌లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. వీటికితోడు వరంగల్ హెల్త్ సిటీలో సూపర్ స్పెషాలిటీ దవాఖానను నిర్మిస్తున్నారు. నిమ్స్‌లో అదనంగా 2000 పడకలతో సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌ను నిర్మిస్తున్నారు.

దవాఖాన	పడకలు
టిమ్స్ (4)	4,200
వరంగల్ హెల్త్ సిటీ	2,000
నిమ్స్ విస్తరణ	2,000
మొత్తం	8,200

ఆరోగ్యం.. ఆనందం

..నా తెలంగాణ

బస్తీ దవాఖానలతో సుస్తీ మాయం .. కేసీఆర్ కిట్, అమ్మ ఒడి సూపర్ హిట్

సర్కారు వైద్యంపై పెరిగిన నమ్మకం.. నాలుగు సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు

20 నూతన మెడికల్ కాలేజీలు ఏర్పాటు .. పేదలకు చేరువైన వైద్య విద్య



కేసీఆర్ కిట్‌తో కలిగిన ప్రయోజనాలు

1) అంచనాలకు మించి రిజిస్ట్రేషన్లు

కేసీఆర్ కిట్ పొందాలంటే కచ్చితంగా గర్భిణులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దీంతో రాష్ట్రంలో అంచనాలకు మించి గర్భిణుల నమోదు జరిగింది. హెచ్ఎంఐఎస్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఏఎన్సీ 2021-22లో 108.39 శాతంగా నమోదయ్యాయి. తెలంగాణ ఏర్పడే నాటికి ఏఎన్సీ రిజిస్ట్రేషన్లు దాదాపు 70 శాతం మాత్రమే ఉండేవి.

2) ఏఎన్సీ చెకప్స్‌లోనూ ఆదర్శం

కేసీఆర్ కిట్‌లో.. గర్భిణిగా నమోదై, కనీసం రెండుసార్లు ఏఎన్సీ చెకప్ చేయించుకున్న తర్వాతే మొదటి విడుత నగదు సాయం రూ.3 వేలు అందించాలని నిబంధన ఉన్నది. దీంతో గర్భిణులకు ఏఎన్సీ చెకప్స్ నిర్వహించడంలోనూ తెలంగాణ ముందువరుసలో ఉన్నది. గర్భిణులకు టీటీ, టీటీ బూస్టర్ వేయడంలోనూ తెలంగాణ 91 శాతంతో టాప్ రాష్ట్రాల్లో నిలిచింది.

3) 100 శాతం సురక్షిత ప్రసవాలు

రాష్ట్రంలో ప్రసవాలు వంద శాతం దవాఖానల్లోనే జరుగుతున్నాయి. తద్వారా దేశంలోని ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. 2015లో 33 శాతంగా ఉండేవి. అంతేకాదు.. 2022లో ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు 61 శాతం నమోదయ్యాయి. ఇది ప్రైవేట్ కన్నా 20 శాతం అధికం.

4) అతితక్కువ అబార్షన్లు

కేసీఆర్ కిట్‌లో భాగంగా గర్భిణుల నమోదు అనంతరం వైద్య సిబ్బంది ఏఎన్సీ చెకప్‌ల ద్వారా వారి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అవసరమైన మందులు అందజేస్తున్నారు. పౌష్టికాహారం, ఎలాంటి వ్యాయామాలు చేయాలి? వంటి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఫలితంగా అతి తక్కువ అబార్షన్లు నమోదవుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది.

5) తగ్గిన మాతాశిశు మరణాలు

మాతృమరణాల (ఎంఎంఆర్) తగ్గింపులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది. మరణాల తగ్గుదల రేటులో మాత్రం దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే (ఎస్ఆర్ఎస్) నివేదిక ప్రకారం ఎంఎంఆర్ 43కు తగ్గింది.

6) ఆరోగ్యంగా శిశువులు

తెలంగాణలో 93.8 శాతం మంది పిల్లలు సరైన బరువుతో పుడుతున్నట్టు హెచ్ఎంఐఎస్ నివేదిక తెలిపింది. 81 శాతం మంది పిల్లలకు ముర్రుపాలు అందుతున్నట్టు తెలిపింది. రాష్ట్రంలో 100 శాతం పిల్లలకు టీకాలు వేసినట్టు కేంద్రం అనేకసార్లు స్పష్టం చేసింది.

అమ్మ ఒడి వాహనాలు



గర్భిణులు సురక్షితంగా ఇంటి నుంచి దవాఖానలకు వెళ్లి, పరీక్షలు చేయించుకొని తిరిగి రావాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ అమ్మ ఒడి వాహనాలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో ప్రస్తుతం 300 వాహనాలు ఉన్నాయి. ఇవి రోజూ వేల మంది గర్భిణులకు సురక్షిత ప్రయాణం కల్పిస్తూ, రవాణా ఖర్చును తగ్గిస్తున్నాయి.

తెలంగాణలో వైద్యారోగ్యం ఎట్లున్నది?
బడ్జెట్ లెక్కల్లో చెప్పాలంటే..
12 వేల కోట్ల కేటాయింపులే చెప్తాయి
పథకాల పేర్లలో చెప్పాలంటే..
కేసీఆర్ కిట్, అమ్మ ఒడి పేర్లు చాలు
స్కానింగ్ పరిభాషలో చెప్పాలంటే..
టిఫా, ఎన్సీడీ, టీ-డయాగ్నస్టిక్స్‌కు తెలుసు
దవాఖానల రూపంలో చెప్పాలంటే..
బస్తీ దవాఖానల్లో కనిపిస్తున్నది!
సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు చూపిస్తున్నయి!!
మరీ అంతగా కావాలంటే..
మెడికల్ కాలేజీలను అడగొచ్చు!
డయాలసిస్ రోగులను అడగొచ్చు!!
కంటివెలుగు లబ్ధిదారులనూ అడగొచ్చు!!!

హైదరాబాద్: ఉమ్మడి రాష్ట్రంలో కునారిల్లిన వైద్యారోగ్య రంగం స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్లలోనే దేశానికి ఆదర్శంగా ఎదిగింది. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనంలో అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలు, వినూత్న కార్యక్రమాలు ప్రజావైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయి. ఫలితంగా ఒకప్పుడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అని పాడుకున్న రోజుల నుంచి.. నేను పోత బిడ్డో సర్కారు దవాఖానకు అని సంబురంగా వెళ్లే రోజులు వచ్చాయి. ఒక్క రూపాయి ఖర్చు కాకుండా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుతున్నాయి. ఇదే సమయంలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అనేక రికార్డులను, కేంద్ర ప్రభుత్వం నుంచి పదుల సంఖ్యలో అవార్డులను, ప్రశంసలను దక్కించుకున్నది. వైద్యారోగ్యశాఖ మంత్రిగా తన్నీరు హరీశ్‌రావు బాధ్యతలు చేపట్టిన తర్వాత వైద్యరంగ సంస్కరణలు మరింత ఊపందుకున్నాయి. రాకెట్ వేగంతో నిర్ణయాలు తీసుకుంటూ, అదే స్థాయిలో పనులు పరుగులు పెడుతున్నాయి. రికార్డు సమయంలో అందుబాటులోకి వస్తున్నాయి.



ఆరోగ్య మహిళ

> 'మహిళ ఆరోగ్యం.. ఇంటికి సౌభాగ్యం' అని నమ్మిన సీఎం కేసీఆర్ మహిళల ఆరోగ్యం కోసం 'ఆరోగ్య మహిళ' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ కార్యక్రమం అమలవుతున్నది. తర్వాత దశల వారీగా 1,200 కేంద్రాలకు విస్తరించనున్నారు. మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందిస్తున్నారు.

8 రకాల పరీక్షలు ఇవే..

1. మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలు
2. ఓరల్, సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ల స్క్రీనింగ్
3. థైరాయిడ్ పరీక్ష, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించడం. అయోడిన్ సమస్య, ఫోలిక్ యాసిడ్, ఐరన్ లోపంతోపాటు, విటమిన్ బీ12, విటమిన్ డీ పరీక్షలు చేసి చికిత్స, మందులు అందజేస్తారు.
4. మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ వ్యాధుల పరీక్షలు చేస్తారు.
5. మెనోపాజ్ పరీక్షలు చేస్తారు. అవసరమైన వారికి హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీచేసి, కౌన్సెలింగ్ ఇస్తారు.
6. నెలసరి, సంతాన సమస్యలుంటే పరీక్షలు చేసి వైద్యం అందిస్తారు. అవసరమైతే అల్ట్రాసౌండ్ చేస్తారు.
7. లైంగిక సంబంధ అంటువ్యాధుల పరీక్షలు చేసి అవగాహన కలిగిస్తారు. అవసరమైన వారికి వైద్యం అందిస్తారు.
8. బరువు నియంత్రణ, యోగా, వ్యాయామం వంటి వాటిపై అవగాహన కల్పిస్తారు.

నార్మల్ డెలివరీలకు ప్రోత్సాహకం

అనవసర సిజేరియన్లను తగ్గించేందుకు టీమ్ బేస్డ్ ఇన్సెంటివ్‌ను ప్రారంభించింది. గతంలో ఉన్న సీ-సెక్షన్లకు ఇన్సెంటివ్ ఇచ్చే విధానం రద్దు చేసి నార్మల్ డెలివరీలు చేస్తే రూ.3 వేల ప్రోత్సాహకం అందిస్తున్నది.

డైట్, శానిటేషన్ చార్జీల పెంపు

రోగులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం డైట్ చార్జీలను రెట్టింపు చేసింది. గతంలో రూ. 40 ఉండగా రూ.80కి పెంచింది. దీనికి ఏటా రూ. 43.5 కోట్లు ఖర్చు చేస్తున్నది. శానిటేషన్ చార్జీలను ఒక్కో బెడ్‌కు రూ.5,000 నుంచి రూ.7,500కు పెంచింది. ఇందుకు ఏటా రూ.338 కోట్లు వెచ్చిస్తున్నది. హైదరాబాద్‌లోని 18 ప్రముఖ దవాఖానల్లో రోగి సహాయకులకు రూ.5కే 3 పూటల భోజనం అందిస్తున్నది.

ఆయుష్.. భేష్



రాష్ట్ర ఆయుష్ విభాగం మెరుగైన పనితీరును కనబరుస్తున్నది. గత ఏడాది ఆయుష్ విభాగం ద్వారా 23 లక్షలకుపైగా మంది చికిత్స పొందారు. ప్రస్తుతం ఆయుష్ పరిధిలో 4 ఆయుర్వేద దవాఖానలు, 3 హోమియో దవాఖానలు, 3 యునాని, ఒక నేచురోపతి దవాఖానలు ఉన్నాయి. 5 టీచింగ్ దవాఖానలు, ఒక డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్, రాష్ట్రవ్యాప్తంగా 440 ఆయుష్ డిస్పెన్సరీలు ఉన్నాయి.

కేసీఆర్ కిట్.. బంపర్ హిట్

కేసీఆర్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మాతాశిశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కేసీఆర్ కిట్లు, అమ్మ ఒడి వాహనాలు వంటి పథకాలను ప్రవేశపెట్టారు. ఏఎన్సీ చెకప్స్ విషయంలో పటిష్ఠమైన కార్యాచరణ రూపొందించారు. ఆరోగ్య లక్ష్మి పేరుతో గర్భిణులకు పోషకాహారం అందించారు. కేసీఆర్ కిట్ బంపర్ హిట్ అయ్యింది. కేసీఆర్ కిట్‌తో ఇప్పటివరకు 13.91 లక్షల మంది లబ్ధి పొందగా, ప్రభుత్వం రూ.1,420 కోట్లు ఖర్చు చేసింది.

ఎన్సీడీ స్క్రీనింగ్

రోగాలను ముందుగా గుర్తించి, తద్వారా చికిత్స అందించేందుకు వీలుగా రాష్ట్రంలో ఎన్సీడీ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నది. గత ఏడాది చివరి నాటికి 1.48 కోట్ల మందికి స్క్రీనింగ్ జరిగింది. క్యాన్సర్ స్క్రీనింగ్‌కు పరికరాలను అందుబాటులో ఉంచారు. పరికరాలు నిరంతరాయం పనిచేసేందుకు ఎక్విప్‌మెంట్ మెయింటెనెన్స్ ప్రోగ్రాంను ప్రభుత్వం అమలు చేసింది.



రికార్డు స్థాయి బడ్జెట్ కేటాయింపులు

సీఎం కేసీఆర్ వైద్యారోగ్య రంగంపై ప్రత్యేక దృష్టిసారించారు. ఏటికేడు బడ్జెట్ కేటాయింపులు పెంచుతూ వచ్చారు. 2015-16లో వైద్యారోగ్యశాఖకు రూ.4,932 కోట్లు కేటాయించగా, 2023-24 బడ్జెట్‌లో ఏకంగా రూ.12,364 కోట్లు కేటాయించారు. ఎనిమిదేండ్లలోనే హెల్త్ బడ్జెట్ ఏకంగా రెండున్నర రెట్లు పెరిగింది. పెద్ద రాష్ట్రాల్లో తలసరి వైద్య బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ దేశంలోనే తొలి స్థానంలో నిలిచింది. ఈ ఏడాది తలసరి కేటాయింపు రూ.3,532గా నమోదైంది.

రెండో విడత ప్రభుత్వంలో కేటాయింపులు ఇలా..

సంవత్సరం	రూ.కోట్లలో
2019-20	5,783.9
2020-21	6,373.5
2021-22	6,487.6
2022-23	11,440.0
2023-24	12,364.0

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు

- కేసీఆర్ కిట్
- అమ్మ ఒడి వాహనాలు
- కేసీఆర్ న్యూట్రిషన్ కిట్
- ఎన్సీడీ కిట్
- తెలంగాణ డయాగ్నస్టిక్స్
- రోగి సహాయకులకు భోజనం
- బస్తీ దవాఖానలు
- పీహెచ్‌సీల్లో లైవ్ కెమెరాలు
- టిఫా స్కానింగ్
- టీమ్ బేస్డ్ ఇన్సెంటివ్
- డైట్, శానిటేషన్ చార్జీలు డబుల్
- టెలి కన్సల్టెన్సీ, టెలి మానస్ సేవలు
- ఎక్విప్‌మెంట్ మెయింటెనెన్స్ పాలసీ

కంటివెలుగు

అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంతో సీఎం కేసీఆర్ కంటివెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక కంటి పరీక్షల కార్యక్రమం. 2018 ఆగస్టు 15న మొదటి విడత ప్రారంభమైంది. 1.54 కోట్ల మందికి కంటిపరీక్షలు చేసి, 40 లక్షల మందికి కండ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ ఏడాది జనవరి 18న రెండో విడత కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించగా, 80 రోజుల్లోనే కోటిన్నర మందికి పరీక్షలు నిర్వహించి, 38.60 లక్షల మందికి కండ్లద్దాలు పంపిణీ చేశారు.

టీ డయాగ్నస్టిక్స్

ప్రభుత్వం టీ డయాగ్నస్టిక్స్‌ను ప్రారంభించి 57 రకాల రోగ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా చేస్తున్నది. రాష్ట్రంలోని అన్ని దవాఖానల్లో ఓపీ, ఐపీ పేషెంట్లకు కలిపి గత ఏడాది రోజుకు 42 లక్షల టెస్టులు నిర్వహించినట్టు అధికార వర్గాలు తెలిపాయి.

నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్‌లో అగ్రస్థానం

నీతి ఆయోగ్ విడుదల చేసిన 2021 'హెల్త్ ఇండెక్స్'లో ఓవరాల్ ర్యాంకింగ్స్‌లో తెలంగాణ 3వ స్థానంలో, పురోగతిలో మొదటి స్థానంలో, వ్యాక్సినేషన్, ప్రసవాల పురోగతిలో టాప్‌లో నిలిచింది.



టిఫా స్కానింగ్ యంత్రాలు

గర్భిణుల్లో 10 శాతం మంది టిఫా స్కానింగ్ చేయించుకోవాల్సిన అవసరం ఉంటుందని గణాంకాలు చెప్తున్నాయి. ప్రభుత్వ దవాఖానల్లో ఈ యంత్రాలు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్‌ను ఆశ్రయిస్తున్నారని గుర్తించిన సీఎం కేసీఆర్.. రెండు నెలల్లోనే 44 దవాఖానల్లో 56 యంత్రాలను అందుబాటులోకి తెచ్చారు. దీంతో గర్భిణులకు ఒక్కో స్కానింగ్‌కు రూ.2,000 వరకు ఆదా అవుతున్నది.

22 ఎంసీహెచ్‌లు

రాష్ట్ర ప్రభుత్వం రూ.407 కోట్లతో 22 ఎంసీహెచ్‌లను ఏర్పాటు చేసింది. దేశంలోనే మొదటిసారిగా నిమ్స్‌లో సూపర్ స్పెషాలిటీ ఎంసీహెచ్‌ను తీసుకురానున్నారు.

క్యాథ్‌ల్యాబ్‌లు

గుండెపోట్లను గుర్తించి చికిత్స అందించేందుకు స్టెమీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఉస్మానియా, గాంధీ, వరంగల్ ఎంజీఎం, రిమ్స్ ఆదిలాబాద్, ఖమ్మంలో క్యాథ్‌ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. వీటితోపాటు 74 ఉపకేంద్రాల ద్వారా ఈసీజీలు తీస్తున్నారు. మరోవైపు, రాష్ట్రంలోని 27,500 పడకలకు ఆక్సిజన్ సౌకర్యం కల్పించారు. ఆరోగ్య శ్రీ కింద గత ఏడాది 2.59 లక్షల మంది రోగులు లబ్ధి పొందారు. ఎంప్లాయీస్ అండ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం కింద 43,702 మంది లబ్ధి పొందారు.

కేసీఆర్ న్యూట్రిషన్ కిట్

గర్భిణుల్లో పోషకాహారలోపం, రక్తహీనత లేకుండా కాపాడేందుకు ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ పథకాన్ని ప్రారంభించింది. మొదటి దశలో 9 జిల్లాల్లో అమలు చేశారు. 8 రకాల వస్తువులు అందిస్తున్న దీనిని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నారు. 6.8 లక్షల మంది గర్భిణులకు ప్రయోజనం కలుగనున్నది.

ప్రాథమిక వైద్యం మెరుగైంది

గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ప్రాథమికంగా వైద్యం అందించే పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లను ప్రభుత్వం బలోపేతం చేసింది. ఇందులో భాగంగా 43 కొత్త పీహెచ్‌సీ భవనాలను నిర్మిస్తున్నది. ఇందుకు రూ.67 కోట్లు ఖర్చు చేస్తున్నది. దీంతోపాటు రూ.43 కోట్లతో 372 పీహెచ్‌సీల మరమ్మతులు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 1,239 సబ్ సెంటర్లకు భవనాలు నిర్మిస్తున్నది. ఒక్కోదానికి రూ.20 లక్షల చొప్పున ఏకంగా రూ.247 కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నది. అదనంగా 1,497 సబ్ సెంటర్ల భవనాలను రూ.60 కోట్లతో మరమ్మతులు చేయిస్తున్నది. 950 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లను నియమించింది. 3,200 సబ్ సెంటర్లను 'పల్లె దవాఖాన'లుగా అభివృద్ధి చేస్తున్నది.



బస్తీ దవాఖానలు

చిన్న రోగమొచ్చినా ప్రైవేట్ దవాఖానకు వెళ్లే దుస్థితికి బస్తీ దవాఖానలతో ముగింపు కలిగింది. హైదరాబాద్‌లో 350, మున్సిపాలిటీల్లో 150 కలిపి 500 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొన్నది. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 370 బస్తీ దవాఖానలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. మరో 50 బస్తీ దవాఖానలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి.

కొత్త మెడికల్ కాలేజీలు

తెలంగాణ ఏర్పడేనాటికి 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవి. దీంతో సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తెలంగాణ ఏర్పడిన తొలినాళ్లలోనే నాలుగు మెడికల్ కాలేజీలు స్థాపించారు. గత ఏడాది నవంబర్ 15న రాష్ట్రంలోని 8 కొత్త మెడికల్ కాలేజీల్లో తరగతులను సీఎం కేసీఆర్ ప్రారంభించి.. దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది మరో 9 కాలేజీలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటికే 8 కాలేజీలకు ఎన్ఎంసీ అనుమతి లభించింది. అంటే.. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తొమ్మిదేండ్లలోనే 20 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటయ్యాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 25కు పెరిగింది.

కాలేజీలు, సీట్లు పెరిగాయిలా..

విభాగం	2014	ప్రస్తుతం
మెడికల్ కాలేజీలు	5	25
ఎంబీబీఎస్ సీట్లు	850	3,615
పీజీ సీట్లు	515	1,180



డయాలసిస్ కేంద్రాలు

కిడ్నీ సమస్యలు ఉన్నవారికోసం ప్రతి నియోజకవర్గానికి ఒక ఉచిత డయాలసిస్ కేంద్రం ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం వాటి సంఖ్య 102కు చేరింది. ఇప్పటి దాకా 10 వేల మంది ఉచితంగా డయాలసిస్ చేయించుకున్నారు. రోగులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఆసరా పింఛను, ఉచిత బస్‌పాస్ ఇస్తున్నారు.

> ఏటా 150 వరకు కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా చేస్తున్నాం. కిడ్నీ రోగులకోసం ప్రభుత్వం చేస్తున్న రూ.[illegible] కోట్ల ఖర్చులో డయాలసిస్ రోగుల కోసమే రూ.[illegible] కోట్లు ఖర్చు అవుతున్నాయి.



జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ



దశ దిశలా.. తెలంగాణ వికాస హేల



నల్లగొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్

పవర్ హౌస్..

- 2018 జనవరి 1 నుంచి ఎవుసానికి 24 గంటలు
- రూ.39,321 కోట్లతో విద్యుత్తు వ్యవస్థల బలోపేతం
- ఉమ్మడి ఏపీని మించి గరిష్ఠ విద్యుత్తు డిమాండ్
- 2,126 యూనిట్ల తలసరి విద్యుత్తు వినియోగం

నాడు,

గడిగడికి కరెంటు కోతలు..
పరిశ్రమలకు పవర్ హాలిడేలు..
కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు..
తెగిపడిన విద్యుత్తు వైర్లు..
ఎండిపోయిన పొలాలు..
రాలిపోయిన జీవితాలు..

నేడు,

రైతులకు కరెంటు కోతల్లేవు..
రాత్రిపూట పాముకాట్లు లేవు..
కావాల్సినంత ఉచిత కరెంటు..
పండించుకున్నన్ని పంటలు..
విద్యుత్తు వినియోగంలో రికార్డులు..
అదా చేసినందుకు అవార్డులు..

హైదరాబాద్: తెలంగాణ వస్తే అంధకారం అవుతుందని శాపాలు.. విద్యుత్తు వ్యవస్థలు కుప్పకూలిపోతాయని జోస్యాలు.. ఆ శాపం పని చేయలే, ఆ జోస్యం నిజం కాలే. తెలంగాణ వచ్చింది.. విద్యుత్తు వెలుగులు తెచ్చింది. కేవలం ఆరంటే ఆరు నెలల్లోనే గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు 24 గంటల నిరంతరాయ విద్యుత్తును అందించి దేశమే ఆశ్చర్యపోయేలా చేసింది తెలంగాణ. 2014 జూన్ 2 నాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడే నాటికి రాష్ట్రంలో చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. తెలంగాణను అగ్ర స్థానంలోకి చేర్చాలంటే ముందుగా విద్యుత్తు సమస్యను పరిష్కరించాలని నిర్ణయించిన సీఎం కే చంద్రశేఖర్‌రావు అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నారు. రాష్ట్రం ఏర్పడేనాటికి గ్రామాల్లో 12 నుంచి 16 గంటలు, మండల కేంద్రాల్లో 8 నుంచి 12 గంటలు, జిల్లా కేంద్రంల్లో 6 నుంచి 10 గంటలు, రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనూ విద్యుత్తు కోతలు ఉండేవి. ఇక పరిశ్రమలకు వారానికి రెండు రోజులు పవర్ హాలిడేలు. వ్యవసాయం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. పేరుకే 6 గంటలు.. కానీ పగలు రెండు, మూడు విడతల్లో 3 గంటలు.. రాత్రి పూట రెండు, మూడు విడతల్లో 3 గంటల పాటు విద్యుత్తును ఇచ్చేవారు. రైతుల జీవితాలు రాత్రిపూట చేలల్లో, పొలాల్లోనే గడిచేవి.

అప్పట్లో దాదాపు 2,700 మెగావాట్ల విద్యుత్తు లోటు ఉండేది. పంటలు పండక, అప్పుల బాధతో రైతుల ఆత్మహత్యలు అప్పట్లో కామన్. ఈ సమస్యపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించిన సీఎం.. ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావును నియమిస్తూ జీవో నంబర్ 1 విడుదల చేశారు. మొట్టమొదటి సమీక్ష కూడా విద్యుత్తుపైనే. స్వల్ప, దీర్ఘ, మధ్యకాలిక లక్ష్యాలు నిర్దేశించారు. అందులో భాగంగా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ నష్టాలను 16.83 శాతం నుంచి 15.89 శాతానికి తగ్గించారు. 24 గంటల విద్యుత్తును మొదటగా గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు అందించేలా చర్యలు తీసుకున్నారు. తెలంగాణ జెన్‌కో ఆధ్వర్యంలోని విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల్లో ఉత్పత్తిని పెంచారు. అవసరాలకు అనుగుణంగా స్వల్పకాల విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నారు. దీనితోపాటు ఎక్స్ఛేంజీ నుంచి కూడా విద్యుత్తును కొనుగోలు చేశారు. విద్యుత్తు సంస్థల కార్మికులు, ఉద్యోగులు ఏకతాటిపై నిలిచి సొంత రాష్ట్రం కోసం రాత్రిపగలు శ్రమించారు. ముందుగా వ్యవసాయానికి 9 గంటల విద్యుత్తు అందించారు. రోజురోజుకూ విద్యుత్తు సరఫరా, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేస్తూ.. ముందుకు సాగారు.

ఇందుకోసం రూ.39,321 కోట్లు ఖర్చుపెట్టారు. యావత్తు దేశం ఆశ్చర్యపడేలా 2018 జనవరి 1 నుంచి వ్యవసాయానికి 24 గంటలపాటు నిరంతరాయంగా, నాణ్యమైన పూర్తి ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నారు. ఇప్పుడు దేశంలోనే అత్యంత నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్తు 24 గంటల పాటు ఎక్కడ ఉన్నదంటే.. ఒక్క తెలంగాణలోనే.

చిమ్మ చీకటిని చీలుస్తూ... 24 గంటల కరెంటు

తెలంగాణ ఏర్పడిన ఆర్నెల్లలోనే ఇండ్లకు నిరంతర విద్యుత్తు

రాయితీలు

నిరుపేదలు, వ్యవసాయానికి పూర్తి ఉచితంగా అందిస్తున్న విద్యుత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం 2022-23లో రూ.11,500 కోట్లు సబ్సిడీగా అందించింది. దీనికి తోడు డిస్కంలకు రూ.9,161 కోట్ల అదనపు సబ్సిడీ (2016-17 నుంచి 2021-22 వరకు) అందించింది.

రెగ్యులరైజేషన్

దేశంలోనే ఏ రాష్ట్రం కూడా చేయలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ ఆర్టిజన్లు అనే పేరుతో రెగ్యులరైజ్ చేసింది. ఇలా ట్రాన్స్‌కో, జెన్‌కో, రెండు డిస్కంలలో కలిపి మొత్తం 22,722 మందిని రెగ్యులరైజ్ చేసింది. ఇది దేశంలోని విద్యుత్తు రంగ చరిత్రలోనే రికార్డు.

తలసరి విద్యుత్తు వినియోగం

ఏ రాష్ట్రం అయినా అభివృద్ధి చెందుతుందనడానికి తలసరి విద్యుత్తు వినియోగాన్ని కొలమానంగా చూస్తారు. ఈ లెక్కన దేశంలోనే అత్యధిక తలసరి విద్యుత్తు వినియోగం (యూనిట్లు) తెలంగాణలోనే ఉన్నది. 2021-22లో రాష్ట్రంలో 2,126 యూనిట్లు తలసరి విద్యుత్తు వినియోగం నమోదైంది. అదే సమయంలో దేశ సగటు తలసరి విద్యుత్తు వినియోగం కేవలం 1,255 యూనిట్లు కావడం గమనార్హం.



వ్యవసాయానికి 24 గంటల పూర్తి ఉచిత విద్యుత్తు

రైతాంగానికి ఎంతచేసినా తక్కువేనని.. అందుకే వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్తును అందించాలని నాడు సీఎం కేసీఆర్ తలచారు. దీనిని సాధించేందుకు విద్యుత్తురంగ కార్మికులు, ఉద్యోగులు, ఇంజినీర్లు నిరంతరం శ్రమించారు. ఇందుకు ప్రభుత్వం నుంచి సీఎం కేసీఆర్ సంపూర్ణ సహకారం అందించారు. వ్యవసాయంతోపాటు రాష్ట్రంలోని ప్రతి రంగానికి 24 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్తును అందించేందుకు వీలుగా రూ.39,321 కోట్లతో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను బలోపేతం చేశారు.

ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లు, విద్యుత్తు లైన్లను గణనీయంగా పెంచారు. వ్యవసాయానికి 24 గంటల పూర్తి ఉచిత విద్యుత్తులో భాగంగా పైలట్ ప్రాజెక్టును 2017 జూలై 16 నుంచి మెదక్ జిల్లాలో, 18వ తేదీ నుంచి నల్లగొండ, కరీంనగర్ జిల్లాల్లో ప్రారంభించారు. అక్కడ ఎదురైన సాంకేతిక సమస్యలను పరిష్కరించి.. 6.11.2017 నుంచి 19.11.2017 వరకు రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్తును అందించి, సమస్యలను పరిష్కరించారు. 2018 జనవరి 1 నుంచి పూర్తిస్థాయిలో నిరంతరాయంగా 24 గంటల విద్యుత్తును పూర్తి ఉచితంగా కొనసాగిస్తున్నారు. ఇది దేశంలోనే రికార్డు. అందుకే అనేక రాష్ట్రాల నుంచి అధికారులు, రైతులు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు వచ్చి ఇక్కడ రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్తును అధ్యయనం చేస్తున్నాయి.

..నా తెలంగాణ



స్థాపిత సామర్థ్యం పెంపు

రాష్ట్రం ఏర్పడినప్పుడు మన విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 7,778 మెగావాట్లు మాత్రమే. గత 9 ఏండ్లలో దీన్ని రెట్టింపు కంటే ఎక్కువగా సాధించాం. ఈ తొమ్మిదేండ్లలో కేటీపీపీ నుంచి 600 మెగావాట్లు, 240 మెగావాట్లు లోయర్ జూరాల, 120 మెగావాట్లు పులిచింతల, 800 మెగావాట్లు కేటీపీఎస్ (స్టేజ్-7), 1,080 మెగావాట్లు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్, 1,200 మెగావాట్లు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్, 1,000 మెగావాట్లు ఛత్తీస్‌గఢ్ నుంచి, 5,273 మెగావాట్ల సౌర విద్యుత్తు, 128 మెగావాట్ల పవన విద్యుత్తు తదితరాలన్నింటితో కలిపి ప్రస్తుతం 18,567 మెగావాట్లకు స్థాపిత సామర్థ్యం చేరుకున్నది. దీనికితోడు మరో 8,485 మెగావాట్ల ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. ఇందులో ప్రతిష్ఠాత్మకంగా దామరచెర్లలో 4 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రం ఉన్నది. ఎన్టీపీసీ రామగుండంలో 1,600 మెగావాట్ల విద్యుత్తు కేంద్రాలు కూడా ఉన్నాయి.



పీక్ డిమాండ్.. గరిష్ఠ వినియోగం

ఒకప్పుడు విద్యుత్తు ఉంటే వార్తగా చెప్పుకునేవారు.. ఇప్పుడు విద్యుత్తు పోతే వార్తగా చెప్పుకుంటున్నారు. రాష్ట్రం ఏర్పడిన సమయంలో 5,661 మెగావాట్లు (6.6.2014) గరిష్ఠ డిమాండ్ నమోదైంది. అదికాస్తా 15,497 మెగావాట్ల(30.3.2023)కు చేరుకున్నది. నిజానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గరిష్ఠ డిమాండ్ నమోదైంది కేవలం 13,162 మెగావాట్లు (23.3.2014) మాత్రమే. అంటే ఉమ్మడి రాష్ట్రం కంటే ఇప్పుడు తెలంగాణలోనే అత్యధిక విద్యుత్తు డిమాండ్ నమోదైందన్న మాట. విద్యుత్తు వినియోగంలోనూ తెలంగాణ దూసుకెళ్తున్నది. రాష్ట్రం ఏర్పడినప్పుడు 128 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం (6.6.2014 నాడు) ఉండగా, 14.3.2023 నాడు ఏకంగా 297.89 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగింది. ఇది కూడా ఒక రికార్డు.



ధరిత్రికి హరిత హారం

..నా తెలంగాణ

తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మానసపుత్రికగా చేపట్టిన 'తెలంగాణకు హరిత హారం' కార్యక్రమంతో రాష్ట్రమంతా పచ్చదనం పరుచుకుంటున్నది. హరితహారం ద్వారా ఇప్పటి వరకు 273.33 కోట్ల మొక్కలను నాటారు. 19 వేల ఆవాసాలు, గ్రామ పంచాయతీల్లో పార్కులను ఏర్పాటు చేశారు. పల్లెలు, పట్టణాల్లో ప్రకృతి వనాలు, పార్కులు ఏర్పాటుతో ఆహ్లాదకర వాతావరణం నెలకొన్నది. యాదాద్రి మోడల్ ప్లాంటేషన్ హరిత హారంలో ఒక అద్భుతం. పట్టణాల స్థానికసంస్థల బడ్జెట్‌లో కనీసం10 శాతం కచ్చితంగా హరితహారం, మొక్కల పెంపకం, సంరక్షణ, నర్సరీలు తదితర వాటి కోసం ఖర్చు చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో తెలంగాణలో గ్రీన్‌కవర్ 18 శాతం నుంచి 31.6 శాతానికి పెరిగింది.

హరితహారంలో నాటిన మొత్తం మొక్కలు 273.33 కోట్లు

2015లో తెలంగాణలో గ్రీన్‌కవర్ 19,854 చదరపు కిలోమీటర్లు ఉండగా, 2021 నాటికి అది 21,214 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. పచ్చదనం పెంపులో హైదరాబాద్‌కు గ్రీన్‌సిటీ అవార్డు దక్కింది. లివింగ్ గ్రీన్ ఫర్ ఎకనమిక్ రికవరీ అండ్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ అవార్డునూ హైదరాబాద్ దక్కించుకున్నది. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హార్టికల్చర్ ప్రొడ్యూసర్స్ (ఏఐపీహెచ్)ఆధ్వర్యంలో దక్షిణ కొరియాలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. భారత్ నుంచి ఈ పురస్కారం అందుకొన్న ఒకే ఒక్క సిటీ హైదరాబాద్. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అటవీశాఖతోపాటు వివిధ శాఖలు దాదాపు రూ.10,822.46 కోట్లు ఖర్చు చేశాయి. హరిత హారం కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవటానికి హరితనిధిని ఏర్పాటు చేశారు.

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ



దశ దిశలా.. తెలంగాణ వికాస హేల



పల్లె పల్లెకు సింగారం..

..నా తెలంగాణ

ఊరంతా గుంతల రోడ్లు,
ఆ రోడ్డు నిండా మురికి గుంటలు..
ఇంటిపక్కన చెత్తాచెదారం, వాడ నిండా పెంట కుప్పలు.. ఇంటికి నీళ్లు రావు, వచ్చినా గబ్బు వాసన. నాడు మన పల్లెల పరిస్థితి ఇది.

మరిప్పుడో.. పల్లె ప్రగతితో గ్రామానికో పల్లె ప్రకృతి వనం వచ్చింది. ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు వచ్చినయ్. తండాలన్నీ గ్రామ పంచాయతీలుగా మారినయ్. ఊరికో ట్రాక్టర్ వచ్చింది. ఊరూరా వైకుంఠ ధామాలు వెలిసినయ్. అవార్డులతో తెలంగాణ గ్రామాలు సింగారించుకుంటున్నయ్.

హైదరాబాద్: ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రత్యేక శ్రద్ధతో పల్లెల రూపురేఖలే మారిపోయాయి. ప్రతి గ్రామంలో ట్రాక్టర్, ట్యాంకర్, ట్రాలీ, వైకుంఠధామం, డంపింగ్ షెడ్, నర్సరీ, మొక్కల పెంపకం, గ్రామానికో కార్యదర్శి.. ఇలా ప్రతి గ్రామానికి శాచురేషన్ విధానంలో పనులు చేపట్టారు. వాటి ఫలితమే జాతీయ స్థాయిలో తెలంగాణకు అవార్డుల పంట పండుతున్నది.

ట్రాక్టర్ దిద్దిన గ్రామాలు

గ్రామ పారిశుద్ధ్య వ్యవస్థను మార్చేందుకు రాష్ట్రంలోని 12,769 పంచాయతీల్లో రూ.1,276 కోట్లతో ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ కొనుగోలు చేశారు. గుంతలను పూడ్చటం, కూలిపోయే దశలో ఉన్న పాత ఇండ్లు, పాడుబడ్డ బావులు, బొందలను పూడ్చటం, వేలాడుతున్న కరెంటు తీగలను సరిచేయడం వంటి చర్యలతో గ్రామాలు మెరుగయ్యాయి.

సామాజిక విప్లవం.. వైకుంఠధామం

12,769 పంచాయతీల్లో రూ.1,532 కోట్లతో హైదరాబాద్ మహాప్రస్థానం తరహా వైకుంఠ ధామాలను నిర్మిస్తున్నది. వీటిలో నీరు, కరెంటు, రోడ్లు, గదులు, పార్కింగ్, బర్నింగ్ ప్లాట్‌ఫాంలు, అస్థికలు నిల్వ చేసుకొనే బాక్స్‌లను ఏర్పాటు చేసింది.



అవార్డులే అవార్డులు

కేంద్రం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ 2021-22 జాతీయ పంచాయతీ అవార్డులను ప్రకటించింది. మొత్తం 46 అవార్డుల్లో 13 తెలంగాణకు దక్కాయి. ఇప్పటి వరకు దాదాపుగా 80కి పైగా అవార్డులు రాష్ట్రం సొంతం అయ్యాయి.

తెలంగాణకు వచ్చిన అవార్డులు:

- స్వచ్ఛ సుందర్ శౌచాలయ్ 2019:
  తెలంగాణ - రెండో స్థానం
  (రాష్ట్రాల క్యాటగిరీ)
  పెద్దపల్లి జిల్లా – తొలి స్థానం
  (జిల్లాల క్యాటగిరీ)
- స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2019:
  తెలంగాణ - రెండో స్థానం
  (రాష్ట్రాల క్యాటగిరీ)
- గందగీ ముక్త్ భారత్ 2020:
  తెలంగాణ – తొలి స్థానం
  (రాష్ట్రాల క్యాటగిరీ)
  కరీంనగర్ జిల్లా - మూడో స్థానం
  (జిల్లాల క్యాటగిరీ)
  సిద్దిపేట జిల్లా - ఉత్తమ ప్రదర్శన జిల్లా
- ఈ-పురస్కార్ అవార్డు 2021:
  తెలంగాణ – తొలి స్థానం
  (క్యాటగిరీ-2)
  దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సశక్తి కరణ్ అవార్డు-2021

ఓడీఎఫ్ ప్లస్ రాష్ట్రంగా..

కేంద్రం 2019 లో ఓడీఎఫ్‌గా, 2022లో ఓడీఎఫ్ ప్లస్‌గా ప్రకటించింది. దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో వంద శాతం ఓడీఎఫ్ ప్లస్ గ్రామాలున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే.

నేరుగా నిధులు

స్థానిక సంస్థలకు విడుదల చేసే నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. *2022-23లో ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వం రూ.256 కోట్లు స్థానిక సంస్థలకు విడుదల చేసింది. ఇందులో 85 శాతం గ్రామాలకు, 10 శాతం మండల పరిషత్తులకు, 5 శాతం జిల్లా పరిషత్తుకు కేటాయించింది.*

టాప్‌లో అన్నీ మనవే

సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన (ఎస్‌ఏజీవై) పథకం అమలులో దేశంలో టాప్ 20 ర్యాంకుల్లో 19 మన రాష్ట్ర గ్రామాలే నిలిచాయి. 2019-20లోనే దేశంలో 100కు వంద శాతం గ్రామాలకు ఆన్‌లైన్ ఆడిట్ నిర్వహించింది. దీంతో కేంద్రం మన రాష్ట్ర ఆడిట్ అధికారులతో ఇతర రాష్ట్రాలకు శిక్షణ, సూచనలు, సలహాలు ఇప్పించింది.

డంపింగ్ షెడ్స్

ప్రతి గ్రామంలో నిర్మించిన డంపింగ్ షెడ్‌లతో 12,516 గ్రామాలు తడి చెత్త నుంచి 36.04 లక్షల కిలోల ఆర్గానిక్ వర్మి కంపోస్టు, ఎరువును తయారు చేశాయి.

పల్లె ప్రకృతి వనాలు

పల్లె ప్రకృతి వనాలు ప్రస్తుతం ప్రీ వెడ్డింగ్ షూట్‌లకు వేదికలుగా మారాయి. *రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 19,472 పల్లె ప్రకృతి వనాలను 13,657 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. వీటిలో 2.12 కోట్ల మొక్కలను నాటారు.* బృహత్ పల్లెప్రకృతి వనాలను పది ఎకరాల్లో ఏర్పాటు చేశారు.

ఇంటిపన్ను వసూళ్లలోనూ..

2014-15లో రాష్ట్రంలో ఇంటి పన్ను వసూళ్ల శాతం 62.97 మాత్రమే. అది 2021-22 నాటికి 97.18 శాతానికి చేరింది.



దళిత బంధు

..నా తెలంగాణ

ముఖ్యమైన పాయింట్లు..

- దళితబంధు అమలుకు గుర్తించిన అర్హులు 38,323 మంది
- నగదు పొందిన లబ్ధిదారులు 38,323 మంది (100 శాతం)
- గ్రౌండింగ్ పూర్తయిన యూనిట్లు 38,323 (100 శాతం)

హైదరాబాద్ : ఉద్యోగాలు లేవు. ఉత్పత్తి యంత్రాలూ సొంతమైనవి కావు. సాగుభూమి సంగతి సరేసరి. అత్యధిక శాతం మందికి రెక్కల కష్టమే జీవనాధారం. అభివృద్ధిలో చివరి స్థానం. అలాంటి అట్టడుగు స్థానంలో నిలిచిన దళితులను అభివృద్ధిలో భాగస్వామ్యం చేసేదెలా? సిరిమంతులుగా మార్చేదెలా?.. ఇత్యాది ప్రశ్నలన్నింటికీ దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా సీఎం కేసీఆర్ చూపిన పరిష్కారమే 'దళితబంధు' పథకం. దళితుల సముద్ధరణే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఆ పథకం లక్ష్యం దిశగా పరుగులు తీస్తున్నది. వెలివాడ జీవితాల్లో వెలుగులు నింపుతూ నిర్విఘ్నంగా ముందుకుసాగుతున్నది. తొలుత హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో 18,021 మందికి .10 లక్షల చొప్పున అందజేసిన ప్రభుత్వం.. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 38,323 మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులను జమ చేసింది. హుజూరాబాద్‌లో పూర్తిస్థాయిలో అమలు చేయగా, మిగిలిన 118 నియోజకవర్గాల్లో 1,100 మంది చొప్పున దళితబంధు పథకం ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేయాలని నిర్ణయించింది. అందుకోసం బడ్జెట్‌లో రూ.17,700 కోట్లు కేటాయించింది.

వివిధ ప్రాంతాల్లో దళితబంధు లబ్ధిదారులు

ప్రాంతం	సంఖ్య
హుజూరాబాద్ (నియోజకవర్గం)	18,021
వాసాలమర్రి గ్రామం	75
చింతకాని మండలం	3,462
చారుగొండ మండలం	1,407
నిజాంసాగర్	1,298
తిరుమలగిరి	2,223
118 నియోజకవర్గాలు	11,837
మొత్తం	38,323

సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలదే ప్రధాన పాత్ర. దళితబంధు పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఈ తరహా పరిశ్రమలు విస్తృతంగా ఏర్పాటవుతున్నాయి. దీంతో లబ్ధిదారులతోపాటు, మరికొంత మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. ఇప్పటివరకు దినసరి కూలీలుగా జీవితాన్ని వెళ్లదీసిన దళితులే పారిశ్రామికవేత్తలుగా మారి మరికొందరికి ఉపాధి కల్పిస్తున్న దృశ్యాలు సాక్షాత్కరిస్తున్నాయి.

లబ్ధిదారులకు నైపుణ్య శిక్షణ

దళితబంధు లబ్ధిదారులకు ఆయా రంగాలపై అవగాహన కల్పిస్తున్నారు. అవసరాన్ని బట్టి వారిలో నైపుణ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వమే ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నది. హుజూరాబాద్ నియోజకవర్గంలో మినీ డెయిరీ యూనిట్లను ఎంచుకున్న 1,503 మంది లబ్ధిదారుల్లో 801 మందికి పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ ఇప్పించి, సర్టిఫికెట్లు అందజేసింది.

దళితబంధుతో మహిళా సాధికారత

మహిళా సాధికారతకు సైతం దళితబంధు ఊతమిస్తున్నది. ఔత్సాహిక మహిళలను వ్యాపార రంగం వైపు మళ్లించి వారికి అవసరమైన సహకారాలను అందించాలన్న లక్ష్యంతో వీహబ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. నాలుగున్నర ఏండ్లలో వేలమంది గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దింది. హుజూరాబాద్ నియోజకవర్గంలోనే 343 మంది మహిళలతో యూనిట్లను ఏర్పాటు చేయించింది.

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ





తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు పట్టణాలకు వివిధ పథకాల ద్వారా 16 వేల 780 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. వీటికి అదనంగా 1,379 కోట్లను విడుదల చేసింది. పట్టణ ప్రగతి ద్వారా ఇప్పటి వరకు రూ.4,537.79 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. గత డిసెంబర్ నాటికి రూ.4,101 కోట్లను వెచ్చించారు.

పురపాలక సంస్థలకు కేటాయించిన నిధులు

సంవత్సరం	నిధులు (రూ.కోట్లలో)
2014-15	255.06
2015-16	619.75
2016-17	1,304.53
2017-18	3,371.22
2018-19	2,582.27
2019-20	1,575.15
2020-21	3,374.11
2021-22	2,023.04
2022-23	1,675.38
మొత్తం	16,780.51

పట్టణానికి పట్టాభిషేకం

..నా తెలంగాణ

హైదరాబాద్ : ప్రణాళికతో కూడిన అభివృద్ధి, పాలనలో పారదర్శకత, పర్యావరణ పరిరక్షణ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన.. ఇలా తెలంగాణ పట్టణాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. కేంద్రం అందజేస్తున్న అవార్డులు, విదేశీ ప్రతినిధుల ప్రశంసలే ఇందుకు నిదర్శ నం. సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో మున్సిపల్‌శాఖ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. దేశంలో అత్యంత వేగంగా పట్టణీకరణ జరుగుతు న్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉన్నది. రాష్ట్రంలో 47% మంది పట్టణాల్లో నివసిస్తున్నారు. రాష్ట్ర భూభాగంలో పట్టణాలది 6 శాతమే అయినా, జీఎస్‌డీపీలో వాటా 65-70% ఉంటున్నది. ఐదేండ్లలో పట్టణ జనాభా ఎక్కువవుతుందన్న అంచనాకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ అమలు చేస్తున్నది.

సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు

ప్రజలకు అవసరమైన పండ్లు, కూరగాయలు, మాంసం, చేపలు, పూలు అన్నీ ఒకే చోట లభించాలనే ఉద్దేశంతో సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్లను నిర్మిస్తున్నారు. వీటి కోసం రూ.500 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు. 25 వేల కంటే తక్కువ జనాభా ఉన్న 57 పట్టణాల్లో ఒక్కోదాన్ని రూ.2 కోట్లతో నిర్మిస్తున్నారు. 25 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న 81 పట్టణాల్లో ఒక్కొక్కటి రూ.4.50 కోట్లతో మార్కెట్లను నిర్మించనున్నారు. లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణాల్లో లక్షకు ఒక మార్కెట్ చొప్పున గరిష్ఠంగా ఐదు నిర్మించాలని నిర్ణయించారు.

వైకుంఠధామాలు

వైకుంఠధామాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించారు. 50 వేల కంటే తక్కువ జనాభా ఉన్న 99 పట్టణాల్లో ఒక్కో వైకుంఠధామం అభివృద్ధికి రూ.కోటి, 50 వేల నుంచి లక్ష జనాభా ఉన్న 29 పట్టణాల్లో రెండు చొప్పున నిర్మిస్తున్నారు. లక్ష నుంచి మూడు లక్షల జనాభా ఉన్న 9 పట్టణాల్లో ఒక దానికి కోటి, మరో దానికి రూ.2 కోట్లు కేటాయించారు. మూడు లక్షలకుపైగా జనాభా ఉన్న 4 పట్టణాల్లో రెండింటికి రూ.2 కోట్లు చొప్పున కేటాయించారు.

నూతన మున్సిపల్ చట్టం

కొత్త మున్సిపల్ చట్టం ద్వారా గ్రీన్ బడ్జెట్‌కు 10% నిధులు కేటాయించింది. వికేంద్రీకరణలో భాగంగా మున్సిపాలిటీల సంఖ్య 62 నుంచి 129కి పెరిగింది. నగర పాలక సంస్థలు 6 నుంచి 13కు చేరుకున్నాయి. రాష్ట్రం ఏర్పాటయ్యాక 8 పట్టణాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేశారు. మున్సిపల్ శాఖకు కొత్తగా 4,500 పోస్టులను మంజూరు చేసింది. 3,712 పోస్టులను మున్సిపాలిటీలకు కేటాయించింది. ఈ ప్రక్రియ పూర్తయితే మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల్లో వార్డుకో ఆఫీసరు ఉండనున్నారు. రోజు చెత్త సేకరణకు 141 పట్టణాల్లో 2,165 కొత్త వాహనాలు కొనుగోలు చేశారు. చెల్లింపుల విధానం సులభతరం చేయడంతో ఆస్తి పన్ను చెల్లింపుదారులు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. 2022-23లో రూ.825 కోట్ల ఆస్తి పన్ను వసూలైంది. 141 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రతి 3 వార్డులకు ఒక నర్సరీ చొప్పున 1,012 నర్సరీలు, 2,818 ట్రీ పార్కులను ఏర్పాటు చేశారు.

టీఎస్‌బీపాస్..

పట్టణాల్లో ఇండ్ల నిర్మాణ అనుమతులను ఆన్‌లైన్‌లో పొందేలా టీఎస్‌బీపాస్‌ను 2020 నవంబర్ 16న ప్రారంభించారు. 75 గజాల లోపు స్థలంలో ఇంటి నిర్మాణానికి అనుమతి అక్కర్లేదు. 75 నుంచి 500 చదరపు మీటర్ల వరకు వెంటనే అనుమతులు ఇస్తారు. 500 చదరపు మీటర్లు లేదా 600 గజాలు, ఆపై నిర్మాణాలు, కమర్షియల్ బిల్డింగ్‌లకు సింగిల్ విండో విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. టీయూఎఫ్‌ఐడీసీ ద్వారా 4 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. 119 మున్సిపాలిటీల్లో రూ.3,508 కోట్లతో మౌలిక సదుపాయాలను కల్పించారు. స్వరాష్ట్రంలో ఇప్పటివరకు పట్టణాలకు వివిధ పథకాల ద్వారా రూ.16,780 కోట్లు మంజూరు చేసింది. అదనంగా 1,379 కోట్లను విడుదల చేసింది. ఇంటింటికీ నల్లాతో తాగునీటిని అందించాలనే లక్ష్యంతో అర్బన్ భగీరథను అమలుచేస్తున్నది. తెలంగాణ వచ్చాక 5,929 కోట్లతో 44.88లక్షల మందికి ప్రయోజనం చేకూరే విధంగా కనెక్షన్లు ఇచ్చారు.

అవార్డులు

అవార్డులను సాధించడంలో తెలంగాణ దేశంలో ముందునిలిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అర్బన్‌లో అత్యధిక సంఖ్యలో 16 అవార్డులను దక్కించుకొని దేశంలో రెండో స్థానంలో తెలంగాణ నిలిచింది. ప్రధానమంత్రి స్వనిధిలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. వీధి వ్యాపారులకు వ్యాపారం చేసుకోవడానికి 618 స్ట్రీట్ వెండింగ్ జోన్స్ ఏర్పాటు చేయాలని గుర్తించారు. 2,676 షెడ్స్ నిర్మాణా నికి నిర్ణయించగా, ఇప్పటికే 1,294 పూర్తికాగా 1,382 పనులు కొనసాగుతున్నాయి.



ఆధునిక ధోబీఘాట్లు

141 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఆధునిక ధోబీ ఘాట్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కోదానికి రూ.2 కోట్ల చొప్పున రూ.282 కోట్లను మంజూరు చేసింది. రాష్ట్రంలోని పట్టణ జనాభాలో ప్రతి వెయ్యి మందికి కనీసం ఒక మరుగుదొడ్డి ఉండాలని, అందుకు అనుగుణంగా నిర్మాణం చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. తెలంగాణ ఏర్పాటయ్యే నాటికి రాష్ట్రంలో 4,970 ప్రజా మరుగుదొడ్లు ఉన్నాయి. వీటికి అదనంగా 4,118 మరుగుదొడ్లను నిర్మించారు. రాష్ట్రంలో 139 ఎఫ్ఎస్‌టీపీలను రూ.428.06 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు.



దశ దిశలా.. తెలంగాణ వికాస హేల

పరిశ్రమల ప్రాభవం ..నా తెలంగాణ



9 ఏండ్లలో రాష్ట్రానికి 23 వేల పరిశ్రమలు.. 17 లక్షల మందికి ఉపాధి అవకాశాలు
పెట్టుబడులకు స్నేహపూర్వక హస్తం.. రాష్ట్రంలో పరిశ్రమలకు స్వర్ణయుగం

ప్రపంచానికి ఆదర్శంగా టీఎస్ఐపాస్..!
15 రోజుల్లోనే అనుమతులు పాస్..!!

వేలల్లో పరిశ్రమలు..
లక్షల కోట్ల పెట్టుబడులు..
లక్షల సంఖ్యలో ఉద్యోగాలు..
సులభ వాణిజ్యంలో నం.1..
ఇదీ తెలంగాణ పారిశ్రామికం!
ప్రపంచం దాలపట్టిన
ఎర్రతివాచీ వనం!!

హైదరాబాద్: పరిశ్రమలు వర్ధిల్లాలి.. ఉపాధి పెరగాలి.. తెలంగాణ పచ్చబడాలి.. ఇదే మన ధ్యేయం అని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఎప్పుడూ చెప్పుంటారు. అన్నట్టుగానే ప్రపంచంలోనే నంబర్‌వన్ పారిశ్రామిక విధానాన్ని అమలు చేస్తూ తెలంగాణను 23 వేల పరిశ్రమలకు అడ్డాగా మార్చారు. ఈ పరిశ్రమల ద్వారా 17 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాల సృష్టి జరిగింది. ముఖ్యంగా ఐటీ, ఔషధాలు, ఆహార శుద్ధి, విమానయానం తదితర రంగాల్లో తెలంగాణ దూసుకుపోతున్నది. సీఎం కేసీఆర్ దార్శనికతకుతోడు పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో అనేక దేశీయ, విదేశీ కంపెనీలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి. 2015లో రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ఐపాస్ చట్టాన్ని తీసుకురావటంతో ప్రపంచస్థాయి కంపెనీలు తెలంగాణవైపు చూడటం మొదలుపెట్టాయి. పెట్టుబడులకు ఉన్న అడ్డంకులు తొలగి, సులభతర అనుమతులు లభించటంతో రాష్ట్ర పారిశ్రామిక రంగ ముఖ చిత్రం పూర్తిగా మారిపోయింది. పరిశ్రమలకు కావాల్సిన భూమి సిద్ధం చేయటం, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించటం, స్నేహపూర్వక విధానాలు, మెరుగైన ప్రోత్సాహకాలతో తెలంగాణకు ఎదురు లేకుండా పోయింది. ముంబై, చెన్నై, బెంగళూరు, నోయిడా వంటి నగరాలను కాదని తెలంగాణకు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 1.45 లక్షల ఎకరాలను పరిశ్రమలకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించగా, ఇప్పటికే 28,000 ఎకరాల భూమిని వివిధ కంపెనీలకు కేటాయించారు. ఇందులో ఫార్మాసిటీ, జహీరాబాద్ నిమ్జ్, వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ తదితర పారిశ్రామికవాడలు ముఖ్యమైనవి.

కేటీఆర్ ప్రత్యేక చొరవ

రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెంచాలనే లక్ష్యంతో తయారీ రంగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించిన పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, స్వయంగా రంగంలోకి దిగి కంపెనీలతో మాట్లాడుతుండటం పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపుతున్నది. దావోస్ ప్రపంచ వాణిజ్య వేదిక, అమెరికా, లండన్, తైవాన్ పర్యటనలు, బయో ఏషియా సదస్సు తదితర ప్రపంచ వేదికలపై తెలంగాణ పారిశ్రామిక విధానాలను వివరిస్తూ, విదేశీ కంపెనీలను సైతం ఇక్కడికి రప్పిస్తున్నారు. ఉదాహరణకు యాపిల్ కంపెనీకి ఫోన్లు తయారు చేస్తున్న ఫాక్స్‌కాన్.. రాష్ట్రంలో అతిపెద్ద తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, యాపిల్, నోవార్టిస్ వంటి ఎంఎన్‌సీలు అమెరికా వెలుపల తమ రెండో అతి పెద్ద క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయటంలో ఆయనది కీలక పాత్ర.

> కంపెనీ పెట్టాలంటే హైదరాబాదే బెటర్
> – ఓ పారిశ్రామిక వేత్త మాట
>
> పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు తెలంగాణలోనే బెస్ట్
> – ఓ కంపెనీ సీఈవో మనోగతం

హెలికాప్టర్ బాడీ నుంచి కార్గో విమానాల వరకు..

విమానాల విడిభాగాలు, ఇంజిన్లు, హెలికాప్టర్ బాడీ తదితరాల తయారీ ద్వారా ఏరోస్పేస్ రంగంలో దూసుకుపోతున్న తెలంగాణ.. కార్గో విమానాల రూపకల్పన కేంద్రంగానూ ఎదిగింది. విమానాల తయారీ దిగ్గజ సంస్థ బోయింగ్ ప్యాసింజర్ విమానాలను కార్గో విమానాలుగా మార్పిడి చేసేందుకు ఉద్దేశించిన కన్వర్షన్ లైన్ ఏర్పాటు చేస్తున్నది. దాని కోసం ఉద్దేశించిన బోయింగ్ కన్వర్టెడ్ ఫ్రైటర్(బీసీఎఫ్)ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు జీఎంఆర్‌తో ఒప్పందం చేసుకున్నది. శాఫ్రాన్, టాటా–బోయింగ్, జీఎంఆర్ తదితర సంస్థలు ఇప్పటికే ఏరోస్పేస్ రంగంలో హైదరాబాద్ వేదికగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి.

చైనాకు పోటీగా విమాన విడిభాగాల తయారీ

ఎయిరిండియా ఇటీవలే 470 విమానాల తయారీకి ఎయిర్‌బస్, బోయింగ్ కంపెనీలకు ఆర్డర్ ఇచ్చింది. ఈ ఆర్డర్‌తో తెలంగాణలో విమానయానరంగ పరిశ్రమ మరింత ఊపందుకోనున్నది. ఎందుకంటే టాటా బోయింగ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (టీబీఏఎల్) ఇప్పటికే హైదరాబాద్ కేంద్రంగా విమానాలు, హెలికాప్టర్ల బాడీలతోపాటు వివిధ విడిభాగాలను తయారు చేస్తున్నది. ఇటీవలే హైదరాబాద్‌లోని టీబీఏఎల్ నుంచి తొలి వర్టికల్ ఫిన్ స్ట్రక్చర్‌ను బోయింగ్ 737 విమానాల కోసం ఎగుమతి చేశారు. ఈ వర్టికల్ ఫిన్‌లు గతంలో చైనాలోని జియాన్ ఎయిర్‌క్రాఫ్ట్ పరిశ్రమ నుంచి సరఫరా అయ్యేవి. తాజాగా ఇవి హైదరాబాద్ కేంద్రంగా తయారవుతుండటం విశేషం.

వివిధ దేశాల కంపెనీలకు ప్రత్యేక క్లస్టర్లు

కొరియా, తైవాన్, ఫ్రాన్స్, కెనడా, యూకే, యూఎస్ తదితర దేశాలకు చెందిన అనేక కంపెనీలు రాష్ట్రంలో కొలువుదీరుతుండటంతో భూముల లభ్యత, కంపెనీల అవసరాలను బట్టి క్లస్టర్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జహీరాబాద్‌లోని నిమ్జ్‌లో సుమారు 2000 ఎకరాల్లో కొరియా, తైవాన్, జపాన్ తదితర దేశాలకు ప్రత్యేక క్లస్టర్లను ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. అత్యాధునిక ఎలక్ట్రానిక్స్, టచ్ డిజైనింగ్, క్లీన్ రూమ్స్, కన్వేయర్స్ తదితర ఉత్పత్తులకు సంబంధించిన కంపెనీలు ఏర్పాటు కానున్నాయి.



ఉపాధి కల్పనే లక్ష్యం

రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ పారిశ్రామిక రంగ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం ప్రపంచంలో ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదు. అందుకే ప్రైవేటు రంగంలో ఉపాధి, ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. పరిశ్రమల ఏర్పాటు ద్వారా సాధ్యమైనంత ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేనివిధంగా పారిశ్రామిక అనుకూల విధానాలు, ప్రోత్సాహకాలు అమలుచేస్తున్నాం. ఐటీ, ఔషధ, ఈవీ, ఆహారశుద్ధి, ఆహార తయారీ, విమానయాన, రక్షణ తదితర రంగాల్లో అనేక పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే విదేశీ కంపెనీలకు తెలంగాణ గేట్ వే ఆఫ్ ఇండియాగా మారింది. చైనాను వీడాలనుకుంటున్న సౌత్ ఏషియా, అమెరికా, యూరోప్ దేశాల కంపెనీలను ఆహ్వానిస్తున్నాం. ఇప్పటికే ప్రపంచంలో వ్యాక్సిన్ క్యాపిటల్, ఔషధాల తయారీ కేంద్రంగా ఉన్న తెలంగాణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దిగ్గజ ఐటీ సంస్థలు తమ రెండో అతిపెద్ద కార్యాలయాలను ఏర్పాటు చేశాయి.

– కే తారకరామారావు, పరిశ్రమల శాఖ మంత్రి

వ్యాక్సిన్లు, ఔషధాల తయారీలో తిరుగులేని శక్తి

ప్రపంచంలో తయారవుతున్న వ్యాక్సిన్లలో మూడింట ఒక వంతు వ్యాక్సిన్లు, దేశంలో ఉత్పత్తయ్యే ఔషధాల్లో మూడింట ఒక వంతు ఔషధాలు తెలంగాణలోనే తయారవుతున్నాయి. దేశం నుంచి ఎగుమతి అవుతున్న ఔషధాల్లో ఐదింట ఒక వంతు మన రాష్ట్రం నుంచే ఉన్నాయి. హైదరాబాద్ శివారు సంగారెడ్డి జిల్లా పరిధిలో సుమారు 14,029.36 ఎకరాల్లో ఫార్మాసిటీని ప్రభుత్వం ప్రతిపాదించింది. రూ.64,000 కోట్ల పెట్టుబడులు, 4.20 లక్షల ఉద్యోగావకాశాలు లభిస్తాయని అంచనా. సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్‌లో 250 ఎకరాల్లో అధునాతన మెడికల్ డివైజెస్ పార్క్‌ను ఏర్పాటు చేశారు. దేశంలోనే అతిపెద్దది ఇదే. గుండె ఆపరేషన్లలో వాడే అధునాతన స్టెంట్లు కూడా తయారవుతున్నాయి. కండ్లజోళ్లు, పలు ఇతర మెడికల్ ఉత్పత్తుల కంపెనీలు 50 వరకు ఇక్కడ ఏర్పాటయ్యాయి. వీటిద్వారా 5,465 మందికి ఉద్యోగావకాశాలు లభించాయి.

పరిశ్రమల కోసం ప్రభుత్వం చేపట్టిన కొన్ని ముఖ్యమైన చర్యలు

- పరిశ్రమల కోసం టీఎస్ఐఐసీ అధ్వర్యంలో 1,43,000 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేయాలని నిర్ణయం.
- 2014–23 మధ్య పరిశ్రమల కోసం టీఎస్ఐఐసీ ద్వారా 28,500 ఎకరాల కేటాయింపు.
- టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పారిశ్రామికవాడల ఏర్పాటు.
- వీటి ద్వారా వచ్చిన పెట్టుబడులు రూ. 2.62 లక్షల కోట్లు, 17.62 లక్షల మందికి ఉద్యోగాలు.

తెలంగాణకు ప్రశంసలు

- మార్చి, 2022లో నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం 2021 ల్యాండ్ లాక్డ్ రాష్ట్రాల ఎక్స్‌పోర్ట్ ప్రిపేర్డ్‌నెస్ ఇండెక్స్‌లో తెలంగాణకు ఐదో స్థానం లభించింది.
- వ్యాపార అనుకూల పరిస్థితులు, మౌలిక సదుపాయాలు, రవాణా కనెక్టివిటీ తదితర అంశాల్లో అత్యుత్తమ బిజినెస్ ఇకో సిస్టం ఉన్న రాష్ట్రాల్లో ఏడవ స్థానం లభించింది.
- బిజినెస్ పర్ఫార్మెన్స్‌లో రాష్ట్రం తొమ్మిదవ స్థానంలో నిలిచింది.
- ఉత్తమ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ పాలసీతో పాటు ఎక్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ట్రేడ్ సపోర్ట్, ఆర్‌అండ్‌డీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంశాలతో కూడిన ఎక్స్‌పోర్ట్ ఇకోసిస్టంలో మన రాష్ట్రానికి 12వ స్థానం లభించింది.
- ట్రేడ్ గైడ్‌ను అందుబాటులోకి తెచ్చిన 16 రాష్ట్రాల్లో మన రాష్ట్రం కూడా ఉండగా, ఆన్‌లైన్‌లో వ్యాపార అవకాశాల సమాచారాన్ని ఉంచిన 19 రాష్ట్రాల్లో కూడా మన రాష్ట్రం ఒకటి.
- ఇన్నోవేషన్ ఇండెక్స్ పర్ఫార్మెన్స్‌తో పాటు తక్కువ విద్యుత్తు చార్జీలతో బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ ఇండికేటర్‌లో తెలంగాణ 100 మార్కులు సాధించింది.



ముఖ్యమైన ఇండస్ట్రియల్ పార్కులు



ఫార్మాసిటీ: రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో ఫార్మాసిటీని ఏర్పాటు చేస్తున్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద సమీకృత ఔషధ క్లస్టర్‌గా దీన్ని 14,029.36 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్నారు. రూ.64,000 కోట్ల పెట్టుబడులు వస్తాయని, 4.20 లక్షలమందికి ఇందులో ఉపాధి లభిస్తుందని అంచనా. మొదటి దశ కింద 8,900 ఎకరాల్లో ఔషధ పార్క్ అభివృద్ధికి ప్లానింగ్ పూర్తయింది.



జహీరాబాద్ ఇండస్ట్రియల్ పార్క్: మల్టీ ప్రొడక్ట్ తయారీ జోన్‌ను ప్రతిపాదించారు. 12,635.14 ఎకరాల్లో నిమ్జ్ పథకం కింద మొదటి దశలో 3,909 ఎకరాలు కేటాయించారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.13,300 కోట్లు కాగా, రూ.60,000 కోట్ల పెట్టుబడులు వస్తాయని, 2,77,000 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. మాస్టర్‌ప్లాన్, ఈఎస్ఐఏ అధ్యయనం పూర్తయింది. హైదరాబాద్–నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా దీన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్స్

రావిర్యాల(ఈ–సిటీ), మహేశ్వరంలో రెండు ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను అభివృద్ధి చేశారు. ఇందులో రావిర్యాల క్లస్టర్ 603.52 ఎకరాల్లో, మహేశ్వరం క్లస్టర్ 310.70 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్నారు. ఈ–సిటీలో 48 కంపెనీలకు భూములు కేటాయించగా, వాటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఇప్పటివరకు రూ.1,585 కోట్ల పెట్టుబడులు రాగా, వచ్చే ఏడాది మరో రూ.2,626.70 కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా. మహేశ్వరం క్లస్టర్‌లో 14 కంపెనీలకు భూములు కేటాయించగా, వాటి నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇందులో రూ.472.89 కోట్ల పెట్టుబడులు వస్తాయని, 5,216 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. వచ్చే ఏడాది చివరికల్లా ఇందులో ఖాళీ జాగాను కూడా కంపెనీలకు కేటాయించనున్నారు.

ఫైబర్ గ్లాస్ కాంపోజిట్ క్లస్టర్, ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నంలోని ఖాల్సా గ్రామంలో 123 ఎకరాల్లో ఏర్పాటుకు ప్రతిపాదించారు. 43 కంపెనీలకు భూమి కేటాయింపు పూర్తయింది. రూ. 55.67 కోట్ల పెట్టుబడులు, 30,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. వచ్చే జూన్ నాటికి ఉత్పత్తులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది.

చందన్‌వెల్లి ఇండస్ట్రియల్ పార్క్

సంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో చందన్‌వెల్లి ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేశారు. ఇది మల్టీ ప్రొడక్ట్ ఇండస్ట్రియల్ పార్క్. 20,000 ఎకరాల్లో ప్రతిపాదించారు. అత్యుత్తమ కార్పెట్ టైల్స్ తయారీ సంస్థ వెల్‌స్పన్ ఫ్లోరింగ్, గ్రీన్ కార్పెట్స్, ఇప్పటికే ఇక్కడ ఉత్పత్తులు ప్రారంభించాయి. పలు కంపెనీలకు కూడా భూములు కేటాయించగా, ఇప్పటికే ఉత్పత్తులు ప్రారంభమయ్యాయి.



సుల్తాన్‌పూర్ ఎఫ్‌టీసీసీఐ ఎఫ్‌ఎల్‌వో పార్క్

ఎఫ్‌టీసీసీఐ లేడీస్ ఆర్గనైజేషన్‌కు సుల్తాన్‌పూర్‌లో 50 ఎకరాలు కేటాయించారు. ఎంఎస్ఎంఈల గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటునకు 26 కంపెనీలకు భూముల కేటాయింపు పూర్తయ్యింది.

దండుమల్కాపూర్ ఇండస్ట్రియల్ పార్క్

తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ (టీఐఎఫ్) భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈల అభివృద్ధి కోసం 523 ఎకరాల్లో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేశారు. ఇందులో 621 కంపెనీలకు ఇప్పటికే భూములను కేటాయించగా, రూ.1,200 కోట్ల పెట్టుబడులు రావడంతోపాటు 19,000 మందికి ఉపాధి అవకాశాలు లభించాయి.

మెడికల్ డివైజెస్ పార్క్

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం సుల్తాన్‌పూర్‌లో 250 ఎకరాల్లో మెడికల్ డివైజెస్ పార్క్‌ను అభివృద్ధి చేశారు. ఇందులో 50 కంపెనీలు ఏర్పాటు కాగా, రూ.839 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 5,465 మందికి ఉపాధి లభించింది.



కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్: 1,190 ఎకరాల్లో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేశారు. రూ.11,586 కోట్ల పెట్టుబడులు వస్తాయని, 1,13,000 ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. గణేశా ఎకోస్ఫేర్, కిటెక్స్, యంగ్‌వన్ కార్పొరేషన్ తదితర జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఇప్పటికే రూ.2,527 కోట్ల పెట్టుబడులు పెడుతున్నాయి. వీటిద్వారా 22,500 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ కంపెనీలు త్వరలోనే ఉత్పత్తి ప్రారంభించే అవకాశం ఉన్నది.

టీఎస్ఐపాస్ ద్వారా జారీచేసిన అనుమతులు (మే 15, 2023 వరకు)

సంవత్సరం	మొత్తం పరిశ్రమలు	పెట్టుబడులు (రూ.కోట్లలో)	ఉద్యోగాలు
2014-15	174	1,806	5,051
2015-16	1,530	28,964	94,266
2016-17	1,704	34,231	98,648
2017-18	2,800	58,258	2,74,928
2018-19	2,795	34,508	5,99,923
2019-20	3,032	40,506	3,15,522
2020-21	3,422	16,092	1,63,119
2021-22	4,091	18,893	1,01,023
2022-23	3,184	26,782	1,02,049
2023-24	361	2,246	8,296
మొత్తం	23,093	2,62,286	17,62,825

అధికంగా పరిశ్రమలు ఏర్పాటైన జిల్లాలు



జిల్లా	యూనిట్లు	ఉపాధి	పెట్టుబడులు (రూ. కోట్లలో)
మేడ్చల్	2,967	1,17,918	15,460.3
రంగారెడ్డి	1,309	1,31,625	16,203.7
సంగారెడ్డి	1,059	96,242	18,447.2
ఖమ్మం	893	18,959	5,138.5
హైదరాబాద్	551	26,912	2,776.9
కరీంనగర్	541	13,226	793.3
నల్లగొండ	414	30,721	8,882.2
మెదక్	366	27,244	6,358.0
నిజామాబాద్	362	--	694.5
హనుమకొండ	349	7,469	299.6

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ



ఆహార శుద్ధి రంగంలో దూకుడు

ఆహారశుద్ధి రంగంలో తెలంగాణ పురోగతి సాధిస్తున్నది. 2017–21 మధ్యకాలంలో టీఎస్ఐపాస్ ద్వారా 2,140 యూనిట్లకు అనుమతులు జారీచేయగా వాటి ద్వారా రూ.2,376.7 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రస్తుత సంవత్సరంలో స్థిర మూలధనం రూ.10,000 కోట్లు దాటుతుందని అంచనా. ప్రభుత్వం 2021లో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆహారశుద్ధి మండళ్లలో ఇప్పటికే 1,031 యూనిట్లకు 3,038 ఎకరాల భూమి కేటాయించారు. ఇదికాకుండా, ప్రభుత్వ ఆర్థిక సహాయంతో 3,966 మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటవుతున్నాయి. రాష్ట్రంలో ఆహార శుద్ధి రంగాన్ని ప్రోత్సహించేందుకు 2021లో ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీని ప్రవేశపెట్టారు. ప్రభుత్వం రూ.10 లక్షల మూలధన గ్రాంట్‌తో యూనిట్ల ఏర్పాటుకు మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్‌లకు మద్దతు ఇస్తున్నది.

ఎగుమతుల్లో తెలంగాణ హవా

దేశం నుంచి అంతర్జాతీయ మార్కెట్లకు జరుగుతున్న ఎగుమతుల్లో తెలంగాణ హవా కొనసాగుతున్నది. దేశం నుంచి జరుగుతున్న 78 శాతం ఎగుమతులు పది రాష్ట్రాలనుంచే జరుగుతుండగా, అందులో తెలంగాణ కూడా ఒకటి. రాష్ట్రం నుంచి ఎక్కువగా ఔషధాలు, ఆర్గానిక్ కెమికల్స్ ఎగుమతి అవుతుండగా, అమెరికా, చైనా, బంగ్లాదేశ్ తదితర దేశాలు ఎక్కువగా మన రాష్ట్రం నుంచే దిగుమతి చేసుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సామాజిక, ఆర్థిక నివేదిక-2022 ప్రకారం, 2021-22లో తెలంగాణ నుంచి రూ.2,65,510 కోట్ల విలువైన సరుకు, సేవలు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి అయ్యాయి.

తెలంగాణ నుంచి అంతర్జాతీయ మార్కెట్‌కు..

- సేవల రంగం వాటా **69.13%**
- సరుకు రవాణా వాటా **30.87%**
- తెలంగాణ జీఎస్‌డీపీలో సరుకు ఎగుమతుల వాటా **7.10%**
- 2021–22లో తెలంగాణలో జరిగిన సరుకు రవాణా విలువ రూ. **81,971** కోట్లు
- అందులో ఔషధాలు, కెమికల్స్ వాటా **65%**
- తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న సరుకులకు **170** దేశాల్లో గిరాకీ ఉన్నది.
- దేశం నుంచి సరుకు ఎగుమతి చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ **4వ** స్థానంలో నిలిచింది.



తెలంగాణ నుంచి ఎగుమతి అవుతున్న టాప్–10 దేశాలు

దేశం	వాటా%
అమెరికా	28.13
చైనా	7.3
బంగ్లాదేశ్	3.64
రష్యన్ ఫెడరేషన్	2.66
యునైటెడ్ కింగ్‌డమ్	2.05
సింగపూర్	1.97
బ్రెజిల్	1.95
జర్మనీ	1.89
జపాన్	1.86
టర్కీ	1.82

రాష్ట్రం నుంచి ఎగుమతవుతున్న సరుకు

సరుకు	శాతం
ఔషధాలు	33.90
ఆర్గానిక్ కెమికల్స్	23.41
ఎలక్ట్రికల్ మెషినరీ	5.47
న్యూక్లియర్ మెషీన్స్	4.72
కాటన్	3.72
కాఫీ, టీ	2.36
సాల్ట్, మినరల్	2.19
ముత్యాలు, విలువైన రాళ్లు	2.07
తృణధాన్యాలు	1.81
ఏరోస్పేస్ స్ట్రక్చర్స్	1.70
ఇతర ఉత్పత్తులు	18.65

రాష్ట్ర ఎగుమతుల్లో 85 శాతం ఈ ఐదు జిల్లాల నుంచే: మేడ్చల్-మల్కాజిగిరి: **25.43%** | హైదరాబాద్: **19.89%** | సంగారెడ్డి: **19.53%** | రంగారెడ్డి: **16.57%** | మెదక్: **3.6%**



దశ దిశలా.. తెలంగాణ వికాస హేల

ఐటీలో మేటి.. ..నా తెలంగాణ

వరల్డ్ టాప్ 5 టెక్ కంపెనీలు ఇక్కడే..

గూగుల్‌కు గుండెకాయ.. అమెజాన్‌కు ఆయువుపట్టు. నాడు బ్యాక్ ఆఫీస్.. నేడు బ్యాక్ బోన్. తెలంగాణలో ఐటీ గురించి ఆ మధ్య మంత్రి కేటీఆర్ అన్న మాటలివి. ఏదో ప్రాస కోసం అన్న వ్యాఖ్యలు కావివి.. తొమ్మిదేండ్ల శ్రమకు ప్రతిఫలం. రాష్ట్ర ప్రభుత్వ కృషికి నిదర్శనం. కేసీఆర్ మార్గనిర్దేశానికి, కేటీఆర్ ఆచరణకు ప్రతిరూపం. ఎవరు అవునన్నా, కాదన్నా ఇది నిజం. గణాంకాలే అందుకు సాక్ష్యం. ఓ అంతర్జాతీయ కంపెనీ హైదరాబాద్‌కు వస్తుందన్నా, మనవాళ్లకు ఉద్యోగాలు దక్కుతున్నాయన్నా ప్రభుత్వం దగ్గర ఓ కార్యాచరణ ఉన్నది.. అదే రాష్ట్రాన్ని 'ఐటీ హబ్'గా మార్చేసింది.



ఆకాశమే హద్దు

1998లోనే అప్పటి ప్రధాని, స్వర్గీయ వాజపేయి చేతుల మీదుగా ఐటీ రంగం వృద్ధికి హైటెక్ సిటీని మాదాపూర్‌లో ప్రారంభించారు. అప్పటి నుంచి 15 ఏండ్ల పాటు నెమ్మదిగా విస్తరించిన ఐటీ రంగం, తెలంగాణ రాష్ట్రంలో 9 ఏండ్లలోనే రెట్టింపు స్థాయి వృద్ధి సాధించింది. అందుకు ఇక్కడికి తరలివచ్చిన పెట్టుబడులే నిదర్శనం. గూగుల్, యాపిల్, ఫేస్‌బుక్, అమెజాన్, ఓలా, వన్‌ప్లస్, ఒప్పో, మైక్రాన్ ఇలా పదుల సంఖ్యలో బహుళ జాతీయ కంపెనీలు తమ ప్రధాన వ్యాపార కార్యకలాపాల కేంద్రాలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాయి. అనేక సంస్థలు తమ ప్రధాన కార్యాలయాలను హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి.



మూలమూలకు ఐటీ.. కొత్తగా గ్రిడ్ పాలసీ..

ఐటీని నగరవ్యాప్తం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది. ఐటీ పరిశ్రమలు ఈస్ట్ హైదరాబాద్ (తూర్పు) వైపు తరలించే ప్రయత్నంలో భాగంగా అవసరమైన ప్రోత్సాహకాలతో పాటు మౌలిక వసతులు కల్పిస్తున్నది. ఇందుకోసం అవసరమైన రోడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పనపై దృష్టిసారించింది. హైదరాబాద్ గ్రోత్ డిస్పర్షన్ (గ్రిడ్)పాలసీలో భాగంగా ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న 11 పారిశ్రామిక వాడలను ఐటీ పార్కులుగా అభివృద్ధి చేసేందుకు ఆదేశాలను జారీ చేసింది. ఇందులో కూకట్‌పల్లి, గాంధీనగర్, బాలానగర్, మల్లాపూర్, మౌలాలీ, సనత్‌నగర్, ఉప్పల్, నాచారం, పటాన్‌చెరు (కొంతభాగం), రామచంద్రాపురం, కాటేదాన్ వంటి పారిశ్రామిక వాడలు ఉన్నాయి.

గ్లోబల్ స్టార్టప్ ఎకో సిస్టంలో తెలంగాణ

ప్రపంచంలోనే అతి పెద్ద స్టార్టప్ నివేదికగా చెప్పుకునే జీఎస్ఈఆర్–2022లో రాష్ట్రానికి స్థానం దక్కింది. గ్లోబల్ స్టార్టప్ ఎకో సిస్టంలో తెలంగాణ టాప్–10లో నిలవగా, అదే సమయంలో ఏషియన్ ఎకో సిస్టం ఇన్ అఫర్డబుల్ టాలెంట్‌లో 4వ స్థానంలో నిలిచింది. ఈ పురోగతికి టీ–హబ్‌తో పాటు టీఎస్ఐసీ, వీ–హబ్, టాస్క్, రిచ్, టీ–వర్క్స్, తెలంగాణ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ తదితర ఇంక్యుబేటర్ల నెట్‌వర్క్‌లు కీలకంగా మారాయి. అంతేకాదు.. అత్యాధునిక టెక్నాలజీల్లో మంచి నైపుణ్యం ఉన్నవారికి హైదరాబాద్ ఐటీ కంపెనీల్లోనే పుష్కలమైన అవకాశాలు లభిస్తున్నాయి.

టెక్ రారాజు హైదరాబాద్

- ఐటీ ఎగుమతులు 26%, ఉద్యోగాలు 24% వృద్ధి
- ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 లక్షల మందికి ఉపాధి
- మనవాళ్లకు ఉద్యోగాలు దక్కేలా సర్కారు చర్యలు
- దేశంలో స్టార్టప్ క్యాపిటల్‌గా నిలిచిన తెలంగాణ
- భారీగా పెరిగిన పెట్టుబడులు.. రెట్టింపైన కొలువులు
- ద్వితీయ శ్రేణి నగరాలకూ విస్తరించిన సాఫ్ట్‌వేర్

హైదరాబాద్: తెలంగాణ వచ్చాక రాష్ట్రంలో ఐటీ రంగ ముఖచిత్రమే మారిపోయింది. లక్షల మందికి ఉద్యోగావకాశాలతోపాటు ఐటీ ఎగుమతులు రెట్టింపయ్యాయి. దేశంలోనే ఐటీ రంగంలో పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ నిలిచింది. 9 ఏండ్లలోనే ఐటీ రంగం రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలకు కూడా విస్తరించింది. తెలంగాణ ఏర్పాటుకు ముందు దేశంలో ఐటీ అంటే బెంగళూరు పేరు వినిపించేది. అలాంటిది ప్రస్తుతం ఐటీ అంటే హైదరాబాద్ అనే స్థాయికి చేరింది. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరం కేంద్రంగా ఐటీ రంగం ప్రగతి పథంలో దూసుకుపోతున్నది. ఐటీ, ఐటీఈఎస్ కార్యకలాపాల కోసం వినియోగించే ఏ గ్రేడ్ ఆఫీస్ స్పేస్ లీజింగ్‌లోనూ హైదరాబాద్ బెంగళూరును మించిపోయింది. ఇదంతా తెలంగాణ ప్రభుత్వ విధానాలు, పనితీరు వల్లేనని ఐటీ రంగ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 26 శాతం ఉండగా, ఐటీ ఉద్యోగావకాశాలు 24 శాతం వృద్ధి చెందాయి. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో స్థానం పొందిన 20కి పైగా బహుళజాతి కంపెనీలు(ఎంఎన్‌సీ) హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్నాయి. ఐటీ రంగానికి ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం.. ప్రతి ఐదేండ్లకోసారి (2016, 2021)లో ఐటీ పాలసీలను రూపొందించి సమర్థంగా అమలు చేస్తున్నది. ఐటీ శాఖ పరిధిలో ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్‌ను ఏర్పాటు చేసి 8 టెక్నాలజీలను ప్రభుత్వ కార్యకలాపాలకు వినియోగిస్తున్నది.

తొమ్మిదేండ్లలో మూడు రెట్లు పెరిగిన ఐటీ ఎగుమతులు



స్టార్టప్ క్యాపిటల్

టీహబ్‌తో వేల స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయి. హైదరాబాద్ కేంద్రంగా స్టార్టప్‌లు తమ కార్యకలాపాలను నిర్వహిస్తూ, విశ్వవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళికలు రచించుకుంటున్నాయి. ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా జరిగిన టై గ్లోబల్ సమ్మిట్–100 ఎమర్జింగ్ స్టార్టప్‌ల జాబితాలో టీ–హబ్‌లోని 13 స్టార్టప్‌లకు చోటు లభించింది.

ప్రపంచ వ్యాప్తంగా 14 దేశాల్లోని 80 నగరాల్లో నుంచి వెయ్యికి పైగా స్టార్టప్‌ల నుంచి దరఖాస్తులు రాగా, 68 స్టార్టప్‌లు ఎంపికయ్యాయి. అందులో 13 స్టార్టప్‌లు టీహబ్‌వే కావటం విశేషం. అంతేకాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటా ఇన్నోవేటర్ పేరుతో గ్రామ స్థాయిలో ఆవిష్కరణలు ప్రోత్సహించేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఇందుకోసం ప్రత్యేకంగా తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్‌ను ఏర్పాటు చేసింది. స్టార్టప్ ఎకోసిస్టంను హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా ఇతర పట్టణాలకు విస్తరించేలా స్టార్టప్ తెలంగాణ పేరుతో ప్రభుత్వం (https://startup. telangana.gov.in) వెబ్‌సైట్ ఆవిష్కరించింది. దాని ఫలితంగానే రాష్ట్రవ్యాప్తంగా 77 స్టార్టప్ ఇంక్యుబేటర్లు ఏర్పాటయ్యాయి. ప్రభుత్వపరంగానే కాకుండా ప్రైవేటు రంగంలోని విద్యాసంస్థలు తమ ప్రాంగణాల్లో సరికొత్త ఆవిష్కరణలు చేసేవారికి ఒక వేదికను ఏర్పాటు చేశాయి. స్కూల్స్, ఇంటర్, డిగ్రీ కాలేజీలు, వర్సిటీలు తమ ప్రాంగణాల్లో ఇంక్యుబేటర్లను ఏర్పాటు చేసి సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నాయి.



ప్రభుత్వ చొరవతో వేగంగా మార్పులు

హైటెక్ సిటీ, మాదాపూర్‌తో పాటు కొండాపూర్, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, రాయదుర్గం ప్రాంతాల్లో ఐటీ మౌలిక సదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. దీంతో నగరానికి పశ్చిమ దిక్కున ఉన్న ఐటీ కారిడార్ అటు కార్యాలయాలకు, నివాస ప్రాంతాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. పెరిగిన ట్రాఫిక్‌కు అనుగుణంగా మెట్రోను విస్తరించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఐటీ కారిడార్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో రైలు మార్గాన్ని నిర్మించేందుకు ప్రత్యేకంగా సంస్థను ఏర్పాటు చేసింది. 31 కిలోమీటర్లకు డీపీఆర్‌ను ఢిల్లీ మెట్రో రైలు సంస్థ అధికారులతో రూపొందించి, రైలు మార్గాన్ని నిర్మిస్తున్నారు. దీనికి సంబంధించిన పనులు క్షేత్ర స్థాయిలో జరుగుతున్నాయి.









తెలంగాణ కేంద్రంగా ఐటీ ఎగుమతులు, ఉద్యోగావకాశాలు



సంవత్సరం	ఉద్యోగావకాశాలు	ఎగుమతులు (రూ.కోట్లలో)
2014-15	66,276	3,71,774
2015-16	75,070	4,07,385
2016-17	85,470	4,31,891
2017-18	93,442	4,75,308
2018-19	1,09,219	5,43,033
2019-20	1,28,807	5,82,126
2020-21	1,45,522	6,28,615
2021-22	1,83,569	7,78,121


ఆవిష్కరణలకు అనుకూల వాతావరణం

తెలంగాణ ఏర్పాటైన కొత్తలో 8 స్టార్టప్ ఇంక్యుబేటర్లు, 200 స్టార్టప్‌లు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం 77 ఇంక్యుబేటర్లు, 7 వేల వరకు స్టార్టప్‌లు ఉన్నాయి. 2016 నుంచి స్టార్టప్‌లను ప్రోత్సహించే కార్యక్రమాలను చేపడుతున్నాం. స్టార్టప్ రంగంలో విశేష అనుభవం ఉన్న వారితోనే టీహబ్, టీవర్క్స్, టీఎస్ఐసీ, రిచ్, వీ–హబ్ వంటి ఇంక్యుబేటర్లను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా నిర్వహిస్తున్నది. వాటి ద్వారా వేల మంది వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు చేస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లోనూ సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు టీఎస్ఐసీ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.



- డాక్టర్ శాంతా తౌటం, చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్, తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (టీఎస్ఐసీ)

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ


'నేను కలలుగన్న మరో ప్రపంచానికి మహిళలే మూలస్తంభాలు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+12 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 71

శుక్రవారం 2-6-2023

SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



అంకిత భావమే అమోఘ విజయం

'ఇన్సూరెన్స్ దేఖో'ను పల్లెలకూ విస్తరించిన అంకిత్ సక్సెస్ స్టోరీ -16లో



టెక్ టాక్

మార్కెట్లోకి వచ్చిన లేటెస్ట్ గాడ్జెట్స్, యాప్స్ వివరాలు -16లో



పెరిగిన జీఎస్టీ వసూళ్లు

ఈ ఆర్థిక సంవత్సరంలో వరుసగా రెండో ఏడాది 13 శాతం పెరుగుదలతో జీఎస్టీ వసూలైనట్లు కేంద్రం తెలిపింది.

- వివరాలు 14లో



సూపర్‌ఫాస్ట్ రైల్వే లైన్లకు పచ్చ జెండా

తెలుగు రాష్ట్రాల అనుసంధానతను బలోపేతం చేసేందుకు రెండు కొత్త సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల సర్వేకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది.

- వివరాలు 15లో



భూములు ధారాదత్తం

రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఎమ్మెల్సీలకు కట్టబెడుతోందని సీఎల్పీ నేత భట్టి ఆరోపించారు.

- వివరాలు 14లో



రూ.513.41 కోట్ల ఆదాయం

మే నెలలో ప్రయాణికుల రైళ్ల ద్వారా దక్షిణ మధ్య రైల్వే రికార్డు స్థాయి ఆదాయాన్ని నమోదు చేసుకుంది.

- వివరాలు 15లో

న్యూస్‌రీల్

బలహీనపడ్డ ఉపరితల ద్రోణి



పశ్చిమ విదర్భ మీదుగా కొనసాగుతున్న ఉపరితల ద్రోణి గురువారం బలహీనపడింది. రానున్న రెండ్రోజులు రాష్ట్రంలో పొడి వాతావరణమే ఉంటుందని, ఒకట్రెండు చోట్ల తేలికపాటి వానలు నమోదయ్యే అవకాశంఉందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న రెండ్రోజులు రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

- వివరాలు 14లో

వీధి వ్యాపారులకు రుణాల్లో పురస్కారం



వీధి వ్యాపారులకు రుణాలు ఇవ్వడంలో పెద్ద రాష్ట్రాల కేటగిరీలో తెలంగాణ అగ్రభాగాన నిలిచింది. మూడు విడతల్లో రికార్డుస్థాయిలో ఇప్పటివరకు రూ.695.42 కోట్లు పంపిణీ చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'పీఎం స్వనిధి'పథకం కింద వీధి వ్యాపారులకు రుణాలిస్తున్న విషయం తెలిసిందే. దేశంలో పెద్ద రాష్ట్రాల కేటగిరీలో తెలంగాణతోపాటు మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు అవార్డులను ఇచ్చారు

- వివరాలు 14లో

చేతివృత్తుల గిరిజనులకూ ఆర్థిక సాయం!



గిరిజనులు, ఆదివాసీల్లో చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారి కుటుంబాలకు ఆర్థిక చేయూత చేకూర్చేలా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రస్తుతం బీసీ కులవృత్తిదారులకు ఆర్థిక సాయం పథకానికి సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం చర్చలు జరుపుతోంది. ఈ క్రమంలోనే గిరిజనులు, ఆదివాసీల్లోని చేతివృత్తిదారులకూ ఇదే తరహాలో ఆర్థిక సాయం అందించే అంశంపై గిరిజన సంక్షేమశాఖ దృష్టి సారించింది.

- వివరాలు 14లో

ఎవరా త్రయం?



దేశవ్యాప్తంగా మల్టీలెవల్ మార్కెటింగ్ (ఎంఎల్ఎం), మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ వంటి నేరాలకు పాల్పడిన క్యూ-నెట్ సంస్థకు 'బీ-టీమ్'లా తెరపైకి వచ్చిన విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవహారాలపై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు దృష్టి సారించారు. సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్ కేంద్రంగా వీ-ఎంపైర్ పేరుతో దందా చేసిన ఈ సంస్థ సౌత్ ఇండియా ఆపరేషన్స్ హెడ్ గుమ్మడిల్లి రాజేశ్‌ను మంగళవారం అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ దందా వెనుక ఉన్న సూత్రధారులను గుర్తించడానికి రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్వోసీ) నుంచి రికార్డులు సేకరించాలని సీసీఎస్ పోలీసులు నిర్ణయించారు.

- వివరాలు 14లో

11న 'సీపీఐ ప్రజాగర్జన' బహిరంగ సభ



లక్ష మందితో జూన్ 4న కొత్తగూడెంలో తలపెట్టిన 'సీపీఐ ప్రజా గర్జన' బహిరంగ సభను ఈ నెల 11కు మార్చినట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. 14లో

పవర్ అ'టెన్'షన్ ప్లీజ్..! డిమాండ్ డబుల్

2031-32 నాటికి 27,059 మెగావాట్లకు పెరగనుందన్న కేంద్రం

వార్షిక విద్యుత్ అవసరాలు 1,20,549 ఎంయూలకు..

- 2021-22లో గరిష్ట డిమాండ్ 14,176 మెగావాట్లు
- వార్షిక విద్యుత్ అవసరాలు 70,871 ఎంయూలు

సాక్షి, హైదరాబాద్: రానున్న పదేళ్ల కాలంలో రాష్ట్ర విద్యుత్ డిమాండ్, అవసరాలు దాదాపు రెట్టింపు కానున్నాయి. రాష్ట్ర గరిష్ట విద్యుత్ డిమాండ్ 2031-32 నాటికి 27,059 మెగావాట్లకు పెరగనుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. 2021-22లో రాష్ట్ర గరిష్ట విద్యుత్ డిమాండ్ 14,176 మెగావాట్లుగా నమోదు కాగా, ఇది మరో పదేళ్లలో దాదాపు రెట్టింపు కానుంది. జాతీయ విద్యుత్ ప్రణాళిక (ఎన్ఈపీ)- 2022-32 నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది.

ముందస్తు సన్నద్ధత కోసమే..


విద్యుత్ వినియోగంలో హెచ్చుతగ్గులకు తగ్గట్టు విద్యుత్ డిమాండ్ నిరంతరం ఒడిదుడుకులకు గురవుతూ ఉంటుంది. రోజులోని ఏదో సమయంలో వినియోగం అత్యధికంగా పెరిగి, ఆ రోజుకు సంబంధించిన గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదు చేస్తుంది. వార్షిక గరిష్ట విద్యుత్ డిమాండ్ సాధారణంగా వేసవిలో రికార్డు అవుతుంది. ఎన్ఈపీ ప్రకారం 2026-27 నాటికి రాష్ట్ర గరిష్ట విద్యుత్ డిమాండ్ 19,529 మెగావాట్లకు పెరగనుంది. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను అంచనా వేసి ఆ మేరకు విద్యుత్ సరఫరా చేసేందుకు వీలుగా ముందస్తు సన్నద్ధత కోసం ప్రతి పదేళ్లకు ఒకసారి కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నివేదికను వెల్లడిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజా నివేదికను ప్రకటించింది.

లక్ష మిలియన్ యూనిట్ల అవసరాలు..

తెలంగాణ రాష్ట్ర వార్షిక విద్యుత్ అవసరాలు 2021-22లో 70,871 మిలియన్ యూనిట్లు (ఎంయూ) కాగా, 2026-27 నాటికి 92,967 ఎంయూలకు, 2031-32 నాటికి 1,20,549 ఎంయూలకు పెరగనున్నాయి. అంటే మరో నాలుగైదేళ్లలోనే రాష్ట్ర వార్షిక విద్యుత్ అవసరాలు లక్ష మిలియన్ యూనిట్లకు చేరుకోనున్నట్టు ఈ గణాంకాలు పేర్కొంటున్నాయి.



ఎన్ఈపీ 2022-32 ప్రకారం రానున్న పదేళ్లలో నమోదుకానున్న రాష్ట్ర విద్యుత్ అవసరాలు, గరిష్ట విద్యుత్ డిమాండ్ వివరాలు..



ఐదేళ్లలో 1,970 మెగావాట్ల థర్మల్ విద్యుత్ సామర్థ్యం

గడిచిన ఐదేళ్లలో (2017-22 మధ్య) రాష్ట్రంలో మొత్తం 1,970 మెగావాట్ల సామర్థ్యంతో థర్మల్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం పూర్తైంది. 800 మెగావాట్ల కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్(కేటీపీఎస్) 7వ దశ, 1,080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్ (బీటీపీఎస్) అందులో ఉన్నాయి. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో నిర్మిస్తున్న 1,600 (2x800) మెగావాట్ల తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం 2017-22లోనే పూర్తి కావాల్సి ఉండగా, జాప్యంతో గడువు తప్పింది. కొత్త పర్యావరణ నిబంధనల ప్రకారం కేటీపీఎస్ 5, 6వ దశలోని 500(2x250) మెగావాట్ల యూనిట్లను శాశ్వతంగా మూసివేయాల్సి ఉండగా, అవి ఇంకా వినియోగంలో ఉన్నాయి. 2022-32 మధ్యకాలంలో రామగుండంలోని 62.5 మెగావాట్ల బీటీపీఎస్ విద్యుత్ ప్లాంట్‌ను మూసివేయాల్సి ఉండనుంది. నిర్మాణంలో ఉన్న 1,600 మెగావాట్ల ఎన్టీపీసీ, 4,000 మెగావాట్ల యాదాద్రి, 800 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాలు 2022-32 నాటికి పూర్తికానున్నాయని ఎన్ఈపీలో కేంద్రం అంచనా వేసింది. ఇలావుండగా రాష్ట్ర పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,439.12 మెగావాట్లకు చేరింది. రాష్ట్రంలో 2,479.93 మెగావాట్ల జలవిద్యుత్, 4,959.19 మెగావాట్ల సౌర, పవన విద్యుత్ కేంద్రాలున్నాయి.



ఆలయ నమూనా

ప్రపంచంలోనే తొలిసారిగా.. 3D టెంపుల్

3,800 చ.అ విస్తీర్ణంలో 30 అడుగుల ఎత్తుతో నిర్మాణం

పార్వతీపరమేశ్వరులు, వినాయకుడికి వేర్వేరుగా గర్భాలయాలు

సిద్దిపేటలోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటుకు చురుగ్గా పనులు

సిద్దిపేట అర్బన్/సాక్షి హైదరాబాద్: ప్రపంచంలోనే తొలిసారిగా సిద్దిపేటలో 3డీ ప్రింటింగ్ విధానంలో ఒక దేవాలయం నిర్మితమవుతోంది. సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లిలోని చర్విత మెడోస్ గేటెడ్ విల్లాస్ కమ్యూనిటీలో 3,800 చదరపు అడుగుల విస్తీర్ణం, 30 అడుగుల ఎత్తుతో దీన్ని కడుతున్నారు. మూడు గర్భాలయాలతో కూడిన ఈ ఆలయంలో పార్వతీపరమేశ్వరులు, విఘ్నేశ్వరుడు వేర్వేరుగా కొలువుదీరనున్నారు. మోదక్,

మిగతా 15వ పేజీలో ▶

శిఖరాల ఎత్తులో సత్సంబంధాలు

నేపాల్, భారత్ బంధంపై ప్రధాని మోదీ ఉద్ఘాటన

నేపాల్ ప్రధాని ప్రచండతో ద్వైపాక్షిక చర్చలు



నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహాల్‌తో మోదీ కరచాలనం

న్యూఢిల్లీ: నేపాల్‌తో భారత సత్సంబంధం హిమాలయ పర్వతాలంత ఎత్తులో సమున్నత స్థాయికి చేరుకుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. నాలుగురోజుల పర్యటనలో భాగంగా భారత్‌కు చేరుకున్న నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహాల్(ప్రచండ)తో గురువారం ఢిల్లీలో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. సరిహద్దు సమస్యలను ఇరు దేశాల మధ్య మరింత ముడిపడిన మైత్రీబంధం స్ఫూర్తితో పరిష్కరించుకుంటామని మోదీ అన్నారు. ద్వైపాక్షిక చర్చల తర్వాత ప్రచండ సమక్షంలో మోదీ మీడియాతో మాట్లాడారు. 'నేడు రెండు దేశాల మధ్య ఒప్పందం సూపర్‌హిట్ అయ్యేలా మేమిద్దరం ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నాం. ప్రధానంగా వాణిజ్యం, ఇంధనం, సాంస్కృతిక, మౌలికవసతుల కల్పన రంగాలపై విస్తృతంగా చర్చించాం. చర్చలు ఫలవంతంగా సాగాయి. 2014లో తొలిసారి ప్రధాని అయిన మూడునెలల్లోపే నేపాల్‌లో పర్యటించా. రెండు దేశాలకు 'హిట్- హెచ్(హైవేలు), ఐ(వేస్), టీ(ట్రాన్స్-వేస్) ఫార్ములా అందించా. ఇలా సత్సంబంధం నెలకొంటే అదే మన రెండు దేశాలకు వారధిలా మారుతుంది. ఈ తొమ్మిది వసంతాల్లో మన బంధం నిజంగా హిట్ అయింది. సాంస్కృతిక, ప్రాంతీయ ఒప్పందాలు బలపడాలంటే రామాయణ సర్క్యూట్ సంబంధ ప్రాజెక్టులను విస్తరించాలని నిర్ణయించాం'అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు రెండు దేశాల్లోని పలు ప్రాజెక్టులను వర్చువల్ విధానంలో ప్రారంభించడంతోపాటు మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు.

పదేళ్లలో 10వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలు !

సీమాంతర పెట్రోలియం పైప్‌లైన్‌సహా పెట్రోలియం మౌలిక వసతులు, రైల్వేల అనుసంధానం, సీమాంతర చెల్లింపుల వ్యవస్థ, సాగు, వాణిజ్యం, పెట్టుబడులు, సమీకృత చెక్‌పోస్టుల అభివృద్ధి, హైడ్రో ఎలక్ట్రిక్ విద్యుత్ తదితర రంగాల్లో పరస్పర

మిగతా 14వ పేజీలో ▶

4న జేఈఈ అడ్వాన్స్‌డ్

- ఈ నెల 18న ఫలితాల వెల్లడి.. వెంటనే ఐఐటీ సీట్ల భర్తీ
- పేపర్ కఠినంగానే ఉండే అవకాశం ఉందంటున్న నిపుణులు


సాక్షి, హైదరాబాద్: ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)ల్లో ప్రవేశానికి ఈ నెల 4న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష జరగనుంది. ఐఐటీ గౌహతి ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు ఆప్షన్లు కూడా ఇచ్చింది. గత నెలలో జేఈఈ మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు దాదాపు 11 లక్షల మంది దేశవ్యాప్తంగా హాజరయ్యారు. వారిలో 2.5 లక్షల మందిని అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక చేశారు. ఏటా ఇదే విధంగా ఎంపిక చేస్తున్నా 1.50 లక్షల మంది మాత్రమే అడ్వాన్స్‌డ్‌కు వెళ్తున్నారు. తెలంగాణ నుంచి సుమారు 50 వేల మంది ఈ పరీక్ష రాయబోతున్నారు. అడ్వాన్స్‌డ్‌లో వచ్చే ర్యాంకుల ఆధారంగానే ఐఐటీలలో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. పరీక్ష మొత్తం ఆన్‌లైన్ మోడ్‌లోనే జరుగుతుంది.

18న ఫలితాలు

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను ఈ నెల 18న వెల్లడిస్తామని ఐఐటీ గౌహతి పేర్కొంది. పరీక్ష పూర్తయిన వెంటనే ప్రాథమిక కీ విడుదల చేయనుంది. ఈ నెల 15కల్లా ఫైనల్ కీ ఇవ్వాలని నిర్ణయించింది. అభ్యంతరాలు స్వీకరించాక ఫలితాలను వెల్లడించనుంది. దేశంలోని ఐఐటీల్లో మొత్తం 16 వేల సీట్లు ఉన్నాయి. వాటిలో ఎక్కువగా కంప్యూటర్ సైన్స్‌కు కొన్నాళ్లుగా పోటీ కొనసాగుతోంది. ఈ సంవత్సరం కూడా ఇదే ఉండొచ్చని భావిస్తున్నారు. ఐఐటీ సీట్ల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని పోటీ ఎక్కువగానే కన్పిస్తోంది. దీంతో పేపర్ కఠినంగా ఉండొచ్చని నిపుణులు అంటున్నారు. మేథ్స్, ఫిజిక్స్ కాస్త కఠినంగా ఉంటోందని, కెమిస్ట్రీ తేలికగా ఉంటోందని గత పేపర్ల ఆధారంగా నిపుణులు అంటున్నారు.

వెనువెంటనే కౌన్సెలింగ్...

అడ్వాన్స్‌డ్ ఫలితాలు ప్రకటించగానే కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలుకానుంది. దీంతోపాటే జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి 'జోసా' కౌన్సెలింగ్ కూడా మొదలవుతుంది. ఈ రెండూ ఏకకాలంలో జరుగుతాయి. రాష్ట్రాల్లోని ఎంసెట్ కౌన్సెలింగ్‌కు వీటికి సంబంధం ఉంటుంది. జాతీయ స్థాయి కాలేజీల్లో సీట్లు దక్కని అభ్యర్థులు సాధారణంగా రాష్ట్ర ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్ల కోసం ప్రయత్నిస్తారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎంసెట్ కౌన్సెలింగ్ తుది విడతను 'జోసా'కౌన్సెలింగ్ పూర్తయ్యాక నిర్వహించనున్నారు. మొత్తంమీద జూలై నాటికి అన్ని కేటగిరీల ఇంజనీరింగ్ సీట్ల భర్తీ ప్రక్రియ ముగించాలని ఏఐసీటీఈ మార్గదర్శకాల్లో పేర్కొంది.





ఆర్టీసీ ఉద్యోగులకు మరో డీఏ

4.9% డీఏ జూన్ నెల వేతనంతో కలిపి చెల్లింపు

చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్, ఎండీ సజ్జనార్ ప్రకటన

సాక్షి, హైదరాబాద్: సంస్థ ఉద్యోగులకు టీఎస్ఆర్టీసీ తీపికబురు చెప్పింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కానుకగా మరో విడత కరువు భత్యం (డీఏ) ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, సంస్థ ఉపాధ్యక్షుడు వీసీ సజ్జనార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 2022లో ఇవ్వాల్సిన 4.9 శాతం డీఏను మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీన్ని జూన్ నెల వేతనంతో కలిపి చెల్లిస్తామని తెలిపారు. 'తెలంగాణ ఉద్యమంలో టీఎస్ఆర్టీసీ ఉద్యోగులు క్రియాశీల పాత్ర పోషించారు. 2011లో దాదాపు 29 రోజుల పాటు సకల జనుల సమ్మెలో పాల్గొని ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కానుకగా పెండింగ్‌లో ఉన్న ఏడో డీఏను ఉద్యోగులకు మంజూరు చేయాలని యాజమాన్యం నిర్ణయించింది. మిగిలిన ఒక్క డీఏను త్వరలోనే ఉద్యోగులకు ప్రకటిస్తుంది..'అని వారు ఆ ప్రకటనలో వివరించారు.


సో..సోగా టెక్ స్కిల్స్!

దేశ యువతలో టెక్నలాజికల్ స్కిల్స్ కొరత

15-29 ఏళ్ల మధ్య ఉన్న వారిలో అంతంత మాత్రంగానే నైపుణ్యాలు

కంప్యూటర్ నుంచి ఇతర డివైజ్‌లలోకి ఫైల్స్ ట్రాన్స్‌ఫర్ చేయలేని వారు	ఏదైనా ఫైల్ కాపీ చేసి మరోచోట స్టోర్ చేయలేకపోతున్న వారు
80%	60%

- కేవలం 8.6 శాతం మందిలోనే సాంకేతిక సామర్థ్యం
- 'నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్' నివేదికలో వెల్లడి




సాక్షి, హైదరాబాద్: మనోళ్లు 'టెక్ నైపుణ్యాల్లో' తెల్లమొహం వేస్తున్నారు. దేశంలో 15-29 ఏళ్ల మధ్య వారిలో 'టెక్ స్కిల్స్' అంతంత మాత్రంగానే ఉన్నాయనే విషయం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత అత్యాధునిక సాంకేతిక యుగంలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులను నేటి యువత అలవోకగా ఔపోసన పడుతుందనే భావనకు భిన్నంగా వాస్తవ పరిస్థితులున్నాయి. ఫైల్స్ అటాచ్ చేసిన ఈ-మెయిల్స్‌ను కనీసం 70 శాతం మంది కూడా పంపలేకపోతున్నారు. దేశంలో 80 శాతం మందికిపైగా కంప్యూటర్, ఇతర డివైజ్‌ల మధ్య ఫైల్స్ ట్రాన్స్‌ఫర్ చేయలేకపోతున్నారు. దేశంలో సగటున 8.6 శాతం మంది మాత్రమే

మిగతా 14వ పేజీలో ▶

ఐసీటీలో తీసికట్టుగా..

ఈ అధ్యయనంలో భాగంగా ప్రధానంగా 9 అంశాల్లో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ) స్కిల్స్ పరిశీలించారు. 15-29 ఏళ్ల మధ్యనున్న యువత సాఫ్ట్‌వేర్ అప్‌డేట్, కనెక్టింగ్-ఇన్‌స్టాలింగ్ డివైజెస్, స్ప్రెడ్‌షీట్‌లో ప్రాథమిక అర్థమెటిక్ ఫార్ములాల వినియోగం వంటి వాటిలో నైపుణ్యాలను పరీక్షించారు. అయితే, మరీ తీసికట్టుగా ఉన్నట్టు అధ్యయనంలో గుర్తించారు. రాబోయే ఐదేళ్ల కాలం సాంకేతికత ఆధారిత రంగాలు, వాటి ద్వారానే వివిధ కార్యకలాపాలు నడిచేలా మారనుండటంతో భారత లేబర్ మార్కెట్లు వాటిని తప్పనిసరిగా అందిపుచ్చుకోవాల్సిన పరిస్థితులున్నాయి. వీరిలో కృత్రిమమేథ, మెషీన్ లెర్నింగ్ (38 శాతం), డేటా అనాలిస్టులు, సైంటిస్టులు (33 శాతం), డేటా ఎంట్రీ క్లర్కులు (32 శాతం) ముందుభాగాన ఉండి నడిపించాల్సి ఉంటుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత యువత 'టెక్ స్కిల్స్'ని అంతగా అందిపుచ్చుకోకపోవడం ఆందోళనకు కారణమవుతోంది.

డిగ్రీ స్థాయిలో స్పష్టత రావాలి



పాత పద్ధతుల్లోనే టీచింగ్ విధానాలు ఉంటున్నాయి. మనసు లగ్నం చేసే 'అటెన్షన్ స్పాన్' అనేది బాగా తగ్గిపోతోంది. గతంలో ఇది 20 సెకన్లపాటు ఉండగా, ఇప్పుడు 8 సెకన్లకు తగ్గిపోయింది. అంకితభావం తగ్గిపోవడం, సెల్‌ఫోన్ల వినియోగం విపరీతంగా పెరిగిపోవడం దీనికి కారణం. కుటుంబ, సామాజిక వాతావరణం మారిపోయింది. కార్పొరేట్ సెక్టార్‌లో మాత్రం వేగంగా సూపర్ స్పెషలైజేషన్ వంటివి చోటుచేసుకుంటున్నాయి. జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (జీఏఐ) దూసుకొస్తోంది. అప్లికేషన్స్ ఫ్లెక్సిబుల్‌గా ఉంటే ఎక్కడంటే అక్కడ మార్పులు చేసుకోవచ్చు. ఇలాంటి వాటిలో మనం వెనకబడి ఉన్నాం. స్కూళ్లలో 7, 8 తరగతుల నుంచే అవగాహన కల్పిస్తే పురోగతి ఉంటుంది. అలాగే, ఇంటర్‌కు వచ్చేటప్పటికి ఒకేషనల్ ట్రైనింగ్ ఇవ్వాలి. అప్పుడే డిగ్రీ స్థాయిలో ఏ రంగం, ఏ పరిశ్రమకు సరిపోతారో స్పష్టత వస్తుంది. దీనికి తగ్గట్టుగా ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వాలి.

–కోఫోర్జ్ వెంకారెడ్డి, సీనియర్ హెచ్ఆర్ లీడర్

బలహీనపడ్డ ఉపరితల ద్రోణి

రానున్న రెండ్రోజులు పొడి వాతావరణమే..

సాక్షి, హైదరాబాద్: పశ్చిమ విదర్భ మీదుగా కొనసాగుతున్న ఉపరితల ద్రోణి గురువారం బలహీనపడింది. రానున్న రెండ్రోజులు రాష్ట్రంలో పొడి వాతావరణమే ఉంటుందని, ఒకట్రెండు చోట్ల తేలికపాటి వానలు నమోదయ్యే అవకాశంఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రానికి నైరుతి దిశ నుంచి తక్కువ ఎత్తులో గాలులు వీస్తున్నట్లు వివరించింది. రానున్న రెండ్రోజులు రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. గ్రేటర్ హైదరాబాద్ సమీప జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల సెల్సియస్ నుంచి 42 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని సూచించింది. గురువారం రాష్ట్రంలో అత్యధికంగా గరిష్ట ఉష్ణోగ్రత భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్‌లో 45.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. గురువారం రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే.. గరిష్ట ఉష్ణోగ్రత భద్రాచలంలో 43.0 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత నల్లగొండలో 23.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది.

రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతాలు

ప్రాంతం	జిల్లా	గరిష్ట ఉష్ణోగ్రత
మహదేవ్‌పూర్	భూపాలపల్లి	45.3
లక్కవరం రోడ్	సూర్యాపేట	45.2
జైన	జగిత్యాల	45.1
ముత్తారం	పెద్దపల్లి	45.0
ఈసల తక్కళ్లపల్లి	పెద్దపల్లి	44.9

రాష్ట్రంలోని ప్రధాన కేంద్రాల్లో నమోదైన గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు (సెల్సియస్‌లో)

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం	కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
భద్రాచలం	43.0	28.0	రామగుండం	41.0	26.1
నిజామాబాద్	42.6	27.9	హైదరాబాద్	40.6	25.5
ఖమ్మం	42.5	27.6	హకీంపేట్	40.0	25.0
నల్లగొండ	42.0	23.0	దుండిగల్	40.0	26.0
ఆదిలాబాద్	41.3	25.8	హనుమకొండ	40.0	23.0
మెదక్	41.0	23.3	మహబూబ్‌నగర్	39.6	25.6

వీధి వ్యాపారులకు రుణాల్లో పురస్కారం

రుణాల మంజూరులో టాప్‌లో తెలంగాణ

- మూడు విడతల్లో రికార్డుస్థాయిలో రూ. 695 కోట్ల రుణాలు
- కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న అధికారులు



గురువారం ఢిల్లీలో పథకం నివేదికను విడుదల చేస్తున్న కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరి తదితరులు

సాక్షి, హైదరాబాద్: వీధి వ్యాపారులకు రుణాలు ఇవ్వడంలో పెద్ద రాష్ట్రాల కేటగిరీలో తెలంగాణ అగ్రభాగాన నిలిచింది. మూడు విడతల్లో రికార్డు స్థాయిలో ఇప్పటివరకు రూ.695.42 కోట్లు పంపిణీ చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'పీఎం స్వనిధి'పథకం కింద వీధి వ్యాపారులకు రుణాలిస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం ప్రారంభమై మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మెరుగైన ఫలితాలు సాధించిన రాష్ట్రాలకు అవార్డులను అందజేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి చేతుల మీదుగా తెలంగాణ ప్రభుత్వం తరఫున పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, మెప్మా ప్రాజెక్టు మేనేజర్ చైతన్య అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట అధికారులను కేంద్ర మంత్రి అభినందించారు. దేశంలో పెద్ద రాష్ట్రాల కేటగిరీలో తెలంగాణతోపాటు మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు అవార్డులను ఇచ్చారు. రాష్ట్రంలో మూడేళ్లలో మూడు విడతల్లో రూ. 10వేలు, రూ. 20 వేలు, రూ. 50వేల చొప్పున రుణాలిచ్చారు. మొత్తం కలిపి వీధి వ్యాపారులకు తెలంగాణలో రూ.695.42 కోట్లు రుణంగా ఇచ్చారు.

తొలి విడతలో 106 శాతం...

'పట్టణ ప్రగతి'లో భాగంగా వీధి వ్యాపారుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కోసం రుణాలు ఇస్తున్నట్లు రాష్ట ప్రభుత్వం 2020 ఫిబ్రవరి 24న ప్రకటించింది. వీధి వ్యాపారులకు స్ట్రీట్ వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. 3.40 లక్షల మందికి రూ.10వేల చొప్పున రుణాలివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 3,58,776 (106 శాతం) మందికి రుణాలు మంజూరు చేయగా, 3,56,678 మందికి రూ.353.17 (105 శాతం) కోట్లు పంపిణీ చేశారు. మొదటి విడత రుణాల పంపిణీలో 100 శాతం లక్ష్యాన్ని చేరి తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. లక్ష జనాభా ఉన్న పట్టణాల కేటగిరిలో దేశవ్యాప్తంగా 3,555 పట్టణాలు ఉండగా, ఈ కేటగిరీలో టాప్-10లో 10 పట్టణాలు తెలంగాణలోనే ఉన్నాయి.

రెండో విడతలో....

రెండో విడత రుణాల పంపిణీలో భాగంగా మొదటి విడత రుణాన్ని చెల్లించిన వారికి రూ.20వేలు ఇచ్చారు. 1,45,100 మందికి రుణాలివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా 1,53,306 మందికి (106 శాతం) మంజూరు చేశారు. ఇందులో 1,46,692 (101శాతం) మందికి రుణాలు పంపిణీ చేశారు. లక్షలోపు జనాభా ఉన్న పట్టణాల కేటగిరీలో టాప్ 10 పట్టణాలు తెలంగాణకు చెందినవే కావడం విశేషం. 40లక్షల జనాభా దాటిన కేటగిరీలో గ్రేటర్ హైదరాబాద్ దేశంలో 2వ స్థానంలో నిలిచింది.

మూడో విడతలో రూ. 50వేలు

రెండో విడతలో తీసుకున్న 20 వేల రుణాన్ని చెల్లించిన వారికి మూడో విడతలో రూ.50వేలు ఇచ్చారు. 3,870 మందికి రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకోగా 10,661 మందికి (275శాతం) మంజూరు చేశారు. 10,058 (260 శాతం) మందికి రూ.49.64 కోట్లు పంపిణీ చేశారు. మూడో విడతలో లక్ష లోపు జనాభా కేటగిరీలో 9 తెలంగాణ పట్టణాలు దేశంలో టాప్ 10లో నిలిచాయి. 40 లక్షల జనాభా దాటిన కేటగిరీలో గ్రేటర్ హైదరాబాద్ దేశంలో మొదటి స్థానంలో నిలిచింది.

ఢిల్లీ మద్యం కేసులో అప్రూవర్‌గా శరత్‌చంద్రారెడ్డి

అనుమతించిన రౌజ్ అవెన్యూ కోర్టు



సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో హైదరాబాద్‌కు చెందిన శరత్ చంద్రారెడ్డి అప్రూవర్‌గా మారారు. ఈ మేరకు రౌజ్ అవెన్యూ కోర్టులో మే 29న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారించిన న్యాయమూర్తి జస్టిస్ ఎంకే నాగ్‌పాల్ అనుమతిస్తున్నట్లు గురువారం ఉత్తర్వులు వెలువరించారు. ఈడీ కేసులో శరత్‌చంద్రారెడ్డికి ఢిల్లీ హైకోర్టు బెయిలు మంజూరు చేసిన విషయం విదితమే.

రాష్ట్రంలో జీఎస్టీ జోరు

మే నెలలో 13 శాతం పెరిగిన వస్తు సేవల పన్ను వసూళ్లు

సాక్షి, హైదరాబాద్/న్యూఢిల్లీ: వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి జోరుగా సాగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో వరుసగా రెండో ఏడాది 13 శాతం పెరుగుదలతో జీఎస్టీ వసూలైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాది మే నెలతో పోలిస్తే ఈ ఏడాది మేలో 13 శాతం ఎక్కువగా జీఎస్టీ వసూలైందని, కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. గత ఏడాది మేలో రూ.3,982 కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది మేలో అది రూ.4,507 కోట్లకు పెరిగినట్లు తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రారంభ నెల ఏప్రిల్-2023లో కూడా ఇదే స్థాయిలో జీఎస్టీ వసూలైంది. గత ఏడాది ఏప్రిల్‌లో రూ.4,955 కోట్లు రాగా, ఈ ఏడాది ఏప్రిల్‌లో జీఎస్టీ రాబడుల కింద రూ. 5,622 కోట్లు వచ్చింది. గత నెలలో కూడా జీఎస్టీ వసూళ్లలో వృద్ధి 13 శాతం నమోదు కావడం గమనార్హం. దీంతో ఏప్రిల్, మే నెలల్లో జీఎస్టీ వసూళ్లు రూ.10వేల కోట్లు దాటాయి. ఈ రాబడులను బట్టి చూస్తే ఈ సంవత్సరం రూ.75 వేల కోట్ల వసూళ్ల లక్ష్యం కూడా పెద్ద కష్టమేమీ కాదనే భావన పన్నుల శాఖ వర్గాల్లో వ్యక్తమవుతోంది. తెలంగాణలో జీఎస్టీ వసూళ్లు ఊపందుకునేందుకు అనేక కారణాలున్నాయని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా రిటర్నుల దాఖలు విషయంలో సడలించిన నిబంధనలకు తోడు పాత బకాయిల కోసం ఓటీఎస్ లాంటి స్కీంలు పెట్టడం, జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పన్ను వసూళ్లను పర్యవేక్షిస్తున్నందున వసూళ్లలో వృద్ధి కనిపిస్తోందని అంటున్నాయి. ఈ ఏడాది మొత్తం ఇదే జోరు కొనసాగుతుందని అంచనా వేస్తున్నాయి. మొత్తమ్మీద స్థిరంగా పన్ను వసూళ్లు కొనసాగుతుండటం రాష్ట్ర ఆర్థిక శాఖకు ఉపశమనం కలిగిస్తోంది. ఇక ఏపీలో వసూళ్లు గత ఏడాది మే నెలలో రూ.3,047 కోట్లుగా ఉంటే.. ఈ ఏడాది మే లోఅది 11 శాతం పెరిగి రూ.3,373 కోట్లకు చేరింది.

దక్షిణాది రాష్ట్రాల్లో జీఎస్టీ వసూళ్లు (రూ.కోట్లలో)

రాష్ట్రం	ఏప్రిల్	మే
కర్ణాటక	14,593	10,317
తమిళనాడు	11,559	8,953
తెలంగాణ	5,622	4,507
ఆంధ్రప్రదేశ్	4,329	3,373
కేరళ	3,010	2,297

రూ.లక్షల కోట్ల భూములు ధారాదత్తం

- పేదల భూములను మల్టీ నేషనల్ కంపెనీలకు కట్టబెట్టారు
- దశాబ్ది ఉత్సవాలను దేని కోసం జరుపుకోవాలి..?
- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

లింగాల: బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల విలువైన భూములను మల్టీ నేషనల్ కంపెనీలకు కట్టబెడుతోందని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆయన చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలంలో కొనసాగింది. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ చుట్టుపక్కల పేదలు నివసిస్తున్న భూములను బలవంతంగా ఖాళీ చేయించి కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు రూ.200 కోట్లను కేటాయించడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం తమ తప్పిదాలను కప్పి పుచ్చుకోవడానికి 20 రోజుల పాటు ఉత్సవాలు జరుపుతోందని దుయ్యబట్టారు. వాస్తవానికి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను సోనియాగాంధీకి కృతజ్ఞతాదినోత్సవంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు.

సోమేష్‌ను ఎలా నియమిస్తారు..?

వివాదాస్పద 'ధరణి'ని తీసుకువచ్చిన ఐఏఎస్ అధికారి సోమేష్‌కుమార్‌ను రిటైర్ అయిన తర్వాత తిరిగి రాష్ట ప్రభుత్వం ముఖ్య సలహాదారుగా ఎలా నియమిస్తుందని భట్టి ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగం చేయడం చేతకాదని వీఆర్ఎస్ తీసుకున్న సోమేష్‌ను తెలంగాణలో ప్రజలను మోసం చేయడానికి సీఎం తీసుకువచ్చారని విమర్శించారు. వెంటనే ఆయన నియామకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.


లింగాలలో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

11న 'సీపీఐ ప్రజాగర్జన' బహిరంగ సభ: కూనంనేని



సాక్షి, హైదరాబాద్: లక్ష మందితో జూన్ 4న కొత్తగూడెంలో తలపెట్టిన 'సీపీఐ ప్రజాగర్జన' బహిరంగ సభను ఈ నెల 11కు మార్చినట్లు సీపీఐ రాష్ట కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. గురువారం మఖ్దూం భవన్‌లో సీపీఐ రాష్ట కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, టి.శ్రీనివాసరావు, కలవేన శంకర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ముందుగా అనుమతించిన సీపీఐ సభకు సింగరేణి యాజమాన్యం ఇబ్బంది కలిగించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రస్తుత నిబంధనల ద్వారా త్వరలో జరిగే నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ భారతదేశానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను శుక్రవారం నిర్వహించనున్నట్లు కూనంనేని తెలిపారు. కాంగ్రెస్, టీడీపీ, బీజేపీలు ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తే సీపీఐ నికరంగా ఒకే వైఖరిని ప్రకటించిందని, నాటి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ తనను తగులబెట్టినా కూడా తెలంగాణకు మద్దతుపై వెనక్కి తగ్గనని ఆంధ్రాలో చెప్పారని గుర్తు చేశారు.

సో..సోగా టెక్ స్కిల్స్!

▶ మొదటి పేజీ తరువాయి

సాఫ్ట్‌వేర్‌తో ఎలక్ట్రానిక్ ప్రజెంటేషన్లు (టెక్స్ట్, ఇమేజెస్, సౌండ్, వీడియో లేదా చార్ట్స్) చేయగల సత్తా కలిగి ఉన్నారు. ఇవన్నీ తాజాగా విడుదల చేసిన 'నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్-2020-21' అధ్యయన నివేదికలో వెల్లడయ్యాయి.

ట్రైనింగ్ మాడ్యూల్స్ ఉండాలి



"ఐటీ లిటరసీని మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా పెంపొందించుకోవాలి. మన అప్లికేషన్స్ (యాప్స్) ఏ మేరకు యూజర్ ఫ్రెండ్లీగా ఉన్నాయనేది కూడా ముఖ్యం. కొత్తగా చోటుచేసుకోబోతున్న మార్పులకు యువత ఏ మేరకు సంసిద్ధమై ఉందనేది కూడా చూడాలి. గ్రామాల్లోనూ స్మార్ట్‌ఫోన్లు, ఇతర సాంకేతిక పరికరాల వినియోగం పెరిగినందున, వీటిలోని అప్లికేషన్లను ఎలా వాడాలనే దానిపై ట్రైనింగ్ మాడ్యూల్స్ ఉండాలి. ఐటీ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన వరకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి మార్పులు జరగాలన్న దానిపై అధ్యయనం జరగాలి. మౌలిక అంశాలపై అవగాహన కల్పించేలా సర్టిఫికెట్ కోర్సుల ఆవశ్యకత ఉంది.

- రమణ భూపతి, క్వాలిటీ థాట్ గ్రూప్ చైర్మన్

అధ్యయనంలో పరిశీలించిన 9 అంశాలు ఇలా (శాతాల్లో)

అంశం	గ్రామాల్లో	పట్టణాల్లో	జాతీయ సగటు
ఏదైనా ఫైల్ లేదా ఫోల్డర్‌ను కాపీ చేసి మరోచోటికి మూవ్ చేయగలిగేవారు	33.8	61.1	41.7
ఓ డాక్యుమెంట్‌లో ఏదైనా సమాచారాన్ని పంపించగలిగిన వారు	31.4	59.2	39.4
ఫైల్స్ అటాచ్ చేసిన ఈ-మెయిల్స్ పంపగలిగేవారు	19.2	45.2	26.7
సాఫ్ట్‌వేర్ కాన్ఫిగరేషన్ లేదా డేటాను వెతికి పట్టుకునేవారు	15.5	34.0	20.9
ఓ కంప్యూటర్ ఇతర డివైజ్‌ల మధ్య ఫైల్స్ ట్రాన్స్‌ఫర్ చేయగలిగేవారు	13.7	35.3	19.9
కొత్త డివైజ్‌లను ఇన్‌స్టాల్ చేయగలిగే లేదా కనెక్ట్ కాగలిగే వారు	7.9	24.5	12.7
స్ప్రెడ్‌షీట్‌లో బేసిక్ అర్థిమెటిక్‌ను ఉపయోగించగలిగేవారు	5.7	20.3	10.0
ఎలక్ట్రానిక్ ప్రజెంటేషన్‌ను క్రియేట్ చేయగలిగేవారు	5.0	20.3	8.6
స్పెషలైజ్డ్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌తో కంప్యూటర్ ప్రోగ్రామ్ రాయగలిగే వారు	1.3	5.2	2.4

కీవ్‌పై ఆగని దాడులు

కీవ్: మాస్కోపై డ్రోన్ దాడులు జరగడంతో కన్నెర్ర జేసిన రష్యా ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై క్షిపణి దాడులను ఉధృతంచేసింది. తాజా రష్యా దాడిలో ముగ్గురు ఉక్రెయిన్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. 10 మంది గాయపడ్డారు. కీవ్‌పై దాడుల్లో ఒకేరోజు ముగ్గురు మరణించడం గత నెలరోజుల్లో ఇదే తొలిసారి. రష్యా తక్కువ శ్రేణి ఇస్కందర్ క్రూయిజ్, బాలిస్టిక్ క్షిపణులను పదింటిని నేలకూల్చామని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. దాడుల నేపథ్యంలో జూన్ ఒకటిన కీవ్‌లో జరగాల్సిన అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని రద్దుచేసుకున్నట్లు నగర మేయర్ చెప్పారు. గతంలో పోలిస్తే కీవ్‌పై రష్యా డ్రోన్, క్షిపణి దాడులు ఎక్కువైనా పశ్చిమదేశాలు అందించిన విధ్వంసక వ్యవస్థల సాయంతో ఆ దాడులను ఉక్రెయిన్ నిలువరిస్తోంది. డ్రోన్లు, క్షిపణులను గాల్లోకి ధ్వంసంచేస్తోంది. దాడులు, ప్రతిదాడుల శబ్దాల నడుమ భయంభయంగా కీవ్ వాసులు నిద్రలేని రాత్రులను గడుపుతున్నారు.

మోదీతో సమర్థ నాయకత్వం, సుస్థిర పాలన

కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

ముంబై: ప్రధాని మోదీ దేశానికి సమర్థ నాయకత్వం, సుస్థిర పాలనను అందించారని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ చెప్పారు. మోదీ ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలన అంశంపై ముంబైలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. మోదీ తొమ్మిదేళ్ల పాలన పారదర్శకతతో సాగిందన్నారు. 'జన్‌ధన్ ఖాతాల్లో డిపాజిట్లు రూ.2 లక్షల కోట్లకు చేరాయి. డిజిటల్ చెల్లింపుల విధానం అనూహ్యంగా పెరిగింది'అని చెప్పారు. మోదీ నిజమైన దేశభక్తుడని, అత్యధికులు అభిమానించే ప్రపంచ నేత అని ఇటలీ ప్రధాని మెలోనీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్ వంటి దేశాధినేతలు ప్రశంసించిన విషయం గుర్తు చేశారు. ఈ ప్రశంస కేవలం మోదీకి కాదు, 140 కోట్ల భారతీయులకు దక్కిన గౌరవమని ఠాకూర్ అన్నారు. మోదీ సాధించిన విజయాలు, భారత్ అభివృద్ధిని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రాధాన్యతల్లో కుటుంబానిది మొదటిస్థానం కాగా, చివర్లో దేశం ఉంటుందన్నారు.

శిఖరాల ఎత్తులో సత్సంబంధాలు

▶ మొదటి పేజీ తరువాయి

సహకారం కోసం రెండు దేశాలు ఏడు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ప్రస్తుతం నేపాల్ నుంచి భారత్ 450 మెగావాట్ల విద్యుత్‌ను కొనుగోలుచేస్తుండగా ఇకపై వచ్చే పదేళ్లలో ఆ మొత్తాన్ని 10వేల మెగావాట్లకు పెంచుకోనుంది. ఒప్పందంలో భాగంగా నేపాల్ తొలిసారి భారత అంతర్గత జలవనరులను వినియోగించుకోనుంది. దీంతో వాణిజ్యం, పెట్టుబడులు పెరగనున్నాయి. ప్రాంతీయ సహకార స్ఫూర్తికి గొడుగుపడుతూ త్రైపాక్షిక ఒప్పందంలో భాగంగా 40 మెగావాట్ల నేపాల్ విద్యుత్‌ను భారత్ మీదుగా బంగ్లాదేశ్‌కు సరఫరా చేయనున్నారు. మూడు ప్రధాన రవాణా కారిడార్ల కోసం నేపాల్‌కు భారత్ దాదాపు రూ.5,600 కోట్ల రుణసాయం అందించనుంది.

పొరుగు ప్రాధాన్యం అద్భుతం: ప్రచండ

'బహుముఖ లక్ష్యాలను సాధించి తొమ్మిదేళ్ల పాలన పూర్తిచేసుకున్న మోదీకి నా శుభాకాంక్షలు. మోదీ నాయకత్వంలో భారత ఆర్థికాభివృద్ధి ముఖచిత్రంగా గొప్పగా ఆవిష్కృతమైంది. మోదీజీ పొరుగుదేశాలకు తొలిప్రాధాన్యత విధానం అద్భుతం'అని నేపాల్ ప్రధాని ప్రచండ కొనియాడారు. దశాబ్దాలుగా రెండు దేశాలకు చెందిన సరిహద్దు ప్రాంతాల ప్రజల పరస్పర వివాహాల నేపథ్యంలో ఇరుదేశాల సంబంధాన్ని రోటీ-బేటీ బంధంగా పిలిచేవారు. సిక్కిం, పశ్చిమబెంగాల్, బిహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లతో సరిహద్దు పంచుకుంటూ భారత్‌తో నేపాల్ 1,850 కి.మీ.ల మేర సరిహద్దును కలిగి ఉంది. వస్తుసేవల రవాణాకు నేపాల్ ఎక్కువగా భారత్‌పైనే ఆధారపడుతోంది. గతంలో భారత భూభాగంలోని 3 ప్రాంతాలు లింపియాధురా, కాలాపానీ, లిపూలేఖ్‌లను తమ భూభాగాలుగా పేర్కొంటూ 2020లో నేపాల్ ఒక భౌగోళిక చిత్రపటాన్ని ప్రచురించింది. దీంతో ఆనాడు నేపాల్ వైఖరిని భారత్ తీవ్రంగా తప్పుబట్టింది.

కేసీఆర్ నాయకత్వం దేశానికి అత్యవసరం

మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: కేసీఆర్ నాయకత్వం దేశానికి అత్యవసరమని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మహారాష్ట్రలో మార్పు మొదలైందని, సమీపకాలంలో అది దేశమంతా విస్తరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతులు, రైతు కూలీలు, ప్రజలకు గురువారం ఆయన ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో తెలంగాణ భారతదేశానికే అన్నపూర్ణగా మారిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీరు, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడం, మద్దతు ధరకు వందశాతం పంటలు కొనుగోలు చేయడం వంటివి రైతుల్లో భరోసా నింపాయన్నారు.

ఎవరా త్రయం?

- ముగ్గురి పేర్లతో నమోదైన 'విహాన్'సంస్థ
- బెంగళూరు ఆర్వోసీలో రిజిస్టర్ చేసిన వైనం
- దీని ముసుగులోనే ఎంఎల్ఎం దందా

సాక్షి, హైదరాబాద్: దేశవ్యాప్తంగా మల్టీలెవల్ మార్కెటింగ్ (ఎంఎల్ఎం), మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ వంటి నేరాలకు పాల్పడిన క్యూ-నెట్ సంస్థకు 'బీ-టీమ్'లా తెరపైకి వచ్చిన విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవహారాలపై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు దృష్టి సారించారు. సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్ కేంద్రంగా వీ-ఎంపైర్ పేరుతో దందా చేసిన ఈ సంస్థ సౌత్ ఇండియా ఆపరేషన్స్ హెడ్ గుమ్మడిల్లి రాజేశ్‌ను మంగళవారం అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ దందా వెనుక ఉన్న సూత్రధారులను గుర్తించడానికి రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్వోసీ) నుంచి రికార్డులు సేకరించాలని సీసీఎస్ పోలీసులు నిర్ణయించారు. కోర్టు అనుమతితో రాజేష్‌ను కస్టడీలోకి తీసుకొని విచారించిన తర్వాత ఆ ప్రక్రియ చేపట్టాలని యోచిస్తున్నారు. ఇప్పటికే రాజేష్‌ను తమ కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ సంస్థ ఎంఎల్ఎం దందా ముసుగులో తక్కువ ఖరీదుగల వస్తువులను ఎక్కువ రేటుకు అమ్ముతున్నట్లు, రూ.2 వేల వాచీని 59 వేలకు విక్రయించడమే దానికి ఆధారమని పోలీసులు చెబుతున్నారు. ఇప్పటివరకు చేపట్టిన దర్యాప్తులో అనేక కీలకాంశాలు వెలుగులోకి వచ్చాయి. వీ-ఎంపైర్ సంస్థ విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫునే పని చేస్తోంది. ఈ సంస్థ బెంగళూరులోని ఆర్వోసీలో 2011 అక్టోబర్ 10న రిజిస్టరైంది. అక్కడి రాజ్‌భవన్ రోడ్‌లో ఉన్న ప్రెస్టేజ్ టవర్స్‌లోని లెవల్-11లో దీని ప్రధాన కార్యాలయం ఉన్నట్లు ఆర్వోసీ రికార్డుల్లో పొందుపరిచారు. దీంతో ఈ చిరునామాకు ఓ ప్రత్యేక బృందాన్ని పంపి పూర్తి వివరాలు సరిచూడాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. విహాన్ సంస్థ ప్రస్తుత బోర్డు మెంబర్లు, డైరెక్టర్లుగా సత్యనారాయణ కంట విజయశాస్త్రి, దిలీప్‌రాజ్ పుక్కెల్ల, మహ్మద్ ఇంతియాజ్ వ్యవహరిస్తున్నారు. వారిలో సత్యనారాయణ 2014 జులై 17 నుంచి, మిగిలిన ఇద్దరూ 2016 ఆగస్టు 12 నుంచి ఈ పోస్టుల్లో ఉన్నారు. వారికి సంబంధించిన పూర్తి వివరాలు ఆరా తీయాలని సీసీఎస్ పోలీసులు నిర్ణయించారు. విహాన్ సంస్థ వార్షిక సర్వసభ్య సమావేశాల మినిట్స్‌తోపాటు బ్యాలెన్స్‌షీట్లను కూడా సేకరించాలని దర్యాప్తు అధికారులు నిర్ణయించారు.

చేతివృత్తుల గిరిజనులకూ ఆర్థిక సాయం!

ప్రతిపాదనలు సిద్ధం చేసిన గిరిజన సంక్షేమ శాఖ

- బీసీ కులవృత్తిదారుల తరహాలో ఇవ్వాలని విజ్ఞప్తులు
- ఇప్పటికే మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలోని భేటీలో చర్చ
- సీఎం కేసీఆర్ వద్దకు చేరిన ఫైలు.. త్వరలోనే నిర్ణయం వెలువడే చాన్స్



సాక్షి, హైదరాబాద్: గిరిజనులు, ఆదివాసీల్లో చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారి కుటుంబాలకు ఆర్థిక చేయూత చేకూర్చేలా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రస్తుతం బీసీల్లో కులవృత్తిదారులకు నేరుగా ఆర్థిక సాయం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించడం, ఇందుకోసం మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే. ప్రస్తుతం బీసీ కులవృత్తిదారులకు ఆర్థిక సాయం పథకానికి సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం చర్చలు జరుపుతోంది. ఈ క్రమంలోనే గిరిజనులు, ఆదివాసీల్లోని చేతివృత్తిదారులకూ ఇదే తరహాలో ఆర్థిక సాయం అందించే అంశంపై గిరిజన సంక్షేమశాఖ దృష్టి సారించింది. అతి తక్కువ సంఖ్యలో ఉన్న గిరిజన చేతివృత్తిదారులకు గిరిజన ప్రత్యేక అభివృద్ధి నిధి ద్వారా ఈ సాయాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. గిరిజన ఆర్థిక సహకార సంస్థ (ట్రైకార్) ద్వారా అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం కింద ఈ సాయాన్ని మంజూరు చేస్తే మెరుగైన ఫలితం ఉంటుందని నివేదించింది.

ఐటీడీఏల పరిధిలోనే ఎక్కువగా..

ఎక్కువగా ఆదివాసీలు చేతివృత్తులపై ఆధారపడి ఉన్నారు. అటవీ ఉత్పత్తుల సేకరణ, అల్లికలు-కుట్లు, చిత్రలేఖనం, పనిముట్ల తయారీ వంటి వాటితో ఉపాధి పొందుతున్నారు. అయితే ఈ చేతివృత్తిదారుల ఆదాయం చాలా తక్కువ. వారి ఆర్థిక స్థితిగతులను పరిశీలించిన.. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ.. తగిన చేయూత ఇచ్చే అంశంపై కసరత్తు చేసింది. మరోవైపు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు సైతం గిరిజనులకు ఆర్థిక సాయం ఇవ్వాలంటూ.. గిరిజన సంక్షేమ శాఖకు పలురకాల వినతులు, ప్రతిపాదనలు సమర్పించారు. తాజాగా బీసీ కులవృత్తిదారుల ఆర్థిక సాయానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేయడంతో.. గిరిజన చేతివృత్తుల అంశాన్ని సైతం తెరపైకి వచ్చింది. ఇటీవల ఆర్థిక మంత్రి టి.హరీశ్‌రావు వద్ద జరిగిన సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు చేతివృత్తిదారులకు ఆర్థిక సాయం అంశాన్ని ఎజెండాలో పొందుపర్చారు. సమావేశంలో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారని.. మంత్రి హరీశ్‌రావు ఈ పథకానికి బడ్జెట్ ఆవశ్యకతపై అంచనాలు వేశారని తెలిసింది. ఈ ఫైలు సీఎం కేసీఆర్ వద్దకు చేరిందని సమాచారం. ఆయన త్వరలోనే ఈ ప్రతిపాదనలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్నట్టు అధికార వర్గాలు చెప్తున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం
సాగు నీటి పారుదల వలయము, నిర్మల్, నిర్మల్ జిల్లా
టెండరు ప్రకటన
టెండర్ నోటీసు నంబరు No.06/2023-24 తేది: 27-05-2023 లభ్యమగు తేది: 30-05-2023 నుండి 06-06-2023 వరకు పనులకు గాను రూ.106.05 లక్షలకు టెండర్లు ఆహ్వానించనైనది. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.inలో చూడగలరు.
సం/- పర్యవేక్షక అభియంత, సాగు నీటి పారుదల వలయము, నిర్మల్
DIPR RO No.2620-PP/CL/Advt/1/2023-24, Dt: 01.06.2023

తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ లిమిటెడ్, హైదరాబాద్
Rc.No. 192/2023/C మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ (NTFP) అమ్మకం కోసం ఇ-వేలం తేది: 31-05-2023
మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ (రెడీ స్టాక్ NTFP) అమ్మకం కోసం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ లిమిటెడ్, హైదరాబాద్ తెలంగాణ ఇ-వేలం పోర్టల్ ద్వారా ఇ-వేలం కోరుచున్నది. ఆసక్తి గల సంస్థలు వేలం యొక్క నియమ నిబంధనలను auction.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
సం/- మేనేజర్ (మార్కెటింగ్)
సం/- వి. సీతారామ్ - జనరల్ మేనేజర్ TSGCC లిమిటెడ్, హైదరాబాద్
DIPR RO No.2602-PP/CL/Advt/1/2023-24, Dt.02.06.2023

GOVERNMENT OF TELANGANA
TELANGANA SOCIAL WELFARE RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS SOCIETY, DSS Bhavan, Masabtank, Hyderabad
ADMISSION NOTIFICATION-2023-28
For Admissions into 1st Year Integrated M.A. (Economics-5 Years-English Medium) Course in Telangana Social Welfare Residential Armed Forces Preparatory Degree College for Women (TSWRAFPDCW), Bhongir at Bibinagar, Yadadri Bhongir District for Academic Year 2023-28
TSWREI Society Invites Online Applications from Candidates, who are passed Intermediate Course-2023, For Admissions into 1st Year Integrated M.A. (Economics-5 Years-English Medium) Course in TSWRAFPDCW, Bhongir at Bibinagar, Yadadri Bhongir District for Academic Year 2023-28. Candidates can Download Prospectus from Society's website And apply Online through www.tswreis.ac.in from 02.06.2023 onwards. Last date to apply: 12.06.2023. Candidates can download their hall-tickets from 14.06.2023. "Common Entrance Examination" will be Held on 18.06.2023. For further Details, Please Contact No. 7995010687 & 9493954798.
Sd/- Chandrakanth Reddy, Officer on Special Duty, TSWREIS Sd/- D. Ronald Rose, I.A.S, Secretary
DIPR RO No. 2605-PP/CL/Advt/1/2023-24, Dt : 01.06.2023

అనుబంధం - I
తెలంగాణ ప్రభుత్వం
ఆర్థిక శాఖ
16 సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వ స్టాక్ (సెక్యూరిటీస్) 2039 వేలం
మొత్తం : రూ. 1500.00 కోట్లు
జారీ ధర : ప్రతి రూ. 10,000.00 లకు రూ. 10,000.00
కాలపరిమితి : 16 సంవత్సరాలు
రుణ దరఖాస్తు స్వీకరణ వ్యవధి : మొత్తం అందిన వెంటనే నోటీసు లేకుండా 06.06.2023న వ్యాపార వేళల తరువాత తక్షణమే ముగుస్తుంది.
పైన తెలిపిన రుణానికి తెలంగాణ ప్రభుత్వం నబ్‌స్క్రిప్షన్లను అభ్యర్థిస్తోంది. పూర్తి వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ మరియు ముంబై నుండి ప్రభుత్వ వ్యాపార వేళలలో పొందవచ్చును.
కె. రామకృష్ణా రావు
స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్
DIPR RO No.565-DP/CL/Advt/1/2023-24, Dt: 01.06.2023

క్లుప్తంగా...

2.61 కోట్ల ప్రయాణికులు.. రూ.513.41 కోట్ల ఆదాయం

మే నెలలో రికార్డుస్థాయిలో దక్షిణ మధ్య రైల్వే ఆదాయం

సాక్షి, హైదరాబాద్: మే నెలలో ప్రయాణికుల రైళ్ల ద్వారా దక్షిణ మధ్య రైల్వే రికార్డు స్థాయి ఆదాయాన్ని నమోదు చేసుకుంది. దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో ఒక నెలలో రూ.500 కోట్లకు మించి ఆదాయాన్ని పొందటం ఇదే తొలిసారి. ఈ ఏడాది ఏప్రిల్‌లో సాధించిన రూ.467.82 కోట్లు ఇప్పటివరకు గరిష్టంగా ఉండగా, తదుపరి నెలలోనే దాన్ని అధిగమించటం విశేషం. గతేడాది మే నెలలో 2.11 కోట్ల మంది ప్రయాణికులను తరలించింది. ఇప్పుడు అంతకంటే 24 శాతం ఎక్కువ మందిని గమ్యం చేర్చడం గమనార్హం. సాధారణ రైళ్లు కాకుండా వేసవి రద్దీ నేపథ్యంలో నడుపుతున్న స్పెషల్ రైళ్ల ద్వారా మే నెలలో 538 ట్రిప్పులను అదనంగా తిప్పి 4.65 లక్షల మందిని తరలించింది. తద్వారా అదనంగా రూ.36.52 కోట్ల ఆదాయం సంపాదించింది.

సరుకు రవాణాలో మరో రికార్డు..

ఇక సరుకు రవాణాలో కొంతకాలంగా తన రికార్డును తనే అధిగమిస్తూ వస్తున్న దక్షిణ మధ్య రైల్వే మే నెలలో కూడా ఆ పంథాను కొనసాగించింది. అంతకుముందు నెలతో పోలిస్తే 7 శాతం వృద్ధితో మేలో 12.517 మెట్రిక్ టన్నుల సరుకును రవాణా చేసి రూ. 1,213.36 కోట్లు ఆర్జించింది. గతేడాది మే నెల లో రూ. 1065.15 కోట్లు నమోదు చేసింది. ఆ త్యుత్తమ పనితీరు కనబరిచిన సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బందికి దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ అభినందనలు తెలిపారు.

దశాబ్ది ఉత్సవాలు కాదు.. విషాదాలు

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్‌కౌశిక్‌యాదవ్ ఎద్దేవా



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై తొమ్మిదేళ్లు పూర్తి చేసుకుని పదో ఏడాదిలోకి అడుగు పెడుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్, బీజేపీలు దశాబ్ది విషాదాల గురించి ఎందుకు మాట్లాడడం లేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్ ప్రశ్నించారు. తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రంలో పది పెను విషాదాలు జరిగాయని గురువారం ఒక ప్రకటనలో ఆయన వెల్లడించారు. దళిత సీఎం, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, రూ.3,016 నిరుద్యోగ భృతి, రెండు లక్షల రుణమాఫీ తదితర అంశాల్లో రెండు పార్టీల నిర్లక్ష్యం కారణంగా తెలంగాణలో విషాదం నెలకొందని పేర్కొన్నారు.

మా కన్నీళ్లను తుడిచేదెవరు?

2003లో బీఆర్ఎస్ సభకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం

- ప్రాణాలు కోల్పోయిన నలుగురు కార్యకర్తలు
- వారి అంత్యక్రియల్లో పాల్గొన్న కీలక నేతలు
- బాధిత కుటుంబాలను ఆదుకుంటామని, ఉద్యోగాలు ఇస్తామని భరోసా.. ఇన్నేళ్లయినా తమను పట్టించుకోవడం లేదని కుటుంబాల ఆవేదన



కూలి చేస్తేనే పూటగడిచేది..

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం అన్నారం గ్రామానికి చెందిన కీసరి బాలమల్లుకు భార్య బాలరాజవ్వ, ముగ్గురు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. బాలమల్లు మరణంతో కుటుంబ భారం నెత్తికెత్తుకున్న బాలరాజవ్వ.. కూలీనాలీ చేస్తూ పిల్లల్ని పెంచి పెద్ద చేసింది. ముగ్గురు కూతుళ్ల పెళ్లిళ్లు చేసింది. కొడుకు రాజు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. బాలరాజవ్వ కిడ్నీ సమస్యతో బాధపడుతోంది. అయినా కూలీపనులకు వెళితేనే పూట గడిచే పరిస్థితి.

సాక్షి, కామారెడ్డి: అప్పుడు పల్లెలన్నీ గులాబీ జెండా పట్టి జై తెలంగాణ అంటూ నినదించాయి. కరీంనగర్, వరంగల్, హైదరాబాద్.. ఎక్కడ సభలు పెట్టినా పుట్ల కొద్దీ జనం తరలివెళ్లేవారు. అలా 2003 జనవరి 6న హైదరాబాద్‌లో జరిగిన టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) సభకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జనం తరలివెళ్లారు. అందులో కామారెడ్డి జిల్లా అన్నారం, రెడ్డిపేట గ్రామాల నుంచి ఓ ప్రైవేటు బస్సులో వెళ్లినవారు తిరిగి వస్తుండగా.. జాతీయ రహదారిపై భిక్కనూరులో అర్ధరాత్రి సమయంలో బస్సు ప్రమాదానికి గురైంది. అన్నారం గ్రామానికి చెందిన కీసరి బాలమల్లు, మంగళారపు బాలరాజు, నెమిలి లక్ష్మణ్, భట్టు తండాకు చెందిన భట్టు లక్ష్మణ్ నలుగురు మృతిచెందగా, మరికొందరికి గాయాలయ్యాయి. మృతుల అంత్యక్రియల్లో బీఆర్ఎస్ అధినేత, ప్రస్తుత సీఎం కేసీఆర్ పాల్గొని నివాళులు అర్పించారు. అప్పుడు కామారెడ్డిలో ఉద్యమానికి నాయకత్వం వహించిన కొమ్ముల తిర్మల్‌రెడ్డి ద్వారా నాలుగు కుటుంబాలకు రూ.లక్ష చొప్పున సాయం అందించారు. తెలంగాణ వచ్చాక ఈ కుటుంబాలను ఆదుకుంటామని, ఉద్యోగాలిస్తామని కేసీఆర్ ప్రకటించారు. అయితే రాష్ట్రం వచ్చి తొమ్మిదేళ్లు అవుతున్నా.. తమను పట్టించుకునేవారు, తమ కన్నీళ్లు తుడిచేవారు లేరని బాధిత కుటుంబాలు వాపోతున్నాయి. ఉద్యమ సభకు వెళ్తూ ప్రమాదంలో చనిపోయిన తమ వారిని అమరుల జాబితాలో చేర్చి, ఆదుకోవాలని కోరుతున్నారు.

పేదరికంలో కుటుంబాలు

ప్రమాదంలో చనిపోయిన నాలుగు కుటుంబాలు పేదరికంతో తీవ్ర అవస్థల మధ్య జీవనం సాగిస్తున్నాయి. భర్తను కోల్పోయిన మహిళలు.. కుటుంబాన్ని పోషించే దిక్కు లేక, పిల్లలను పెంచి పెద్ద చేయడానికి నానా అవస్థలు పడ్డారు. ఇప్పటికీ కుటుంబాలు పేదరికంలోనే కొట్టుమిట్టాడుతున్నాయి. తమ కష్టాలు ఇప్పటికైనా తీరుతాయని, సీఎం కేసీఆర్ తమను ఆదుకుంటారన్న ఆశల్లోనే ఉన్నాయి. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న సమయంలోనైనా తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాయి.

కిరాణా దుకాణంతో నెట్టుకొస్తూ..



రామారెడ్డి మండలం బట్టుతండాకు చెందిన భట్టు లక్ష్మణ్‌కు భార్య రుక్మిణి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. లక్ష్మణ్ మరణంతో రుక్మిణి చిన్న హోటల్ నడుపుతూ పిల్లలను చదివించింది. కూతురు రాణి పెళ్లి చేసింది. కుమారుడు కృష్ణ ఇంటర్ దాకా చదివి ఇంటి వద్ద తల్లికి సాయంగా ఉంటున్నాడు. మరో కుమారుడు శోభన్‌బాబు హిందీ పండిట్ కోర్సు పూర్తిచేసి ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. తెలంగాణ వచ్చిన తర్వాత ఉద్యోగం, భూమి ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్.. ఇప్పటికైనా తమను పట్టించుకోవాలని రుక్మిణి వేడుకుంటోంది.

అష్టకష్టాల్లో..



రామారెడ్డి మండలం అన్నారం గ్రామానికి చెందిన మంగళారపు బాలరాజుకు భార్య లక్ష్మి, కొడుకు ఉన్నారు. బాలరాజు చనిపోవడంతో లక్ష్మి చిన్నచిన్న పనులు చేస్తూ కొడుకును ఇంటర్ వరకు చదివించింది. కుమారుడు ఆటో నడుపుతుండగా, ఆమె హాస్టల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. తెలంగాణ కోసం తపించిన తన భర్త చనిపోయాక రోడ్డున పడ్డామని లక్ష్మి ఆవేదన వ్యక్తం చేస్తోంది. తమ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, ఐదెకరాల భూమి ఇస్తామని చెప్పారని.. ఎందరిని కలిసి వేడుకున్నా ప్రయోజనం లేదని వాపోతోంది. ఇప్పటికైనా ఉద్యోగం ఇవ్వాలని వేడుకుంటోంది.

ప్రపంచంలోనే తొలిసారిగా.. 3D టెంపుల్

▶ మొదటి పేజీ తరువాయి

చతురస్రాకార, తామరపువ్వు ఆకారాల్లోని గర్భాలయాలతోపాటు ఆలయ గోపురాలను కంప్యూటర్‌లో తొలుత 3డీలో డిజైన్ చేసి ఆపై యంత్రాల ద్వారా నిర్మిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన నిర్మాణ సంస్థ అప్సుజా ఇన్‌ఫ్రాటెక్... త్రీడీ ప్రింటింగ్ నిర్మాణ సంస్థ అయిన సింప్లిఫోర్జ్ క్రియేషన్స్‌తో కలసి దీన్ని నిర్మిస్తోంది. పూర్తిగా ఆన్-సైట్ వద్దనే ముద్రించబడిన మోదక్, కమలం, ఆలయ గోపురం ఆకారపు నిర్మాణాలు తమ నిర్మాణ బృందానికి సవాళ్లుగా నిలిచాయని అప్సుజా ఇన్‌ఫ్రాటెక్ ఎండీ హరికృష్ణ జీడిపల్లి తెలిపారు. ఆలయ సూత్రాలకు అనుగుణంగా నిర్మాణ శైలి ఉండటంతోపాటు ఆర్కిటెక్చరల్‌గా వినూత్న పద్ధతుల్లో నిర్మిస్తున్న ఈ ఆలయం దేశంలోకెల్లా ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. ఇప్పటికే శివాలయం, మోదక్ ఆకార గర్భాలయం పూర్తి కావడంతో కమలం, పొడవైన గోపురాలతో కూడిన రెండవ దశ పనులను మొదలుపెట్టామని చెప్పారు. ఆలయ రూపకల్పన, 3డీ ప్రింటింగ్ సాంకేతికత, ఆన్‌సైట్ నిర్మాణంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నామని సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ సీఈఓ ధ్రువ్ గాంధీ పేర్కొన్నారు. 10 రోజుల వ్యవధిలో కేవలం 6 గంటల్లోనే మోదక్ ఆకార నిర్మాణాన్ని ముద్రించామన్నారు. తామరపువ్వు ఆకారంలోని నిర్మాణాన్ని అంతకన్నా తక్కువ సమయంలోనే సిద్ధం చేయాలనుకుంటున్నట్లు చెప్పారు.



ప్రధాన ఆలయంతో పాటు పక్కన మరో ఆలయం నిర్మాణంలో ఉన్న దృశ్యం

ఇప్పటికే దేశంలోనే తొలి 3డీ నమూనా వంతెన

సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ ఈ ఏడాది మార్చిలో ఐఐటీ హైదరాబాద్‌తో కలసి దేశంలోనే తొలి త్రీడీ ప్రింటెడ్ నమూనా వంతెనను నిర్మించింది. ఈ వంతెనను ప్రస్తుతం నిర్మిస్తున్న ఆలయం ఆవరణలో ఉన్న తోటలో పాదచారుల వంతెనగా ఉపయోగిస్తున్నట్లు ధ్రువ్ గాంధీ తెలిపారు. ప్రపంచంలోనే తొలిసారిగా 2022లో 3డీ ప్రింటింగ్ విధానంలో కాలిఫోర్నియాలోని టెహమా కౌంటీలో ఒక చర్చి నిర్మాణం జరిగిందన్నారు.

సూపర్‌ఫాస్ట్ రైల్వే లైన్లకు పచ్చ జెండా

ఆరు నెలల్లో సర్వే పూర్తిచేయాలని రైల్వేబోర్డు నిర్ణయం


విశాఖపట్నం-విజయవాడ-శంషాబాద్, విశాఖపట్నం -విజయవాడ-కర్నూలు మార్గాల సర్వేకు గ్రీన్ సిగ్నల్

సాక్షి, న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో మరో కీలక రైల్వే ప్రాజెక్టుకు బీజం పడింది. ఇరు రాష్ట్రాల అనుసంధానతను మరింత బలోపేతం చేసేందుకు రెండు కొత్త సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల సర్వేకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం - విజయవాడ - తెలంగాణలోని శంషాబాద్ మధ్య మొదటిది, విశాఖపట్నం - విజయవాడ - కర్నూలు మార్గంలో రెండో రైల్వే లైన్ కోసం సర్వేకు రైల్వే బోర్డు అంగీకారం తెలుపుతూ.. దక్షిణ మధ్య రైల్వేకు లేఖ రాసింది. ఈ మార్గాల్లో సూపర్ ఫాస్ట్ రైల్వే ప్రాజెక్టు చేపట్టేందుకు అవసరమైన టెక్నికల్ ఫీజిబిలిటీని ఈ సర్వే ద్వారా నిర్ణయిస్తారు. సర్వే అయిన తర్వాత ప్రాజెక్టుపై ముందుడుగు పడనుంది. ఈ రెండు రైల్వే లైన్లు కలిసి 942 కిలోమీటర్ల మార్గంలో (గరిష్టంగా 220 కేఎంపీహెచ్ వేగంతో ప్రయాణించేలా) రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వేను 6 నెలల్లో పూర్తిచేయనున్నారు. ఈ రైల్వే లైన్లకు సంబంధించి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి పలుమార్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి లేఖలు సమర్పించారు. ఈ సూపర్‌ఫాస్ట్ రైల్వేలైన్ ద్వారా తెలుగు రాష్ట్రాలకు చేకూరే లబ్ధి గురించి వివరించారు. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు తాజాగా ఈ రెండు రూట్లలో సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల సర్వేకు నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కేంద్రం ఈ నిర్ణయాన్ని వెల్లడించింది.

వర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయండి

సాక్షి, హైదరాబాద్: యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సచివాలయంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కాంట్రాక్ట్ అధ్యాపకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను ఏవిధంగా రెగ్యులరైజ్ చేయాలనే దానిపై నివేదిక తయారు చేయాలని అధికారులను మంత్రి సబిత ఆదేశించారని అధ్యాపకులు తెలిపారు.

పల్లెలపై 'పవర్' కాలుష్యం..!



పెగడపల్లి గ్రామాన్ని ఆనుకుని ఉన్న సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు

- ఎస్టీపీపీ సమీప గ్రామాలను కమ్మేస్తున్న దుమ్ము, ధూళి
- విషవాయువులతో ఉక్కిరిబిక్కిరి
- రాత్రివేళల్లో పరిస్థితి మరీ దారుణం
- మూడో యూనిట్‌తో పొంచివున్న ముప్పు..!
- పెగడపల్లి గ్రామాన్ని తరలించేనా..!
- కాలుష్య నివారణ చర్యలు శూన్యం

జైపూర్: సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు(ఎస్టీపీపీ) సమీప పల్లెలపై కాలుష్య భూతం కోరలు చాస్తోంది. దుమ్ము, ధూళి, వాయు, శబ్ద కాలుష్యంతో ప్రజలు అనారోగ్యం బారిన పడాల్సి వస్తోంది. కాలుష్యం కారణంగా 70, 80ఏళ్ల వయస్సులో వచ్చే అనారోగ్య సమస్యలు 30ఏళ్లకే వస్తుండడం ఆందోళనకు గురిచేస్తోంది. జైపూర్ మండలం పెగడపల్లి సమీపంలో సింగరేణి సంస్థ రూ.8600కోట్లతో 1200(600+600) మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంటు నిర్మించింది. రెండు యూనిట్ల ద్వారా రాష్ట్రానికి 1200 మెగావాట్ల విద్యుత్ అందిస్తుండగా.. ఆ వెలుగు వెనుక పల్లె ప్రజల జీవితం చీకటిగా మారుతోంది. ప్లాంటు ద్వారా రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధిస్తోంది. కానీ సింగరేణి సంస్థ ఉత్పత్తిపై చూపిన శ్రద్ధ కాలుష్య నివారణపై చూపడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెగడపల్లి, గంగిపల్లి, ఎల్కంటి గ్రామాల సమీపంలో ప్లాంటు నిర్మించారు. ప్రధానంగా పెగడపల్లి గ్రామానికి ఆనుకుని బీటీజీ(బాయిలర్ టర్బైన్ జనరేషన్), బీవోపీ నిర్మాణాలు చేపట్టారు. పెగడపల్లి గ్రామానికి కిలోమీటరు కన్నా తక్కువ దూరంలోనే యూనిట్-1, యూనిట్-2 రెండు బాయిలర్స్ నిర్మాణాలతోపాటు చిమ్నీ, ఈఎస్‌పీలు, యాష్‌హ్యాండ్లింగ్ ప్లాంటు నిర్మించారు. ఈఎస్‌పీలు, యాష్‌హ్యాండ్లింగ్ ప్లాంటు, కూలింగ్ టవర్ల ద్వారా నిత్యం దుమ్ము ధూళి(యాష్) గాలి ద్వారా గ్రామంపై చేరుతోంది. చిమ్నీ నుంచి వెలువడే దుమ్ము రాత్రులు మొత్తం ఇళ్లపైకి చేరుతోంది. కిటికీల నుంచి ఇళ్లలోకి చేరి తెల్లటి గచ్చు నల్లగా మారుతుందని, ఇంటి ఆవరణలో దుమ్ము చేరుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తికి వినియోగించిన మండే బొగ్గు(రిజెక్టు కోల్), మిశ్రమ విషవాయువుల ద్వారా వెలువడే సల్ఫర్‌డైఆక్సైడ్ అనే విషవాయువులు, లైటాఫ్ చేయడం వల్ల వెలువడే దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక ప్లాంటు షట్‌డౌన్ అయితే స్టీంబ్లోయింగ్ వంటి ప్రక్రియలు చేయడం వల్ల విపరీతమైన శబ్ద కాలుష్యం ఉంటుంది. దీని ప్రభావం కనీసం 8కిలోమీటర్లు ఉంటుంది. దుమ్ము, వాయు, శబ్ద కాలుష్యం మూలంగా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. దుమ్ము, కలుషిత గాలిని పీల్చడం వల్ల ప్రతీ ఇంట్లో ఒక్కరిద్దరు జలుబు, దగ్గు, జ్వరం సమస్యలతోపాటు శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు.

500మెగావాట్లతో ప్రారంభమై..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2009లో సింగరేణి సంస్థ మొదట పెగడపల్లి సమీపంలో 500మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు నిర్మించాలని భావించింది. భూములు, వనరులు అనుకూలించడంతో 1200 మెగావాట్ల ప్లాంటును నిర్మించింది. మొదట 500మెగావాట్ల ప్రాజెక్టుకు ప్రజలు అంగీకరించారు. తర్వాత సింగరేణి సంస్థ 1200మెగావాట్ల ప్రాజెక్టుకు విస్తరించింది. ప్లాంటు నిర్మిస్తుండడంతో అప్పటి సింగరేణి అధికారులు పెగడపల్లి కూడా తీసుకుంటారని, మరో చోటకు తరలిస్తారని చెప్పారు. పనులు పూర్తయి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నా కాలుష్య నివారణపై అధికారులు శ్రద్ధ చూపడం లేదు. ఫలితంగా పెగడపల్లి వాసులు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. మళ్లీ నూతనంగా మరో 800మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం తెలపడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉండే పరిస్థితి ఉండదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలుష్య నివారణ చర్యలేవి..

పవర్ ప్లాంటు సమీప ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండేదుకు విరివిగా మొక్కలు పెంచాలి. కాలుష్య నివారణకు యుద్ధ ప్రాతిపదికన మొక్కలు నాటాల్సి ఉండగా.. సింగరేణి అధికారులు మొక్కుబడిగా మొక్కలు నాటి చేతులు దులిపేసుకున్నారు. పవర్‌ప్లాంటు ప్రారంభదశలో ప్రహరీ చుట్టూ నాడు మొక్కలు నాటినట్లయితే వృక్షాలుగా మారి కొంతమేరకు కాలుష్య తీవ్రత తగ్గేది. కానీ అధికారులు ఆవరణలో అలంకార ప్రాయంగా మొక్కలు పెంచారు. ప్రభావిత గ్రామాల్లో మొక్కల పెంపకానికి ప్రజలను ప్రోత్సహించాల్సి ఉన్నా పేరుకు రెండు పండ్ల మొక్కలు ఇచ్చి మమ అనిపించుకుంటున్నారు. ప్రభావిత గ్రామాల్లో ఎక్కడా సింగరేణి సంస్థ చెట్లు పెంచిన పాపానపోలేదు.

దుమ్ముధూళితో సచ్చిపోతానం..



ప్లాంటు పక్కనే ఉండడం ఇళ్లల్లోకి విపరీతంగా దుమ్ము వచ్చి చేరుతోంది. దుమ్ముధూళితో సచ్చిపోతానం. ఊరు తీసుకుంటం అని చెప్పి ఊరు పక్కనే ప్లాంటు కట్టిర్రు. ఇప్పుడు దుమ్ముతో ఎగలేకపోతానం. పొద్దున ఇళ్లు కడిగితే నల్లటి దుమ్ము అత్తంది. జలుబు, దగ్గు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నాం.

–చినూరి శంకర్‌రెడ్డి, పెగడపల్లి నివాసి


ప్రజల ఆరోగ్యంపై ప్రభావం...



పవర్ ప్లాంటుతో వెలువడుతున్న కాలుష్యం మూలంగా చిన్న వయస్సుల్లో శ్వాస సంబంధిత వ్యాధులతోపాటు చర్మవ్యాధులు, పలు రకాల అనారోగ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాలుష్య నియంత్రణలో ఎస్టీపీపీ అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమవుతోంది. చెట్లు పెంచి కాలుష్యాన్ని తగ్గించాల్సిన అధికారులు చర్యలు చేపట్టడం లేదు. పెగడపల్లి, గంగిపల్లి, ఎలకంటి గ్రామాలపై విపరితమైన దుమ్ముధూళి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

– రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, భూ నిర్వాసిత నాయకుడు

సిరిసిల్లలో.. ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్







షిష్ వంటపై శిక్షణ ఇచ్చిన చెఫ్‌తో సిరిసిల్ల జిల్లా మహిళలు

ఫిష్‌తో తయారు చేసిన వెరైటీలు

- 8, 9, 10 తేదీల్లో నిర్వహణ
- 40 రకాల నోరూరించే వెరైటీ వంటకాలు
- చేపలు, రొయ్యలతో తయారీ
- శిక్షణ పొందిన 24 మంది మహిళలు
- సిరిసిల్లలోని రైతుబజారులో ఏర్పాటు
- హాజరుకానున్న మంత్రి కేటీఆర్

సిరిసిల్ల: రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రం నోరూరించే ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్‌కు వేదికకానుంది. చేపలు, రొయ్యలతో తయారు చేసిన ఆహారాన్ని ప్రదర్శించనున్నారు. 40 రకాల వెరైటీ రుచులు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 24 మంది మహిళలు శిక్షణ పొందారు. ఈనెల 8, 9, 10వ తేదీల్లో సిరిసిల్లలోని రైతుబజార్‌లో ఈ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. ఈ వేడుకకు మంత్రి కేటీఆర్ హాజరుకానున్నారు.

40 రకాల వంటలు

హైదరాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్‌లో ఇప్పటికే చేపలు, రొయ్యల వంటకాలపై 24 మంది మహిళలు శిక్షణ పొందారు. చేపలు, రొయ్యల వంటలను తయారుచేయడంలో నిష్ణాతులైన చెఫ్‌లతో శిక్షణ ఇప్పించారు. సంప్రదాయ రుచులతోపాటు అన్ని రకాల వెరైటీ వంటకాలను ఫెస్టివల్‌లో ఏర్పాటు చేస్తున్నారు.


ఇవీ చేపల వంటకాలు

చేపల పులుసు, ఫిష్ సమోస, ఫిష్‌సూప్స్, ప్రాన్స్ బిర్యాని, ఫిష్ బిర్యాని, ప్రాన్ పకోడి, ఫిష్ బర్గర్, ఫిష్‌పకోడి, పీతల ఫ్రై, ఫిష్ అప్పడాలు, ఫ్రైడ్ ప్రాడ్, ప్రాన్ పచ్చళ్లు, అపోలో ఫిష్, ఫిష్ ఫింగర్, ప్రాన్ బట్టర్‌ఫ్లై, ఫిష్ మంచూరియా, స్మోక్‌డ్ ఫిష్ వంటి నోరూరించే వెరైటీ వంటకాలతో స్టాల్స్ ఏర్పాటు చేస్తారు.

మొబైల్ ఫిష్ ఔట్‌లెట్లు

నోరూరించే వంటకాలు రుచిని మళ్లీ.. మళ్లీ ఆస్వాదించేందుకు శిక్షణ పొందిన మహిళలు మొబైల్ ఫిష్ ఔట్‌లెట్ షాపులను నిర్వహించేందుకు వీలుంటుంది. చేపలను ఏ రూపంలో తిన్నా మంచి ఆహారం కావడంతో ప్రజలకు నచ్చే.. మెచ్చే రీతిలో వంటకాలను అందుబాటులో ఉంచనున్నారు. మధ్యమానేరు జలాశయంలో మంచి చేపలు అందుబాటులో ఉండడంతో అటు మత్స్యకారులకు.. ఇటు శిక్షణ పొందిన మహిళలకు చేతినిండా పని దొరికే అవకాశం ఉంది.

ఫెస్టివల్‌ను విజయవంతం చేయండి




సిరిసిల్లలో నిర్వహించే ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయండి. చేపలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు, వెరైటీ వంటకాలను పరిచయం చేసేందుకు ఈ వేడుకను ప్రభుత్వం నిర్వహిస్తుంది. మృగశిరకార్తె ప్రవేశం సందర్భంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులపాటు ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేస్తున్నాం.

– జి.శివప్రసాద్, జిల్లా మత్స్యశాఖ అధికారి

ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో 1,17,561.96 టన్నుల యూరియా

ఫెర్టిలైజర్‌సిటీ(రామగుండం): రామగుండం ఫర్టిలైజర్స్ కెమికల్ లిమిటెడ్ కర్మాగారంలో మేలో 1,17,561.96 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి చేశామని సంస్థ సీఈవో అలోక్‌సింగల్ గురువారం తెలిపారు. కర్మాగారంలో పూర్తి స్థాయిలో ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. యూరియాను అధిక శాతం తెలంగాణకు కేటాయించామన్నారు. కర్మాగారంలో పూర్తిస్థాయి ఉత్పత్తి సాధించేందుకు కృషి చేసిన అధికారులకు కార్మికులను అభినందించారు.



ఉత్పత్తి వివరాలు వెల్లడిస్తున్న సీఈవో అలోక్‌సింగల్

నలుగురు నడిచే దారిలో నడిచేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. దారి మార్చి వెళ్లే వారికి మాత్రం సవాలక్ష ప్రశ్నలు ఎదురొస్తుంటాయి. వాటికి అదేపనిగా సమాధానాలు చెప్పడం కంటే ఎంచుకున్న దారిలో వేగంగా నడవడానికే కొద్దిమంది ప్రాధాన్యత ఇస్తారు. అంకిత్ అగర్వాల్ ఈ కోవకు చెందిన వ్యక్తి. ‘ఇన్సూరెన్స్‌దేఖో’ ద్వారా ఇన్సూరెన్స్ సెక్టార్‌లో గెలుపు జెండా ఎగరేశాడు...


పల్లెలో అంకిత్

● సక్సెస్ స్టోరీ

అంకిత భావమే అమోఘ విజయం

‘మన చుట్టూ ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్‌తో పని లేదు’ అనే అంకిత్ అగర్వాల్ హరియాణా, రాజస్థాన్‌లోని ఎన్నో పట్టణాలు, గ్రామాలు తిరిగాడు. మూడు వేలమందికి పైగా ఇన్సూరెన్స్ ఏజెంట్‌లను కలిశాడు. ‘ఇన్సూరెన్స్ దేఖో’ ప్రారంభించడానికి ముందు ఊరూవాడా అనే తేడా లేకుండా కాలికి బలపం కట్టుకొని తిరిగాడు అంకిత్.



‘ఇన్సూరెన్స్ దేఖో’కు సంబంధించిన ఆలోచనలను ఇతరులతో, మిత్రులతో పంచుకునేప్పుడు ‘పిచ్చి ముదిరింది’ అన్నట్లుగా చూసేవాళ్లు. ‘హాయిగా ఉద్యోగం చేసుకోక ఏమిటీ కర్మ’ అని మందలించేవాళ్లు కొందరు.

‘యూనివర్శిటీ ఆఫ్ దిల్లీ’లో ఎంబీఏ(ఫైనాన్స్) చేశాడు అంకిత్. అమెరికాలోని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ యూబీఎస్‌లో చేస్తున్న ఉద్యోగానికి అంకిత్ రాజీనామా చేసి, ఇన్సూర్‌టెక్ స్టార్టప్ గురించి ఆలోచిస్తున్నప్పుడు ‘తెలివి తక్కువ పనిచేశావు’ అన్నవాళ్లే ఎక్కువ.

ఇన్సూరెన్స్ సెక్టార్‌లోకి అడుగు పెట్టిన తరువాత ఆఫ్‌లైన్(ఇన్సూరెన్స్ ఏజెంట్స్) సామర్థ్యాన్ని, ఆన్‌లైన్‌లో తనకు పనికివచ్చే సాంకేతికతను బాగా ఉపయోగించుకున్నాడు అంకిత్.

‘ఇన్సూరెన్స్ ఏజెంట్‌ల బ్యాగులు ఖాళీగా ఉండాలని మొదటి లక్ష్యంగా నిర్ణయించుకున్నాను’ నవ్వుతూ అంటాడు అంకిత్. ఎందుకంటే, సంప్రదాయ ఇన్సూరెన్స్ ఏజెంట్‌ల బ్యాగ్‌లు నోటుబుక్స్, బోలెడు డాక్యుమెంట్స్‌తో నిండిపోయి భారంగా ఉంటాయి!

అందుకే స్మార్ట్‌ఫోన్ ప్లస్ యాప్ ద్వారా ఆ బ్యాగులు తేలికయ్యేలా చేయడంలో అంకిత్ విజయం సాధించాలనుకున్నాడు.

> నా కంపెనీ లాభాలతో దూసుకుపోతుంది అని చెప్పడం నా లక్ష్యం కాదు. నా అసలు సిసలు విజయం ఆరులక్షల గ్రామాల్లోకి ఇన్సూరెన్స్‌ను తీసుకెళ్లడం.
> - అంకిత్ అగర్వాల్

అయితే అంకిత్ వేసే ప్రతి అడుగులో ప్రతికూల మాటలు వినిపించేవి. అవేమీ పట్టించుకోకుండా ‘మొదటి దశలో ఏజెంట్. ఆ తరువాత టెక్’ అంటూ తన దారిలో తాను వెళ్లాడు అంకిత్.

‘ఆర్మీ ఆఫ్ ఏజెంట్స్’ పేరుతో యువబృందానికి తయారుచేసుకొని గట్టి శిక్షణ ఇచ్చాడు. ఈ బృందంలో ఎక్కుమందికి ఇన్సూరెన్స్‌కు సంబంధించిన విషయాల గురించి పెద్దగా ఏమీ తెలియదు. ప్రసిద్ధ నినాదం ‘రోటీ కపడా మకాన్’లో ‘బీమా’ చేర్చి తన బృందంతో ఊరూవాడా తీసుకెళ్లాడు అంకిత్.

గురుగ్రామ్(హరియాణా) కేంద్రంగా చిన్నగా మొదలైన ‘ఇన్సూరెన్స్‌దేఖో’ ప్రయాణం పట్టణాల నుంచి పల్లెల వరకు విస్తరించింది. తమ అవసరాలకు సరిపోయే పాలసీలను ఎంచుకోవడంతో పాటు ఎన్నో విధాలుగా వినియోగదారులకు దారి చూపే నేస్తంగా మారింది ఈ ఇన్సూర్‌టెక్ స్టార్టప్.

‘పిచ్చి అగర్వాల్’ అని చాటుమాటుగా వెక్కిరించినవాళ్లే ఈ విజయం చూసి ‘అగార్వల్ మెథడ్’ అని గొప్పగా పిలుచుకునేవారు!

‘ఇన్సూరెన్స్‌దేఖో అనేది ఇన్సూరెన్స్ సెక్టార్‌లో భారీ మార్పు తీసుకురావడమే కాదు సామాజిక ప్రభావాన్ని కలిగించింది’ అంటాడు కార్‌దేఖో గ్రూప్ కో–ఫౌండర్ అమిత్ జైన్.

‘ఇన్సూరెన్స్‌దేఖో’ ఇటీవల ముంబైకి చెందిన ఎస్ఎంఈ ఇన్సూరెన్స్ ప్లాట్‌ఫామ్ ‘వెరాక్’ను కొనుగోలు చేయడం ద్వారా వార్తల్లోకి వచ్చింది.

ఎంతోమంది యంగ్ స్టర్స్ అంకిత్‌ను ‘వన్–పాయింట్ అడ్వైజ్’ అడుగుతుంటారు. అతడి నోటి నుంచి వచ్చే ‘అంకితభావం’ అనే జవాబును ఊహించడం కష్టం కాదేమో!

● గేమింగ్ - నేడే విడుదల



అడుగు పడితే... ఇక అంతమే!

ఫైటింగ్ గేమ్ స్ట్రీట్ ఫైటర్ 6 నేడు విడుదల అవుతుంది. ఫైటింగ్ గ్రౌండ్, బ్యాటిల్ హబ్, వరల్డ్ టూర్ అనే మూడు రకాల మోడ్స్‌తో కూడిన గేమ్ ఇది. గత సిరీస్‌లలోని గేమ్‌లాగే 2డీ ఫైటింగ్ గేమ్ ప్లే ఉంటుంది. ఈ గేమ్‌లోని ఇద్దరు ఫైటర్లు ప్రత్యర్థిని చిత్తు చేయడానికి తమలోని శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగించుకుంటారు. ‘స్ట్రీట్ ఫైటర్ 6’లోని మెయిన్ ఫైటింగ్ గేమ్‌ప్లే డ్రైవ్ గేజ్ చుట్టూ అల్లుకొని ఉంటుంది. ప్లేయర్ క్రియేటివిటీకి ఉపయోగపడేలా ఈ సిస్టమ్‌ను డిజైన్ చేశారు. క్లాసిక్, మోడ్రన్, డైనమిక్ అనే మూడు రకాల కంట్రోల్స్ ఉంటాయి.

జానర్: ఫైటింగ్ **ఇంజిన్:** ఆర్‌యి ఇంజిన్; **మోడ్స్:** సింగిల్ ప్లేయర్, మల్టీ ప్లేయర్; **ప్లాట్‌ఫామ్స్:** ప్లేస్టేషన్ 4, ప్లేస్టేషన్ 5, విండోస్, ఎక్స్‌బాక్స్ సిరీస్ ఎక్స్/ఎస్

● టెక్.. టాక్

గూగుల్ పిక్సెల్ 7 ఏ



డిస్‌ప్లే: 6.1 అంగుళాలు రిజల్యూషన్: 1080×2400 పిక్సెల్స్
మెమోరీ: 128జీబి 8జీబిర్యామ్ వోఎస్/సాఫ్ట్‌వేర్: ఆండ్రాయిడ్ 13
బ్యాటరీ: 4385 ఎంఏహెచ్ రిఫ్రెష్ రేట్: 90 హెచ్‌జడ్
బరువు: 194 గ్రా. ఫ్రంట్ కెమెరా: 13 ఎంపీ ● ఫింగర్ ప్రింట్ రీడర్
● డస్ట్ రెసిస్టెంట్ ● ఫర్ మూవీ పీ1 పోర్టబుల్ ప్రొజెక్టర్
డైమెన్షన్స్: 150.8×83×24.6 ఎంఎం 300 గ్రా.
ఆప్టికల్ అడ్జస్ట్‌మెంట్: ఆటోమెటిక్ వెర్టికల్ కీస్టోన్ కరెక్షన్ ● మాన్యువల్ ఫోకస్
ఆడియో: 0.8 డబ్ల్యూ కలర్: బ్లాక్ ● సింగిల్ స్పీకర్
బేసిక్ ప్లేయర్స్: వీడియో, ఆడియో, ఫొటో, టెక్స్ట్ ఫైల్

మాబ్‌వోయ్ టిక్ వాచ్ 5 ప్రో



డిస్‌ప్లే: 1.43 అంగుళాలు
బ్యాటరీ: 628 ఎంఏహెచ్
ఇంటర్నల్ స్టోరేజ్: 2జీబి ర్యామ్ 32జీబి
సెన్సర్స్: హార్ట్‌రేట్, ఎస్పీవో2, స్కిన్, టెంపరేచర్ సెన్సర్స్
బ్యాటరీ లైఫ్: 80 గంటలు
మెజర్స్: 50.1×48.0×12.2 ఎంఎం
రిజల్యూషన్: 466 ×466 పిక్సెల్స్
కలర్: అబ్సిడియన్
బ్లూటూత్: 5.2

ఎక్స్‌రియల్ ఏఆర్ గ్లాసెస్

ఏఆర్ సెగ్మెంట్‌లో పేరుగాంచిన ఎన్‌రియల్ ‘ఎక్స్‌రియల్’గా రీబ్రాండింగ్‌తో ముందుకు వచ్చింది.



ఈ ఏఆర్ గ్లాసెస్‌లను ఫోన్ లేదా అనుకూలమైన డివైజ్‌లతో ప్లగ్ చేస్తే మన కంటి ముందు మాసివ్ వర్చువల్ స్క్రీన్ ప్రత్యక్షమౌతుంది.

సొంత ప్రైవేటు థియేటర్‌లో ఉన్న అనుభూతి కలుగుతుంది. మన తల కదలికలను బట్టి స్క్రీన్ చేంజ్ అవుతుంది. స్పేషియల్ డిస్‌ప్లేను ఎంజాయ్ చేయవచ్చు. నెట్‌ఫ్లిక్స్ షోలు, ఎక్స్‌బాక్స్ గేమ్ పాస్ గేమ్‌లు, ఇతర కంటెంట్ చూడడానికి అనుకూలంగా ఉంటుంది.

స్పీడ్‌గా వాట్సప్ చాట్‌ను హైడ్ చేయడానికి...



మొదటి పద్ధతి:
1. చాట్‌లోకి వెళ్లాలి.
2. విజిట్ ప్రొఫైల్–స్క్రోల్ డౌన్–ట్యాప్ చాట్ లాక్

రెండో పద్ధతి:
1. చాట్‌ను లాంగ్ ప్రెస్ చేయాలి.
2. టాప్‌రైట్ కార్నర్‌లోని ఆర్కైవ్ ఐకాన్ ట్యాప్ చేయాలి.

● ఇంగ్లిష్ ఇడియమ్స్

కిస్ అండ్ మేకప్

కొందరు పోట్లాడుకున్నా, విభేదాలతో ఒకరిమీద ఒకరు భగ్గుమన్నా అంతలోనే కలిసిపోతారు. ఇలాంటి సందర్భంలో ఉపయోగిస్తారు.

ఉదా: దే ఆర్ ఆర్గ్యూ కాన్‌స్టంట్లీ అండ్ పబ్లిక్‌లీ. బట్ ఆల్వేస్ మ్యానేజ్ టు కిస్ అండ్ మేకప్

ఏ నెసెసరీ ఇవిల్

మనసులో ఇష్టం లేకపోయినా అనివార్యంగా ఒక విషయాన్ని ఆమోదించే సందర్భంలో వాడతారు.

ఉదా: మోస్ట్ అమెరికన్స్ యాక్సెప్ట్ ట్యాక్సెస్ యాజ్ ఏ నెసెసరీ ఇవిల్

● యంగ్ టాలెంట్

ఫస్ట్ టైమ్ విన్నర్



‘ఈ ఛాలెంజ్‌లో పాల్గొన్న యంగ్ డెవలపర్‌ల ప్రతిభ చూస్తుంటే అబ్బురం అనిపిస్తుంది’ అన్నారు యాపిల్ వైస్–ప్రెసిడెంట్(వరల్డ్ వైడ్ డెవలపర్స్ రిలేషన్స్) సుజన్ ప్రెస్కాట్.

టెక్ దిగ్గజం యాపిల్ ప్రకటించిన ‘స్విఫ్ట్ స్టూడెంట్ ఛాలెంజ్’ విజేతలలో ఒకరు ఆస్మీ జైన్. ఇండోర్‌లోని ‘మెడి–క్యాప్స్’ యూనివర్శిటీ స్టూడెంట్ అయిన ఆస్మీ ఫస్ట్ టైమ్ విన్నర్.


వివిధ రకాల కంటి పరిస్థితులను ఎదుర్కొనే వారికి, ఐ మజిల్ ఎక్సర్‌సైజ్‌కు ఉపకరించే యాప్‌కు ఐ–ట్రాకింగ్ టెక్నాలజీని ఉపయోగించి ఆస్మీ డిజైన్ చేసింది. ‘ఫీడ్ బ్యాక్ ఆధారంగా యాప్‌ను యూజర్ ఫ్రెండ్లీగా, మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలనుకుంటున్నాను. నా అంతిమ లక్ష్యం ముఖకండరాలను బలోపేతం చేయడానికి ఉపకరించేలా యాప్‌ను తీర్చిదిద్దడం’ అంటుంది ఆస్మీ.

కోడింగ్ ద్వారా హెల్త్‌కేర్ సెక్టార్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఆస్మీ ప్రాధాన్యత ఇస్తుంది. ఛాంపియన్స్ ఈ నెలలో జరగనున్న వరల్డ్ వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్(డబ్ల్యూడబ్ల్యూడీసీ)లో పాల్గొంటారు.

సినిమా

ముంబై టు కూనూర్

గోవా టు కూనూర్ వయా ముంబై... ఇది నాని కొత్త సినిమా రూట్ మ్యాప్. నాని హీరోగా శౌర్యువ్ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రుతీహాసన్ కీ రోల్ చేస్తున్నారు. తొలుత గోవాలో ఓ లాంగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసిన చిత్ర యూనిట్, ఇటీవల ముంబైలో మరో షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. తాజాగా కొత్త షెడ్యూల్ కోసం కూనూర్ వెళ్లనున్నారు. ఇక్కడి లొకేషన్స్‌లో ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారు. మోహన్ చెరుకూరి (సీవీఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ సినిమా డిసెంబరు 21న విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్.


● నాని

నిఖిల్ స్వయంభూ

నిఖిల్ హీరోగా నటించనున్న కొత్త సినిమాకు ‘స్వయంభూ’ అనే టైటిల్ ఖరారు చేశారు. గురువారం (జూన్ 1) నిఖిల్ బర్త్ డే సందర్భంగా ఈ చిత్రం టైటిల్‌ను ప్రకటించి, ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ‘ఠాగూర్’ మధు సమర్పణలో భువన్, శ్రీకర్ నిర్మించనున్నారు. ‘‘నిఖిల్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపుదిద్దుకోనుంది. ఆగస్టులో షూటింగ్ ఆరంభిస్తాం’’ అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సహనిర్మాతలు: విజయ్ కామిశెట్టి, జీటీ ఆనంద్, సంగీతం: రవి బస్రూర్, కెమెరా: మనోజ్ పరమహంస.

ఇంకా.. నిఖిల్ బర్త్ డే సందర్భంగా వేరే చిత్రాల అప్‌డేట్స్ కూడా వచ్చాయి. నిఖిల్‌తో ‘స్వామి రారా’, ‘కేశవ’ చిత్రాల తర్వాత దర్శకుడు సుధీర్ వర్మ మరో సినిమా చేయనున్నారు. ఈ చిత్రాన్ని బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించనున్నారు. అలాగే ‘ది ఇండియా హౌస్’ అనే మరో సినిమా కమిటయ్యారు నిఖిల్. ఇక నిఖిల్ హీరోగా నటించిన ‘స్పై’ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది.


● నిఖిల్

కృష్ణ విజయం రెడీ

సూపర్ స్టార్ కృష్ణ లీడ్ రోల్‌లో యశ్వంత్, సుహాసిని జంటగా నటించిన చిత్రం ‘ప్రేమ చరిత్ర.. కృష్ణ విజయం’. హెచ్. మధుసూదన్ దర్శకత్వంలో అంబ మూవీపై శ్రీపాద్ హంచాటే నిర్మించారు. 2007లో పూర్తయిన ఈ సినిమాని ఈ నెలలో విడుదల చేయడానికి యూనిట్ రెడీ అవుతోంది. ఈ సందర్భంగా కృష్ణ జయంతిని (మే 31) పురస్కరించుకుని ‘ప్రేమ చరిత్ర.. కృష్ణ విజయం’ ట్రైలర్‌ని బుధవారం రిలీజ్ చేశారు. హెచ్. మధుసూదన్ మాట్లాడుతూ– ‘‘ప్రేమ చరిత్ర కృష్ణ విజయం’ 2007లో పూర్తయింది. అయితే పలు కారణాల వల్ల మా చిత్ర నిర్మాత శ్రీపాద్ ఈ సినిమాని విడుదల చేయలేకపోయారు. ఎలాగైనా ఈ మూవీని రిలీజ్ చేయాలనుకుని, సరికొత్త హంగులతో నేనే విడుదల చేస్తున్నాను. ఈ నెలలో రిలీజ్ కానున్న ఈ సినిమాని కృష్ణ గారి అభిమానులు, ప్రేక్షకులు ఆదరించాలి’’ అని అన్నారు.


● కృష్ణ


● అల్లు అరవింద్, ‘బన్నీ’ వాసు

జూనియర్స్‌కి అవకాశం సృష్టించాలి

- అల్లు అరవింద్

‘‘చాలామంది సీనియర్ నిర్మాతలు చేయాల్సింది ఏంటంటే.. ఇండస్ట్రీలో జూనియర్స్‌కి (నిర్మాతలు) ఒక అవకాశం సృష్టించాలి.. తర్వాతి తరానికి స్థానం కల్పిస్తే చాలా బాగుంటుంది’’ అని నిర్మాత అల్లు అరవింద్ అన్నారు. టోవినో థామస్, అపర్ణా బాలమురళి ప్రధాన పాత్రల్లో నటించిన మలయాళ చిత్రం ‘2018’. జూడ్ ఆంథోనీ జోసెఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మే 26న ‘బన్నీ’ వాసు తెలుగులో రిలీజ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా థ్యాంక్స్ మీట్‌లో అల్లు అరవింద్ మాట్లాడుతూ–‘‘2018’ చూశాక ఒక మంచి సినిమాకి రొమాన్స్ అవసరం లేదనిపించింది. ఎలాంటి లెక్కలు వేసుకోకుండా తీసిన ఈ చిత్రం మలయాళంలో 160 కోట్లు వసూలు చేయడం చిన్న విషయం కాదు. తెలుగులో నాలుగు రోజుల్లో 6 కోట్లు కలెక్ట్ చేసింది’’ అన్నారు. ‘బన్నీ’ వాసు మాట్లాడుతూ– ‘‘2018’ సినిమాని నేను కచ్చితంగా జడ్జ్ చేయగలిగానంటే దానికి కారణం అరవింద్‌గారు. ఒక సినిమాని ఎలా చూడాలి అని ఆయన దగ్గర్నుంచే నేర్చుకున్నాను’’ అన్నారు. ‘‘బన్నీ’ వాసుగారు కేవలం నిర్మాత మాత్రమే కాదు.. మంచి రచయిత కూడా. నా తర్వాతి రెండు మూడు సినిమాలు అరవింద్‌గారి చేతిలోనే పెట్టాను’’ అన్నారు దర్శకుడు చందు మొండేటి.

యాక్షన్ ఎంటర్‌టైనర్ షురూ


● బెల్లంకొండ శ్రీనివాస్, సాగర్ చంద్ర

శ్రీనివాస్ బెల్లంకొండ హీరోగా కొత్త సినిమా షురూ అయింది. సాగర్ చంద్ర దర్శకత్వంలో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న ఈ సినిమా గురువారం ప్రారంభమైంది. తొలి సన్నివేశానికి దర్శకుడు పరశురామ్ కెమెరా స్విచ్చాన్ చేయగా, దర్శకుడు హరీష్ శంకర్ క్లాప్ కొట్టి, డైరెక్టర్ పరశురామ్‌తో కలసి మేకర్స్‌కి స్క్రిప్టును అందించారు. ‘‘యూనిక్ సబ్జెక్ట్‌తో కూడిన యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా ఇది. శ్రీనివాస్ కెరీర్‌లో పదో చిత్రంగా రూపొందుతోంది. ఈ నెల రెండో వారంలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం’’ అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కెమెరా: జిమ్షి ఖలీద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరీష్ కట్టా.

పెళ్లి కుదిరిందా?


● వరుణ్


● లావణ్య

హీరో వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్యా త్రిపాఠి ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోనున్నారన్న వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. కాగా ఈ వార్తలు వాస్తవం కానున్నాయని, మెగా కాంపౌండ్‌లో పెళ్లి బాజాలు మోగనున్నాయని ఫిల్మ్‌నగర్ లేటెస్ట్ టాక్. వరుణ్, లావణ్యల నిశ్చితార్థం ఈ నెల 9న జరగనుందని, ఈ వేడుక కోసం మెగా ఫ్యామిలీలో ఏర్పాట్లు జరుగుతున్నాయని, నిశ్చితార్థం రోజునే వీరి పెళ్లి తేదీని కూడా ప్రకటించే అవకాశం ఉందని నెట్టింట ప్రచారం సాగుతోంది. అయితే వరుణ్, లావణ్యల వివాహం కుదిరిందా? లేదా అనే విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సంగతి ఇలా ఉంచితే... 2017లో వచ్చిన ‘మిస్టర్’ చిత్రంలో తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకున్న వరుణ్ తేజ్, లావణ్యలు ఆ తర్వాత ‘అంతరిక్షం: 9000 కేఎమ్‌పీహెచ్’ చిత్రంలో నటించిన విషయం గుర్తుండే ఉంటుంది.

ఆడియన్స్ థ్రిల్ అవుతారు

- బెల్లంకొండ గణేశ్

‘‘నేను స్టూడెంట్ సర్’లోని ఎమోషన్స్‌కు ఎక్కువగా స్టూడెంట్స్, యూత్ కనెక్ట్ అవుతారు. స్క్రీన్ ప్లే క్యూరియాసిటీతో నడుస్తుంది. ఆడియన్స్ థ్రిల్ అవుతారు’’ అన్నారు బెల్లంకొండ గణేశ్. రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వంలో బెల్లంకొండ గణేశ్, అవంతిక దస్సాని జంటగా నటించిన చిత్రం ‘నేను స్టూడెంట్ సర్’. ‘నాంది’ సతీష్ వర్మ నిర్మించిన ఈ చిత్రం నేడు రిలీజవుతోంది. ఈ సందర్భంగా.. ‘‘ప్రేక్షకుల టైమ్, డబ్బు వృథా కావు’’ అన్నారు రాకేష్. ‘‘థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉన్న ఈ చిత్రం ప్రేక్షకులకు నచ్చుతుంది’’ అన్నారు సతీష్ వర్మ. ‘‘డబ్బే ఒక ఐడియాలజీ అనేది ఈ సినిమా రూట్ కాన్సెప్ట్’’ అన్నారు ఈ చిత్రకథారచయిత కృష్ణ చైతన్య.


● రాకేష్, బెల్లంకొండ గణేశ్, సతీష్ వర్మ

వ్యూహం..


● అజ్మల్

రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో రామధూత క్రియేషన్స్ పతాకంపై దాసరి కిరణ్ నిర్మిస్తున్న చిత్రానికి ‘వ్యూహం’ అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ చిత్రంలో ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాత్రలో అజ్మల్ నటిస్తున్నారు. ‘‘అహంకారానికి, ఆలోచనకు మధ్య జరిగే యుద్ధం నేపథ్యంలో ‘వ్యూహం’ రూపొందుతోంది. ఇది బయోపిక్ కాదు.. బయోపిక్ కన్నా లోతైన రియల్ పిక్. బయోపిక్‌లో అబద్ధాలు ఉండొచ్చు కానీ, రియల్ పిక్‌లో నూటికి నూరు పాళ్లు నిజాలే ఉంటాయి’’ అని మేకర్స్ పేర్కొన్నారు.

అది నా అదృష్టం

- హీరో దీపక్ సరోజ్

‘‘ఆర్య’ చిత్రంతో బాల నటుడిగా నా కెరీర్ మొదలైంది. ప్రభాస్, మహేశ్‌బాబు, సుకుమార్, త్రివిక్రమ్‌గార్లతో పని చేసే అవకాశం రావడం నా అదృష్టం. ‘సిద్ధార్థ్ రాయ్’ వంటి చిత్రంతో హీరోగా పరిచయం అవుతుండటం సంతోషంగా ఉంది’’ అని హీరో దీపక్ సరోజ్ అన్నారు. దర్శకులు హరీశ్ శంకర్, వంశీ పైడిపల్లి వద్ద పని చేసిన వి. యేశస్వి దర్శకత్వం వహించిన తొలి చిత్రం ‘సిద్ధార్థ్ రాయ్’. దీపక్ సరోజ్, తన్వి నేగి జంటగా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన నిర్మించారు. ఈ చిత్రం టీజర్‌ని దర్శకులు శ్రీరామ్ ఆదిత్య, కార్తీక్ వర్మ దండు, నిర్మాత వంశీ, రైటర్ లక్ష్మీ భూపాల విడుదల చేశారు. వి. యేశస్వి మాట్లాడుతూ– ‘‘సిద్ధార్థ్ రాయ్’ వంటి మంచి కథని చెప్పడానికి నేనూ నిర్మాణంలో భాగమయ్యాను. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం’’ అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: రధన్, కెమెరా: శ్యామ్ కె. నాయుడు.



● దీపక్, తన్వి

సస్పెన్స్.. థ్రిల్

జయరామ్ తేజ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం ‘హింట్’. చందూ బిజుగ దర్శకత్వంలో మైత్రీరెడ్డి, రిజ్వాన్ అహ్మద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని నవ్యాంధ్ర ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు ఎస్‌వీఎన్ రావు రిలీజ్ చేశారు. ‘హారర్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ఇది’’ అన్నారు చందూ. ‘‘టీవీ సీరియల్స్‌లో నటిస్తున్న నాకు హీరోగా చాన్స్ ఇచ్చిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్’’ అన్నారు జయరామ్ తేజ. ‘‘సింగిల్ షెడ్యూల్‌లో చిత్రాన్ని పూర్తి చేస్తాం’’ అన్నారు మైత్రీ రెడ్డి.


● జయరామ్

అసలేం జరుగుతుంది?



సూపర్‌స్టార్ కృష్ణ ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ నుంచి హీరోగా వస్తున్న శరణ్‌కుమార్ నటిస్తున్న చిత్రం ‘సాక్షి’. శివ కేశనకుర్తి దర్శకత్వంలో ఆర్.యు. రెడ్డి అండ్ బేబీ లాలిత్య సమర్పణలో మునగాల సుధాకర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కృష్ణ జయంతి (మే 31) సందర్భంగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ‘అసలేం జరుగుతుంది..?’ అనే డైలాగ్ టీజర్‌లో ఉంది. ‘‘స్మగ్లింగ్ నేపథ్యంలో సాగే యాక్షన్ ఫిల్మ్ ఇది’’ అని యూనిట్ పేర్కొంది.

● శరణ్

Published and Printed by V. Murali, on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527, T.G., and Printed at Jagati Publications Limited Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527 T.G., Editor: V. Murali(Responsible for selection of News under the PRB Act), Phone No. 0878 - 2223017, Fax No. 0878 – 2223019. RNI Regn No. TELTEL/2008/23800. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM


పేజీలు: 16+12 వెల: ₹ 5.50

సంపుటి: 16

సంచిక: 71

శుక్రవారం 2-6-2023

SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'





తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నది...

సాక్షి ఫ్యామిలీ II
కరీంనగర్
శుక్రవారం ॥ 2-6-2023

ఫ్యాషన్

పువ్వులతో జత కడదాం...













వేసవి వేళలు పగలు ఉక్కపోత మాత్రమే కాదు... సాయంకాలాలు ఆహ్లాదాన్ని పంచుతాయి. ఆ ఆహ్లాదపు ఆనంద సమయంలో అందాల్ని పరిచయం చేయడానికి ప్లెయిన్ ఫ్లోరల్ కాంబినేషన్ల డ్రెస్‌ల ఎంపిక అనువుగా ఉంటుంది. మగువల మనసెరిగిన డిజైనర్లు... అంతే అందమైన పువ్వుల డ్రెస్సులను రకరకాల మోడల్స్‌లో పరిచయం చేస్తుంటారు. వీటిని ఈవెనింగ్ పార్టీలకే కాదు, క్యాజువల్ వేర్‌గా కూడా కరెక్ట్‌గా సూటయ్యే సెలక్టివ్ డ్రెస్సులు ఇవి.

ఉపాధి



పుట్టగొడుగుల నుంచి వెడ్డింగ్ ప్లానర్ వరకు...

రుద్రప్రయాగ్‌లోని త్రియుగి నారాయణ ఆలయంలో డెస్టినేషన్ వెడ్డింగ్ ద్వారా వివాహాలు జరిపిస్తుంది రంజనా రావత్. ఉత్తరాఖండ్‌లోని పెద్ద నగరాలవైపు వెళ్లకుండా ఉపాధి మార్గానికి తన గ్రామాన్నే ఎంచుకుంది. ముందుగా పుట్టగొడుగుల పెంపకంతో మొదలుపెట్టి, తనతో పాటు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించింది. ఈ విషయాల గురించి రంజనా రావత్ చెబుతోంది..

'నెలకు పదిహేను వేల రూపాయలు వచ్చే ఉద్యోగం చేసిన రోజులను మర్చిపోలేను. ఆ జీతంలో నేను నా సొంత ఖర్చులను తీర్చుకోలేకపోయేదాన్ని. ఇంటికి డబ్బులు పంపాలన్నా, నా భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలన్నా చాలా కష్టంగా ఉండేది.





పైగా నాలాంటి మహిళల జీవితాలను మార్చాలనే ఆలోచన ఉండేది. కానీ, ఎలాగో తెలిసేది కాదు. నేను పుట్టి పెరిగింది రుద్రప్రయోగాలోని ఖిరి అనే గ్రామంలో. బి.ఫార్మసీ చదివి, ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేసేదాన్ని. వ్యాపారం గురించి ఆలోచనను చెప్పినప్పుడు మా అమ్మానాన్నలు వద్దన్నారు. నేను రిస్క్ తీసుకుంటే తప్ప జీవితంలో ముందుకు సాగలేనని తెలుసు. అందుకే, పీఎఫ్‌లో డబ్బులు 60 వేలు తీసుకుని, వ్యాపారం ప్రారంభించాలనుకున్నాను.

అవగాహనతో ముందుకు...

2016లో ఢిల్లీలో జరిగిన మహిళా శిశు మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఉమెన్ ఆఫ్ ఇండియా ఫెస్టివల్‌కు వెళ్లాను. అక్కడ చాలా మంది మహిళలు, ఇతర మహిళలతో కలిసి పనిచేయడం చూశాను. వాళ్లంతా నాలో చాలా స్ఫూర్తిని నింపారు. వారిలో ఒకరు తమ స్టాల్‌లో పుట్టగొడుగుల పెంపకం సమాచారాన్ని ఉంచారు. అక్కడ పుట్టగొడుగుల పెంపకానికి సంబంధించి ఆసక్తి పెరిగింది. మా ఊరి ప్రజలతో కలిసి నేను అదే పనిచేయాలనుకున్నాను. దీంతో ఉద్యోగం మానేసి, ఇంటికి వెళ్లాను.

గ్రామంలో శిక్షణ

మధ్యప్రదేశ్‌లో పుట్టగొడుగుల పెంపకం గురించి శిక్షణ తీసుకున్నాను. అక్కడే అన్ని పద్ధతులను ముందుగా అర్థం చేసుకుని, మా గ్రామంలోని మహిళలకు శిక్షణ ఇచ్చాను. మా ఊరు వెళుతున్నప్పుడు అక్కడ నేను ఎక్కువ రోజులు ఉండలేనని మా అమ్మానాన్నలు అనుకున్నారు. కానీ, నేను ఈ పనిని ప్రారంభించి, ఏడాది పాటు కష్టపడ్డాను. ఈ సమయంలోనే గ్రామ మహిళలను బృందంగా ఏర్పాటు చేసి, శిక్షణ ఇచ్చాను.

ఇంటి ఆవరణలో పెంపకం...

పుట్టగొడుగులను తమ ఇంటి ఆవరణలోనే పెంచవచ్చని అప్పటి వరకు వారికి తెలియదు. నేను పనిలో ఉపాధిని పొందుతున్నప్పుడు 'గరిమతి' అనే పేరుతో ఎన్జీవోను ఏర్పాటు చేశాను. దాని ద్వారా గ్రామీణ మహిళల్లో ఉపాధిని పెంచడానికి వారి సాధికారతకు, వలస ప్రజలకు అవగాహన కల్పించడానికి కృషి చేయడం ప్రారంభించాను.

వెడ్డింగ్ ప్లానర్

త్రియుగి నారాయణ దేవాలయంలో వివాహ వేదిక ఉంది. ఇది డెస్టినేషన్ వెడ్డింగ్‌కు సరైన ప్రదేశం. గ్రామంలోని ఎనిమిది మంది మహిళలతో కలిసి, వెడ్డింగ్ ప్లానర్‌గా మారాను. సోషల్ మీడియా వేదికగా ప్యాకేజీలు తీసుకోవడం మొదలుపెట్టాం. సోషల్ మీడియాలో నేను ఈ ప్రాంతానికి సంబంధించిన కథలను ప్రజలకు చెప్పడం ప్రారంభించాను. దీంతో నెలకు రెండు, మూడు పెళ్ళిళ్ల బుకింగ్స్ వచ్చాయి. గ్రామంలోని మహిళలు వివాహ వేదికను అలంకరించడమే కాదు, పెళ్లిళ్లకు భోజనాలు సమకూర్చుతారు. కొన్నాళ్లకు ముఖ్యమంత్రిని కలిసి నా పని గురించి చెప్పాను. దీంతో ఈ స్థలాన్ని వివాహ వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ రోజు దేశంలోని దాదాపు ప్రతి రాష్ట్రానికి చెందిన వ్యక్తులు కొందరు ఇక్కడకు వచ్చి, ఆనందంగా వివాహ వేడుకలు జరుపుకుంటున్నారు. క్రమంగా ఈ ప్రదేశం బాగా ప్రసిద్ధి చెందింది. పెద్ద పెద్ద కళ్యాణమండపాలు వదిలి, ఇక్కడకు వచ్చి పెళ్ళిళ్లు చేసుకుంటున్నారు. దీంతో నేను, మా గ్రామ మహిళలు కూడా పూర్తి బిజీగా మారిపోయా. మా అమ్మానాన్నలు, నా భర్త, అత్తమామలు కూడా నా పనిని అర్థం చేసుకోవడం మొదలుపెట్టారు. నాకు పూర్తి మద్దతు ఇస్తున్నారు. ఇప్పుడు మా ఏడాది ఆదాయం 16 నుంచి 20 లక్షల వరకు ఉంటుంది. మా ఊరి మహిళలకు కూడా చాలా ఆనందంగా ఉన్నారు'' అని వివరిస్తుంది రావత్.

పేరెంటింగ్

దగ్గరగా బడి గంట



సెలవులు ముగింపుకొచ్చాయి. బడిగంట త్వరలో మోగనుంది. తర్వాతి తరగతిలోకి ప్రవేశించడానికి పిల్లలు సిద్ధమవ్వాలి. హఠాత్తుగా వారిని బడి వాతావరణంలోకి ప్రవేశపెట్టకుండా ఇప్పటి నుంచే మెల్లగా సిద్ధం చేసుకుంటూ రావాలి. ధ్యాస తీసుకురావాలి. సుదీర్ఘ విరామం తర్వాత బడి సమయం కోసం తల్లిదండ్రులు, పిల్లలు చేయవలసిన పనులు...

సెలవులు ఐపోవచ్చాయి. దూరాన బడి గంట వినపడబోతోంది. మహా అయితే మరో వారం. ఆ తర్వాత స్కూల్‌కు వెళ్లాల్సిందే పిల్లలు. తల్లిదండ్రులు కూడా పిల్లల గురించి ఆలోచించాల్సిన సమయం. పిల్లలు తమను తాము సిద్ధం చేసుకోవాల్సిన సమయం. అయితే ఇదంతా చాలా స్మూత్‌గా జరిగేలా, పిల్లలు కుతూహలంతో స్కూల్‌లో అడుగు పెట్టేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.

సెలవుల అవలోకనం

'తొందరలోనే స్కూళ్లు తెరుస్తారు. మీ గోల తగ్గుతుంది' లాంటి మాటలు మాట్లాడవద్దు. 'తొందరలోనే స్కూళ్లు తెరుస్తారు. మీరు మీ ఫ్రెండ్స్‌తో కలిసి మళ్లీ చదువుకునే టైమ్ వచ్చేసింది'లాంటి మాటలు మాట్లాడాలి. 'సెలవులు ముగిశాయి' అనే భావన రావడానికి 'సెలవుల్లో ఏం చేశారో, ఏయే ఊళ్లు తిరిగారో, ఏ పుస్తకాలు చదివారో, సినిమాలు చూశారో, కొత్త హాబీలు నేర్చుకున్నారో ఒక పేజీలో రాయండి. గుర్తు పెట్టుకుని మీ ఫ్రెండ్స్‌తో షేర్ చేయండి. టీచర్‌కు చూపించండి' అని పిల్లలకు చెప్పాలి. దీని ద్వారా వాళ్లు సెలవులను అవలోకించి సమయాన్ని వృథా చేశారా, సద్వినియోగం చేశారా తెలుసుకుంటారు. 'టైమంతా జాలిగా గడిపేశాం. ఇంక చదువుకోవాలి' అనే మూడ్‌కు వస్తారు.

తప్పని భయాలు

కొత్త తరగతి అంటే కొత్త పాఠాలు, కొత్త సిలబస్. కొన్ని స్కూళ్లలో సెక్షన్ మారుస్తారు. క్లాస్ టీచర్లు మారిపోతారు. కొందరు పాత స్నేహితులు స్కూల్ కూడా మారిపోతారు. లేదా ట్రాన్స్‌ఫర్ వల్లో మరో కారణం చేతనో మన పిల్లలే స్కూల్ మారొచ్చు. దాంతో రకరకాల ఆందోళనలు పిల్లల్లో ఉంటాయి. 'ఇలా నీకొక్కడికే కాదు.. అందరికీ ఉంటాయి. కొన్నాళ్లకు కొత్త ఫ్రెండ్స్ ఏర్పడతారు. కొత్త టీచర్లు కూడా నీకు నచ్చుతారు' అని చెప్పాలి. వాళ్ల భయాల్ని లెక్క చేయకుండా ఉండరాదు.

కొత్త లక్ష్యాలు

సెలవులకు ముందు పరీక్షలు రాసి ఉంటారు. గత తరగతి మార్కులు వచ్చేసి ఉంటాయి. వాటిని బట్టి ఏ విధంగా గత సంవత్సరం చదివారో ఒక అంచనా ఉంటుంది. తల్లిదండ్రులు అవన్నీ మెల్లగా గుర్తు చేసి 'అంతకంటే మంచి మార్కులు తెచ్చుకునేలా చదవాలి నాన్నా' అని పాజిటివ్‌గా లక్ష్యాన్ని ఏర్పరచాలి. స్కూల్ తెరిచే ముందే పిల్లలకు నచ్చిన టీచర్‌తో వీలైతే మాట్లాడించాలి. స్కూల్ చదువుతో పాటు ట్యూషన్ కూడా పెట్టిస్తాము అవసరమైతే అని చెప్పాలి. 'నువ్వు ఇంకా బాగా ముందుకెళతావ్' అని ఉత్సాహపరిచి స్కూల్‌కు రెడీ చేయాలి.

ముందస్తు తయారీ

సెలవుల్లో నిద్రా సమయాలు, భోజన సమయాలు, ఉదయాన్నే లేచే సమయం అన్నీ మారిపోయి ఉంటాయి. పిల్లల్ని మళ్లీ గాడిలో పెట్టాలి. అందుకే స్కూల్ తెరిచే రెండు మూడు రోజుల ముందే 'మాక్ డ్రిల్' చేయించాలి. అంటే సమయానికి నిద్ర పుచ్చాలి. ఉదయం స్కూల్ ఉన్నట్టుగా భావించేలా చేసి, ఉదయాన్నే లేపి, టిఫిన్ చేయించి, యూనిఫామ్ తొడిగించి బస్సందుకుంటామా లేదా చెక్ చేయించాలి. ఈ మాక్ డ్రిల్ ఆల్మోస్ట్ పిల్లల్ని స్కూల్ వాతావరణంలోకి తీసుకెళుతుంది. అలాగే స్కూల్ తెరిచాక రోజును చదువుకు, ఆటలకు ఎలా విభజించుకోవాలో పిల్లల్ని దగ్గర కూచోబెట్టి టైమ్ టేబుల్ వేయాలి.

సరంజామా సిద్ధం

టెక్స్ట్‌బుక్స్, నోట్‌బుక్స్, కొత్త బ్యాగ్, యూనిఫామ్, షూస్... ఇవన్నీ పిల్లల్లో కొత్త ఉత్సాహం నింపుతాయి. అవన్నీ వారి దగ్గర ఉన్నాయా లేదా చూసి అన్నీ సిద్ధం చేయాలి. పుస్తకాలకు అట్టలు అన్నీ ముగించాలి. కొత్త లంచ్ బాక్స్ కొనడం హుషారే. అలాగే ఇంట్లో వాళ్ల రూమ్‌ను శుభ్రం చేయడం, కొత్త పోస్టర్లు అంటించడం, ఇంట్లో కొత్త హోమ్‌వర్క్ కార్నర్ రెడీ చేయడం, సైకిల్ మీద వెళ్లే పిల్లలైతే ఆ సైకిళ్లు కండిషన్‌లో ఉండేలా సర్వీస్ చేయించడం తప్పనిసరిగా చేయాలి. అలాగే ఒకరోజు ముందు స్కూల్ వరకూ ఒక రౌండ్ వేసి వచ్చినా బాగుంటుంది.

పిల్లలు సెలవుల మత్తును వదిలి, స్కూల్‌ను ఇష్టపడుతూ పై తరగతిలోకి వెళ్లేలా వారిని ప్రోత్సహించడమే తల్లిదండ్రులు చేయాల్సిన పని.

బ్యూటిప్స్

ముడతల నివారణకు





సగం ముక్క ఆపిల్‌ను తరగాలి. రెండు టేబుల్ స్పూన్ల ఓట్స్, టేబుల్ స్పూన్ కొబ్బరి పాలు కలిపి మెత్తగా నూరి మిశ్రమం తయారుచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు రాసి మృదువుగా వేళ్లతో రాయాలి. పది నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. కొబ్బరిపాలు లేదంటే మజ్జిగ కలుపుకోవచ్చు. ఈ ప్యాక్ పొడిబారిన చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

ఆపిల్ పై తొక్క తీసి, ముక్కలు కోసి, మిక్సర్‌లో వేసి గుజ్జు చేయాలి. దీంట్లో రెండు టీ స్పూన్ల తేనె, విటమిన్–ఇ క్యాప్సుల్ మిశ్రమం కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్ వేసి, పదిహేను నిమిషాల తర్వాత శుభ్రపరుచుకోవాలి. ఈ ప్యాక్ ముఖ చర్మాన్ని మృదువుగా మార్చుతుంది.

సగం ఆపిల్ ముక్కను ఉడికించి గుజ్జు చేయాలి. అందులో రెండు టేబుల్ స్పూన్ల తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని పదినిమిషాలు ఫ్రిజ్‌లో ఉంచి, తీసి, ముఖానికి ప్యాక్‌లా వేసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత శుభ్రపరుచుకోవాలి. ఈ ఫేస్‌ప్యాక్ ముడతలను నివారిస్తుంది.

వంటిల్లు

ఎండలకు దేహంలో నీరు ఆవిరైపోతుంది. ఎండలు ఒంట్లో శక్తిని హరించేస్తాయి. దేహానికి తగినంత నీటిని అందించాలి. కావల్సినంత శక్తిని కూడా తోడు చేయాలి. అందుకే ఈ వారం మన వంటిల్లు... చిరుధాన్యాలతో హెల్దీ డ్రింక్స్‌నిస్తోంది.

చిరు శక్తి

మ్యాంగో రాగి స్మూతీ



కావలసినవి: మామిడిపండు – ఒకటి ; చక్కెర – 2 టీ స్పూన్‌లు ; పాలు – కప్పు ; జీడిపప్పు, బాదం, పిస్తా పలుకులు– టేబుల్ స్పూన్ ; రాగి పిండి– టేబుల్ స్పూన్ ; నీళ్లు – 2 కప్పులు.

తయారీ: ● రాగిపిండిని నీటిలో కలిపి ఐదు నిమిషాల సేపు అలాగే ఉంచాలి. ఉండలు లేకుండా నీటిలో కరిగిపోతుంది. ఆ తర్వాత బాగా కలిపి స్టవ్ మీద పెట్టి అడుగు పట్టకుండా కలుపుతూ ఉడికించాలి. జావ సిద్ధమైన తర్వాత స్టవ్ మీద నుంచి దించేసి పక్కన పెట్టాలి. జావ సరిగ్గా ఉడికిందీ లేనిదీ తెలియాలంటే... జావను గరిటెతో తీసి బొటన వేలు, చూపుడు వేలితో తాకి చూస్తే కొద్దిగా జిగురు తెలుస్తుంది. ● మామిడి ముక్కలు, చక్కెర మిక్సీలో జార్‌లో వేసి గ్రైండ్ చేయాలి. మామిడి ముక్కలు గుజ్జుగా మారిన తర్వాత పాలు పోసి మళ్లీ గ్రైండ్ చేయాలి. చివరగా రాగి జావను కూడా వేసి కలిసేటట్లు ఒకసారి గ్రైండ్ చేస్తే మ్యాంగో – రాగి స్మూతీ రెడీ. ●గ్లాసులో పోసి జీడిపప్పు, బాదం, పిస్తా పలుకులతో అలంకరించి తాగాలి.

ఫాక్స్‌టైల్ మిల్లెట్ జ్యూస్



కావలసినవి: కొర్రలు – ఒకటిన్నర కప్పులు ; కొబ్బరి తురుము – ఒకటిన్నర కప్పులు ; చక్కెర– టేబుల్ స్పూన్ రుచిని బట్టి అవసరమైతేనే ; అల్లం తురుము లేదా శొంఠి పొడి – టీ స్పూన్ ; లవంగాల పొడి– టీ స్పూన్; ఖర్జూరాలు – 10 ; నీళ్లు – పది కప్పులు ; యాలకుల పొడి– టీ స్పూన్ ; అరటి పండు – 1 (ముక్కలు తరగాలి) ; డ్రై నట్స్– టేబుల్ స్పూన్.

తయారీ: ● కొర్రలను కడిగి నిండుగా నీటిని పోసి రెండు గంటల సేపు నానబెట్టాలి. ● ఖర్జూరాలను (గింజలను తొలగించి) నీటిలో నానబెట్టాలి. ● నానిన కొర్రలు, ఖర్జూరాలు, అల్లం తురుము, లవంగాల పొడిని మిక్సీ జార్‌లో వేసి కప్పు నీటిని పోసి మెత్తగా పేస్ట్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ఒక గిన్నెలోకి తీసుకుని అందులో ఐదు కప్పుల నీటిని పోసి కలిపి వడపోసి పక్కన ఉంచాలి. ●ఇప్పుడు మిక్సీ జార్‌లో కొబ్బరి తురుము వేసి అర కప్పు నీటిని పోసి మెత్తగా గ్రైండ్ చేయాలి. అందులో మరో మూడు కప్పుల నీటిని పోసి వడపోయాలి. ● ఈ రెండింటినీ కలిపి కుకర్‌లో మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత మూత తీసి యాలకుల పొడి కలిపి రుచి చూసుకోవాలి. తీపి తగ్గినట్లనిపిస్తే చక్కెర కలుపుకోవాలి. ఖర్జూరాల తీపితో సరిపెట్టుకోవడమే మంచిది. ● గ్లాసులో పోసి అరటి పండు ముక్కలు, డ్రై నట్స్‌తో అలంకరించి సర్వ్ చేయాలి. ఇష్టమైతే ఫుడ్ కలర్ కలుపుకోవచ్చు.


బాజ్రా కీ రాబ్



కావలసినవి: జొన్న పిండి– 4 టేబుల్ స్పూన్ ; నెయ్యి– 2 టీ స్పూన్‌లు ; వాము – టీ స్పూన్ ; బెల్లం పొడి – టేబుల్ స్పూన్ ; ఉప్పు – అర టీ స్పూన్ ; అల్లం తరుగు లేదా శొంఠి పొడి– టీ స్పూన్ ; నీళ్లు– 2 కప్పులు ; బాదం, పిస్తా, జీడిపప్పు అన్నీ కలిపి – టేబుల్ స్పూన్ (తరగాలి).

తయారీ: ● మందపాటి బాణలిలో నెయ్యి వేడి చేసి వాము గింజలు వేసి చిట్లనివ్వాలి. ఇప్పుడు జొన్న పిండి వేసి సన్నమంట మీద గరిటెతో కలుపుతూ మంచి వాసన వచ్చే వరకు వేయించాలి. ● జొన్న పిండి వేగిన తర్వాత అందులో వరుసగా బెల్లం పొడి, ఉప్పు, అల్లం తురుము లేదా శొంఠి పొడి వేసి కలపాలి. సమంగా కలిసిన తరవాత నీరు పోసి పిండి ఉండలు లేకుండా కలిపి మంట మీడియం మోతాదుకు పెంచాలి. మరగడం మొదలైన తర్వాత మిశ్రమం అడుగు పట్టకుండా ఐదు నిమిషాల సేపు గరిటెతో కలుపుతూ ఉండాలి. ● మిశ్రమంలో కొంచెం జిగురుదనం కనిపిస్తే జొన్న పిండి తగిన మోతాదు నీటితో చక్కగా ఉడికినట్లన్నమాట. ఇప్పుడు స్టవ్ ఆపేసి మూత పెట్టి వేడి అమరేవరకు ఉంచాలి. ● గోరువెచ్చగా ఉన్నప్పుడు గ్లాసులో పోసి నట్స్‌తో అలంకరించి సర్వ్ చేయాలి.

ఇవీ కొలతలు:
కప్పు – 240 మి.లీ
టేబుల్ స్పూన్ – 15 మి.లీ
టీ స్పూన్ – 5 మి.లీ



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+12 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 71

శుక్రవారం 2-6-2023

SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



ఈ-టూ వీలర్లు ప్రియం

ధర పెంచిన టీవీఎస్, ఏథర్, ఓలా నవరించడం లేదన్న హీరో ఎలక్ట్రిక్ -10లో



భారత్‌దే ఆసియా కప్

ఫైనల్లో పాకిస్తాన్‌పై 2-1తో విజయం. ప్రపంచకప్ హాకీ టోర్నీకి అర్హత. -10లో



అనర్హత వేటు.. పెద్ద అవకాశం

ప్రజలకు సేవ చేయడానికి అనర్హత వేటు రూపంలో గొప్ప అవకాశం లభించిందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

- వివరాలు 6లో



మణిపూర్ హింసపై విచారణ

మణిపూర్‌లో అల్లర్లపై హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి సారథ్యంలో న్యాయ విచారణ జరిపిస్తామని అమిత్ షా చెప్పారు.

- వివరాలు 6లో



చార్‌ధామ్‌లో చిక్కుకున్న భక్తులు

ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడి రోడ్డు కొట్టుకుపోవడంతో 300 మంది చార్‌ధామ్ యాత్రికులు చిక్కుకుపోయారు.

- వివరాలు 6లో



1.58 గంటల్లోనే జీఆర్‌ఈ పరీక్ష

జీఆర్‌ఈ పరీక్షను ఇకపై 1.58 గంటల్లోనే పూర్తి చేయొచ్చని ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీసు(ఈటీఎస్) ప్రకటించింది.

- వివరాలు 6లో

స్టేట్: సచివాలయంలో సెంటర్: గోల్కొండలో





పండుగ వాతావ'రణం'

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సిద్ధమైన అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఇతర పార్టీలు

- తొలిసారి కేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉత్సవాలు.. గతేడాది ఢిల్లీలో నిర్వహణ
- గోల్కొండ కోటలో జెండా ఎగురవేయనున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- అక్కడే సైనిక కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా..
- తెలంగాణ ఏర్పాటులో తమ పాత్ర, భాగస్వామ్యం చాటేందుకు బీజేపీ ప్రయత్నాలు
- నేటి నుంచి 21 రోజుల పాటు వేడుకలు నిర్వహించనున్న బీఆర్ఎస్ సర్కారు
- రోజుకో రంగంలో ప్రగతిని వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమాలకు ప్రణాళిక
- కాంగ్రెస్ ఆధ్వర్యంలోనూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు
- ఎన్నికల ఏడాదిలో ప్రజలకు దగ్గరయ్యేందుకు రాజకీయ పార్టీల దూకుడు

2లో



దేశానికే మోడల్‌గా తెలంగాణ

- తొమ్మిదేళ్ల స్వరాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు: సీఎం కేసీఆర్
- కుయుక్తులను తిప్పికొడుతూ నిలదొక్కుకోవడం అత్యద్భుతం
- ప్రతి తెలంగాణ బిడ్డ గర్వించాల్సిన సందర్భం ఇది
- రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం

2లో

పదో వసంతంలోకి తెలంగాణ

నేటి నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

సచివాలయంలో సీఎం జాతీయ జెండా ఆవిష్కరణ


కార్యక్రమానికి భారీగా ఉద్యోగుల సమీకరణ

21 రోజుల పాటు కొనసాగనున్న వేడుకలు

ఒక్కో రోజు ఒక్కో రంగంపై ప్రత్యేక కార్యక్రమాలు

తొమ్మిదేళ్ల రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా నిర్వహణ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రం పదో వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా జూన్ 2 నుంచి మూడు వారాల పాటు దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర



ప్రభుత్వం నిర్ణయించింది. వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు శుక్రవారం ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర సచివాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. అన్ని శాఖల పరిధి లోని విభాగాధిపతుల కార్యాలయాల్లో ఉదయం 7.30గంటలకే జాతీయ జెండా ఆవిష్కరించాలని.. తర్వాత సచివాలయంలో జరిగే ఉత్సవాల్లో పాల్గొనాలని హెచ్‌ఓడీల అధికారులు, సిబ్బందిని

మిగతా 2వ పేజీలో ▶

దేశమంతటా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- 20 రాష్ట్రాల్లోని రాజ్‌భవన్‌లలో నిర్వహణకు కేంద్రం నిర్ణయం: కిషన్‌రెడ్డి
- కేంద్రం ఆధ్వర్యంలో గోల్కొండ కోటలో నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్ల పరిశీలన
- తెలంగాణ సాధన కోసం నాడు ఏర్పడిన అన్ని జేఏసీలలో బీజేపీ పనిచేసిన్నట్లు వెల్లడి

- వివరాలు 2లో

భూమికి డేంజర్ బెల్స్


- 8 భద్రతా సూచీల్లో 7 ఇప్పటికే ప్రమాద స్థాయిని దాటేశాయి
- ఆఫ్రికా నుంచి అమెరికా దాకా అతి సమస్యాత్మక 'హాట్‌స్పాట్స్'
- వెంటనే మేల్కొనకుంటే త్వరలో భూమిపై జీవమే కనుమరుగు
- ఎర్త్ కమిషన్ అధ్యయనంలో విస్మయకర అంశాలు

- వివరాలు 6లో

మెరుగైన విధానాలే మా నినాదం

మీడియాతో మంత్రి కేటీఆర్ చిట్‌చాట్

- ఎవరినో గద్దె దించి, వేరెవరినో ఎక్కించాలనేది మా విధానం కాదు
- గెలుపోటములు కాదు..ప్రజలకు ఏం చేస్తామన్నదే ముఖ్యం
- 90 నుంచి 100 సీట్లతో మేం మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం
- మూడోసారి కూడా కేసీఆరే ముఖ్యమంత్రి.. మీ సీఎం అభ్యర్థులెవరు?
- కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాజకీయ మరుగుజ్జులు
- బీజేపీకి ఆ మూడు సీట్లు కూడా రావు..అత్యంత అసమర్థ ప్రధాని మోదీ
- రాహుల్ స్వచ్ఛంద సంస్థ పెట్టుకుంటే మంచిది



సాక్షి, హైదరాబాద్: ఎవరినో గద్దె దించి, వేరెవరినో ఎక్కించాలనేది తమ విధానం కాదని రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు చెప్పారు. కాంగ్రెస్‌తోనో మరొకరితోనో జట్టు కట్టడం, థర్డ్ ఫ్రంట్, ఫోర్త్ ఫ్రంట్ కూడా తమ విధానం కాదన్నారు. రాజకీయ ప్రక్రియలో గెలుపోటములు కాకుండా ప్రజలకు ఏం చేస్తామన్నదే ముఖ్యమని వ్యాఖ్యానించారు. మోదీని గద్దె దించడమనేది కాకుండా ప్రభుత్వ పాలనలో మెరుగైన విధానాలే తమ నినాదమని స్పష్టం చేశారు దేశ చరిత్రలో అత్యంత అసమర్థ ప్రధాని మోదీ అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. విపక్ష భేటీకి సంబంధించి తమకు ఎలాంటి ఆహ్వానం అందలేదని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు.


దేశమంతటా బీఆర్ఎస్ సంచలనం

'భారత్‌లో బహుళ పార్టీ వ్యవస్థ ఉంది. కాంగ్రెస్ లేదా బీజేపీ నాయకత్వం వహించాలనే ఆలోచనకు మేం వ్యతిరేకం. మోదీ, రాహుల్ ఏం చేస్తారన్నది మాకు అనవసరం. 2024లో మేము మాకు వీలున్న చోట పోటీ చేస్తాం. మెరుగైన పాలన ఎక్కడ ఉంటే అటువైపు ప్రజలు ఆకర్షితులవుతారు. బీఆర్ఎస్ సంచలనం దేశమంతటా విస్తరిస్తుంది. ఎన్నికలకు 6నెలల ముందే ఎవరికి టికెట్లు వస్తాయో రావో చెప్పలేము. పనితీరు ఆధారంగా పాత వారికి టికెట్లు ఇస్తాం..' అని కేటీఆర్ చెప్పారు.

మాపై వ్యతిరేకత లేదు

'కర్ణాటకలో అసమర్థ బీజేపీని ప్రజలు తిరస్కరించారు. మణిపూర్ మండిపోతుంటే ప్రధాని,

మిగతా 2వ పేజీలో ▶



న్యూస్‌రీల్

నిషేధిత విత్తనాలు స్వాధీనం



మహారాష్ట్ర నుంచి తెలంగాణకు నిషేధిత బీటీ-3 పత్తి విత్తనాలను అక్రమంగా తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టు రాచకొండ పోలీసులు రట్టు చేశారు. రూ.70 లక్షలు విలువ చేసే 2.2 టన్నుల నిషేధిత పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు.

- వివరాలు 3లో

9న గొర్రెల పంపిణీ



రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 9న రెండో విడత గొర్రెల పంపిణీ, 8, 9, 10 తేదీల్లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య పరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు.

- వివరాలు 3లో

కేసీఆర్ కోసమే కాంగ్రెస్



కేసీఆర్ కోసమే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ తరుణ్ ఛుగ్ ఆరోపించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో కేసీఆర్ చెట్టపట్టాలు వేసుకొని తిరుగుతున్నారని, కాంగ్రెస్‌తో పొత్తుకు చూస్తున్నారని విమర్శించారు.

- వివరాలు 5లో

జరుగుబాటు అంతంతే



అసెంబ్లీ సమావేశాలను రాష్ట్రాలు తక్కువ రోజుల్లోనే మమ అనిపిస్తున్నాయని మేధో సంస్థ పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ తాజా గణాంకాలు చాటుతున్నాయి. దేశవ్యాప్తంగా 2016 ఏడాది నుంచి అసెంబ్లీ సమావేశమైన రోజులు ఏటా తగ్గుతూ వస్తున్నాయని అధ్యయనం ఆందోళన వ్యక్తంచేసింది.

- వివరాలు 6లో



ఇదండీ సంగతి



గెలిచే అవకాశాలున్నాయట! టికెట్ ఇవ్వమంటున్నాడు!

అమృత్ సరోవర్ అంతంతే!

- కేంద్ర పథకం కింద రాష్ట్రంలో 4,070 చెరువుల గుర్తింపు
- జూన్ 15 నాటికి 2,725 చెరువుల అభివృద్ధి లక్ష్యం
- 1,544 చెరువుల పనులే పూర్తి



సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: చెరువుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ సరోవర్ పథకం పనులు రాష్ట్రంలో అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయి. ఈ పథకం కింద రాష్ట్రంలో 4,070 చెరువులు గుర్తించి, 2,725 చెరువుల పునరుద్ధరణ పనులు ప్రారంభించగా ఇప్పటివరకు 1,544 మాత్రమే పూర్తయ్యాయి. దీంతో నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. ఈ పనులు పూర్తి చేసేందుకు జూన్ 15 వరకు మాత్రమే (కేవలం పక్షం రోజులు) గడువు ఉండగా.. వర్షాలు ప్రారంభమైతే పనులు ముందుకు సాగడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. చిన్ననీటి వనరులైన చెరువులను అభివృద్ధి చేయడం ద్వారా, ఆ చెరువుపై ఆధారపడే వారి జీవన ప్రమాణాలు పెంచాలనేది ఈ పథకం ఉద్దేశం. చెరువుల సామర్థ్యం పెరిగితే ఆయకట్టు పెరగడంతో రైతులకు మేలు జరుగుతుంది. ఆ చెరువుల్లో చేపలు పట్టుకోవడం ద్వారా మత్స్యకారులకు ఉపాధి లభిస్తుంది. చెరువుల నిండా నీరు చేరితే భూగర్భ జలాలూ పెరుగుతాయి. ఇలాంటి ప్రయోజనాల కోసమే ఈ పథకం అమలు చేస్తున్నారు.

మిషన్ కాకతీయ తరహాలో..: రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం కింద గతంలో చెరువుల అభివృద్ధి పనులు చేపట్టింది. విడతల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువులను పునరుద్ధరించింది. కాగా ఇదే తరహాలో కేంద్రం అమృత్ సరోవర్ ప్రారంభించింది. రాష్ట్రంలో అక్కడక్కడ దెబ్బతిన్న చెరువులను ఈ పథకం కింద పునరుద్ధరిస్తున్నారు. చెరువుల్లో మట్టి తీయడం, కట్ట బలహీనంగా ఉంటే బలోపేతం చేయడం, చెరువు ఫీడర్ చానెల్‌లను పునరుద్ధరించడం, పంట కాలువల్లో మరమ్మతు చేయడం వంటి పనులు చేపడుతున్నారు. కాగా ఈ పనులన్నీ ఉపాధి హామీ కూలీలతోనే నిర్వహిస్తారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేద కూలీలకు స్థానికంగా ఉపాధి లభిస్తుంది. కాగా ఒక్కో చెరువు పునరుద్ధరణకు సుమారు రూ.7 లక్షల నుంచి రూ.9 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. ఈ పథకాన్ని గత ఏడాది మే లో రాష్ట్రంలో ప్రారంభించారు. అయితే ఈ పథకం కింద చేపట్టే చెరువుల ఎంపికలోనే ఆలస్యం జరిగింది. వీటికి తోడు గత ఏడాది కురిసిన వర్షాలకు చెరువుల్లో నీరు ఉండటంతో పనులు చేసేందుకు వీలు కాలేదని అధికారులు చెబుతున్నారు.

క్లుప్తంగా...

గవర్నర్.. రాష్ట్రావతరణ శుభాకాంక్షలు



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలకు అత్యంత సంతోషకరమైన సందర్భమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు బలిదానాలు చేసిన యువతను స్మరించుకోవడానికి జరుపుకొనే తెలంగాణ అవతరణ దినోత్సవానికి ఎంతో ప్రాధాన్యం ఉందని తన సందేశంలో తెలిపారు. తెలంగాణ సాధనకు ఆత్మబలిదానాలు చేసిన అమరవీరులకు ఈ సందర్భంగా ఆమె ఘన నివాళి అర్పించారు.

గవర్నర్‌కు ప్రధాని మోదీ జన్మదిన శుభాకాంక్షలు

సాక్షి, హైదరాబాద్: గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జూన్ 2న గవర్నర్ జన్మదినం సందర్భంగా ప్రధాని లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. 'మానవ, సామాజిక, జాతీయ విలువల పట్ల నిబద్ధతకు పునరంకితం కావడానికి పుట్టినరోజు ఒక ప్రత్యేక సందర్భం. మీ పనితీరులో ఈ విలువలను జోడించి, సామాన్య ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి చేసిన తీరు స్ఫూర్తిదాయకం. గవర్నర్‌గా, రాజ్యాంగబద్ధ బాధ్యతల నిర్వహణలో చూపుతున్న సమర్థత, కర్తవ్య నిర్వహణ రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలకు నడిపిస్తుంది. మీరు అదే అంకితభావంతో సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి సేవ కొనసాగిస్తారని పూర్తి నమ్మకం ఉంది. మీకు ఆయురారోగ్యాలతో ఆనందకర జీవితాన్ని ప్రసాదించాలని, దేశ సేవలో ఎల్లప్పుడూ శక్తివంతంగా ఉంచాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.' అని ప్రధాని ఆ లేఖలో పేర్కొన్నారు.

రేవంత్ శుభాకాంక్షలు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు టీపీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్‌రెడ్డి ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ యువత, విద్యార్థుల త్యాగాల ఫలితం.. అమ్మ సోనియమ్మ కరుణతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది.. సోనియమ్మదని స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహించాలని ఆయన కోరారు.

పోషకాలతో మధ్యాహ్న భోజనం

పాఠశాల విద్యాశాఖ మెనూ మార్పు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం (పీఎం పోషణ్) మెనూలో స్వల్ప మార్పులు చేశారు. జాతీయ పోషకాహార సంస్థ సూచనల మేరకు రోజుకో విధంగా పోషకాలతో కూడిన భోజనం అందించాలని నిర్ణయించారు. ఈమేరకు పాఠశాల విద్య డైరెక్టర్ దేవసేన జిల్లా అధికారులకు గురువారం ఆదేశాలు జారీ చేశారు.

రోజు	అందించాల్సినవి
సోమవారం	కిచిడీ, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ లేదా గుడ్డు
మంగళవారం	భోజనం, సాంబార్, మిక్స్‌డ్ వెజిటబుల్స్ కర్రీ
బుధవారం	అన్నం, ఆకు కూరలతో పప్పు, మిక్స్‌డ్ వెజిటబుల్స్ కర్రీ లేదా గుడ్డు
గురువారం	వెజిటబుల్ బిర్యానీ, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ
శుక్రవారం	అన్నం, సాంబర్, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ, లేదా గుడ్డు
శనివారం	అన్నం, ఆకుకూరలతో పప్పు, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ

చొరబాటుదారుడిని కాల్చి చంపిన బీఎస్‌ఎఫ్

జమ్మూ: జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి బీఎస్‌ఎఫ్ బలగాలు ఒక చొరబాటుదారుడిని కాల్చి చంపాయి. మంగు చక్ బోర్డర్ ఔట్‌పోస్ట్‌కు సమీపంలో గురువారం అర్ధరాత్రి దాటాక ఈ ఘటన చోటుచేసుకుంది. పాకిస్తాన్‌కు చెందినట్లుగా అనుమానిస్తున్న ఒక వ్యక్తి సరిహద్దు కంచె దాటేందుకు ప్రయత్నిస్తుండగా బలగాలు పలుమార్లు హెచ్చరించాయి. ఖాతరు చేయకపోవడంతో కాల్పులు జరిపి, అతడిని మట్టుబెట్టాయని అధికారులు తెలిపారు. బుధవారం కూడా చొరబాటుయత్నాన్ని బలగాలు విజయవంతంగా అడుకున్నాయి. పూంచ్ జిల్లాలో నియంత్రణ రేఖను దాటేందుకు యత్నించిన ముగ్గురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకుని భారీగా ఆయుధాలు, డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నాయి.





తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా విద్యుత్ వెలుగుల్లో తళుకులీనుతున్న హైదరాబాద్‌లోని అసెంబ్లీ భవనం, ఖమ్మంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం

పండుగ వాతావ'రణం'

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సిద్ధమైన అధికార బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఇతర పార్టీలు

తొలిసారి కేంద్ర ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉత్సవాలు.. గతేడాది ఢిల్లీలో నిర్వహణ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం శుక్రవారం పదో ఏడాదిలోకి అడుగుపెడుతున్న వేళ.. రాజకీయ పార్టీలు పోటాపోటీ కార్యక్రమాల నిర్వహణకు సిద్ధమయ్యాయి. రాష్ట్ర ఏర్పాటు నాటి నుంచి అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ఇటు పార్టీ తరఫున, అటు సర్కారు తరఫున ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతుంటే.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సర్కారు తరఫున గోల్కొండ కోటలో అధికారికంగా ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా తెలంగాణను ఇచ్చింది తమ పార్టీయేనంటూ విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లేదిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. వామపక్షాలతోపాటు మిగతా పార్టీలు కూడా వేడుకలకు ఏర్పాట్లు చేసుకున్నాయి. మరికొన్ని నెలల్లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో.. ప్రజలకు దగ్గరయ్యేందుకు రాజకీయ పార్టీలన్నీ దూకుడుగా ముందుకు వెళ్తుండటం చర్చనీయాంశంగా మారింది.

కొత్త సచివాలయంలో బీఆర్‌ఎస్ సర్కారు

నూతన సచివాలయం వేదికగా ఈసారి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ అవతరణ వేడుకలను నిర్వహిస్తోంది. శుక్రవారం సీఎం కేసీఆర్ సచివాలయంలో జాతీయజెండాను ఎగురవేసి.. గత తొమ్మిదేళ్ల ప్రగతి వివరించనున్నారు. అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమాల్లో ఆయా జిల్లాల మంత్రులు, ముఖ్య ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాలు ఆవిష్కరిస్తారు.

గోల్కొండలో కేంద్రంలోని బీజేపీ సర్కారు

కేంద్ర ప్రభుత్వం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలను గోల్కొండ కోటలో అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది. సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకల్లో గోల్కొండ కోటపై కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. గతేడాది ఢిల్లీలో ఈ వేడుకలను నిర్వహించిన కేంద్రం తొలిసారిగా హైదరాబాద్‌లో నిర్వహిస్తోంది. ''ఎందరో అమరవీరుల బలిదానాలు, మరెందరో పోరాటాల ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. ఈ పోరాటాలు, త్యాగాలను స్మరించుకుందాం. మా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా ఒక వేడుకగా నిర్వహిస్తున్నాం'' అని కేంద్ర సాంస్కృతికశాఖ ప్రకటించడం గమనార్హం.

రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై..

మరోవైపు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాష్ట్ర ప్రథమ పౌరురాలి హోదాలో రాజ్‌భవన్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి అవతరణ వేడుకలను నిర్వహించనున్నారు. అనంతరం ప్రజలతో గవర్నర్ మాట్లాడుతారు. వారి సమస్యలను తెలుసుకునేందుకు ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు. రాజ్‌భవన్ వేడుకల్లో గవర్నర్ ప్రసంగం ఏవిధంగా ఉండబోతున్నదన్నది ఆసక్తికరంగా మారింది.

గాంధీభవన్‌లో కాంగ్రెస్..

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ బిల్లు పాస్ అయిన సమయంలో లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న మీరాకుమార్ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల్లో పాల్గొనడానికి వస్తున్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో నిర్వహించే వేడుకల్లో ఆమె పాల్గొంటారు. దీనితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించేందుకు టీపీసీసీ ఏర్పాట్లు చేసింది. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లేలా కార్యక్రమాలను రూపొందించింది.

ఎన్నికలతో.. ఏడాది చివరిదాకా..

- కేంద్రంలో మోదీ ప్రభుత్వం, కేసీఆర్ సర్కార్ తొమ్మిదేళ్ల పాలనను ముగించుకుని పదో ఏడాదిలోకి ప్రవేశించాయి. ఈ ఏడాది డిసెంబర్‌లోగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు, వచ్చే ఏప్రిల్‌లో లోక్‌సభ జరగనున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి అత్యంత ప్రాధాన్యత లభిస్తోందనే వాదన రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. తెలంగాణ సాధనలో ప్రధాన పార్టీలన్నీ తమ భాగస్వామ్యం, పాత్ర, ప్రాధాన్యతను చాటుకునేందుకు ఈ ఉత్సవాలను వేదికగా చేసుకున్నాయి. ఇందుకోసం రాష్ట్ర అవతరణ దినోత్సవంతోనే ఆపేయకుండా.. ఆ తర్వాతా వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నాయి.
- తొమ్మిదేళ్ల పాలనలో వివిధ రంగాల్లో సాధించిన విజయాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేలా 'దశాబ్ది ఉత్సవాల' పేరిట 21 రోజుల కార్యక్రమాలకు బీఆర్‌ఎస్ సర్కారు ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ శాఖలను ఇందులో భాగస్వాములను చేసి పకడ్బందీ ప్రణాళికలు అమలుచేస్తోంది.
- కేంద్రంలోని మోదీ సర్కారు 9 ఏళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమంపై, వివిధ వర్గాల ప్రజలకు చేకూరిన ప్రయోజనాలపై దేశవ్యాప్తంగా మే 30 నుంచి జూన్ 30దాకా 'మహాజన సంపర్క్ అభియాన్' పేరిట ప్రచార కార్యక్రమాలకు బీజేపీ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా తెలంగాణలో మోదీ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడంతోపాటు.. బీఆర్‌ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టాలని నిర్ణయించింది.

గోల్కొండ ఖిల్లా కార్యక్రమమిదీ

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. గోల్కొండ కోటపై శుక్రవారం ఉదయం 7.10 గంటలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేస్తారు. తర్వాత సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరిస్తారు. సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటో- పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తారు. సాయంత్రం 6.10 గంటలకు భారత సాంస్కృతిక వైభవం, కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు అంశాలపై రెండు చిత్రాల ప్రదర్శన ఉంటుంది. తర్వాత కిషన్‌రెడ్డి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో డా.ఆనంద శంకర్ బృందం, మంజుల రామస్వామి బృందం శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, మంగ్లీ, మధుప్రియల గానం, ప్రముఖ సంగీత దర్శకుడు శంకర్ మహదేవన్ దేశభక్తి గీతాల ఆలాపన ఉంటాయి.

పదో వసంతంలోకి తెలంగాణ

▶ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ఆదేశించింది. సచివాలయానికి హెచ్‌ఓడీల కార్యాలయాల నుంచి ఉద్యోగులను తరలించడానికి ప్రత్యేకంగా 278 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. వివిధ హెచ్‌వోడీల్లో పనిచేస్తున్న దాదాపు 13,510 మంది అధికారులు, ఉద్యోగులను ఈ వేడుకలలో పాల్గొనడానికి ఆహ్వానించారు. శాఖలు, విభాగాల వారీగా ఉద్యోగులను తీసుకుని వచ్చే బస్సుల కోసం పార్కింగ్ స్థలంతోపాటు, వేడుకల్లో పాల్గొనే ఉద్యోగులు లాన్‌లో ఎక్కడెక్కడ ఆసీనులు కావాలో తెలియచేస్తూ ఏర్పాట్లు చేశారు. హెచ్‌ఓడీల ఉద్యోగుల్లో కనీసం 60% మంది సచివాలయంలో జరిగే వేడుకల్లో పాల్గొనాలని ఆదేశాలు వెళ్లాయి.

రోజుకో కార్యక్రమంతో..: ఇక దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గత తొమ్మిదేళ్లలో రాష్ట్రం సాధించిన ప్రగతిపై విస్తృత ప్రచారం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒక్కో రోజు ఒక్కోరంగం చొప్పున 21 రోజుల పాటు ఆయా రంగాల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది.

జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో..

రాష్ట్రంలోని 33 జిల్లాల్లో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఆయా జిల్లాల మంత్రులు, ఇతర ముఖ్య ప్రజాప్రతినిధులు శుక్రవారం జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను ప్రారంభిస్తారు. నియోజకవర్గ, మండల స్థాయిల్లో సైతం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

దేశమంతటా తెలంగాణ | ఆవిర్భావ వేడుకలు

20 రాష్ట్రాల్లోని రాజ్‌భవన్‌లలో నిర్వహణకు కేంద్రం నిర్ణయం: కిషన్‌రెడ్డి

- కేంద్రం ఆధ్వర్యంలో గోల్కొండ కోటలో నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్ల పరిశీలన
- తెలంగాణ సాధన కోసం నాడు ఏర్పడిన అన్ని జేఏసీలలో బీజేపీ పనిచేసినట్లు వెల్లడి



గోల్కొండ కోటలో మాట్లాడుతున్న జి.కిషన్‌రెడ్డి

గోల్కొండ: దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల్లోని రాజ్‌భవన్‌లలో తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు జరపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర పర్యాటక శాఖ జి.కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణవాసులు దేశంలో ఎక్కడున్నా సరే వారిని గుర్తించి ఆ ప్రాంతంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరిపేలా చర్యలు తీసుకున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గోల్కొండ కోటలో శుక్రవారం నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం 1,200 మంది బలిదానాలతో సాధ్యమైందన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ తెలంగాణ సాధన కోసం ఏర్పాటైన అన్ని జాయింట్ యాక్షన్ కమిటీలలో పనిచేసిందని ఆయన గుర్తుచేశారు. తాను స్వయంగా 26 రోజులు రాష్ట్రంలో పాదయాత్ర చేశానని, ఢిల్లీ వేదికగా నిరసన దీక్షలు చేపట్టానని కిషన్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ చిన్నమ్మగా ప్రజలు పిలిచే దివంగత బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ తెలంగాణ ఉద్యమకారులకు అండగా నిలిచారని... నాటి పాలకపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యూపీఏపై ప్రత్యేక తెలంగాణ కోసం ఎంతో ఒత్తిడి తెచ్చారన్నారు. అయితే నేడు కొందరు బూర్జువా పార్టీల నేతలు వారి వల్లే తెలంగాణ వచ్చిందని గొప్పలు చెప్పుకుంటున్నారని, అటువంటి వారే నేడు అధికారంలో ఉన్నారన్నారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ అండదండలు ఎప్పుడూ ఉంటాయని, ప్రధాని మోదీ ఎన్నోసార్లు ఈ విషయాన్ని స్పష్టం చేశారన్నారు. తెలంగాణ ప్రజలు అభిమాన ఘనులని, వారిని సముచితంగా గౌరవించేది ఒక్క బీజేపీయేనని కిషన్‌రెడ్డి చెప్పారు. గోల్కొండ కోటలో 3 రోజులపాటు వేడుకలు నిర్వహిస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు, పతాకావిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆయన వెంట మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు, టి.అమర్‌సింగ్, దేవర శ్రీనివాస్, దేవరవంశీ తదితరులున్నారు. కాగా, ఈ వేడుకలకు జి.కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేపట్టనున్నారు.

ఏం చేశారని కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు?

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు ఏమి మేలు చేశారని సీఎం కేసీఆర్ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం రాష్ట్ర ప్రజలు పోరాటం చేసి తెలంగాణ సాధిస్తే స్వరాష్ట్రంలో తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో అవేవీ నెరవేరలేదని పేర్కొన్నారు. గురువారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న ప్రజాస్వామ్య పాలనకు భిన్నంగా కేసీఆర్ కుటుంబం తెలంగాణను తమ జాగీరుగా, ప్రజలను బానిసలుగా భావిస్తున్నారని దుయ్యబట్టారు. మిత్రపక్షమైన ఎంఐఎంతో కలసి రాష్ట్రాన్ని శాసిస్తామని, ప్రజలు తమ చెప్పుచేతల్లో ఉండాలనే పద్ధతుల్లో నిరంకుశ పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్న అన్ని వర్గాలు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని కిషన్‌రెడ్డి జోస్యం చెప్పారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగానే ఈ ఏడాది ఢిల్లీలో కాకుండా హైదరాబాద్‌లో తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.

దేశానికే మోడల్‌గా తెలంగాణ

తొమ్మిదేళ్ల స్వరాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు: సీఎం కేసీఆర్

- కుయుక్తులను తిప్పికొడుతూ నిలదొక్కుకోవడం అత్యద్భుతం
- ప్రతి తెలంగాణ బిడ్డ గర్వించాల్సిన సందర్భం ఇది
- రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి

సాక్షి, హైదరాబాద్: తొమ్మిదేళ్ల క్రితం దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ.. అన్ని అనుమానాలను పటాపంచలు చేస్తూ, బాలారిష్టాలను దాటుకుంటూ, ప్రత్యర్థుల కుయుక్తులను తిప్పికొడుతూ నిలదొక్కుకోవడం అద్భుతమని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. ఒకనాడు వెనుకబాటుకు గురైన తెలంగాణ నేడు సమస్త రంగాల్లో దేశాన్ని ముందుకు తీసుకుపోతోందని చెప్పారు. తెలంగాణ స్వయం పాలన తొమ్మిదేళ్లు పూర్తి చేసుకుని పదో వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాం..

రాష్ట్ర ప్రభుత్వ కృషి, ప్రజలందరి భాగస్వామ్యంతో తొమ్మిదేళ్లలో తెలంగాణ సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని సీఎం కేసీఆర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ముందెన్నడూ ఎరుగని రీతిలో 'తెలంగాణ మోడల్' పాలన దేశ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. తెలంగాణ వంటి పాలన కావాలని అన్ని రాష్ట్రాల ప్రజలు కోరుతున్నారని.. ఇది తెలంగాణ ప్రజలు సాధించిన ఘన విజయమని, ప్రతి తెలంగాణ బిడ్డ గర్వించాల్సిన గొప్ప సందర్భమని చెప్పారు. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం, సంక్షేమం, ఆర్థిక రంగం సహా సమస్త రంగాలలో గుణాత్మక అభివృద్ధి సాధిస్తూ, మహోజ్వల స్థితికి చేరుకుంటున్న తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని మూడు వారాల పాటు అంగరంగ వైభవంగా జరుపుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఫలాలను ఆస్వాదిస్తున్న ఆనందకర సమయంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో రాష్ట్ర ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఎన్నో కష్టనష్టాలు, అవమానాలను అధిగమించి..

తెలంగాణ కోసం ఆరు దశాబ్దాల పాటు వివిధ దశల్లో సాగిన పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. రాష్ట్ర ఏర్పాటు దిశగా భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, ప్రజలను మమేకం చేస్తూ.. మలిదశ ఉద్యమాన్ని పార్లమెంటరీ పంథాలో, ప్రజాస్వామ్య పోరాటం దిశగా మలిపిన తీరును గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర సాధన క్రమంలో తాను ఎదుర్కొన్న కష్టాలు, అవమానాలను, అధిగమించిన అడ్డంకులను.. 'బోధించు, సమీకరించు, పోరాడు'అనే పంథా ద్వారా రాష్ట్రంలో సకల జనులను సమీకరించి, అందరి భాగస్వామ్యంతో తెలంగాణ సాధించామని యాది చేసుకున్నారు.

మెరుగైన విధానాలే మా నినాదం

▶ మొదటి పేజీ తరువాయి

కేంద్రం హోం మంత్రి, 8 మంది సీఎంలు కర్ణాటకలో మకాం వేయడాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారు. కర్ణాటక ఓటర్లు బీజేపీ ప్రభుత్వాన్ని మాత్రమే తిరస్కరించారు. తెలంగాణలో మా ప్రభుత్వ వ్యతిరేకతకు ఎలాంటి కారణాలు లేవు. తెలంగాణలో 2018 ఎన్నికల్లో 109 సీట్లలో డిపాజిట్లు కోల్పోయిన బీజేపీని ప్రజలు సీరియస్‌గా తీసుకోవడం లేదు. రాష్ట్రంలో వారికున్న మూడు సీట్లు కూడా మళ్లీ రావు..'అని స్పష్టం చేశారు.

తెలంగాణను దేశం అనుసరిస్తోంది..

'తెలంగాణ ఉద్యమ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాలు తెలంగాణ మోడల్‌కు పునాది. నాయకులు తలచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని తెలంగాణ తొమ్మిదేళ్లలో రుజువు చేసింది. విద్య, ఆరోగ్యం, విద్యుత్ ఇలా అన్ని రంగాల్లో సమగ్ర, సమతుల్య, సమీకృత, సమ్మిళిత అభివృద్ధితో తెలంగాణ కొత్త పుంతలు తొక్కుతోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నడుమ అభివృద్ధిలో సమతూకం పాటిస్తూ విధానాల రూపకల్పనలో వినూత్న పద్ధతులు అవలంబిస్తున్నాం. గుడిసెల నుంచి గూగుల్ దాకా.. పాతాళంలో బొగ్గు నుంచి అంతరిక్షంలో రాకెట్ దాకా.. అన్ని రంగాల్లో తెలంగాణ దూసుకుపోతోంది. సమర్థ ప్రభుత్వం- సుస్థిర నాయకత్వం నినాదంతో ముందుకు సాగుతున్న తెలంగాణను ఈ రోజు దేశం అనుసరిస్తోంది. తెలంగాణ ఏర్పడి దశాబ్ది అవుతున్న సందర్భంలో జేబులో ఉన్న రూపాయిని కింద పారేసి చిల్లర నాణేలు ఏరుకోవద్దు. కేసీఆర్ లాంటి అద్భుత నాయకుడు ఉండగా వీధుల్లో కారుకూతలు, పెడబొబ్బలు పెట్టే వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ప్రధాని మోదీ, నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సవాలు చేస్తున్నా. దేశంలో తెలంగాణ మోడల్‌కంటే మెరుగైన నమూనా ఉన్న రాష్ట్రాన్ని చూపండి. 55 ఏళ్లలో జాతీయ పార్టీలు చేయలేని పనిని తొమ్మిదేళ్లలో కేసీఆర్ చేసి చూపించారు. దశాబ్దం నిండుతున్న సందర్భంగా ఎన్నికల సంవత్సరంలో కేసీఆర్, బీఆర్‌ఎస్‌ను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరుతున్నా..'అని కేటీఆర్ చెప్పారు.

కాంగ్రెస్, బీజేపీ సీఎం అభ్యర్థిని ప్రకటించాలి

'రాజకీయాల్లో పోరాటాలు, కొట్లాటలు సమఉజ్జీలతో ఉంటాయి కానీ మరుగుజ్జులతో ఉండవు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ రాజకీయ మరుగుజ్జులు. ఇక్కడ మరో ప్రత్యామ్నాయం ఉందని ప్రజలు అనుకోవడం లేదు. మేము చేసింది చెప్పుకునేందుకు ఎంతో ఉంది. 90 నుంచి 100 సీట్లతో మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం. తెలంగాణ సీఎంగా వరుసగా తొమ్మిదేళ్లు పనిచేసి రికార్డు సృష్టించిన కేసీఆర్ మూడోసారి కూడా ముఖ్యమంత్రిగా ఉంటారు. సీఎం అభ్యర్థి ఎవరో కాంగ్రెస్, బీజేపీ ప్రకటించాలి..'అని డిమాండ్ చేశారు.

డీ లిమిటేషన్‌లో హేతుబద్ధత ఉండాలి

'2026లో జరిగే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో శాస్త్రీయత, హేతుబద్ధత ఉండాలి. కేంద్రం సూచన మేరకు జనాభా నియంత్రణ చేసిన ప్రగతిశీల దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిస్తామనడం దారుణం. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రగతిశీల రాష్ట్రాలకు నష్టం జరగకుండా లోతైన చర్చ జరిపి సరైన పరిష్కారం చూపాలి. జనాభాను అధికంగా పెంచి దేశానికి గుదిబండగా మారిన రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచి, బాగా పనిచేసిన రాష్ట్రాల గొంతు నులమడం సరికాదు. అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించడంలో తప్పు లేదు..'అని పేర్కొన్నారు.

ఏది నిజమో ఒవైసీనే అడగండి

'తెలంగాణలో అమలవుతున్న మైనారిటీ సంక్షేమం ఇక్కడ ఎందుకు అమలు కావడం లేదంటూ అసదుద్దీన్ ఒవైసీ గతంలో ఉత్తరప్రదేశ్‌లో ప్రసంగించారు. ఇక్కడ మైనారిటీలకు ఏమీ జరగడం లేదని అంటున్నారు. మరి ఆయన చేసిన ప్రకటనల్లో ఏది కరెక్టోఆయన్నే చెప్పమనండి..'అని తెలిపారు.

అత్యంత సమర్థ ప్రధాని పీవీ

'దేశ ప్రధానుల్లో ఇప్పటివరకు అత్యంత సమర్థుడు పీవీ నర్సింహారావు, ఆయన తెచ్చిన ఆర్థిక సంస్కరణల వల్లే నేడు భారత్ అభివృద్ధి చెందుతోంది. సొంత పార్టీలో అవమానంతో పాటు గుర్తింపునకు నోచుకోని వ్యక్తి పీవీ. కాంగ్రెస్ విధానాలే భారత్ దుస్థితికి కారణం. రాహుల్ గాంధీ పార్టీకి బదులుగా స్వచ్ఛంద సంస్థ పెట్టుకుంటే బెటర్. నోట్ల రద్దుతో సాధించిందేమిటో మోదీ నేటికీ దేశ ప్రజలకు చెప్పలేదు. గతంలో తుగ్లక్ గురించి విని ఉన్నాం.. మిగతాది మీరే పూరించుకోండి. ఎంపీలుగా ఉన్న బండి సంజయ్, రేవంత్‌కు దేశానికి ప్రధాని కాగలిగే సత్తా ఉంది (వ్యంగ్యంగా)..'అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్లో | మాజీ స్పీకర్ మీరాకుమార్



మీరాకుమార్‌ను సత్కరిస్తున్న నదీమ్, వీహెచ్ తదితరులు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న పలు కార్యక్రమాల్లో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ పాల్గొంటారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావెద్, టీపీసీసీ ప్రొటోకాల్ కమిటీ చైర్మన్ హర్కర వేణుగోపాల్‌రావు ఆమెకు శాలువా కప్పి సత్కరించారు. కాగా, ఉదయం 10.30కి గాంధీభవన్‌లో జాతీయ పతాకావిష్కరణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 11 గంటలకు గన్‌పార్క్ వద్ద అమరవీరులకు మీరా కుమార్ నివాళులర్పిస్తారు. 11.15కి నిజాం కళాశాల వద్ద ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నుంచి పాదయాత్రను ఆమె ప్రారంభిస్తారు. పాదయాత్ర గన్‌ఫౌండ్రి, అబిడ్స్ నెహ్రూ విగ్రహం, మొజాంజాహి మార్కెట్ మీదుగా గాంధీభవన్‌కు చేరుకుంటుంది. అనంతరం గాంధీభవన్‌లో ఆవిర్భావ దినోత్సవ బహిరంగసభ జరుగుతుందని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమాల్లో ఏఐసీసీ ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే పాల్గొంటారు.

గ్రూప్-1 పరీక్షలు వాయిదా వేయండి

- హైకోర్టుల్లో మూడు పిటిషన్లు దాఖలు

సాక్షి, హైదరాబాద్: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో సిట్ దర్యాప్తు పూర్తయ్యే వరకు గ్రూప్-1 పరీక్షలు ఆపాలని విజ్ఞప్తి చేస్తూ దాఖలైన పిటిషన్లలో కౌంటర్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసింది. సిట్, ఈడీ దర్యాప్తు పూర్తయ్యే వరకు గ్రూప్-1 పరీక్ష ఆపాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. టీఎస్‌పీఎస్సీ సిబ్బందిలో ఎంత మందికి లీకేజీతో సంబంధం ఉందో తెలియకుండా అదే కమిషన్ పరీక్షలు నిర్వహించడం సరికాదని పిటిషనర్లు పేర్కొన్నారు. యూపీఎస్సీ లాంటి కమిషన్‌కు పరీక్షల నిర్వహణ బాధ్యత అప్పగించాలని సూచించారు. ఈ పిటిషన్లపై గురువారం జస్టిస్ కాజా శరత్ విచారణ చేపట్టారు. గత ఏడాది గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలు పూర్తయ్యాక ప్రశ్నపత్రాలు లీకేజీ విషయం వెలుగులోకి వచ్చిందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. దీనిపై సర్కార్ ఏర్పాటు చేసిన సిట్ ఇచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా పరీక్షలు రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని నిర్ణయించారన్నారు.

మళ్లీ టీఎస్‌పీఎస్సీ నిర్వహణ అంటే ఎలా?

ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో టీఎస్‌పీఎస్సీ ఉద్యోగుల పాత్ర కూడా ఉందని తేలిందని, ఇప్పటికే 19 మంది దాకా అరెస్టయ్యారని చెప్పారు. ఇంకా ఈ సంఖ్య పెరిగే అవకాశం లేకపోలేదని, అలాంటప్పుడు అదే సంస్థ పరీక్ష ఎలా నిర్వహిస్తుందని ప్రశ్నించారు. ఆ బాధ్యతను మరో సంస్థకు అప్పగించాలని కోరారు. టీఎస్‌పీఎస్సీ తరఫున న్యాయవాది ఎం. రాంగోపాల్‌రావు వాదనలు వినిపిస్తూ.. లీకేజీ అంశంలో 19 మంది ఉద్యోగులు లేరన్నారు. ఉన్న ఇద్దరు కూడా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 991 కేంద్రాల్లో పరీక్షలకు ఏర్పాట్లు చేశామని, పగడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ, విచారణ వాయిదా వేశారు.

క్లుప్తంగా...

సీబీఐ కోర్టులో భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్

సాక్షి, హైదరాబాద్: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అరెస్టయిన వైఎస్ భాస్కర్‌రెడ్డి బెయిల్ కోరుతూ సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్నానని.. దాదాపు నెలన్నర రోజులుగా జైలులో ఉంటున్నానని, కస్టడీ విచారణ కూడా ముగిసిందని భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని బెయిల్ ఇవ్వాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. వివేకా హత్య కేసులో ఏప్రిల్ 16న భాస్కర్‌రెడ్డిని అరెస్టు చేసిన సీబీఐ.. ఏప్రిల్ 19 నుంచి 24 వరకు కస్టడీలోకి తీసుకుని విచారణ జరిపింది. ఏప్రిల్ 24 నుంచి చంచల్‌గూడ జైలులో ఉంటున్న భాస్కర్‌రెడ్డి గత వారం అస్వస్థతకు గురవ్వగా.. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స అందించారు. అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు ఆయనకు హృదయ సంబంధ సమస్యలున్నట్లు గుర్తించారు. దీంతో నిమ్స్‌కు తరలించి.. పలు పరీక్షలు చేశారు. అనంతరం మళ్లీ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో బెయిల్ కోరుతూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై నేడు సీబీఐ ప్రత్యేక కోర్టు విచారణ చేపట్టనుంది.

2025 జూన్‌కు పోలవరం పూర్తి చేయండి

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని, 2025 జూన్‌కు ప్రాజెక్టును పూర్తి చేసి ఆయకట్టుకు నీరందించి, రైతులకు ఫలాలను అందించాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ), రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులను కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు పనులపై గురువారం ఢిల్లీలో కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ కుశ్వేందర్‌సింగ్ వోరా, సలహాదారు వెదిరె శ్రీరాంలతో కలిసి మంత్రి షెకావత్ సమీక్షించారు. రాష్ట్ర జలవనరుల శాఖ కార్యదర్శి (ఇన్‌చార్జి) శ్యామలరావు, ఈఎన్‌సీ సి.నారాయణరెడ్డి, పోలవరం సీఈ సుధాకర్‌బాబు, పీపీఏ సీఈవో శివ్‌నందన్‌కుమార్, సభ్య కార్యదర్శి రఘురాం సమావేశంలో పాల్గొన్నారు. తొలుత ప్రాజెక్టు పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర మంత్రి షెకావత్‌కు ఈఎన్‌సీ నారాయణరెడ్డి వివరించారు. ప్రాజెక్టును 45.72 మీటర్ల వరకు పూర్తి చేసి, తొలి దశలో 41.15 మీటర్ల వరకు నీటిని నిల్వ చేసి.. ఆయకట్టుకు నీరిచ్చేలా పనులు పూర్తి చేయాలంటే రూ.17,144 కోట్లు అవసరమని చెప్పారు. దీనిపై షెకావత్ స్పందిస్తూ..తొలిదశ పూర్తికి రాష్ట్ర అధికారులు పంపిన ప్రతిపాదనను పరిశీలించి, నిధులు ఎంత అవసరమో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.



కర్నూలు జిల్లా పత్తికొండలో జరిగిన సభకు భారీగా హాజరైన జనసందోహంలో ఓ భాగం

పూతన వేషాలు!

చంద్రబాబు మేనిఫెస్టోపై సీఎం జగన్ ధ్వజం

నా నమ్మకం, ధైర్యం మీరే..!

"కురుక్షేత్ర యుద్ధం జరగబోతోంది! పేదలు నావైపు ఉన్నారు! పెత్తందారులు చంద్రబాబు వైపున్నారు! యుద్ధం జరిగేది పేదల భవిష్యత్తుకు - పెత్తందారులకు మధ్య! సామాజిక న్యాయం - సామాజిక అన్యాయానికి మధ్యన! ఎల్లో మీడియా విష ప్రచారాలకు, మీ కళ్ల ముందు కనిపించే మంచికి మధ్య యుద్ధం జరుగుతోంది. దోచుకో, పంచుకో, తినుకో అనే టీపీటీ చంద్రబాబు కావాలా? అందరికీ మేలు జరిగే డీబీటీ (డైరెక్ట్ బెనిఫిషర్ ట్రాన్స్‌ఫర్) కావాలో తేల్చుకోవాలి! మోసం చేసేందుకు చంద్రబాబు కొత్త వేషంతో వస్తున్నారు. మోసపోవద్దు! ఆలోచించండి! నా నమ్మకం, ధైర్యం మీరే!"

– ముఖ్యమంత్రి జగన్

- కొత్త వేషంలో మాయదారి మళ్లీ బయల్దేరాడు
- ప్రజల కష్టాల నుంచి మన మేనిఫెస్టో.. కర్ణాటక నుంచి టీడీపీ మేనిఫెస్టో
- బాబు బతుకంతా కాపీ, మోసాలే!



పత్తికొండలో జరిగిన సభలో మాట్లాడుతున్న ఏపీ సీఎం జగన్

సాక్షి ప్రతినిధి, కర్నూలు: కొత్త వేషాలు, మోసాలతో చంద్రబాబు మళ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతున్నాడని, ఆయన మాయ మాటలను నమ్మవద్దని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం కర్నూలు జిల్లా పత్తికొండలో నిర్వహించిన సభలో మహానాడు, చంద్రబాబు రాజకీయ డ్రామాలపై సీఎం జగన్ ధ్వజమెత్తారు. 'ఇటీవల రాజమండ్రిలో డ్రామా కంపెనీలా ఒక షో జరిగింది. ఆ డ్రామాకు మహానాడు అని పేరు పెట్టుకున్నారు. ఆ డ్రామా చూస్తుంటే ఆశ్చర్యమనిపించింది. 27 ఏళ్ల కిందట తానే వెన్నుపోటు పొడిచి చంపేసిన మనిషిని యుగ పురుషుడని, శక పురుషుడని, రాముడని, కృష్ణుడని కీర్తిస్తూ ఫొటోకు చంద్రబాబు దండ వేశారు. ఆకర్షణీయమైన మేనిఫెస్టోను ప్రకటించారు. దీన్ని చూస్తుంటే కొన్ని పాత్రలు, పురాణ గాథలు గుర్తుకొస్తాయి. పసిపిల్లాడైన శ్రీకృష్ణుడిని హతమార్చేందుకు పూతన అనే రాక్షసి అందమైన స్త్రీ వేషంలో బయలుదేరినట్లుగా చంద్రబాబు ఆ మేనిఫెస్టోతో సిద్ధమయ్యారు! సీతమ్మ వద్దకు అందమైన మాయలేడి రూపంలో వచ్చిన మారీచుడు కూడా గుర్తొచ్చాడు. సీతమ్మను అపహరించేందుకు వేషం, గెటప్ మార్చుకుని 'భవతీ భిక్షాందేహీ' అని యాచించిన రావణుడూ గుర్తొచ్చాడు! ఈ మూడు ఆత్మలు, క్యారెక్టర్లు కలిపి మన రాష్ట్రంలో ఓ మనిషి జన్మించాడు. ఆయనే నారా చంద్రబాబునాయుడు. ఆయన వ్యక్తిత్వం ఏమిటంటే.. మేనిఫెస్టో పేరిట ప్రతి ఎన్నికకూ ఒక వేషం వేస్తాడు! వాగ్దానానికో మోసం చేస్తాడు! ఈ పెద్ద మనిషి సత్యం పలకడు! ధర్మానికి కట్టుబడడు! మాట మీద నిలబడడు! విలువలు, విశ్వసనీయత అసలే లేవు! పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడుస్తాడు. ఎన్నికలు అయిపోయాక ప్రజలను వంచిస్తాడు. అధికారం కోసం ఎవరికైనా వెన్నుపోటు పొడిచేందుకు వెనుకాడడు! అదీ చంద్రబాబు క్యారెక్టర్! ఎన్నికలకు ముందు ఆకర్షణీయమైన మేనిఫెస్టో.. ఆపై ప్రజలను వెన్నుపోటు పొడవటం! ఇదీ ఆ పెద్దమనిషి పొలిటికల్ ఫిలాసఫీ..!' అని సీఎం జగన్ విమర్శించారు.

కర్ణాటక నుంచి బాబు మేనిఫెస్టో

"మన పార్టీ మేనిఫెస్టో పుట్టింది.. నా ఓదార్పు యాత్ర వల్ల! నా పాదయాత్ర వల్ల! ప్రజల కష్టాల నడుమ వాటి పరిష్కారం దిశగా, ప్రజల ఆకాంక్షలు, అవసరాల నుంచి వారి గుండె చప్పుడుగా పుట్టింది మన పార్టీ మేనిఫెస్టో! రైతన్నలు, అక్కచెల్లెమ్మలు, పేదలు, సామాజిక వర్గాల కష్టాలు, అవసరాల నడుమ ఉజ్వల భవిష్యత్తు కోసం మన మట్టి నుంచి మన మేనిఫెస్టో పుట్టింది. చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో మాత్రం మన ఏపీలో పుట్టలేదు. కారణం ఆ పెద్దమనిషి జనంలో తిరగడు కాబట్టి! ఆయన మేనిఫెస్టో పుట్టింది కర్ణాటకలో. అక్కడి ఎన్నికల్లో రెండు పార్టీలు ఇచ్చిన హామీలన్నీ కలిపేసి బిసిబెల్లీ బాత్ వండేశాడు! ఇంకా సరిపోలేదు! రుచికరంగా, ఆకర్షణీయంగా లేదని గుర్తించి.. మన అమ్మఒడి, మన చేయూత, మన రైతు భరోసా ఇలా మన పథకాలన్నీ కాపీ కొట్టి ఇంకో పులిహోర వండేశాడు! వైఎస్సార్ పథకాలన్నీ కాపీ... జగన్ పథకాలన్నీ కాపీ.. బీజేపీ, కాంగ్రెస్ పథకాలూ కాపీ! చివరికి బాబు బతుకే కాపీ, మోసం!!" అని సీఎం ధ్వజమెత్తారు.

వైద్య విద్యలో నూతన అధ్యాయం

- ఏపీలో ఈ ఏడాది ఏకంగా 5 ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రారంభం
- మచిలీపట్నం, ఏలూరు, నంద్యాల, రాజమండ్రి, విజయనగరం కాలేజీలకు ఎన్‌ఎంసీ అనుమతి
- ఒకేసారి 750 ఎంబీబీఎస్ సీట్లు పెరుగుదల



సాక్షి, అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వైద్య విద్యలో నూతన అధ్యాయాన్ని ఆవిష్కరించారు. 2019 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక వైద్య కళాశాల ఉండేలా చర్యలు తీసుకుంటామన్న హామీని నెరవేరుస్తూ ప్రస్తుతం ఉన్న 11 వైద్య కళాశాలలకు అదనంగా 17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వీటిలో ఈ విద్యా సంవత్సరం (2023–24) ఐదు కళాశాలల్లో 750 ఎంబీబీఎస్ సీట్లలో ప్రవేశాలకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసీ) అనుమతి ఇచ్చింది. మచిలీపట్నం, ఏలూరు, నంద్యాల, రాజమండ్రి, విజయనగరం కళాశాలల్లో ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ రంగంలో ఒకే ఏడాది ఐదు వైద్య కళాశాలలు ప్రారంభం అవడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. రాష్ట్రంలో మొట్టమొదటగా 1923లో ఆంధ్ర వైద్య కళాశాల ఏర్పాటైంది. అప్పటి నుంచి 2019కి అంటే 96 ఏళ్లలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలలు మాత్రమే ఏర్పాటయ్యాయి. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వైద్య విద్యా రంగం అభివృద్ధికి వేగంగా చర్యలు చేపట్టారు. నాడు – నేడు పథకం కింద రూ.16 వేల కోట్లకు పైగా ఖర్చుతో ప్రభుత్వ వైద్య రంగం బలోపేతానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రూ.8,480 కోట్లతో 17 కొత్త వైద్య కళాశాలల నిర్మాణం చేపట్టారు.

అనుమతి లేకుండానే విదేశాలకు మార్గదర్శి ఎండీ

- శైలజా కిరణ్ రాకను మేం అడ్డుకోవడంలేదు
- తెలంగాణ హైకోర్టులో ఏపీ ప్రభుత్వం వాదనలు
- ఎల్‌వోసీని ఉపసంహరించాలంటూ శైలజా కిరణ్ పిటిషన్

సాక్షి, హైదరాబాద్: మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎంసీఎఫ్‌పీఎల్)లో వందల కోట్ల రూపాయల చందాదారుల సొమ్మును ఇతర మార్గాలకు మళ్లించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చెరుకూరి శైలజా కిరణ్ ఎలాంటి అనుమతి లేకుండానే విదేశాలకు వెళ్లారని తెలంగాణ హైకోర్టుకు ఏపీ ప్రభుత్వం వివరించింది. ఆమె తిరిగి రావడానికి ఎలాంటి అభ్యంతరం చెప్పడంలేదని తెలిపింది. తనపై లుక్ అవుట్ సర్క్యులర్ (ఎల్‌ఓసీ) జారీ చేశారని, దాన్ని ఉపసంహరించుకునేలా కేంద్రాన్ని, ఏపీ సర్కార్‌ను ఆదేశాలివ్వాలని కోరుతూ శైలజా కిరణ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కాజా శరత్ గురువారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. ఏపీ ప్రభుత్వం తరఫున ఏజీపీ లలితా గాయత్రి వాదనలు వినిపిస్తూ.. వందల కోట్ల రూపాయలు ప్రజల నుంచి వసూలు చేసి అక్రమ మార్గాలకు మళ్లించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఎండీ శైలజ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, అనుమతి లేకుండానే విదేశాలకు వెళ్లారన్నారు. విచారణకు హాజరు కావాలని అంతకు ముందు మూడుసార్లు ఆమెకు సీఐడీ నోటీసులు జారీ చేసినా.. హాజరుకాలేదని వెల్లడించారు. ఏపీలో జరిగిన వ్యవహారాలకు సంబంధించి అక్కడి హైకోర్టును ఆశ్రయించాలని, ఈ పిటిషన్‌పై విచారణ పరిధి తెలంగాణ హైకోర్టుకు లేదని చెప్పారు. ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు వద్ద పెండింగ్‌లో ఉందని, ఆదేశాలు వచ్చే వరకు విచారణను వాయిదా వేయాలని కోరారు. శైలజపై ఎల్‌ఓసీ జారీ చేయలేదని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది అనురాగ్ చెప్పారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. తీర్పు వెల్లడిస్తానని పేర్కొన్నారు. కాగా, అసలు లుక్ అవుట్ సర్క్యులరే జారీ చేయనప్పుడు దానిపై పిటిషన్ ఎందుకు వేయాల్సి వచ్చిందన్నది చర్చనీయాంశం అయ్యింది.

అలిపిరిలో వాహనాల ఫిట్‌నెస్ తనిఖీ

తిరుపతి తుడా: తిరుమల ఘాట్‌రోడ్‌లో ప్రమాదాల కట్టడికిగాను అలిపిరి చెక్ పోస్ట్ వద్ద వాహనాల ఫిట్‌నెస్‌ను తనిఖీ చేసి కొండపైకి అనుమతించాలని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అధికారులను ఆదేశించారు. అలిపిరి చెక్ పోస్ట్‌తోపాటు శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవనాల నిర్మాణాలు, శ్రీనివాస సేతు నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడానికి అధునా తన యంత్ర పరికరాలు ఏర్పాటు చేసే అంశంపై నివేదిక అందించాలని సీవీఎస్‌వోను ఆదేశించామన్నారు.

రాష్ట్రీయం

రాష్ట్రంలో 160% సాగువృద్ధి

తెలంగాణ విత్తన సంస్థల ఎండీ డాక్టర్ కేశవులు

సాక్షి, హైదరాబాద్: భారతదేశానికి అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం వృద్ధి చెందిందని తెలంగాణ విత్తన సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కేశవులు వ్యాఖ్యానించారు. గత తొమ్మిదేళ్లలో ప్రభుత్వం చూపిన ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రంలో సాగువృద్ధి 160 శాతం పెరిగిందన్నారు. ఈ ఏడాది ఇటలీలోని వెరోనాలో మే 29 నుంచి జూన్ 1వరకు అంతర్జాతీయ విత్తన పరీక్ష ప్రమాణాల సంస్థ(ఐఎస్‌టీఏ) సదస్సు జరిగింది. 48 దేశాలకు చెందిన 200 మంది విత్తన శాస్త్రవేత్తలు, విత్తన ప్రముఖులు పాల్గొన్నారు. సమావేశంలో డాక్టర్ కేశవులు అధ్యక్ష హోదాలో పాల్గొని ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రత లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచడంలో ఐఎస్టీఏ పాత్ర కీలకమన్నారు. ఐఎస్‌టీఏ వచ్చే ఏడాది వందేళ్లను పూర్తి చేసుకోనుందని కేశవులు తెలిపారు.

మహారాష్ట్ర టు తెలంగాణ

- నిషేధిత పత్తి విత్తనాలు తరలిస్తున్న ముఠా
- ఇద్దరు నిందితుల అరెస్టు
- 2.2 టన్నుల బీటీ–3 విత్తనాలు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ దేవేంద్ర సింగ్ చౌహాన్. చిత్రంలో ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ, స్పెషల్ ఆపరేషన్ టీం (ఎస్ఓటీ) డీసీపీ కె.మురళీధర్

సాక్షి, హైదరాబాద్: మహారాష్ట్ర నుంచి తెలంగాణకు నిషేధిత బీటీ–3 పత్తి విత్తనాలను అక్రమంగా తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠా గుట్టు రాచకొండ పోలీసులు రట్టు చేశారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేయడంతో పాటు రూ.70 లక్షలు విలువ చేసే 2.2 టన్నుల నిషేధిత పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ, స్పెషల్ ఆపరేషన్ టీం (ఎస్ఓటీ) డీసీపీ కె.మురళీధర్‌లతో కలిసి రాచకొండ సీపీ దేవేంద్ర సింగ్ చౌహాన్ గురువారం మీడియాకు వివరాలు వెల్లడించారు.


అక్రమ సంపాదన కోసం..

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన గడ్డం రవీంద్రబాబు ఎనిమిదేళ్ల క్రితం నాగ్‌పూర్ నుంచి ఏపీలోని పల్నాడుకు వలస వెళ్లాడు. 60 ఎకరాల భూమిని లీజుకు తీసుకొని వ్యవసాయం చేయడం మొదలుపెట్టాడు. తక్కువ వ్యవధిలో భారీగా డబ్బు సంపాదించాలనే దురాశతో నిషేధిత బీటీ–3/హెచ్‌టీ పత్తి పంట వేసి నిండా మునిగిపోయాడు. ఈ క్రమంలో నిషేధిత, నకిలీ విత్తనాలు సేకరణ, సరఫరాపై అవగాహన పెంచుకున్న రవీంద్రబాబు వాటినే అక్రమంగా తరలించి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు.

గోడౌన్‌లో డంప్ చేస్తుండగా దాడి

చిత్తూరు జిల్లా మదనపల్లెకు చెందిన నకిలీ విత్తనాల సరఫరాదారు నర్సింహులు నుంచి బీటీ–3 పత్తి విత్తనాలను సేకరించి, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలకు అక్రమంగా సరఫరా చేస్తూ సంపాదించడం మొదలుపెట్టాడు. ఈ క్రమంలోనే ఇరవై ఏళ్ల క్రితం కుటుంబంతో సహా యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్‌కు వలస వచ్చిన కృష్ణా జిల్లా మైలవరానికి చెందిన రవి ప్రసన్న కుమార్‌తో పరిచయం ఏర్పడింది. రవికి చౌటుప్పల్‌లో నవత ఆగ్రో డివిజన్ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ షాపు ఉంది. ఇద్దరూ కలిసి అధిక దిగుబడి వస్తుందని స్థానిక రైతులకు ఆశ చూపిస్తూ నకిలీ విత్తనాలను విక్రయించడం మొదలుపెట్టారు. ఇదే క్రమంలో ఈ నెల 1న నాగ్‌పూర్ నుంచి చౌటుప్పల్‌కు నకిలీ పత్తి విత్తనాలు తరలించి గోడౌన్‌లో డంప్ చేస్తుండగా.. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు, చౌటుప్పల్ పోలీసులు ఆకస్మిక దాడులు జరిపి రవి ప్రసన్న కుమార్, రవీంద్రబాబులను అరెస్టు చేశారు. నర్సింహులు పరారీలో ఉన్నాడు. నిందితుల నుంచి నకిలీ పత్తి విత్తనాలతో పాటు కారు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్ నుంచి సాగర్‌కు టూరిజం బస్సులు



బుద్ధవనం

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేందుకు తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో హైదరాబాద్ నుంచి బస్సులు నడపనుంది. ఈ మేరకు స్పెషల్ ప్యాకేజీని ప్రకటించింది. పెద్దలకు రూ.800, పిల్లలకు రూ.640 టికెట్లతో టిఫిన్, మధ్యాహ్న భోజనంతో పాటు సాగర్ అందాలను చూపించనున్నట్లు పేర్కొంది. ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లోని పర్యాటకభవన్, 8 గంటలకు బషీర్‌బాగ్ నుంచి బస్సులు బయల్దేరుతాయని, నాగార్జునసాగర్, బోటింగ్, నాగార్జునకొండ, బుద్ధవనం ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపింది. రాత్రి 9 గంటల వరకు బస్సు తిరిగి హైదరాబాద్ చేరుకుంటుందన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

పాస్టర్ కావలెను

54 సం॥ల చరిత్ర కలిగి, దార్మనిక బెతేల్ బాప్టిస్ట్ చర్చ్, లష్కర్ సింగారం, హన్మకొండ, వరంగల్ అర్బన్ జిల్లా యందు పాస్టర్‌గా సేవ చేయుటకు, సేరంపూర్ యూనివర్సిటీ ఆమోదిత ఏదేని వేదాంత కళాశాలలో బి.డి. డిగ్రీ పొంది ఉండి, కనీసం 5-10 సంవత్సరముల సేవానుభవంతో, సాక్ష్యం కలిగి, వివాహితులైన సంఘ కాపరుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. తెలుగు మరియు ఇంగ్లీష్ లో బోధించగలగాలి. గౌరవప్రదమైన వేతనం ఇవ్వబడును. మ్యారేజ్ లైసెన్స్ ఉండిన మేలు. తమ ప్రొఫైల్‌ను పంపుటకు చివరి తేది: 10-06-2023

అడ్రస్: సెక్రటరీ, బెతేల్ బాప్టిస్ట్ చర్చ్, లష్కర్ సింగారం, హన్మకొండ, వరంగల్ అర్బన్ జిల్లా-506009.
email: bethelbaptistchurchls@gmail.com
Contact: 8008229141, 9177998773

9న గొర్రెల పంపిణీ

- నకిరేకల్‌లో ప్రారంభించనున్న తలసాని
- 8, 9, 10 తేదీల్లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్
- దశాబ్ది ఉత్సవాల్లో పథకాల లబ్ధిదారులను భాగస్వాముల్ని చేయాలన్న మంత్రి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 9న రెండో విడత గొర్రెల పంపిణీ, 8, 9, 10 తేదీల్లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య పరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. 9న నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో గొర్రెల పంపిణీని, హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను తలసాని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా గురువారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను, లబ్ధిదారులకు జరిగిన మేలును ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్రంలో సబ్సిడీ గొర్రెల యూనిట్లు పొందిన గొర్రెల పెంపకందారులు, సబ్సిడీ వాహనాలు, ఉచిత చేప పిల్లల లబ్ధిదారులు అత్యధికంగా ఉన్నారని తెలిపారు. దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని పశుసంవర్ధక, మత్స్య శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలలో వారిని భాగస్వాములను చేయాలని చెప్పారు. జూన్ 3న తెలంగాణ రైతు దినోత్సవం సందర్భంగా గ్రామాల్లోని రైతు వేదికల వద్ద నిర్వహించే కార్యక్రమాలలో పాడి రైతులు, మత్స్యకారులు పాల్గొనే విధంగా డెయిరీ అధికారులు, మత్స్య శాఖ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

8న చెరువుల వద్ద సంబురాలు

8న చెరువుల పండుగ సందర్భంగా ప్రధాన చెరువులు, రిజర్వాయర్ల వద్ద వేదికలను ఏర్పాటు చేసి వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప, రొయ్య పిల్లల పంపిణీ, ఇతర పథకాలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. మత్స్య శాఖ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని చెప్పారు. అన్ని పశు వైద్యశాలల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన నాణ్యమైన దూడల ప్రదర్శన నిర్వహించాలని తలసాని ఆదేశించారు. సమావేశంలో విజయ డెయిరీ చైర్మన్ సోమా భరత్‌కుమార్, గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, మత్స్య సహకార సంఘాల చైర్మన్ పిట్టల రవీందర్, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అదర్ సిన్హా, మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యా, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ రాంచందర్, టీఎస్ఎల్‌డీఏ సీఈవో మంజువాణి తదితరులు పాల్గొన్నారు. ఇలా వుండగా తమకు కూడా సబ్సిడీపై గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంపై మాదాసి కురువలు కృతజ్ఞతలు తెలిపారు. కొల్లాపూర్, ఆలంపూర్ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్‌రెడ్డి, ఆలంపూర్ అబ్రహం ఆధ్వర్యంలో ఆయా నియోజకవర్గాలకు చెందిన మాదాసి కురువలు మంత్రి తలసానిని వేర్వేరుగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. గొంగడి, శాలువాలతో సన్మానించారు. కాగా ఆలంపూర్, కొల్లాపూర్, జోగుళాంబ గద్వాల నియోజకవర్గాల పరిధిలో ఉన్న సుమారు 32 వేల మంది మాదాసి కురువలకు గొర్రెల యూనిట్లను అందజేస్తామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు.

గడువులోగా చేప పిల్లల టెండర్లు ఖరారయ్యేనా?

- ఉచిత చేప పిల్లల పంపిణీలో ఏటా తీవ్ర జాప్యం
- వివిధ కారణాలతో ఆగస్టు వరకు టెండర్లు ఖరారవని పరిస్థితి
- చేప పిల్లల ఎదుగుదల లేక మత్స్యకారులకు ఇబ్బందులు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా అమలు చేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం ఏటా టెండర్ల దశ నుంచి చేప పిల్లల విడుదల వరకు ఆలస్యమవుతూ సర్వత్రా విమర్శలపాలవుతోంది. వివిధ కారణాలతో జూలై, ఆగస్టు వరకు కూడా టెండర్లు ఖరారు కాకపోతుండటం వల్ల టెండర్‌దారులు సకాలంలో చేప పిల్లలను సమకూర్చుకోలేకపోతున్నారు. ఒకవేళ వారు చేప పిల్లలను తెచ్చినా అవి సరైన సైజులో ఉండట్లేదు. అయినా అధికారులు మాత్రం టెండర్‌దారులు వేటిని తెస్తే వాటినే వదిలి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో చివరకు మత్స్యకారులు నష్టపోతున్నారు. అలాగే ప్రభుత్వ లక్ష్యం సైతం నీరుగారుతోంది. ఏటా జూన్ నుంచి ఆగస్టు మధ్య చేప పిల్లలను చెరువులు, జలాశయాలు, కుంటల్లో వదలాల్సి ఉండగా గతేడాది చాలా ఆలస్యంగా డిసెంబర్, జనవరిలో అధికారులు చేప పిల్లలను చెరువుల్లో వదిలి విమర్శపాలయ్యారు. దీంతో నిర్దేశిత సమయంలోగా చేప పిల్లలు ఎదగక మత్స్యకారులు నష్టపోతున్నారు. ఇటీవల నూతన సచివాలయంలోని తన చాంబర్‌లో బాధ్యతల స్వీకరణ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉచిత చేప పిల్లల టెండర్ల ఫైల్‌పై తొలి సంతకం చేసిన నేపథ్యంలో ఈసారైనా చేప పిల్లల టెండర్లు జరుగుతాయో లేదో చూడాలి.

ప్రభుత్వం ఈ చర్యలు చేపడితే మత్స్యకారులకు మేలు...

- ప్రభుత్వం మేలోనే టెండర్లు పూర్తి చేయాలి.
- ఎవరూ ఒకటికన్నా ఎక్కువ టెండర్లు దాఖలు చేయకుండా ముందే మార్గదర్శకాలల్లో స్పష్టం చేయాలి.
- అదేవిధంగా నిబంధనల మేరకు టెండర్లు దాఖలు చేసేలా చూడాలి.
- టెండర్‌దారులు చేప పిల్లల రకాలు, సైజులను కచ్చితంగా పాటించాలని ఆదేశించాలి.
- ఉచిత చేప పిల్లల పంపిణీ ఆగస్టులోగా పూర్తి కావాలి.
- చేప పిల్లల పంపిణీ కోసం 15 రోజుల ముందే ఆయా గ్రామాల ప్రతినిధులు, రాజకీయ నేతలకు సమాచారం అందించాలి.
- ఎవరో ఒక్కరు లేరని చేప పిల్లల చెరువులో వదిలే కార్యక్రమాన్ని వాయిదా వేయకుండా చూడాలి.

ADITYA
ENGINEERING & PHARMACY COLLEGES
Surampalem, Near Kakinada, Kakinada Dist.-533 437, A.P
* Autonomous * Accredited by NBA & NAAC with "A++" Grade *
WALK-IN INTERVIEW on 03-06-2023
Professors, Associate Professors & Assistant Professors
Engineering: CSE, IT, AI&ML, IoT, Data Science, MCA, ECE, Civil Engg
Note: For ECE and Civil Engineering preference will be given for Ph.D Holders
* The candidates of Non-CSE Specializations, having certifications and capable of teaching the Courses related to AIML, IoT, Data Science & Programming languages can also apply.
Basic Sciences: Mathematics, Physics, English
Pharmacy: Pharmacology, Pharmacognosy, Pharmacy Practice/Pharma.D
Teaching Assistants in CSE & ECE
Qualification: B.Tech First Class. Attractive Salary will be offered.
Note: Competency in Programming Skills is must. Candidates selected in campus placements and waiting for confirmation, can attend the interviews. They will be relived on confirmation from employer concerned.
Walk-in on 03-06-2023 at 9.30 am @
ADITYA ENGINEERING COLLEGE
Surampalem. Phone: 7729993858, 7386740555



> నిశ్చయంగా, మేమే జీవనమిచ్చేవారం మరియు మేమే మరణింపజేసేవారం.
> మీ అందరి మరలింపు మా వైపునకే జరుగుతుంది.
>
> – ఇస్లాం ధర్మం

సాక్షి

శుక్రవారం, 2 జూన్ 2023

నేపాల్‌తో పటిష్ఠ బంధం

అనుభవాన్ని మించిన ఉపాధ్యాయుడు లేడంటారు. నేపాల్ ప్రధాని పుష్ప కమల్ దహల్ (ప్రచండ) ఆ పదవి చేపట్టాక విదేశీ పర్యటనకు మన దేశాన్ని ఎంచుకుని, బుధవారం నాలుగు రోజుల పర్యటన కోసం రావటం ఈ సంగతినే మరోసారి తెలియజెబుతోంది. ఆయనకు వామపక్ష నేపథ్యం ఉంది. రాచరికాన్ని కూలదోసి ప్రజాతంత్ర రిపబ్లిక్‌కు పట్టంగట్టిన సాయుధ పోరాటానికి నాయకత్వం వహించింది ఆయన నేతృత్వంలోని మావోయిస్టు పార్టీయే. అందువల్లే తొలి దఫా 2008లోనూ, ఆ తర్వాత 2016లోనూ అధికారంలోకొచ్చినప్పుడు ఆయన సహజంగానే చైనా వైపు మొగ్గు చూపారు. కానీ ఈసారి ఆయన ఆలోచనలో మార్పు వచ్చిన దాఖలా కనబడుతోంది. ఎందుకంటే మొన్న మార్చి నెలాఖరున చైనా నిర్వహించిన కీలకమైన బావ్ ఫోరం ఫర్ ఆసియా సమావేశానికి రారమ్మని ఆ దేశం పిలిచినా, అక్కడి అగ్ర నాయకత్వంతో సమావేశమయ్యే అవకాశం ఉన్నా వెళ్లకుండా ప్రతినిధి బృందాన్ని మాత్రమే పంపారు. నేపాల్ ప్రధాని పీఠాన్ని ఎవరు అధిరోహించినా తొలి విదేశీ పర్యటన కోసం భారత్ రావటం సంప్రదాయంగా వస్తోంది. కొత్త అధినేత రాగానే ఆహ్వానించటం భారత్‌కు కూడా రివాజైంది. కానీ ఈసారి మన దేశం ప్రచండను పిలిచేందుకు ఆర్నెల్ల సమయం తీసుకుంది. ఆయన పర్యటన మూడుసార్లు వాయిదాలు పడి ప్రస్తుత కార్యక్రమం ఖరారైంది. వాస్తవానికి నేపాల్‌లో ప్రచండకు మునుపటంత ఆకర్షణ లేదు. 275 స్థానాలుండే నేపాల్ పార్లమెంటుకు తొలిసారి జరిగిన ఎన్నికల్లో ఏకంగా 227 స్థానాలు గెల్చుకున్న ఆయన నేతృత్వంలోని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ (మావోయిస్టు సెంటర్) ఇప్పుడు రెండంకెల స్థాయికి పడిపోయింది. ఆమాటకొస్తే నేపాల్‌లో ప్రస్తుతం ఎవరికీ చెప్పుకోదగ్గ బలం లేదు. నేపాలీ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ (యూనిఫైడ్ మార్క్సిస్టు–లెనినిస్టు) తర్వాత మూడో స్థానంలో ప్రచండ పార్టీ ఉండగా... ప్రస్తుతం ఎనిమిది పార్టీల కూటమి ప్రభుత్వానికి ఆయన సారథ్యం వహిస్తున్నారు. సహజంగానే ఈ పరిస్థితి ఆయన వైఖరిలో మార్పు తెచ్చిందనుకోవాలి.

భారత్ – నేపాల్ సంబంధాల్లో అడపా దడపా ఒడిదుడుకులు ఎదురవుతున్న సంగతి నిజమే అయినా అవి నిలకడగానే ఉన్నాయి. నేపాల్‌తో మనకు 1,850 కిలోమీటర్ల నిడివి సరిహద్దు ఉంది. ఆ రీత్యా వ్యూహాత్మకంగా మన దేశానికి నేపాల్ అత్యంత ముఖ్యమైన దేశం. సముద్ర తీరం లేకపోవటం వల్ల సరుకు రవాణా, సర్వీసుల రంగాల్లో దాదాపుగా అది మన దేశంపైనే ఆధారపడుతుంది. నేపాల్ దిగుమతులన్నీ మన రేవుల ద్వారానే సాగుతాయి. ఇంధన రంగంలోనూ ఈ సహకారం కొనసాగుతోంది. ఆ దేశంలో భారత్ పలు జలవిద్యుత్ ప్రాజెక్టులు నిర్మించింది. మన దేశానికి నేపాల్ 450 మెగావాట్ల విద్యుత్‌ను ఎగుమతి చేస్తోంది. ఈ రంగంలో మన సహకారంతో మరిన్ని ప్రాజెక్టులు నిర్మించేందుకు ఆసక్తి కనబరుస్తోంది. అలాగే నేపాల్‌లో రైల్వే ప్రాజెక్టులకు భారత్ సాయం అందిస్తోంది. గురువారం ఇరుదేశాల ప్రధానులూ ఆన్‌లైన్‌లో రెండు చెక్‌పోస్టులనూ, బిహార్ నుంచి సరుకు రవాణా రైలును ప్రారంభించారు. ఇవిగాక రెండు దేశాల ప్రధానుల సమక్షంలో ఏడు ద్వైపాక్షిక ఒప్పందాలు కుదిరాయి. నేపాల్‌ను ఎప్పటికప్పుడు మంచి చేసుకునేందుకు చైనా శతవిధాల ప్రయత్నిస్తోంది. ఆ విషయంలో కొన్నిసార్లు సఫలీకృతమైంది కూడా. ఒక్క ప్రచండ అనేమిటి... భారత్ అనుకూలుడిగా ముద్రపడిన ఓలి శర్మ సైతం చైనా వ్యామోహంలో పడి మన దేశంపై నిప్పులు చెరిగిన సందర్భాలున్నాయి. కనుకనే చైనా పెట్టుబడుల శాతం గణనీయంగా పెరిగింది. కేంద్రంలో ఎవరు అధికారంలోవున్నా నేపాల్‌పై మన దేశం పెద్దన్న పాత్ర పోషించాలనుకోవటం అప్పుడప్పుడు సమస్యలకు కారణమవుతున్న సంగతి కాదనలేనిది. ఉదాహరణకు 2016లో రాజ్యాంగానికి ఆమోదముద్ర వేసే దశలో నేపాల్‌లోని తెరై ప్రాంతంలో ఉన్న మాధేసి, తారూ వంటి మైనారిటీ జాతులు ఉద్యమించాయి. వారి ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవాలని, వారితో చర్చించి రాజ్యాంగంలో తగిన మార్పులు చేయాలని మన దేశం సూచించింది. కానీ దీన్ని నేపాల్ పట్టించుకోలేదు. ఆ తర్వాత తెరై ప్రాంతంలో భారీయెత్తున ఉద్యమాలు సాగాయి. దాంతో మన దేశంనుంచి వంటగ్యాస్ రవాణా నెలల తరబడి నిలిచిపోయింది. ఉద్యమాల వెనక భారత్ ప్రమేయం ఉన్నదనీ, తమను లొంగదీసుకునేందుకే ఇవన్నీ చేస్తున్నారనీ నేపాల్ ఆరోపించింది. ఈ పరిస్థితిని అప్పట్లో చైనా చక్కగా వినియోగించుకుంది.

వాస్తవానికి ఇప్పుడు సరిహద్దుల విషయంలో ప్రచండపై ఒత్తిళ్లు ఎక్కువే ఉన్నాయి. ఉత్తరాఖండ్‌లోని లింపియాధుర, కాలాపానీ, లిపులేఖ్ ప్రాంతాలు తమవేనని నేపాల్ చాన్నాళ్లుగా వాదిస్తోంది. వాటిని తమ దేశంలో భాగంగా చూపుతూ మూడేళ్ల క్రితం మ్యాప్‌లు కూడా ముద్రించింది. వాటికి సంబంధించిన బిల్లుల్ని కూడా అక్కడి పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అయితే అనంతర కాలంలో ఈ వివాదం సద్దుమణిగింది. చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలని అంగీకారం కుదిరింది. దీన్ని ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకుందామని మోదీకి ప్రచండ సూచించారు. ఇరుగుపొరుగు అన్నాక సమస్యలు సహజం. వాటిని ఒడుపుగా పరిష్కరించుకోవటంలోనే ఆ దేశాల పరిణతి కనబడుతుంది. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలనూ 'సూపర్ హిట్' చేస్తామనీ, వాటిని హిమాలయ శిఖరాల ఎత్తుకు తీసుకెళ్తామనీ ప్రచండకు నరేంద్ర మోదీ వాగ్దానం చేశారు. ఇదొక మంచి పరిణామం. తదుపరి కార్యాచరణ ఆ దిశగా చురుగ్గా కదిలితే శతాబ్దాలనాటి ఇరు దేశాల సంబంధాలూ మరింత ఉన్నత స్థాయికి చేరతాయనడంలో అతిశయోక్తి లేదు.

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ మాసం, **తిథి:** శు.త్రయోదశి ఉ.10.57 వరకు, తదుపరి చతుర్దశి, **నక్షత్రం:** విశాఖ తె.5.34 వరకు, తదుపరి అనూరాధ, **వర్జ్యం:** ఉ.10.58 నుండి 12.35 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.04 నుండి 8.54 వరకు, తదుపరి ప.12.22 నుండి 3.50 వరకు, **అమృతఘడియలు:** రా.8.40 నుండి 10.16 వరకు.

సూర్యోదయం : 5.28
సూర్యాస్తమయం: 6.27
రాహుకాలం : ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుండి 4.30 వరకు

ప్రజాకాంక్షలను ప్రతిఫలిస్తూ...

ఎందరో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి తొలి, మలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ జనరంజక పాలన అందిస్తున్నారు. తొమ్మిదేళ్ల పాలనలో సంక్షేమానికీ, అభివృద్ధికీ సమాన ప్రాధాన్యమిచ్చి, పదో వసంతంలోకి అడుగిడుతూ దేశవ్యాప్తంగా తన పాలనా మోడల్‌పై ఆసక్తి రేకెత్తిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, పేదలకు ఉద్దేశించిన అనేక పథకాలు ఆత్మగౌరవంతో ఆయా వర్గాలు నిలబడేలా చేస్తున్నాయి. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు వంటివి తెలంగాణను పచ్చబార్చాయి.

ఇది సంక్షేమ దశాబ్ది!

సందర్భం



వద్దిరాజు రవిచంద్ర

ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో స్వరాష్ట్రం సాధించుకున్న తరువాత గడిచిన పదేండ్లలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాధించుకుని దేశంలోనే అగ్రగామిగా తులతూగుతోంది. అందుకు గాను అహర్నిశలు కృషి చేస్తున్న నాటి ఉద్యమ సారథి, నేటి తెలంగాణ స్వరాష్ట్ర సారథి, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు నిజంగా గొప్పవారు. పదేండ్ల నుండి సంక్షేమంలో స్వర్ణయుగాన్ని ఆవిష్కరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు కీలక పథకాల గురించి... ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఒకసారి సమీక్షించుకోవలసిన అవసరం ఉంది.

రాష్ట్రంలోని సుమారు 1.60 లక్షల దళిత కుటుంబాలకు లక్షలాది రూపాయలను అందించే 'దళితబంధు' పథకాన్ని ప్రారంభించిన కేసీఆర్ ప్రభుత్వం యావత్ దేశాన్ని నివ్వెరపరిచింది. దళితబంధు పథకం కోసం ఈ బడ్జెట్లో రూ. 17,700 కోట్లు ప్రతిపాదించడమైనది. 'అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్' కింద 20 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తున్నది.

నూతనంగా ఏర్పడ్డ ప్రతి గిరిజన గ్రామ పంచాయతీకి భవన నిర్మాణం కోసం 20 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మద్యం షాపుల లైసెన్సుల కేటాయింపులో గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించింది. ప్రస్తుత బడ్జెట్‌లో 'షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక ప్రగతి నిధి' కింద రూ. 15,233 కోట్లు ప్రతిపాదించడమైనది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే పేదలకు రేషన్‌బియ్యం పంపిణీపై గత ప్రభుత్వాలు విధించిన పరిమితులను ఎత్తివేసింది.

గత ప్రభుత్వాలు కంటి తుడుపుగా పింఛన్‌లు ఇచ్చాయి. తెలంగాణ ప్రభుత్వం 'ఆసరా' పింఛన్ కింద ఇచ్చే మొత్తాన్ని 2,016 రూపాయలకు పెంచింది. దివ్యాంగుల పింఛన్‌ను 3,016 రూపాయలకు పెంచింది. ప్రజల కష్టాలెరిగిన ప్రభుత్వం గనుక మేనిఫెస్టోలో పేర్కొనక పోయినా, ఎవరూ డిమాండ్ చేయకపోయినా బీడీ కార్మి కులకు, ఒంటరి మహిళలకు, ఫైలేరియా బాధితులకు, డయాలసిస్ పేషంట్లకు సైతం 2,016 రూపాయల పింఛన్ నెలనెలా అందజేస్తున్నది.

స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం చేనేతలకు గొప్ప అండదండలను అందిస్తున్నది. దీంతో చేనేత కార్మికుల బతుకుల్లో మంచి మార్పు వచ్చింది. వారి వృత్తికి భరోసా, భద్రత ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా పంపిణీ చేసే చీరల తయారీ ఆర్డర్లను చేనేత, పవర్‌లూమ్ పరిశ్రమలకు అప్పగిస్తున్నది. దీంతో సంవత్సరమంతా చేతి నిండా పని దొరుకుతున్నది. ప్రభుత్వం 'చేనేత మిత్ర' పథకం ద్వారా నూలు, రసాయనాల కొనుగోలుపై 50 శాతం సబ్సిడీని అందిస్తున్నది. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 20,501 మంది చేనేత కార్మికులకు 33.17 కోట్లు సబ్సిడీ లభించింది. చేనేత కార్మికులకు ఆసరా పింఛన్ అందించడమే కాకుండా, నేతన్నకు బీమా పథకం కింద 5 లక్షల బీమానూ అందిస్తున్నది.

గొర్రెల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న గొల్ల కురుమలకు చేయూతనివ్వడం కోసం తెలంగాణ ప్రభుత్వం భారీఎత్తున గొర్రెల పంపిణీ చేపట్టింది. 11 వేల కోట్ల వ్యయంతో 7.3 లక్షల యూనిట్ల గొర్రెల పంపిణీ లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. మన రాష్ట్రంలోని గొల్ల కురుమల వద్ద దేశంలోకెల్లా అత్యధిక సంఖ్యలో గొర్రెలున్నాయి.

తెలంగాణ ప్రభు త్వం ఏర్పడిన తర్వాత గౌడన్నల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొన్నది. చెట్ల రఖం బకాయిలు రద్దు చేయడమే కాక, తాటి, ఈత చెట్లపై పన్ను వేసే పద్ధతికి స్వస్తి పలికింది. గీత కార్మికులకు మరింత లబ్ధి చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నీరాను సాఫ్ట్‌డ్రింక్‌గా మార్చి అందించే ప్రాజెక్టును చేపట్టింది. ప్రమాదవశాత్తూ మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం 5 లక్షల పరిహారాన్ని అందిస్తున్నది. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనివిధంగా మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సోదరులకు 15 శాతం రిజర్వేషన్లను కల్పించింది.

తెలంగాణ ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా 2021– 22లో 51 కోట్లు ఖర్చు చేసింది. ఈ పరిషత్ ద్వారా పేద బ్రాహ్మణులకు ఉపాధి కల్పన కోసం ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నది. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమం కోసం 100 కోట్ల నిధిని సమకూర్చింది. బీసీ వర్గాలకు ఆత్మగౌరవ భవనాలను నిర్మించి వారికి అండగా నిలిచింది.

తెలంగాణ ఏర్పాటైన 2014 జూన్ నుంచి 2023 జనవరి వరకు ప్రభుత్వం 8,581 కోట్లను మైనార్టీల సంక్షేమం కోసం ఖర్చు చేసింది. క్రిస్మస్ సందర్భంగా దాదాపు 3 లక్షల మంది క్రైస్తవులకు కొత్త బట్టలతో కూడిన ప్రత్యేక కానుకలను ప్రభుత్వం అందిస్తున్నది. తెలంగాణ ప్రజలు ఘనంగా జరుపుకొనే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు కొత్త చీరలను పంపిణీ చేస్తున్నది. ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను వదిలి వాటిని పట్టి అమ్ముకునేందుకు గంగపుత్ర, ముదిరాజ్ సోదరులకు అవకాశం కల్పించింది. ఈ ప్రభుత్వ సహాయంవల్ల కులవృత్తుల వాళ్లు ఎంతగానో లాభపడ్డారు.

ఇలా సంక్షేమ రంగంలో గడచిన తొమ్మిదేళ్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వం తిరుగులేని పనితీరును ప్రదర్శిస్తూ యావత్ భారతావని దృష్టిని ఆకర్షించడం హర్షణీయం.

వ్యాసకర్త రాజ్యసభ సభ్యులు, తెలంగాణ



అభివృద్ధి సంబురాలు!

సందర్భం



జూలూరి గౌరీశంకర్

అభివృద్ధి అంటే నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం మనుగడ సాగించగలగడం. అభివృద్ధిని పెరుగుతున్న ప్రజల జీవన ప్రమాణాలను బట్టి కొలుస్తారు. ప్రధాన వనరులను ఉపయోగించుకొని ఉత్పత్తులను ఏ మేరకు గణనీయంగా పెంచుకున్నామన్న దానినే ఆచరణాత్మక ప్రగతిగా చూస్తారు. అభివృద్ధి అంటే సమాజంలో ఉన్న అన్ని వర్గాలు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో సమున్నతంగా ఎదగటం. మనం జీవిస్తున్న కాలంలో మానవ వనరులను ఏ రకంగా ఉపయోగించుకోగలుగుతున్నాం, ఉన్న వనరులను సంపద సృష్టి కేంద్రాలుగా ఏ మేరకు మార్చుకోగలిగాం అనే వాటి మీద అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు మనం చెప్పుకున్న ప్రతి అభివృద్ధికి సంబంధించిన అంశాన్నీ తెలంగాణ రాష్ట్రంలో స్పష్టంగా చూడవచ్చు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత ఎవ్వరూ ఊహించని విధంగా ఒక శతాబ్ద కాలంలో జరగని అభివృద్ధి కేవలం ఓ దశాబ్దంలో జరగడం విస్మయం కలిగించే అంశం. ఇవ్వాళ దేశమంతా తెలంగాణ వైపు ఆసక్తిగా చూస్తోంది. తెలంగాణ ప్రభుత్వం వేస్తున్న అడుగుల్లో అడుగులు వేసుకుంటూ తెలంగాణ పథకాల నమూనాను కేంద్ర ప్రభుత్వమే అమలు జరిపే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగింది. మన దగ్గర ప్రారంభమైన 'రైతు బంధు' పథకం దేశంలోని మొత్తం రైతాంగాన్ని పరవశింపజేసింది. ఇతర రాష్ట్రాల రైతులు తమ రాష్ట్రాల్లో కూడా 'రైతు బంధు' పథకాన్ని పెట్టమని డిమాండ్ చేస్తున్నారు. దళిత సమాజానికి అండగా 'దళిత బంధు' పెట్టడం మొత్తం భారతదేశంలోనే పెను విప్లవంగా నిలిచింది. ఊరుకూ, వాడకూ మధ్య ఉన్న బెర్రల్ని చెరిపేసి వాడ దగ్గరికే ఊరు పోయే విధంగా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోంది. అందరూ సల్లంగుండాలి, అందరూ సుఖపడాలి. అందుకు 'అందరూ కలిసి కష్టపడాలి, సంపద పెంచాలి, సంపద పంచాలి' అన్న దార్శనిక ఆలోచనలతో తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకొంటోంది.

చీకటి కాలాన్ని పారదోలి విద్యుత్ వెలుగుల వెన్నెలను పంచే తెలంగాణగా విలసిల్లుతోంది. దేశానికే అన్నం పెట్టే ధాన్యాగారం అయ్యింది. రాష్ట్రంలో 1,072 గురుకుల విద్యాలయాల్ని కేసీఆర్ దార్శనిక ఆలోచనలతో నిర్మించారు. ఇవన్నీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ బిడ్డలు చదువుకునే సర్కారు కార్పొరేట్ స్కూళ్ళుగా విలసిల్లుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరం జల ప్రాజెక్టు ప్రపంచ వ్యాప్తంగా ఇంజనీర్లను అబ్బురపరుస్తోంది. వైద్యరంగానికి సంబంధించి పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు విస్తృతమయ్యాయి. వైద్యాన్ని పేదవాళ్లు కొనుక్కోవలసిన అవసరం లేకుండా వాళ్ళ దగ్గరికే తీసుకెళ్ళింది ప్రభుత్వం. తాజ్ మహల్ లాంటి సచివాలయం నిర్మించుకొని దానికి రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పేరు పెట్టడం జరిగింది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం నిర్మించుకున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సమరంలో అసువులు బాసిన యోధుల్ని గుర్తు చేసుకుంటూ అమరజ్యోతిని నిర్మించుకున్నాం.


నెర్రెలు బాసిన నేలపైన పసిడి పంటలు తులతూగే విధంగా చేసుకోగలిగాం. నల్లగొండకు పట్టిన ఫ్లోరోసిస్ పీడను 'మిషన్ భగీరథ' లాంటి ప్రాజెక్టు ద్వారా వదిలించుకోగలిగాం. 'మిషన్ కాకతీయ' ద్వారా చెరువులు నిండు కుండలయ్యాయి. ఉపాధి అవకాశాలు పెంచగలిగాం. హైదరాబాదులోని పటాన్ చెరువుకే పరిమితమైన పరిశ్రమలు, ఫార్మాసిటీలు ఇప్పుడు యాదాద్రి, భువనగిరి, రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల తో పాటుగా తెలంగాణ అంతటా విస్తరిస్తున్నాయి. 'ఈ–పాసుల' ద్వారా సులభంగా ఇచ్చే అనుమతులతో పారిశ్రామిక రంగం ఊపందుకుంది. ఐటీ రంగం తెలంగాణలో శరవేగంగా అభివృద్ధి చెందుతోంది.

ప్రజల వద్దకు పాలనను తీసుకుపోయేటందుకు 33 జిల్లాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అన్ని రంగాలూ అభివృద్ధి చెందాలంటే మానవ వనరుల అభివృద్ధి అత్యంత ముఖ్యం. నైపుణ్యాలు పెంపొందాలంటే ఆరోగ్యవంతమైన సమాజం అవసరం. ఇప్పుడు ప్రతి జిల్లాలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్యం అందించే స్థితికి రాష్ట్రం ఎదిగింది. జిల్లా కేంద్రాల నుంచి మండల కేంద్రాల వరకు టాబ్లెట్ ఇచ్చే స్థితి నుంచి డయాలసిస్ సైతం చేసే కేంద్రాలుగా అభివృద్ధి చెందాయి. 'కల్యాణ లక్ష్మి', 'కేసీఆర్ కిట్', 'పల్లె ప్రగతి', 'పట్టణ ప్రగతి', బీసీ ఆత్మగౌరవ భవనాలు, ఇతర సంక్షేమ పథకాలు అన్నీ కేసీఆర్ మార్కు తెలంగాణ మోడల్‌కు నిదర్శనాలు.

అభివృద్ధి అంటే ఐదేళ్ళకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో చేసే వాగ్దానం కాదు. కేసీఆర్ దార్శనిక ఆలోచనలతో అభివృద్ధిని తెలంగాణ నేలపై ప్రవహింపజేసి చూపారు. జరిగిన అభివృద్ధి ఊహకు అందనిది. తక్కువ కాలంలో సాధించిన ఈ ప్రగతి భవిష్యత్తును మరింత పటిష్ఠంగా నిర్మించుకుంటూ పోవడానికి భరోసా ఇస్తోంది. అందుకే తెలంగాణ 'దశాబ్ది సంబురాలు' ఎంతో ఉత్సాహంతో జరుపుకొంటోంది. ఊరూరా, వాడవాడలా ప్రభుత్వం సాధించిన ప్రగతిని చాటి చెప్పుకుంటూ, సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకునేందుకు ఈ సంబురాలను వాడుకుంటోంది.

వ్యాసకర్త తెలంగాణ సాహిత్య అకాడెమీ ఛైర్మన్
(నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం; దశాబ్ది ఉత్సవాల ప్రారంభం)

చెడు ఊహించకు...



చెడు వినకు, చెడు కనకు, చెడు మాట్లాడకు – అనే మూడు నియమాలు స్వీయ నియంత్రణ సూత్రాలుగా ప్రసిద్ధమై ఉన్నాయి. ఎవరి గురించైనా చెడుగా మాట్లాడుతుంటే వినడం, చెడు జరుగుతుండగా చూడడం, వేరే ఎవరి గురించైనా పనిగట్టుకుని చెడుగా మాట్లాడటం అన్నవి మనిషికి హాని చేసేవి కనుక, ప్రయత్నపూర్వకంగా నియంత్రించుకోవడానికి మించిన ఉత్తమమైన ధర్మం మరొకటి ఉండదని పెద్దలు చెప్పారు.

అయితే, ఈ మూడు మాత్రమే కాకుండా మనిషి తన నియంత్రణలో పెట్టుకోవాల్సినదీ... నిజానికి ఈ మూడింటినీ మించినదీ... మరొకటి ఉంది. ఈ విషయాన్ని సంస్కృత భారతంలో వ్యాసుల వారు చెప్పగా, దాన్ని అంతే చక్కగా తెలుగులో తిక్కన మహాకవి చెప్పారు. ఆ నాలుగవ నియమం 'చెడును ఊహించకు' అన్నది.

"విచ్చలవిడి నింద్రియముల/ నెచ్చటికైనను జనంగ నిచ్చిన నరకం/ బచ్చుపడుచు, గడియించిన/ దెచ్చు సుగతి నరున కది." (అనుశాసనిక పర్వం, పంచమాశ్వాసం, 234వ పద్యం) విచ్చలవిడిగా కన్ను, చెవి, ముక్కు మొదలుగాగల పంచేంద్రియాలనూ, వాటికి నియంత్రణ స్థానమైన మనసు చేసే ఊహలనూ ఎటుపడితే అటుగా వెళ్ళనిస్తే, అది పోను పోను నరకం అంటే ఎలా ఉంటుందో రుచి చూపిస్తుంది అని చెబుతూ, ఊహలను అదుపులో ఉంచుకోవడాన్ని ముందుకు తెచ్చి 'చెడును ఊహించకు' అని చెబుతుంది పై పద్యం. అలా కాకుండా, బుద్ధిగా ఆలోచనలను అదుపులో ఉంచుకొనడాన్ని అవలంబిస్తే, దానికదే మంచి గతికి మార్గమవుతుందన్నది తాత్పర్యం. పై మూడు నియమాలతో పాటుగా, 'చెడును ఊహించకు' అన్నది కూడా ఎంతగానో అవసరం అన్నది గుర్తించాలి. అది తప్పనిసరిగా అనుసరించవలసిన స్వీయ నియంత్రణ సూత్రం అవుతుంది.

– వెంకట్ భట్టు

నీళ్లు సముద్రం పాలు – తెలంగాణ అప్పుల పాలు

సందర్భం



దొంతుల లక్ష్మీనారాయణ

తెలంగాణ మలిదశ ఉద్యమం 1996 నుండి 2014 వరకు ప్రధానంగా మూడు అంశాలపై కొనసాగింది. నీళ్లు, నిధులు, నియామకాలలో ఆంధ్ర పాలకుల వివక్షను నివారించుకోవడానికి; ఆత్మగౌరవం – స్వపరిపాలన కొరకు ప్రత్యేక రాష్ట్ర సాధనకై పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ఈ తొమ్మిదేండ్ల పాలనను సమీక్షించి వాస్తవాలను విశ్లేషించుకోవాలి. తెలంగాణ వచ్చిన నాటికి కేవలం రూ. 69 వేల కోట్ల అప్పులు ఉంటే, ఇప్పుడది 5 లక్షల కోట్లకు మించినది. ఇంత అప్పు చేసి కూడా ఉద్యోగ కల్పన, ఉచిత విద్యా, వైద్య సౌకర్యాలకు తగినంత డబ్బు వెచ్చించలేదు. ఈ అప్పుల వడ్డీలు తీర్చడానికే సంవత్సరానికి 20 నుండి 25 వేల కోట్లు చెల్లించడానికే తెలంగాణ ఆస్తులను తాకట్టు పెడుతున్నారు. ప్రభుత్వ భూములను అమ్ముతున్నారు. ఇది అప్పు చేసి పప్పు కూడు అని ప్రజలు తెలుసుకోవడం లేదు.

తెలంగాణలో సాగు యోగ్యమైన భూమి 167.47 లక్షల ఎకరాలు. 2004 నాటికే మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల ద్వారా సాగునీటి సౌకర్యం సమకూర్చిన భూమి 47.29 లక్షల ఎకరాలు. 2004 నుండి 2014 నాటికి 'జలయజ్ఞం'లో చేపట్టిన 33 ప్రాజెక్టుల ద్వారా సాగునీటి సౌకర్యం అదనంగా సమకూర్చిన భూమి 50.26 లక్షల ఎకరాలు. మొత్తం 97.55 లక్షల ఎకరాలు. (బోరుబావుల ద్వారా సేద్యం సుమారుగా 30 లక్షల ఎకరాలు.) అంటే తెలంగాణ వచ్చేనాటికే 97.55 లక్షల ఎకరాల సాగునీటి సేద్యం అనగా సుమారు ఒక కోటి ఎకరాల భూమికి సాగునీటి సౌకర్యం కల్పించుటకు ప్రాజెక్టులు చేపట్టడమైంది. కానీ కేసీఆర్ ప్రభుత్వం తామే కోటి ఎకరాలకు సాగు కల్పించినట్లు గొప్పలు చెప్పుకొంటోంది. జలయజ్ఞంలో చేపట్టిన 33 ప్రాజెక్టులలో 32 ప్రాజెక్టులు 2014 సంవత్సరం ముందే 70 నుండి 80 శాతం పూర్తయినాయి. మిగతా పనులు పూర్తి చేయడానికి కేవలం రూ. 11 వేల కోట్లు వెచ్చించినట్లు అయితే ఈ 32 ప్రాజెక్టుల ద్వారా 34 లక్షల ఎకరాల సాగు అందుబాటులోనికి వచ్చేది. ఈ 33 ప్రాజెక్టులలో ఒకటి ప్రాణహిత–చేవెళ్ల. దీనిపై తెలంగాణ వచ్చే నాటికే రూ. 8 వేల కోట్ల పని పూర్తి అయింది. మిగతా పని పూర్తి చేయడానికి రూ. 28 నుండి 30 వేల కోట్లు వెచ్చించినట్లు అయితే 16.40 లక్షల ఎకరాల సాగుభూమి అందుబాటులోనికి వచ్చేది. అనగా కేవలం 11 + 30 = రూ. 41 వేల కోట్లు వెచ్చించినట్లు అయితే అదనంగా 50.26 లక్షల ఎకరాల కొత్త సాగు అందుబాటులోకి వచ్చేది. కానీ కేసీఆర్ ప్రభుత్వం పై 33 ప్రాజెక్టులను యథావిధిగా కొనసాగించి పూర్తి చేయకుండా, ధనార్జనకై రీడిజైన్‌ల పేరుతో రూ. 30 వేల కోట్లకు పూర్తి కావలసిన ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టును, కాళేశ్వరం ప్రాజెక్టుగా పేరు మార్చి, అంచనా వ్యయాన్ని 1 లక్ష 30 వేల కోట్లకు పెంచడం జరిగినది. (ఇప్పటికీ పంట కాలువలు, పిల్ల కాలువలు పూర్తి కాలేదు.) రీడిజైన్ ద్వారా అదనంగా చేకూరిన సాగుభూమి కేవలం 16.40 నుండి 18.25 లక్షల ఎకరాలు మాత్రమే.



కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నాలుగేళ్లలో (2019 – 22) లిఫ్ట్ చేసినది కేవలం 154.08 టీఎంసీలు. ఈ ప్రాజెక్టు రిపోర్టు ప్రకారం ప్రతి యేటా 195 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేయాల్సి ఉంది. 2019లో 60.08 టీఎంసీలు; 2020లో 34.50; 2021లో 35.50; 2022లో 24. ఈ 154.08 నుండి 50 టీఎంసీలు తిరిగి వృథాగా గోదావరిలోకి పోయినాయి. ఇప్పటికి కాళేశ్వరం ప్రాజెక్టుపై 94 వేల కోట్లకు పైగానే ఖర్చు చేయడం జరిగింది. దీని నిర్వహణకు ప్రతి యేటా రూ. 10 నుండి 15 వేల కోట్లు ఖర్చు కాగలవు. అయినా ఇదొక ప్రపంచ అద్భుతమైన ప్రాజెక్టుగా వర్ణిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెలంగాణ మొత్తానికి వర ప్రదాయినిగా గొప్పలు చెప్పుకుంటున్నారు. రీడిజైన్ తప్పును కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తున్నారు. కాళేశ్వరం ఒక విఫలమైన ప్రాజెక్టు. భవిష్యత్తులో ఇది ఒక తెల్ల ఏనుగులా మారబోతున్నది.

'మిషన్ కాకతీయ'ను కూడా అద్భుత ప్రోగ్రామ్‌గా వర్ణిస్తున్నారు. 2014కు ముందే తెలంగాణలోని చెరువులు, కుంటలను ఏపీఈఆర్‌పీ, ఆర్ఆర్ఆర్, జపాన్ నిధులు, నాబార్డ్ నిధులతో పూర్తిస్థాయిలో రిపేర్లు చేశారు. అయినా మిషన్ కాకతీయ కింద రూ. 25 నుండి 30 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగినది. ఈ డబ్బుతో కొత్త చెరువులు గానీ, మీడియం ప్రాజెక్టులు గానీ చేపట్టివుంటే అదనంగా కొత్త సాగు అందుబాటులోకి వచ్చి ఉండేది. చెరువులలో పూడిక తీయడం పేరు మీద లెక్కలు లేని, కొలతలు లేని పనులపై ఖర్చు చేసినారు. మిషన్ కాకతీయను కమిషన్ కాకతీయగా మార్చివేసినారు.

ఇంటింటికి నల్లా పేరుతో 'మిషన్ భగీరథ' చేపట్టినారు. తెలంగాణ వచ్చే నాటికి ఏ గ్రామానికి ఆ గ్రామంలోనే లభించే నీటి వనరులతో తాగునీటి సౌకర్యం ఉంది. కానీ కేసీఆర్ ప్రభుత్వం అనాలోచితంగా సుదూర ప్రాంతాలలో ఉన్న నదులు, రిజర్వాయర్‌ల నుండి అన్ని గ్రామాలకు అప్పటికే ఉన్న తాగునీటి పైప్‌లైన్‌లను తొలగించి, సుమారు ఒక లక్ష 35 వేల కిలోమీటర్ల పొడవైన కొత్త పైప్‌లైన్‌లు వేయించడం జరిగినది. రూ. 45 వేల కోట్లు నిర్మాణానికి వెచ్చించి, తెలంగాణను అప్పులు పాలు చేసినారు.

ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న ఈ తొమ్మిదేండ్లలో దక్షిణ తెలంగాణలో కృష్ణా జలాల వినియోగ సామర్థ్యం పెంచుటకు ప్రయత్నించలేదు. నల్లగొండ జిల్లాలోని ఫ్లోరైడ్ నివారణకై చేపట్టిన డిండి ప్రాజెక్టు కూడా ఇదే పరిస్థితి. ఆర్‌డిఎస్‌ను పూర్తిస్థాయిలో వినియోగానికి తేలేదు. ఎస్ఎల్‌బిసి టన్నెల్‌ను పూర్తిచేయలేదు. భీమ, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిలసాగర్, జూరాల కింద ఉన్న సాగును పూర్తిస్థాయిలో వినియోగించడానికి ప్రయత్నం చేయలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే దక్షిణ తెలంగాణ ఎడారిగా మారే పరిస్థితి దగ్గరలోనే ఉన్నది.

వ్యాసకర్త కన్వీనర్, తెలంగాణ ఇంజనీర్స్ ఫోరం
మొబైల్: 99122 19193

గమనిక: జూన్ 1, గురువారం నాటి సంచికలో 'వెలుగు నివ్వడానికి కరిగిపోతూ...' వ్యాస రచయిత బీజేపీ నాయకుడు ప్రదీప్‌రావు ఎర్రబెల్లి అని పొరపాటుగా ప్రచురితమైంది. ఆ వ్యాసకర్త సింగరేణి ఉద్యోగి ప్రదీప్ రావు ఎరబెల్లి అని గమనించగలరు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 425 9899



కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ నారాయణ సన్మాన సభలో మాట్లాడుతున్న జి.వినోద్‌కుమార్. చిత్రంలో రమణ, పల్లా, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

రాష్ట్రంలో కార్మిక పక్షపాత ప్రభుత్వం

ప్రణాళిక సంఘం చైర్మన్ వినోద్‌కుమార్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఇప్పటికే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ కార్మికులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని ప్రణాళిక సంఘం చైర్మన్ జి.వినోద్‌కుమార్ చెప్పారు. గురువారం ఆర్టీసీ కళ్యాణ మంటపంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పి.నారాయణ సన్మాన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో వినోద్‌కుమార్ మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొనే ముఖ్యమైన సమస్య కనీస వేతనం అని దాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలోనే కార్మికుల పరిస్థితి మెరుగుగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ కాంట్రాక్టు ఉద్యోగులను సైతం పర్మినెంట్ చేశారని గుర్తు చేశారు. తెలంగాణ బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, పైలెట్ రోహిత్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై ప్రకటన చేయాలి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ దశాబ్ది వేడుకల సందర్భంగా రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై కీలక ప్రకటన చేయాలని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాముక కమలాకర్ గురువారం ఒక ప్రకటనలో సీఎం కేసీఆర్‌ను కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు సుదీర్ఘంగా ఎదురుచూస్తున్న సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం అమలుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. డీఎస్సీ-2003 అభ్యర్థులకు పాత పెన్షన్ అమలు చేయాలని, పీఆర్సీ కమిటీ ఏర్పాటు, మధ్యంతర భృతిపైనా నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తాత బాటలో నడుస్తున్నాం

పీవీ మనవడు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రావణ్‌కుమార్



బొడ్రాయి దేవతలకు వందనం చేస్తున్న జస్టిస్ శ్రావణ్‌కుమార్, సీపీ రంగనాథ్

ఎల్కతుర్తి: తమ తాత దివంగత ప్రధాని పీవీ నరసింహారావు చూపిన మార్గంలో నడుస్తున్నామని ఆయన మనవడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. పీవీ స్వగ్రామమైన హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిధి వంగర గ్రామంలో గురువారం జరిగిన బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకల్లో జస్టిస్ శ్రావణకుమార్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం న్యాయమూర్తి తన తాత పీవీ నరసింహారావు గృహంలో ఆయనతో కలిసి ఉన్నప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం పీవీ స్వగృహంలో ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, సీపీ రంగనాథ్‌తో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్, పీవీ కుమారుడు ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పార పట్టి.. పనులు చేయించి

రహదారి పనుల్లో ఎమ్మెల్యే శంకర్‌నాయక్



పారతో మొరం, రెడీమిక్స్ పోస్తున్న ఎమ్మెల్యే

మహబూబాబాద్: గుంతలు పడిన రహదారిని చూసిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అప్పటికప్పుడే మెటీరియల్ తెప్పించి మరమ్మతులు చేయించారు.. తాను కూడా పార పట్టి పనులు చేశారు. మానుకోట మున్సిపాలిటీ పరిధి గాంధీపురంలో జరిగిన ఓ వివాహానికి గురువారం హాజరయ్యారు. తిరిగి వెళ్తున్న క్రమంలో రోడ్డంతా గుంతలు పడి ఉండడాన్ని గమనించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ వాహనం ఆపి పరిశీలించారు. అక్కడే ఉండి మొరం, రెడీమిక్స్ తెప్పించి గోతులు పూడ్పించారు. స్వయంగా పార పట్టి పనులు చేశారు.

పోలీస్ తెలంగాణగా మార్చిన కేసీఆర్

సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి



నిడమనూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కుందూరు జానారెడ్డి

నిడమనూరు: అందరం కోరుకున్న ప్రజా తెలంగాణ కాకుండా పోలీస్ తెలంగాణగా సీఎం కేసీఆర్ మార్చారని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి విమర్శించారు. నల్లగొండ జిల్లా నిడమనూరులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజా తెలంగాణ అవుతుందని కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కేసీఆర్ అప్పుల తెలంగాణగా, పోలీస్ తెలంగాణగా మార్చారని ధ్వజమెత్తారు. మండలంలోని శాఖాపురంలో 30 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కుందూరు జానారెడ్డి, కుందూరు రఘువీర్‌రెడ్డిల సమక్షంలో పార్టీలో చేరారు.

ఏనాడూ అవినీతికి పాల్పడలేదు

ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రజల ఆశీర్వాదంతోనే ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయంగా గుర్తింపు లభించిందని.. నాటినుంచి నేటివరకు ఏనాడు అవినీతికి పాల్పడలేదని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చెప్పారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఛాగల్లు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీభక్త మార్కండేయ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలకు గురువారం ఆయన హాజరయ్యారు. ప్రత్యేక పూజల అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలో గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు.

కేసీఆర్ కోసమే కాంగ్రెస్

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ ఛుగ్ ధ్వజం

- రేవంత్ బీఆర్ఎస్‌కు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపణ
- మెదక్‌కు పారిపోకుండా కవిత నిజామాబాద్ నుంచే పోటీ చేయాలి: ఎంపీ ధర్మపురి అర్వింద్
- బీజేపీలో చేరిన పారిశ్రామికవేత్త పైడి రాకేశ్ రెడ్డి



గురువారం ఢిల్లీలో తరుణ్‌ఛుగ్, అర్వింద్ సమక్షంలో బీజేపీలో చేరుతున్న రాకేశ్‌రెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: కేసీఆర్ కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ ఛుగ్ ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో కేసీఆర్ చెట్టపట్టాలు వేసుకొని తిరుగుతున్నారని, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. లోపాయికారి ఒప్పందంలో భాగంగా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌కు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ గుర్తుమీద గెలిచినవాళ్లు కేసీఆర్ పంచన చేరి అసెంబ్లీలో కూర్చుంటున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణకు చెందిన పారిశ్రామికవేత్త పైడి రాకేశ్‌రెడ్డికి తన నివాసంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సమక్షంలో తరుణ్‌ఛుగ్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తరుణ్ ఛుగ్ మాట్లాడుతూ, తెలంగాణలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతోందని, కేసీఆర్ అవినీతిపాలనను మోదీ నేతృత్వంలో అంతమొందిస్తామన్నారు. నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో బీజేపీ ప్రజల సంపూర్ణ మద్దతుతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కవిత కేసీఆర్ మాట వినకుండా..

ఎంపీ ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ, కవిత కేసీఆర్ మాట వినకుండా నిజామాబాద్ నుంచే పోటీ చేయాలని... మెదక్‌కు పారిపోవద్దని కోరారు. కేసీఆర్ ఆమెను మెదక్ నుంచి పోటీ చేయించాలని చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఒక బీమారి అయితే దానికి వాక్సిన్ బీజేపీ అని వ్యాఖ్యానించారు. కర్నాటకలో ఫలితాలు, తెలంగాణలో ఏ మాత్రం ప్రభావం చూపించవని.... పక్క ఇంట్లో బిర్యానీ వండితే మన కడుపు నిండుతుందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు చాలామంది బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అర్వింద్ చెప్పారు

రౌడీల రాజ్యంలా రాష్ట్రం: రాకేశ్‌రెడ్డి

అమరవీరుల త్యాగాల తెలంగాణ ఇది కాదని, రౌడీల రాజ్యంలా రాష్ట్రం ఉందని బీజేపీలో చేరిన పారిశ్రామికవేత్త పైడి రాకేశ్‌రెడ్డి మండిపడ్డారు. మోదీ నాయకత్వం నచ్చే బీజేపీలో చేరానని, కార్యకర్తగా ఉంటూనే పార్టీ ఎలాంటి బాధ్యత ఇచ్చినా మోసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో అన్యాయాలు, అక్రమాలు ఎదుర్కొంటామని, టిప్పర్లను అడ్డుకోవడమే తన కర్తవ్యమని తెలిపారు.

నీకు వందకు వంద మార్కులు సార్..

మంత్రి హరీశ్‌తో మాటిండ్ల వాసి

సిద్దిపేట రూరల్/సిద్దిపేట: నారాయణరావుపేట మండలం మాటిండ్ల గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి హరీశ్‌రావు మధ్యాహ్నం సమయంలో స్థానికులతో కలిసి భోజనం చేశారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కిషన్‌తో కొద్దిసేపు మాట్లాడారు.

మంత్రి హరీశ్‌రావు: కిషన్ అన్న.. అభివృద్ధి అనే పరీక్ష రాసిన. ఎన్ని మార్కులు ఏస్తవ్.. ఇంకా ఊరిలో ఏమైనా నేను చేసే పనులు ఉన్నాయా?

కిషన్: ఏం లేవు సార్.. అన్ని పనులు అయ్యాయి

మంత్రి: నా అభివృద్ధి పనికి ఎన్ని మార్కులు ఏస్తవ్?

కిషన్: నీకు వందకు వంద మార్కులు ఏస్తం సార్..

మంత్రి: మాటిండ్లలో నాకు ఎంతమంది వంద మార్కులు ఏస్తరంటవు

కిషన్: మాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని పనులు చేశారు. ఎవరికి ఓటు పోదు. మొత్తం ఓట్లు మీకే సార్. అన్ని పనులు చేశావ్. చేసేవి ఏమీ లేవు.. అంటూ అన్నం ముద్ద నోట్లో పెడుతూ నవ్వుతూ మంత్రికి చెప్పారు.



కిషన్‌తో మాట్లాడుతున్న హరీశ్‌రావు

యూపీలో ఆయిల్ ఇంజన్ సర్కారే

ఉత్తరప్రదేశ్‌లో ఉన్నది డబుల్ ఇంజన్ సర్కారు కాదు.. ఆయిల్ ఇంజన్ సర్కారని.. ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఆయన గురువారం సిద్దిపేట, నారాయణరావుపేట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 15లోపు సిద్దిపేటకు రైలు ట్రయల్ రన్ ఉంటుందని తెలిపారు. సిద్దిపేట-సిరిసిల్ల రైల్వే లైన్ నిర్మాణ పనులకు రూ.500 కోట్లు కేటాయించామని, టెండర్ల ప్రక్రియ పూర్తయ్యిందని, వారం రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని మంత్రి హరీశ్ వెల్లడించారు.

మోదీ పాలనలో మహిళలకు అన్యాయం

టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు సునీతారావు



సాక్షి, హైదరాబాద్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో మహిళలు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారని టీపీసీసీ మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. మూడు నెలలుగా మహిళా రెజ్లర్లు తమ హక్కుల కోసం జంతర్‌మంతర్ వద్ద నిరసన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదన్నారు. గాంధీభవన్‌లో గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ..మహిళా రెజ్లర్లని లైంగిక వేధింపులకు గురి చేస్తున్న బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని పోరాడుతున్నా మోదీ సర్కార్ స్పందించడం లేదని మండిపడ్డారు. 'బేటీ బచావో.. బేటీ పడావో' అని గొప్పలు చెప్పుకుంటున్న మోదీ పాలనలో మహిళలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి గోల్డ్ మెడల్స్ తీసుకువచ్చిన మహిళలపై అనుచితంగా ప్రవర్తిస్తే ఏ కన్న తల్లిదండ్రులైనా అమ్మాయిలను బయటకి పంపిస్తారా అని ప్రశ్నించారు.

స్వగ్రామానికి వస్తూ అనంతలోకాలకు

- కారును లారీ ఢీకొట్టిన దుర్ఘటనలో దంపతులతో పాటు కుమారుడు మృతి
- మరో కుమారుడి పరిస్థితి విషమం
- ఖమ్మం జిల్లా కొణిజర్లలో ప్రమాదం



రెండు లారీల నడుమ నుజ్జునుజ్జయిన కారు



రాజేష్ - సుజాత దంపతులు (ఫైల్)



అశ్విత్ (ఫైల్)

కొణిజర్ల: పిల్లల సెలవులు కొద్ది రోజుల్లో ముగియనున్నాయి.. దీంతో హైదరాబాద్‌లో ఉంటున్న ఆ దంపతులు ఊళ్లో ఉంటున్న తల్లిదండ్రులతో కలిసి తిరుమల వెళ్లేందుకు ప్రణాళిక రూపొందించుకున్నారు. ఈ క్రమంలో కారులో స్వగ్రామానికి వస్తుండగా లారీ రూపంలో వారిని మృత్యువు కబళించింది. ఖమ్మం జిల్లా కొణిజర్ల వద్ద గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదం వివరాలిలా.. వైరా మండలం విప్పలమడక గ్రామానికి చెందిన పారుపల్లి రాజేష్(40) భార్య సుజాత(35), కుమారులు దివిజిత్ శ్రీరామ్, అశ్విత్ శ్రీరామ్(13)తో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నారు. భార్యాభర్తలిద్దరూ ప్రగతినగర్‌లోని ఓ ఫార్మా కంపెనీలో పనిచేస్తున్నారు. పిల్లలకు వేసవి సెలవులు ముగియనుండడంతో విప్పలమడకలో ఉంటున్న తల్లిదండ్రులతో కలిసి తిరుమల తిరుపతి వెళ్లాలని రాజేష్ భావించారు.

ఈ క్రమంలో కారులో హైదరాబాద్ నుంచి విప్పలమడకకు బుధవారం రాత్రి బయలుదేరారు. ఇంతలోనే కొణిజర్ల పోలీస్‌స్టేషన్ సమీపాన జాతీయ రహదారిపై ఒక ట్యాంకర్ మరమ్మతుకు రావడంతో రోడ్డుపైనే ఆగిపోయింది. ఆ ట్యాంకర్ వెనుకాల మరో లారీ ట్యాంకర్‌ను డ్రైవర్ నిలిపివేశాడు. అదే క్రమంలో రాజేష్ కూడా తమ కారుని ఆపాడు. అయితే, వెనుక నుంచి మరో లారీ అతివేగంగా వచ్చి వీరి కారును బలంగా ఢీకొట్టడంతో రెండు లారీల మధ్య కారు ఇరుక్కుపోయి నుజ్జునుజ్జయింది. ఘటనలో రాజేష్, సుజాత, అశ్విత్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా పెద్దకుమారుడు దివ్యజిత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇంకో అర గంటలో ఇంటికి చేరతారనగా ప్రమాదంలో కన్నుమూసిన విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

కారు బస్సును ఢీకొని నలుగురి దుర్మరణం

- దైవదర్శనానికి శ్రీకాళహస్తి వెళుతుండగా ప్రమాదం
- తల్లి, ఇద్దరు కొడుకులు, మనుమరాలు మృతి
- మరో ఇద్దరికి గాయాలు.. వారిలో ఒకరి పరిస్థితి విషమం
- తెలంగాణలోని దంతాలపల్లి నుంచి దైవదర్శనానికి వచ్చిన కుటుంబం

ఏర్పేడు: తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మేర్లపాక చెరువు కట్ట వద్ద గురువారం కారు ఆర్టీసీ బస్సును ఢీకొన్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో తల్లి, ఇద్దరు కొడుకులు, మనుమరాలు ఉన్నారు. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లికి చెందిన వారు తిరుమల శ్రీవారిని దర్శించుకుని, శ్రీకాళహస్తి ఆలయానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఏర్పేడు సీఐ శ్రీహరి కథనం మేరకు.. దంతాలపల్లికి చెందిన వెంకటమ్మ (65)కు అశోక్ (45), దినేష్ (42), రాంబాబు (40) కుమారులు. రెండో కుమారుడు దినేష్‌కు కుమార్తెలు భాన్వితాక్షరి (10), శాన్వితాక్షరి (4) ఉన్నారు. వెంకటమ్మ కుమారులు, కోడళ్లు, మనుమరాళ్లతో కలిసి మూడురోజుల కిందట రెండుకార్లలో తిరుమలకు బయలుదేరారు. బుధవారం రాత్రి తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకునేందుకు వెంకటమ్మ, కుమారులు అశోక్, దినేష్, రాంబాబు, మనుమరాళ్లు శాన్వితాక్షరి, భాన్వితాక్షరి ఒక కారులోను, కోడళ్లు మిగిలిన కుటుంబసభ్యులు మరో కారులోను శ్రీకాళహస్తి బయలుదేరారు. రాంబాబు నడుపుతున్న కారు ఉదయం ఏడుగంటల సమయంలో ఏర్పేడు మండలంలోని మేర్లపాక చెరువు కట్ట వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటమ్మ, అశోక్, శాన్వితాక్షరి అక్కడికక్కడే మృతిచెందారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన దినేష్, రాంబాబు, భాన్వితాక్షరిలను 108 వాహనంలో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. వారిలో దినేష్, భాన్వితాక్షరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దినేష్ మరణించాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మూడు రోజులుగా కారు నడుపుతున్న రాంబాబు నిద్రమత్తే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు చెబుతున్నారు. ప్రమాదంలో కారు ముందుభాగం ధ్వంసమైంది.

బాన్సువాడ ఏరియా ఆస్పత్రిలో అగ్నిప్రమాదం

- విద్యుదాఘాతంతో ఆపరేషన్ థియేటర్ దగ్ధం
- తప్పిన భారీ ప్రమాదం



ఏరియా ఆస్పత్రిలో దగ్ధమైన ఆపరేషన్ థియేటర్

బాన్సువాడ: బాన్సువాడ ఏరియా ఆస్పత్రిలో గురువారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో ఆపరేషన్ థియేటర్ పూర్తిగా దగ్ధమైంది. విద్యుదాఘాతంతో ఆస్పత్రిలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో రోగులు భయాందోళనతో పరుగులు తీశారు. ఘటనలో భారీ ప్రమాదం తప్పడంతో ఆస్పత్రి సిబ్బంది, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలివి. ఎప్పట్లాగే ఉదయమే ఆస్పత్రికి వచ్చిన థియేటర్ అసిస్టెంట్ శివయ్య.. ఆపరేషన్ థియేటర్ పక్కనే ఉన్న గదుల్లో వస్తువులను శుభ్రపరుస్తున్నాడు. ఆ సమయంలో ఒక్కసారిగా పేలిన శబ్దం రావడంతో కంగారుపడి గదిలోంచి బయటకు వచ్చాడు. ఆపరేషన్ గదిలో ఉన్న ఏసీల్లో నుంచి మంటలు, దట్టమైన పొగలు రావడంతో వెంటనే ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ప్రసాద్‌కు, 101కు సమాచారం అందించాడు. ఆపరేషన్ థియేటర్ గది గోడలకు సైతం పగుళ్లు ఏర్పడ్డాయి. అక్కడున్న వైద్య సిబ్బంది వార్డుల్లోని రోగులను గ్రౌండ్ ఫ్లోర్‌కు తీసుకెళ్లారు. విషయం తెలియగానే రోగులు భయాందోళనతో ఆస్పత్రి బయటకు పరుగులు తీశారు. శివయ్య వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో భారీ ప్రమాదం తప్పింది. ఆ సమయంలో ఆపరేషన్ థియేటర్‌లో ఎవరూ లేకపోవడంతో ఆస్పత్రి సిబ్బంది, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను నియంత్రించారు. ఘటనతో ఆపరేషన్ థియేటర్‌లోని పరికరాలు, ఫ్యాన్లు, ఏసీలు, తలుపులు, కిటికీల అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సుమారు రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ప్రసాద్ తెలిపారు. విద్యుత్ అధికారులు, పోలీసులు వచ్చి అగ్ని ప్రమాదంపై ఆరా తీశారు.

రియల్టర్ల కోసమే అలైన్‌మెంట్ మార్పు

ట్రిపుల్‌ఆర్ బాధితులకు వీహెచ్ పరామర్శ

భువనగిరి టౌన్: రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే ఆర్‌ఆర్‌ఆర్ (ట్రిపుల్‌ఆర్) అలైన్‌మెంట్ మార్చారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆరోపించారు. అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ ఆర్‌ఆర్‌ఆర్ బాధితులతో పాటు పలు పార్టీల నేతలు కలిసి రెండు రోజుల క్రితం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం తెలిసిందే. ఆ సమయంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి కాన్వాయ్‌ని అడ్డుకున్నారన్న ఆరోపణలపై నలుగురిని పోలీసులు అరెస్టు చేసి భువనగిరి సబ్ జైలుకు తరలించారు. వారికి మద్దతు తెలపడంతో పాటు పరామర్శించేందుకు వీహెచ్ గురువారం రాగా పోలీసులు అనుమతించలేదు. దీంతో జైలు ముందే 40 నిమిషాలపాటు కూర్చొని నిరసన తెలిపారు. జైల్లో ఉన్న బాధితులతో మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని.. లేదంటే తనను కూడా అరెస్టు చేయాలని వీహెచ్ డిమాండ్ చేశారు. పోలీసులు చర్చలు జరిపిన అనంతరం ఆయనను జైల్లోకి అనుమతించారు. ఆయన ఆర్‌ఆర్‌ఆర్ బాధితులు యాదగిరి, బాల నరసింహ, మల్లేశ్‌గౌడ్, నిఖిల్‌లను పరామర్శించారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీస్
e-NIT No. 1 Road & 1 HLB/KTDM & M'BadEE (RSW)/DEE (RSW)/AEE 3 తేది: 30.05.2023 ప్రకారం మహబూబాబాద్ జిల్లాలోని 1 రోడ్డు పని మరియు భద్రాద్రి - కొత్తగూడెం జిల్లాలోని 1 హైలెవల్ బ్రిడ్జి పని కోసం ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరుదార్లు టెండర్లు షెడ్యూళ్ళను https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఆఖరి తేది : 19.06.2023 సా.4.00 గం.
సం/- చీఫ్ ఇంజనీర్ (R&B)
A&QC, RR, D&P, LWE & RSW
DIPR RO No.567-DP/CL/Advt/1/2023-24, Dt: 01.06.2023

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
నిజామాబాద్ సర్కిల్, నిజామాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
NIT No. 30 to 53/2023-24, తేది: 29-05-2023 ప్రకారం నిజామాబాద్ జిల్లాలో STSDF అనుసంధానం చేయబడని 24 రోడ్ల పనుల కోసం ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను 05-06-2023 సా.5.00 గం. నుండి https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. చివరి తేది: 13-06-2023 సా.5.00 గం.వరకు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్
DIPR RO No.568-DP/CL/Advt/1/2023-24, Dt. 01.06.2023

తెలంగాణ ప్రభుత్వం
రీజినల్ ఆఫీసర్ కార్యాలయం, PR రీజినల్ ఆఫీస్, ఆదిలాబాద్
NIT No. 37-45/RO PR/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 31-05-2023
పనుల సంఖ్య (09), PR రీజియన్, ఆదిలాబాద్‌లో CSR 2021-22, DMFT 2021-22, CDP 2022-23, WAKF గ్రాంట్-ఇన్-ఎయిడ్ & వాళ్ళల్య (SCPS & CWS) గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన పనులు (9 నం.లు) కోసం దిగువ సంతకందారుచే టెండర్లు కోరబడుచున్నవి. మొత్తం అంచనా వ్యయం రూ.1006.94 లక్షలు. టెండరు డాక్యుమెంట్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ప్లేస్‌లో 02-06-2023 నుండి లభిస్తాయి మరియు ప్రచురించబడిన తేదీ నుండి (7) రోజుల కొరకు అందుబాటులో ఉంటాయి తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ప్లేస్ www.tender.telangana.gov.in నుండి పొందవచ్చును.
సం/- రీజినల్ ఆఫీసర్ (FAC) PR రీజినల్ ఆఫీస్, ఆదిలాబాద్
DIPR RO No.566-DP/CL/Advt/1/2023-24, Dt: 01.06.2023

తెలంగాణ ప్రభుత్వం
సాగునీటి పారుదల శాఖ, నీటిపారుదల వలయము, ఆదిలాబాద్
టెండరు ప్రకటన
టెండర్ నోటీసు నెంబర్లు 07/2023-24, 08/2023-24 తేది:27-05-2023 పనులకు గాను రూపాయలు 29.53 లక్షలు. లభ్యమగు తేది: 01-06-2023 ఉదయం 11:00 గంటల నుండి 09-06-2023 ఉదయం 11:00 గంటల వరకు టెండర్లు ఆహ్వానించనైనది. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ప్లేస్ https://tender.telangana.gov.in లో చూడగలరు.
సం/- పర్యవేక్షక అభియంత, నీటిపారుదల వలయము, ఆదిలాబాద్
DIPR RO No.2591-PP/CL/Advt/1/2023-24, Dt: 01.06.2023

APS RTC
TENDER NOTIFICATION Nos. Comm-4/2023 & Comm-5/2023
APSRTC invites e-tenders for display of advts in covered premises of bus stations in 19 Districts & reverse of TIM tickets at Corporation for a period of 3 years and the details are as per the schedule given below:

e-Tender ID	Contract for display of Advts	Contract Period	Jurisdiction	Document Download Start Date	Document Download End Date	Bid Submission
620360	Reverse of TIM tickets	3 years	Corporation	02-06-23	22-06-23	23-06-23
620462	Covered premises of bus Stations	3 years	19 Districts	02-06-23	22-06-23	23-06-23

Bids shall be submitted through e-tenders portal https://tender.apeprocurement.gov.in only ... [illegible]

ANDHRA PRADESH STATE FIBERNET LIMITED
APSFL
Proposals are invited from interested agencies for the following RfPs
1. Supply and Delivery of Splicing Machines and OTDR Machines.
2. Supply of Clamps and Joint Enclosures (24F)
Details of the RfPs and corrigenda may be downloaded from e-procurement platform tender.apeprocurement.gov.in
DIPR RO No. 2121PP/CL/ADVT/1/1/2021-22, Dt : 01.06.2022

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, భద్రాద్రి కొత్తగూడెం
Email: dmhobhadradri@gmail.com/ Cell No.9640101904
ఆర్.సి.నెం.E9/SCA/3072/2023 షార్ట్ టెండరు తేది:31-05-2023
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నందు సర్జరీ పరికరాలు సరఫరా చేయుటకు షార్ట్ టెండర్ కోరబడుచున్నది. ఆసక్తి కలిగి గుర్తింపు పొందిన మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ నుండి టెండర్స్ కోరుచున్నాము. కావున ఆసక్తి గల టెండరుదారులు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం, F1 బ్లాక్, 1st ఫ్లోర్, సమీకృత జిల్లా అధికారుల సముదాయం, పాల్వంచ నందు తేది.02-06-2023 ఉదయం 10.30 గం. నుండి 09-06-2023 మధ్యాహ్నం 01.00 గం. వరకు పొందవచ్చును. టెండర్ షెడ్యూల్ ధర రూ.5000/- మాత్రమే మరియు ధరావతు (EMD) సొమ్ము రూ.1,00,000/-లను డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి పేరున SBI కొత్తగూడెం బ్రాంచ్ నందు చెల్లుబాటు అయ్యే విధంగా జత చేస్తూ టెండరు దాఖలు చేయగలరు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్యాక్సులు మినహాయించి చెల్లింపు విడుదల చేయబడును. ఆసక్తి గల టెండరుదారులు పూర్తిచేసిన టెండర్ షెడ్యూల్‌ని తేది: 09-06-2023న సాయంత్రం 05.00 గం. లోపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం, F1 బ్లాక్, 1st ఫ్లోర్, సమీకృత జిల్లా అధికారుల సముదాయం, పాల్వంచలో గల టెండర్ బాక్స్ నందు సమర్పించవలెను. టెండర్ బాక్స్‌ను తేది: 12-06-2023 న ఉదయం 11.00 గంటలకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి గారు హాజరై టెండర్‌దారుల సమక్షంలో తెరిచి తుది నిర్ణయం తీసుకోబడును. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి గారు సంతృప్తి చెందని యెడల టెండర్‌ను రద్దు చేసే అధికారం మరియు ఈ టెండర్ విషయంలో పూర్తి అధికారాలు కలవు.
సం/- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
DIPR RO No.2579-PP/CL/Advt/1/2023-24,Dt: 01.06.2023

తెలంగాణ ప్రభుత్వము
గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, వరంగల్
RC. No. A2/67/2020 టెండర్ నోటిఫికేషన్ తేది: 01/06/2023
2023-24 విద్యా సంవత్సరమునకు ఐ.టి.డి.ఏ. ఏటూరునాగారం (హన్మకొండ, వరంగల్ మరియు జనగాం జిల్లా) పరిధిలోని గిరిజన గురుకుల విద్యాలయాలకు ఆహారపదార్థములు సరఫరా చేయుటకు, కేటరింగ్, స్వీపింగ్ మరియు శానిటేషన్ ఆసక్తిగల వారి నుండి సీల్డు టెండర్లు కోరడమైనది. I. ఆహారపదార్థములు: కోడిగుడ్లు, పండ్లు, కూరగాయలు, చికెన్ (స్కిన్ లెస్) మరియు మటన్ జిల్లాల వారీగా పేర్కొనబడిన (09) విద్యాలయాలకు. క్ర. సంఖ్య, జిల్లా, విద్యాలయాలు : 1&2: హన్మకొండ (1) COE (G) వరంగల్ (2) TTWRS (G), హన్మకొండ, 3, 4, 5, 6 & 7: వరంగల్ (1) సైనిక్ స్కూల్ (B) (స్కూల్ మరియు కాలేజ్) అశోక్‌నగర్, (2) TTWURJC (B) యాకుబ్‌పూరా, వరంగల్, (3) TTWURJC (G), వర్ధన్నపేట (4) TTWRJC (G), మామునూరు (5) TTWURJC (B), నర్సంపేట్ 8 & 9: జనగాం (1) TTWRDC (W), జనగాం, (2) TTWURJC (G), పాలకుర్తి. II. ఇతరములు : కేటరింగ్, స్వీపింగ్, శానిటేషన్ పేర్కొనబడిన (07) విద్యాలయాలకు. 1) TTWRS (G), Hanamkonda, 2) TTWURJC (G), Parvathagiri, 3) TTWURJC (G), Palakurthy, 4) TTWRDC (W), Janagam, 6) TTWURJC (B), నర్సంపేట, 7) TTWRJC (G), MC Pally, 8) Saink School, Ashoknagar. దరావత్తు సొమ్ము నిర్ణయించిన దాని నుండి 40% యస్.టి. మరియు యస్.సి. టెండరు దారులకు మినహాయింపు కలదు. కేవలం 60% మాత్రమే చెల్లించవలసి ఉంటుంది. కావున ఆసక్తి కలవారు రూ. 2000/- డి.డి. (SBI లో) Regional Coordinator, TTWREIS, Karimnagar and Warangal గారి పేరున చెల్లించి కావలసిన టెండర్ షెడ్యూల్‌ను Regional Coordinator, TTWREIS, Gurukulam, Warangal and Karimnagar, PO Camp Office, Opp: Ambedkar Bhavan, Hanamkonda, Warangal వారి కార్యాలయము నందు తేది: 03-06-2023 నుండి తేది: 12-06-2023 వరకు ఉదయం 10.30 గం. నుండి సాయంత్రం 04.00 గం.ల వరకు పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్ ఫారములు తేది: 15-06-2023 సా॥4.00 గం.లల లోపు సీల్డ్ బాక్స్ లో వేయగలరు. గడువు తరవాత వచ్చిన టెండర్ ఫారములు స్వీకరించబడవు. సీల్డ్ టెండర్‌లను Project Officer, ITDA, ఏటూరునాగారం గారి కార్యాలయములో తేది: 23-06-2023 రోజున ఉ॥10.30 గం.లకు టెండర్లు తెరవబడును. ఇట్టి టెండర్లను వాయిదా వేయుటకు గాని రద్దుచేయుటకు గాని శ్రీయుత Project Officer, ITDA, ఏటూరునాగారం గారికి పూర్తి అధికారము కలదు.
సం/- రీజినల్ కోఆర్డినేటర్ TTWREIS, గురుకులం కరీంనగర్ మరియు వరంగల్
సం/- ప్రాజెక్ట్ ఆఫీసర్ / ఛైర్మన్ జిల్లా పర్చేసింగ్ కమిటీ, ITDA, ఏటూరునాగారం.
DIPR RO No.2585-PP/CL/Advt/1/2023-24, Dt. 01.06.2023

GOVERNMENT OF INDIA
INCOME TAX DEPARTMENT
Pr.Chief Commissioner of Income Tax, AP & TS,
Block 10C, I.T.Towers, A.C.Guards, Masab Tank, Hyderabad-500 004
INVITATION OF APPLICATIONS FOR EMPANELMENT OF STANDING COUNSELS
Applications are invited for empanelment of **3(three) Senior Standing Counsels and 1(one) Junior Standing Counsel** for three year term for representing the Income Tax Department, before the Hon'ble High Court of Telangana at Hyderabad and other judicial fora and **1(one) Junior Standing Counsel** for three year term for representing the Income Tax Department, before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravati and other judicial fora. Applications are invited from the members of the Bar Council of Telangana High Court and Andhra Pradesh High Court having experience in dealing with Income Tax/Direct Tax matters. The terms and conditions of appointment and duties to be performed as Senior/Junior Standing Counsel shall be governed by Instruction No.07/2016, dated 07.09.2016 in F.No.279/Misc/M-76/2011-ITJ(Part-II) which can be downloaded from the internet from **www.incometaxindia.gov.in** or can be collected from the Income Tax Officer (HQrs)(Judicial), Room No.817, O/o Commissioner of Income Tax(Judicial), 8A, I.T.Towers, A.C.Guards, Masab Tank, Hyderabad-500 004.
2. Persons having requisite qualifications as mentioned in the Board's Instruction No.07/2016, dated 07.09.2016 should submit their application form in Proforma A1/A2, as the case may be (given in Board's Instruction No.07/2016) along with necessary documents in a sealed cover to the **Income Tax Officer (HQrs)(Judicial), Room No.817, O/o Commissioner of Income Tax(Judicial), 8A, I.T.Towers, A.C.Guards, Masab Tank, Hyderabad-500 004.** Last date for submission of the application in Form A1/A2 is on or before **23.06.2023 by 5 P.M.** Applications which are not submitted in the prescribed proforma or not complete in all respects, are liable to be summarily rejected.
3. Applications complete in all respects, inter alia, educational qualifications, registration before Bar Council of the concerned state and number of years of experience in handling direct tax case laws, will only be considered and only eligible candidates will be called for interviews to be held at Hyderabad. The dates of interview would be communicated to the eligible applicants separately. It may be noted that no correspondence in this regard will be entertained.
Sd/-
Add. Commissioner of Income Tax (Judicial), Hyderabad

క్లుప్తంగా

జీఆర్‌ఈ పరీక్ష ఇకపై 1.58 గంటల్లోనే

10 రోజుల్లోగా స్కోర్ తెలుసుకోవచ్చు

న్యూఢిల్లీ: విదేశీ విద్యాసంస్థల్లో గ్రాడ్యుయేట్, ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే గ్రాడ్యుయేట్ రికార్డు ఎగ్జామినేషన్స్(జీఆర్‌ఈ)లో మార్పులకు ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీసు(ఈటీఎస్) శ్రీకారం చుట్టింది. పరీక్ష కాల వ్యవధిని తగ్గిస్తున్నట్లు గురువారం ప్రకటించింది. ప్రస్తుతం జీఈఆర్ జనరల్ టెస్టు వ్యవధి 3.45 గంటలు. ఇకపై 1.58 గంటల్లోనే పరీక్ష పూర్తి చేయొచ్చు. అధికారిక స్కోర్ తెలుసుకోవానికి 15 రోజుల సమయం పడుతోంది. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి రెండు గంటల్లోపే జీఆర్‌ఈ జనరల్ టెస్టు పూర్తి కానుంది. అంటే ఇప్పుడున్న వ్యవధితో పోలిస్తే సగం తగ్గింది. అలాగే పరీక్ష పూర్తయిన తర్వాత 10 రోజుల్లోగానే అభ్యర్థులు తమ అధికారిక స్కోర్‌ను తెలుసుకోవచ్చని ఈటీఎస్ వెల్లడించింది. అనలైటికల్ రైటింగ్ సెక్షన్‌లో 'అనాలిసిస్ యాన్ ఆర్గ్యుమెంట్' టాస్క్‌ను తొలగిస్తున్నట్లు తెలియజేసింది. క్వాంటిటేటివ్, వెర్బల్ రీజనింగ్‌లో ప్రశ్నల సంఖ్యను తగ్గిస్తున్నట్లు వివరించింది. ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 22 నుంచి జీఆర్‌ఈ పరీక్ష ప్రారంభం కానుంది. ఇందుకోసం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. జీఆర్‌ఈ పరీక్ష రాసే అభ్యర్థుల సంఖ్యలో అమెరికా మొదటి స్థానంలో ఉండగా, భారత్ రెండో స్థానంలో ఉంది. 2021–22లో అమెరికాలో 1.24 లక్షల మంది, భారత్‌లో 1.14 లక్షల మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లోని ఉన్నత విద్యాసంస్థలు జీఆర్‌ఈ స్కోర్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తున్నాయి.

ఎన్‌సీఈఆర్‌టీ టెక్స్ట్ బుక్స్ నుంచి... కీలకాంశాలు తొలగింపు


న్యూఢిల్లీ: ఆవర్తన పట్టిక (పీరియాడిక్ టేబుల్)పై అధ్యయాలు, దేశ ఆర్థిక రంగంలో వ్యవసాయ రంగం పాత్ర, ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న సవాళ్లు, సహజ వనరుల సమర్థ నిర్వహణ.. ఇలాంటి కీలకమైన అంశాలను పదో తరగతి పాఠ్య పుస్తకాల నుంచి జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ (ఎన్‌సీఈఆర్‌టీ) తొలగించింది. కొత్త పాఠ్యపుస్తకాలు మార్కెట్‌లోకి వచ్చాయి. పదో తరగతి రసాయనశాస్త్ర పుస్తకంలో ఆవర్తన పట్టిక చాప్టర్‌ను పూర్తిగా తొలగించారు. ఈ చాప్టర్‌ను పదకొండో తరగతి పుస్తకంలో చదువుకోవాల్సి ఉంటుంది. 9, 10, 11, 12 తరగతులకు సంబంధించిన పాఠ్యాంశాల్లో కొన్నింటిని ఎన్‌సీఈఆర్‌టీ ఇటీవలే తొలగించడం తెలిసిందే. విద్యార్థులపై భారాన్ని తగ్గించడమే దీని ఉద్దేశమని ఎన్‌సీఈఆర్‌టీ వివరణ ఇచ్చింది. ఇవన్నీ చిన్నచిన్న మార్పులేనని వెల్లడించింది. అయితే, ముఖ్యమైన అధ్యాయాలను తొలగించడం పట్ల విద్యారంగ నిపుణులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

భూమికి డేంజర్ బెల్స్

- 8 భద్రతా సూచీల్లో 7 ఇప్పటికే ప్రమాద స్థాయిని దాటేశాయి
- ఆఫ్రికా నుంచి అమెరికా దాకా అతి సమస్యాత్మక 'హాట్‌స్పాట్స్'
- వెంటనే మేల్కొనకుంటే త్వరలో భూమిపై జీవమే కనుమరుగు
- ఎర్త్ కమిషన్ అధ్యయనంలో విస్మయకర అంశాలు

మితిమీరిన వనరుల దోపిడీ. లెక్కలేని నిర్లక్ష్యం. ఇంకా అనేకానేక స్వయంకృతాపరాధాలతో భూమిని చేజేతులారా నాశనం చేసుకుంటున్నాం. పుట్టింది మొదలు గిట్టి మట్టిలో కలిసేదాకా నిత్యం సకలం సమకూర్చే ఆధారాన్నే మొదలంటా నరికేసుకుంటున్నాం. భావి తరాలనే గాక భూమిపై ఉన్న సకల జీవరాశులనూ పెను ప్రమాదపుటంచుల్లోకి నెడుతున్నాం. గ్లోబల్ వార్మింగ్, కరువు, పెను వరదల వంటి ఉత్పాతాల రూపంలో భూమి చేస్తున్న ఆక్రందనను ఇకనైనా చెవిన పెట్టకపోతే పరిస్థితి పూర్తిగా చేయి దాటిపోయేందుకు ఇంకెంతో కాలం పట్టదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నా పట్టించుకునే తీరిక ఎవరికీ లేదు. ఫలితంగా భూమికి డేంజర్ బెల్స్ చెవులు బద్దలయ్యే స్థాయిలో మోగుతున్నాయని సైంటిస్టులు తాజాగా తేల్చారు. భూమి తాలూకు ఎనిమిది రకాల భద్రతా పరిమితుల్లో ఏకంగా ఏడింటిని ఎప్పుడో దాటేశామని వారు వెల్లడించారు...

భూమి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, వాటికి కారణాలు తదితరాలపై 40 మంది ప్రముఖ అంతర్జాతీయ ప్రకృతి, సామాజిక శాస్త్రవేత్తలతో కూడిన ఎర్త్ కమిషన్ బృందం తాజాగా అధ్యయనం నిర్వహించింది. అందులో తేలిన ఆందోళనకర అంశాలతో కూడిన నివేదిక జర్నల్ నేచర్‌లో పబ్లిషైంది. మానవ ఆధిపత్య యుగం (ఆంత్రోపొసీన్) క్రమంగా భూమి తాలూకు కీలక వ్యవస్థల స్థిరత్వాన్ని సమూలంగా కదిలించి వేస్తోందని హెచ్చరించింది. నివేదికలో వెల్లడించిన అంశాలు ఒళ్లు జలదరించేలా ఉన్నాయి...



"భూ స్థిరత్వాన్ని ఆమోదనీయ స్థాయికి తీసుకొచ్చేందుకు దేశాలన్నీ కలసికట్టుగా తక్షణం ఓ భారీ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం చాలా ఉంది. లేదంటే భూమి ఏమాత్రమూ ఆవాసయోగ్యం కాకుండా పోయేందుకు ఇంకెంతో కాలం పట్టదు!"
- ప్రొఫెసర్ జొయితా గుప్తా, అధ్యయనంలో కీలక భాగస్వామి

ప్రతి ఖండంలోనూ..

సమతుల్యత పూర్తిగా దెబ్బ తిని అతి సమస్యాత్మకంగా మారిన పలు ప్రాంతాలను అధ్యయనంలో భాగంగా పరిశోధక బృందం గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఖండంలోనూ ఎక్కడపడితే అక్కడ ఇలాంటి హాట్‌స్పాట్లు ఉండటం కలవరపరిచే అంశమేనని సైంటిస్టులు చెబుతున్నారు. వీటిలో చాలా ప్రాంతాల్లో వాతావరణ మార్పులే సమస్యకు ప్రధాన కారణమని తేలింది. ''ముఖ్యంగా ఆసియాలో పర్వత ప్రాంతాలతో సమాహారమైన హై మౌంటేన్ క్రయోస్పియర్ శరవేగంగా మార్పుచేర్పులకు లోనవుతోంది. హిమానీ నదాల కరుగుదల మొదలుకుని జరగకూడని ప్రతికూల పరిణామాలన్నీ భయపెట్టే వేగంతో చోటు చేసుకుంటున్నాయి. ఫలితంగా అతి త్వరగా ఆ ప్రాంతమంతా సామాజికంగా, ఆర్థికంగా పెను కుదుపులకు లోనవడం ఖాయం'' అని సహ అధ్యయనకర్త ప్రొఫెసర్ క్రిస్టీ ఎబి హెచ్చరించారు.

ఎటు చూసినా రెడ్ సిగ్నల్లే...

భూమి భద్రతకు సంబంధించి స్థూలంగా 8 రకాల సూచీలను కీలకంగా పర్యావరణవేత్తలు పరిగణిస్తారు. వీటిలో మూడు కంటే ఎక్కువ సూచీలు ఆమోదిత పరిమితి దాటితే భూమికి ముప్పు తప్పదని భావిస్తారు. కానీ ఇప్పుడు ఏకంగా 7 సూచీలు ఆమోదిత పరిమితిని ఎప్పుడో దాటేసి ప్రమాదకర స్థాయికి చేరుతున్నట్టు ఎర్త్ కమిషన్ అధ్యయనం తేల్చడం అందరినీ భయపెడుతోంది...

కీలక సూచీ పరిమితులు ప్రస్తుత పరిస్థితి

వాతావరణం	ప్రమాదకరం
రసాయన ఎరువుల అతి వాడకం కారణంగా నీళ్లలో పాస్ఫరస్, నైట్రోజన్ మితిమీరి కలవడం	ప్రమాదకరం
భూగర్భ జల సరఫరాలు	ప్రమాదకరం
స్వచ్ఛమైన ఉపరితల జలాలు	ప్రమాదకరం
సహజ పర్యావరణం	ప్రమాదకరం
మానవ నిర్మిత పర్యావరణం	ప్రమాదకరం
వాయు కాలుష్యం	ఇబ్బందికరం

డేంజర్ హాట్ స్పాట్స్‌కు నిలయాలు

తూర్పు యూరప్ | దక్షిణాసియా | మధ్యప్రాచ్యం | ఆగ్నేయాసియా | ఆఫ్రికాలో పలు ప్రాంతాలు | బ్రెజిల్‌లో చాలా ప్రాంతాలు | అమెరికాలో పలు ప్రాంతాలు | మెక్సికో | చైనా

ఏం చేయాలి?

- పర్యావరణపరంగా సురక్షిత స్థాయిని భూమి ఎప్పుడో దాటేసింది. రోజురోజుకూ మరింత ప్రమాదం దిశగా వెళ్తోంది.
- భూమిపై వాసయోగ్యతను నిర్ధారించే జీవ భౌతిక వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దే పని తక్షణం మొదలు పెట్టాలి.
- అప్పుడు బొగ్గు, చమురు, సహజ వాయువు వంటి కీలక వనరుల లోటును భూమి తనంత తానుగా భర్తీ చేసుకోగలదు.

"భూమికి గనక మనిషికి చేసినట్టే ఇప్పటికిప్పుడు వార్షిక హెల్త్ చెకప్ చేయిస్తే ఆరోగ్యం పూర్తిగా దిగజారిపోయిందంటూ రిపోర్టు వస్తుంది. కీలక అవయవాలన్నీ దాదాపుగా మూలకు పడుతున్నాయని తేలుతుంది"
- క్రిస్టీ ఎబి, సహ అధ్యయనకర్త, యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌లో క్లైమేట్ అండ్ పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్

కొసమెరుపు:
సూచనల మాటెలా ఉన్నా కీలకమైన అన్ని మౌలిక సూచికలూ పూర్తిగా నేల చూపులు చూస్తున్నాయి. కనుక ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే వనరుల భర్తీ దేవుడెరుగు, భూమి తాలూకు వాసయోగ్యతకే, మరోలా చెప్పాలంటే జీవరాశుల ఉనికికే ఎసరొచ్చే ప్రమాదం చాలా ఎక్కువగా ఉందన్నది సైంటిస్టులు ముక్త కంఠంతో చెబుతున్న మాట!

- సాక్షి, నేషనల్ డెస్క్

మణిపూర్ హింసపై న్యాయవిచారణ

- సమస్య పరిష్కారానికి గవర్నర్ సారథ్యంలో శాంతి కమిటీ
- పలు చర్యలు ప్రకటించిన హోం మంత్రి అమిత్ షా



ఇంఫాల్: మణిపూర్‌లో తెగల సంక్షోభ పరిష్కారానికి చర్చలే మార్గమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. రాష్ట్రంలో ఇటీవలి అల్లర్లపై హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి సారథ్యంలో విచారణ జరిపిస్తామని ప్రకటించారు. వివాద పరిష్కారానికి గవర్నర్ సారథ్యంలో శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో పార్టీలతోపాటు కుకీ, మెయిటీ తెగలు, సామాజిక సంస్థల ప్రతినిధులకు భాగస్వామ్యం కల్పిస్తామన్నారు. అమిత్ షా గురువారం ఇంఫాల్‌లో మీడియాతో మాట్లాడారు. ''హింస తాత్కాలికం. అపార్థాలు సమసిపోతాయి. పరిస్థితులు త్వరలో సాధారణ స్థితికి చేరుకుంటాయి'' అని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకు ముందు ఆయన హింసాత్మక ఘటనల బాధితుల సహాయక శిబిరాలను సందర్శించి వారితో మాట్లాడారు. కుకీల ప్రత్యేక పాలనా విభాగం డిమాండ్‌పై స్పందించేందుకు నిరాకరించారు. ''కాల్పుల విరమణను ఉల్లంఘించిన పక్షంలో తీవ్ర చర్యలుంటాయి. లైసెన్సు లేని ఆయుధాలను వెంటనే అప్పగించాలి. లేకుంటే శుక్రవారం నుంచి తగు చర్యలు తీసుకుంటాం'' అంటూ మిలిటెంట్లను హెచ్చరించారు. అల్లర్ల బాధితులకు సత్వరమే నేరుగా పరిహారం అందిస్తామన్నారుజీ. వదంతులను నమ్మొద్దని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో మెరుగ్గా వ్యవహరించేందుకు రాష్ట్ర పోలీసులతోపాటు ఆర్మీ, అస్సాం రైఫిల్స్, సీఆర్‌పీఎఫ్ బలగాల మధ్య సమన్వయానికి ఇంటర్ ఏజెన్సీ యూనిఫైడ్ కమాండ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇండో–మయన్మార్ సరిహద్దు సమస్య శాశ్వత పరిష్కారానికి రెండుదేశాల సరిహద్దుల్లో కంచె ఏర్పాటును పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

మణిపూర్ డీజీపీగా రాజీవ్ సింగ్
1993 బ్యాచ్ సీనియర్ ఐపీఎస్ అధికారి రాజీవ్ సింగ్ గురువారం మణిపూర్ డీజీపీగా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలోని సీఆర్‌పీఎఫ్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఉన్నారు. ప్రస్తుతం మణిపూర్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (హోం)గా ఉన్న పి.డౌంగెల్ ఈ నెలాఖరుకు పదవీ విరమణ చేయనున్నారు.

రూ.2 వేల నోటు రద్దుపై అత్యవసర విచారణకు సుప్రీం నో

సాక్షి, న్యూఢిల్లీ: ఎలాంటి గుర్తింపు కార్డు లేకుండానే రూ.2 వేల నోట్లు మార్చిడికి అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆర్‌బీఐ నిర్ణయాన్ని సమర్థిస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీజేపీ నేత, న్యాయవాది అశ్వినీకుమార్ ఉపాధ్యాయ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ తరహా పిటిషన్లను వెకేషన్ బెంచ్ విచారించబోదని ధర్మాసనం గురువారం స్పష్టం చేసింది. నోటిఫికేషన్ ఏకపక్షంగా ఉందని, నల్లధనం మార్పిడికి వీలు కల్పిస్తుందని అశ్వినీకుమార్ వాదించారు. కేవలం మూడు రోజుల్లోనే రూ.50 వేల కోట్ల మార్పిడి ప్రపంచంలోనే తొలిసారని పేర్కొన్నారు. ''ఈ తరహా పిటిషన్లను సెలవుల సమయంలో స్వీకరించడం లేదు. సెలవుల తర్వాత సీజేఐ ఎదుట ఈ అంశాన్ని ప్రస్తావించండి'' అని ధర్మాసనం సూచించగా ఆలోగా నల్లధనం మార్పిడి మొత్తం పూర్తయిపోతుందని అశ్వినీకుమార్ పేర్కొన్నారు.

రాష్ట్రపతి ముర్ముతో ప్రచండ భేటీ



న్యూఢిల్లీ: నేపాల్‌ను ప్రాధాన్యత గల దేశంగా భారత్ పరిగణిస్తుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్పష్టం చేశారు. కీలక ప్రాజెక్టులను నిర్ణీత కాలంలోగా పూర్తి చేయడం సహా రెండు దేశాల మధ్య అభివృద్ధి భాగస్వామ్యాన్ని విస్తృతం చేసుకునేందుకు కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. భారత్ పర్యటిస్తున్న నేపాల్ ప్రధాని పుష్పకుమార్ దహల్ 'ప్రచండ'గురువారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ అయ్యారు. ఇటీవలి సంవత్సరాల్లో నేపాల్–భారత్ ద్వైపాక్షిక సంబంధాలు క్రమేపీ వృద్ధి చెందుతు న్నాయని ముర్ము అన్నారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను, పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌ను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. తరాలుగా కొనసాగుతున్న సంబంధాలు మరింతగా బలపడాలని రాష్ట్రపతి ముర్ము ఆకాంక్షించారని రాష్ట్రపతి భవన్ తెలిపింది. అనంతరం నేపాల్ ప్రధాని ప్రచండ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను ఆయన నివాసంలో కలుసుకున్నారు.

ఉత్తరాఖండ్‌లో కొండచరియల బీభత్సం

చార్‌ధామ్ యాత్రలో చిక్కుకుపోయిన 300 మంది భక్తులు

జోషిమఠ్: ఉత్తరాఖండ్‌లో కొండచరియల బీభత్సంతో భక్తులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పిత్రోగఢ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడడంతో దాదాపుగా 300 మంది చిక్కుకుపోయారు. లిపులేఖ్–తవాఘాట్ రోడ్డులో అతి పెద్ద కొండ చరియ విరిగి పడడంతో దాదాపుగా 100 మీటర్ల రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో ధరాచులా, గంజి ప్రాంతంలో 300 మంది ప్రయాణికులు చిక్కుకుపోయినట్టు జిల్లా అధికారులు వెల్లడించారు. ఈ రోడ్డుకి మరమ్మతులు నిర్వహించి తిరిగి రాకపోకలు సాగించడానికి మరో రెండు రోజులు సమయం పట్టే అవకాశం ఉంది. ఉత్తరాఖండ్‌లోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అల్మోరా, బాగేశ్వర్, చమోలి, చంపావత్, డెహ్రాడూన్, గర్వాల్, హరిద్వార్, నైనిటాల్, పిత్రోగఢ్, రుద్రప్రయాగ, తెహ్రిగర్వాల్, ఉధామ్‌సింగ్ నగర్, ఉత్తర కాశీ జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చార్‌దామ్ యాత్రలో ఉన్న భక్తులు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని మరో రెండు మూడు రోజుల పాటు ప్రయాణాలు చేయొద్దని అధికారులు హెచ్చరించారు.



శ్రీలంక నుంచి రెండు పడవల్లో స్మగ్లర్లు తీసుకొస్తున్న 32 కేజీల బంగారమిది. తీర దళం, రెవిన్యూ నిఘా, కస్టమ్స్ విభాగాలు దీన్ని స్వాధీనం చేసుకున్నాయి. వీటి విలువ రూ.20 కోట్లు ఉంటుందని అంచనా.

జరుగుబాటు అంతంతే

అసెంబ్లీ సమావేశాల సగటు కాలం 21 రోజులే

- మేధోసంస్థ పీఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ వెల్లడి



న్యూఢిల్లీ: కీలకమైన అసెంబ్లీ సమావేశాలను రాష్ట్రాలు తక్కువ రోజుల్లోనే మమ అనిపిస్తున్నాయని మేధో సంస్థ పీఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ తాజా గణాంకాలు చాటుతున్నాయి. దేశవ్యాప్తంగా 2016 ఏడాది నుంచి అసెంబ్లీ సమావేశమైన రోజులు ఏటా తగ్గుతూ వస్తున్నాయని అధ్యయనం ఆందోళన వ్యక్తంచేసింది. అధ్యయనం ప్రకారం..

- 2022లో 28 రాష్ట్రాల అసెంబ్లీ సమావేశాలు సగటున కేవలం 21 రోజులే జరిగాయి.
- కర్ణాటకలో అత్యంత ఎక్కువగా 45 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. తర్వాతి స్థానాల్లో పశ్చిమబెంగాల్(42 రోజులు), కేరళ(41 రోజులు) నిలిచాయి.
- ఎక్కువ రాష్ట్రాల్లో ఏడాదిలో రెండు లేదా మూడుసార్లు సెషన్స్ పెడుతున్నారు. జనవరి–మార్చి మధ్య బడ్జెట్ పద్దు సందర్భంగా ఒక సెషన్. వర్షాకాల, శీతాకాల సమావేశాల కోసం మరో రెండు.
- ఈశాన్య రాష్ట్రాల్లోని ఐదు రాష్ట్రాలు కలుపుకుని 12 రాష్ట్రాల్లో గత ఏడాది కేవలం రెండు సెషన్స్‌యే జరిగాయి.
- మొత్తంగా సమావేశ రోజుల్లో బడ్జెట్ కోసమే 61 శాతం రోజులను కేటాయిస్తున్నారు. తమిళనాడులో ఏకంగా 90 శాతం సిట్టింగ్స్ ఒక్క బడ్జెట్ సెషన్‌తోనే గడిచిపోయింది. 80శాతానికి మించి సెషన్స్‌తో గుజరాత్, రాజస్తాన్ అదే బాటలో పయనించాయి.
- 20 రాష్ట్రాల్లో సగటు సమావేశాల కాలం కేవలం ఐదు గంటలు. మహారాష్ట్రలో మాత్రమే ఈ సగటు ఎనిమిది గంటలుగా నమోదైంది. సిక్కింలో అత్యల్పంగా రెండు గంటలే సెషన్ నడిచింది.
- 2016–2022 కాలంలో 24 రాష్ట్రాల్లో సగటు సమావేశాల కాలం కేవలం పాతిక రోజులు. కేరళలో ఏడాదికి గరిష్ఠంగా 48 రోజులు అసెంబ్లీ నడిచింది. ఒడిశా(41 రోజులు), కర్ణాటక(35 రోజులు) తర్వాతి స్థానాల్లో నిలిచాయి.
- 2016 ఏడాది నుంచి సెషన్ రోజులు తగ్గుతూ వస్తున్నాయి. కోవిడ్ ఆంక్షల ధాటికి 2020లో ఈ సంఖ్య దారుణంగా పడిపోయింది.
- 2016లో 24 రాష్ట్రాల్లో సగటున 31 రోజులు, 2017లో 30 రోజులు, 2018లో 27 రోజులు, 2019లో 25 రోజులు, 2020లో 17 రోజులు, 2021లో 22 రోజులు సమావేశాలు నిర్వహించారు.
- అసెంబ్లీ సభ్యులను ప్రాతిపదికగా తీసుకుని సమావేశాల సంఖ్యపై కనీస పరిమితిని విధించుకుంటే మంచిదని రాజ్యాంగ పనితీరుపై సమీక్షకు జాతీయ కమిషన్(ఎన్‌సీఆర్‌డబ్ల్యూసీ) గతంలో రాష్ట్రాలను సూచనలు పంపడం గమనార్హం.
- కర్ణాటక, రాజస్తాన్, యూపీ వంటి రాష్ట్రాలు సంబంధిత లక్ష్యాలు నిర్దేశించుకున్నా అవి నెరవేరలేదు.
- రాజ్యాంగం నిర్దేశిన ప్రకారం ప్రతీ రాష్ట్రం తమ పద్దును అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించాలి. 2022లో 20 రాష్ట్రాల్లో బడ్జెట్‌పై చర్చకాలం సగటు కేవలం ఎనిమిది రోజులే. ఒక్క తమిళనాడు మాత్రమే 26 రోజులపాటు బడ్జెట్‌పై చర్చించింది. కర్ణాటక(15 రోజులు), కేరళ(14 రోజులు), ఒడిశా(14 రోజులు) తర్వాతి స్థానాల్లో నిలిచాయి.
- ఢిల్లీ, మధ్యప్రదేశ్, పంజాబ్ రెండ్రోజుల్లో ముగించగా, నాగాలాండ్ ఒక్కరోజుతో సరిపెట్టింది.
- 2022లో 28 రాష్ట్రాల్లో సగటున 21 బిల్లులు ఆమోదం పొందాయి. అస్సాంలో గరిష్ఠంగా 85 బిల్లులకు ఆమోదముద్ర పడింది. తమిళనాడు(51), గోవా(38) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.
- విశ్లేషణాత్మక చర్చలేకుండానే ప్రభుత్వాలు బిల్లులను పాస్ చేస్తున్నాయి

12న విపక్ష కూటమి సమావేశానికి కాంగ్రెస్ హాజరు

న్యూఢిల్లీ: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో అధికార బీజేపీని ఎదుర్కోవడానికి ఈ నెల 12న పాట్నాలో జరగనున్న ప్రతిపక్ష పార్టీల సమావేశానికి తాము హాజరవుతున్నట్టుగా కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. బీహార్ ముఖ్యమంత్రి , జేడీయూ నాయకుడు నితీశ్ కుమార్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరవుతుందని అయితే ఆ పార్టీ తరఫున ఎవరు హాజరవుతారో ఇంకా నిర్ణయించుకోలేదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ చెప్పారు. బీజేపీని ఎదుర్కోవడానికి విపక్ష పార్టీలను ఒకే తాటిపైకి తీసుకురావడానికి నితీశ్ కుమార్ గత కొద్ది రోజులుగా అన్ని రాష్ట్రాలు తిరుగుతూ ప్రతిపక్ష నాయకుల్ని కలుసుకున్నారు. గత నెలలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను కూడా కలుసుకున్నారు.

ఆ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తాం: స్టాలిన్



చెన్నైలో కేజ్రీవాల్, స్టాలిన్, భగవంత్ మాన్

సాక్షి, చెన్నై: ఢిల్లీలో అధికార యంత్రాంగంపై నియంత్రణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ చెప్పారు. బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కేంద్రం కావాలనే సంక్షోభం సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను పని చెయ్యనివ్వకుండా అడ్డుకుంటోందని ఆరోపించారు. ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా వివిధ పార్టీల మద్దతు కూడగడుతున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మన్‌తో కలిసి గురువారం స్టాలిన్‌ను కలుసుకున్నారు. అనంతరం స్టాలిన్ మీడియాతో మాట్లాడుతూ ఆప్ ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులకి గురి చేస్తోందని, ఆ ఆర్డినెన్స్‌ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కేజ్రీవాల్ సర్కార్‌కు మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. అప్రజాస్వామికంగా, సమాఖ్య స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన ఈ ఆర్డినెన్స్‌ను పార్లమెంటులో తిరస్కరిస్తామని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ చెప్పారు. పార్లమెంటులో ఆర్డినెన్స్ పాస్ అవకుండా నిరోధించడం వచ్చే లోక్‌సభ ఎన్నికలకు సెమీఫైనల్ వంటిదని కేజ్రీవాల్ అన్నారు.

గుజరాత్ బీజేపీ ఎమ్మెల్యే సాహసం



స్థానికులతో ఎమ్మెల్యే హీరా సోలంకి

అహ్మదాబాద్: గుజరాత్ బీజేపీ ఎమ్మెల్యే హీరా సోలంకి పెద్ద సాహసమే చేశారు. పాట్వా గ్రామానికి చెందిన నలుగురు యువకులు సముద్రంలో ఈత కొట్టడానికి వెళ్లి అందులో మునిగిపోతూ ఉండడం చూసిన ఆయన ప్రాణాలకు తెగించి తాను కూడా దూకారు. ఎమ్మెల్యే సోలంకి స్వయంగా సముద్రంలో దూకడంతో మరికొందరు కూడా ఆయనకు సాయంగా వెళ్లారు. సముద్రంలో మునిగిపోతున్న నలుగురిలో ముగ్గురి ప్రాణాలు కాపాడారు. మరో యువకుడి ప్రాణాలు దక్కలేదు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఎమ్మెల్యేపై ప్రశంసలు కురుస్తున్నాయి. హీరా కాదు హీరో అంటూ నెటిజన్లు ఆకాశానికెత్తేస్తున్నారు.

కూలిన ఐఏఎఫ్ శిక్షణ విమానం.. పైలట్లకు గాయాలు

సాక్షి, బెంగళూరు: భారత వైమానిక దళాని (ఐఏఎఫ్)కి చెందిన విమానం కుప్పకూలిన ఘటనలో ఇద్దరు పైలట్లు గాయపడ్డారు. కర్ణాటకలోని చామరాజనగర జిల్లా భోగాపుర వద్ద గురువారం ఈ ఘటన జరిగింది. వింగ్ కమాండర్ తేజ్‌పాల్, కో పైలట్ భూమిక బెంగళూరు ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి సూర్యకిరణ్ రకం చిన్న శిక్షణ విమానంలో బయలుదేరారు. తిరిగి వస్తుండగా సాంకేతిక సమస్య తలెత్తి విమానం కుప్పకూలింది. ఇంధనం అంటుకుని కాలిపోయింది. తేజ్‌పాల్, భూమిక ప్యారాచూట్‌ల సాయంతో దూకి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. తేజ్‌పాల్ వెన్నెముకకు గాయమైంది. విమానం బహిరంగ ప్రదేశంలో కూలడంతో ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. సంఘటన ప్రాంతానికి పెద్ద సంఖ్యలో చేరుకున్న ప్రజలను నియంత్రించేందుకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. రెండు రోజుల క్రితం బెళగావి జిల్లా సాంబ్రా ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరిన రెడ్‌బర్డ్ శిక్షణ విమానం వ్యవసాయ క్షేత్రంలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. అందులోని ఇద్దరు పైలట్లు గాయాలతో బయటపడ్డారు.


అనర్హత వేటు.. పెద్ద అవకాశం

రాహుల్ గాంధీ స్పష్టీకరణ

- స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో భారత విద్యార్థులతో భేటీ

స్టాన్‌ఫోర్డ్/సన్నీవేల్: లోక్‌సభ సభ్యుడిగా తనపై అనర్హత వేటు పడుతుందని రాజకీయాల్లోకి వచ్చిన కొత్తలో ఏమాత్రం ఊహించలేదని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. అయినప్పటికీ ప్రజలకు సేవ చేయడానికి వేటు రూపంలో గొప్ప అవకాశం లభించిందని చెప్పారు. అమెరికాలో పర్యటనలో ఉన్న రాహుల్ బుధవారం కాలిఫోర్నియాలోని ప్రతిష్టాత్మక స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో భారతీయ విద్యార్థులతో, భారత సంతతి విద్యావేత్తలతో సమావేశమయ్యారు. వారి ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. తనకు దక్కాల్సిన దానికంటే పెద్ద అవకాశమే దక్కిందని చెప్పారు. రాజకీయాలు ఇలాగే ఉంటాయన్నారు. వాస్తవానికి ఆరు నెలల క్రితమే డ్రామా మొదలైందని, భారత్‌లో విపక్షాలన్నీ ఒత్తిడికి లోనయ్యాయని వివరించారు. తీవ్రంగా పోరాడాల్సి వచ్చిందన్నారు. పాలకులకు ఆర్థిక బలం ఉందని, వ్యవస్థలను గుప్పిట బంధించారని ఆరోపించారు. దేశంలో 'ప్రజాస్వామిక పోరాటం' కోసం చాలా కష్టాలు పడాల్సి వచ్చిందన్నారు. ''అలాంటి సమయంలో భారత్ జోడో యాత్ర చేపట్టాలని నిర్ణయించుకున్నా. ఈ పోరాటం మనందరి పోరాటం. విదేశాల్లోని భారతీయ విద్యార్థులతో సంబంధాలు మెరుగుపర్చుకోవాలని భావిస్తున్నా. అది నా హక్కు'' అని రాహుల్ చెప్పారు. ఎవరి మద్దతు కోసమో తాను విదేశీ పర్యటనలు చేయడం లేదన్నారు. భారత ప్రధానమంత్రి ఇక్కడికి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.

డేటా భద్రతపై నియంత్రణ ఉండాలి
ఆధునిక యుగంలో డేటా అనేది కొత్త బంగారమని(న్యూ గోల్డ్) రాహుల్ గాంధీ అభివర్ణించారు. డేటా భద్రత, రక్షణపై తగిన నియంత్రణలు అవసరమని అభిప్రాయపడ్డారు. పెగాసస్ స్పైవేర్ లాంటి టెక్నాలజీపై తనకు ఎలాంటి ఆందోళన లేదన్నారు. ఒకానొక సమయంలో తన ఐఫోన్‌ను ట్యాప్ చేశారని తాను గుర్తించానని, అప్పుడు 'హలో! మిస్టర్ మోదీ' అని ఫోన్‌లో అన్నానని రాహుల్ చమత్కరించారు. ఆయన బుధవారం అమెరికాలో సిలికాన్ వ్యాలీకి చెందిన స్టార్టప్ కంపెనీల ఔత్సాహిక వ్యాపారవేత్తలతో సమావేశమయ్యారు. డేటా ఇన్ఫర్మేషన్ గోప్యతపై నిబంధనలు విధించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భారత్‌లో మారుమూల పల్లెలోని సామాన్యుడికి కూడా మేలు జరగాలని చెప్పారు. భారత్‌లో ఏదైనా టెక్నాలజీని విస్తరించాలంటే అధికార వికేంద్రీకరణ వ్యవస్థ ఉండాలని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ, దాని నియంత్రణ విషయంలో తనకు ఎదురైన అనుభవాన్ని రాహుల్ గాంధీ వివరించారు. భారత్‌లో డ్రోన్ టెక్నాలజీని ప్రవేశపెట్టడానికి అధికార యంత్రాంగం నుంచి ఎన్నో అవరోధాలు ఎదుర్కోవాల్సి వచ్చిందని పలువురు తనతో చెప్పారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో ప్లగ్ అండ్ ప్లే టెక్ సెంటర్ సీఈఓ సయీద్ అమిదీ, ఫిక్స్‌నిక్స్ స్టార్టప్ వ్యవస్థాపకుడు షాన్ శంకరన్ తదితరులు పాల్గొన్నారు.



స్టాన్‌ఫోర్డ్ వర్సిటీలో ప్రసంగిస్తున్న రాహుల్

సాక్షి కరీంనగర్

శుక్రవారం ౹ 2 ౹ జూన్ ౹ 2023



మోడల్ స్కూళ్లకు డిమాండ్

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కార్పొరేట్ స్థాయిలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన సాగిస్తుండటంతో మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు డిమాండ్ పెరిగింది.

8లో▸



క్వింటాల్ పత్తి రూ.7,150

జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్‌లో గురువారం క్వింటాల్ పత్తిధర రూ.7,150 పలికింది. మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలను కార్యదర్శి గూగులోతు రెడ్డి నాయక్ పర్యవేక్షించారు.

గరిష్టం/కనిష్టం

42.0/28.0

వాతావరణం

వాతావరణం పొడిగా ఉంటుంది. మధ్యాహ్నం ఎండవేడిమి పెరుగుతుంది. ఉక్కపోతగా ఉంటుంది.

న్యూస్‌రీల్

ఆత్మరక్షణకు కరాటే అవసరం



మాట్లాడుతున్న సీపీ సుబ్బారాయుడు

కరీంనగర్‌స్పోర్ట్స్: ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడుతుందని కరీంనగర్ సీపీ సుబ్బారాయుడు అన్నారు. ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలలో కరాటే లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన చిన్నారులకు బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తల్లిదండ్రులు ఆదిశగా ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారుల ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్ వసంత్ కుమార్, కరాటే మాస్టర్ బుర్ర ప్రవీణ్ కుమార్, బుర్ర మానస, సెయింట్ అల్ఫోన్స్ ప్రిన్సిపాల్ టి సంతోష్ రెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులపై 'దశాబ్ది' భారం

- భోజన సౌకర్యం కల్పించాలని అధికారుల ఆదేశం

కరీంనగర్‌రూరల్: ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందన్న చందంగా మారింది సర్పంచుల పరిస్థితి. ఇప్పటికే గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక అప్పుల పాలైన సర్పంచులకు దశాబ్ది ఉత్సవాల నిర్వహణ మరింత భారంగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై తొమ్మిదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం శుక్రవారం నుంచి ఈనెల 22వ తేదీ వరకు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోంది. అయితే ఉత్సవాల్లో భాగంగా ఈనెల 3న రైతు దినోత్సవం, 8న ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాల్లో భాగంగా రైతులు, అధికారులకు భోజన సౌకర్యం కల్పించాలని అధికారులు మౌఖిక ఆదేశాలిచ్చారు. గురువారం కరీంనగర్ మండలంలోని మొగ్దుంపూర్, చామనపల్లి, దుర్శేడ్, నగునూరు గ్రామాల్లోని రైతువేదికల్లో ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు భోజన సౌకర్యంపై స్థానిక సర్పంచులతో చర్చించారు. అయితే ఇప్పటికే కంటివెలుగు కార్యక్రమానికి సంబంధించిన బిల్లులు రాలేదని తెలిపారు. భోజన సౌకర్యం కల్పించడం వీలు కాదని, ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తామని సర్పంచులు చెప్పడంతో అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. రైతుదినోత్సవం రోజు సివిల్‌సప్లయి శాఖ ఆధ్వర్యంలో భోజనసౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. 8న జరిగే ఊరూరా చెరువుల పండుగకు సంబంధించి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వివరించారు.

బోనమెత్తిన నుస్తులాపూర్



తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో బీరప్ప పట్నాల సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనంతో డప్పుచప్పుళ్లు, శివసత్తులు పూనకాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తరలివెళ్లి ప్రత్యేకపూజలు చేశారు. నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచ్ రావుల రమేష్, సంఘం అధ్యక్షుడు కాల్వ నర్సయ్య, దాడి మొండయ్య, తమ్మనివేణి గట్టయ్య, మహేశ్, అనిల్ పాల్గొన్నారు.



మానేరు నదిపై తీగల వంతెన

స్మార్ట్‌సిటీ.. కేబుల్ బ్రిడ్జి

- మురిసిన ఉద్యమ జిల్లా
- ఎంఆర్‌ఎఫ్ ప్రాజెక్టులు
- రోడ్లు, రైలు రవాణా, మౌలిక సదుపాయాలు
- నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

సాక్షి ప్రతినిధి, కరీంనగర్: కరీంనగర్ జిల్లాకు తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక స్థానం ఉంది. సింహగర్జన పేరుతో శంఖారావం ఊదిన జిల్లా రాష్ట్రావిర్భావం తర్వాత అన్నిరంగాల్లో ప్రగతి సాధించింది. మౌలికసదుపాయాలు, రోడ్లు, రవాణా, కొత్తపల్లి– మనోహరాబాద్ రైల్వేలైన్ తదితర ప్రాజెక్టులు దరిచేరాయి. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్, కరీంనగర్ స్మార్ట్‌సిటీగా ఆవిర్భావం, తీగల వంతెన, ఎంఆర్‌ఎఫ్ లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు కొలువుదీరాయి. జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి కొత్త జిల్లాలుగా ఆవిర్భవించాయి. నూతనంగా నాలుగు మెడికల్‌కాలేజీలు, కొత్త కమిషనరేట్లు, ఎస్పీ కార్యాలయాలు అందుబాటులోకి వచ్చాయి. ఐటీ టవర్‌తో సాఫ్ట్‌వేర్ రంగానికి బీజాలు పడ్డాయి.

57 నుంచి 16 మండలాలుగా..

ఒకప్పుడు నిరుద్యోగం, మావోయిజం వంటి సామాజిక సమస్యలతో ముంబై, గల్ఫ్‌దేశాలకు వలసలకు చిరునామాగా మారిన ఉమ్మడి జిల్లా తెలంగాణ రాష్ట్రంగా సిద్ధించాక ప్రత్యేకతను చాటుకుంటోంది. విశాలమైన భూభాగం కలిగినప్పటికీ.. పరిపాలన సౌలభ్యం కోసం కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలుగా ఏర్పడ్డాయి. ఇందులో భాగంగా కొన్ని మండలాలు సిద్దిపేట, హన్మకొండ, భూపాలపల్లిలో విలీనమయ్యాయి. ఒకప్పుడు 57 మండలాలతో ఉన్న జిల్లా పునర్విభజన తర్వాత 16 మండలాలతో మిగిలింది. వరి, పత్తి పంటలు, గ్రానైట్ పరిశ్రమతో వర్ధిల్లుతోంది.

తీగల వంతెన

కరీంనగర్‌కు తీగల వంతెన వచ్చింది. 2018లో రూ.180 కోట్ల అంచనాతో మొదలై.. ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకుంది. నగరానికి పర్యాటక పరంగా కొత్తశోభనివ్వనుంది. పూర్తిగావిదేశీ టెక్నాలజీతో నిర్మించిన ఈ వంతెన తెలంగాణలో రెండోది. నగర ప్రజల ఆహ్లాదంతోపాటు వరంగల్ వెళ్లే వారికి ఈ వంతెన మీదుగా వెళితే 7 కి.మీ దూరం తగ్గనుంది.

ప్రతికూలం: వంతెన నిర్మాణం పూర్తయినా ప్రారంభోత్సవానికి విఘ్నాలు కలుగుతున్నాయి. రిబ్బన్ కటింగ్ ఇప్పటికే మూడుసార్లు వాయిదా పడింది. ఈనెల 17న ప్రారంభిస్తామని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొంటున్నారు.

మానేరు రివర్‌ఫ్రంట్

మానేరు తీరాన్ని గుజరాత్‌లోని సబర్మతి తీరం తరహాలో పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టు మానేరు రివర్‌ఫ్రంట్. రూ.410 కోట్లతో మానేరు తీరం దాదాపు 10 కిలో మీటర్లమేర అభివృద్ధి చేస్తారు. ఈ బడ్జెట్‌లో రూ.310 కోట్లు నీటిపారుదల శాఖ, రూ.100 కోట్లు పర్యాటకశాఖ భరించనున్నాయి. పనులు ప్రారంభమయ్యాయి. తొలిదశ దాదాపు 3.5 కి లో మీటర్ల పనులు పూర్తిచేయనున్నారు. రెండు వైపులా రిటేయినింగ్ వాల్ నిర్మాణం జరుగుతోంది.

ప్రతికూలం: వాస్తవానికి ప్రాజెక్టును ఈఏడాది చివరి నాటికి పూర్తవుతుందని అనుకున్నా.. లక్ష్యం చేరుతుందో లేదో చూడాలి.

రహదారులు

2014కు ముందు జాతీయ రహదారులు ఎరుగని జిల్లాకు ఇటీవల ఎన్‌హెచ్ 563 మంజూరుతో ఆ లోటుతీరింది. ఖమ్మం నుంచి నిజామాబాద్ మధ్యలో నిర్మించే ఈ రహదారి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ మహారాష్ట్ర రాష్ట్రాలను కలుపుతుంది. వరంగల్, కరీంనగర్ సెక్షన్‌లో దాదాపు రూ.2200 కోట్లు, కరీంనగర్ జగిత్యాల సెక్షన్‌లో దాదాపు రూ.1500 కోట్లతో నిర్మించనున్నారు. అది పూర్తయితే మూడు రాష్ట్రాల వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు ఊపు రానుంది.

ప్రతికూలం: ఈ రహదారి నిర్మాణంలో భూసేకరణ పలుచోట్ల వివాదాస్పదంగా మారింది. నిర్వాసితులు కోర్టును ఆశ్రయించడంతో కొన్నిచోట్ల జఠిలంగా మారింది.

కొత్తపల్లి–మనోహరాబాద్ రైలు మార్గం

2016లో సీఎం కేసీఆర్ చొరవతో రూ.1,167 కోట్ల వ్యయంతో చేపట్టిన మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే రూటు ఉమ్మడి జిల్లా రవాణారంగం, జిల్లా అభివృద్ధి పరుగులు పెట్టించేందుకు దోహదపడనుంది. ముఖ్యంగా కరీంనగర్ ప్రజలకు రాజధాని చేరడం సులువవుతుంది.

ప్రతికూలం: వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి మార్గం పూర్తవుతుందని అనుకున్నా.. భూసేకరణ వివాదాల కారణంగా వచ్చే ఏడాది మార్చినాటికి పూర్తయ్యేలా ఉంది.

కలెక్టరేట్: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. రూ.51 కోట్లతో కలెక్టరేట్ నిర్మాణం 2021 డిసెంబర్ 29న ప్రారంభించారు. ఇప్పటికే దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయి. ముఖద్వారం, గార్డెనింగ్, లైటింగ్, అంతర్గత సీసీ రోడ్డు పనులు మిగిలాయి.

ప్రతికూలం: ఏడాదిలోనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించినప్పటికి సాంకేతిక సమస్యలతో జాప్యం జరుగుతోంది.

దళితబంధు

దళితుల సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం సీఎం దళితబంధును హుజూరాబాద్‌లో 2021 ఆగస్టు 16న ప్రారంభించారు. నియోజకవర్గంలో దాదాపు 18,021 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. వీరందరికి రూ.10 లక్షల ఆర్థికసాయం అందించారు.

ప్రతికూలం: పథకం కింద ఎంచుకున్న డెయిరీ ఫామ్‌లు లంపీస్కిన్ వ్యాధి, వాతావరణ కారణాలతో అనుకున్న మేరకు ఫలితాలనివ్వడం లేదు.



స్మార్ట్‌గా..

2017లో కరీంనగర్ స్మార్ట్‌సిటీగా ఎంపికయ్యాక నగరం ముఖచిత్రం మారింది. 2019 ఫిబ్రవరి 25న పనులు మొదలయ్యాయి. దాదాపు రూ.1880 కోట్ల ప్రతిపాదిత అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. ఇప్పటికే చాలాచోట్ల పనులు పూర్తికాగా, మరికొన్నిచోట్ల వేగంగా సాగుతున్నాయి. పనులు పూర్తయిన ప్రాంతాల్లో ఆకర్షణీయమైన వీధిదీపాలు, రహదారులు, ఫుట్‌పాత్‌లతో నగరవీధులు కొత్తశోభను సంతరించుకున్నాయి.

ప్రతికూలం: చాలాచోట్ల ఫుట్‌పాత్‌లు, డ్రైనేజీ పనుల్లో నాణ్యత కొరవడ్డాయి.

మేనిఫెస్టోలో లేకున్నా చేశాం



కరీంనగర్‌కు సీఎం మొదటి నుంచి పెద్దపీటవేస్తూ వస్తున్నారు. తీగల వంతెన, మానేరు రివర్‌ఫ్రంట్, దళితబంధు, రైతుబంధు, కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ (కేసీఆర్) భవనాలు వంటి పథకాలు మేనిఫెస్టోలో లేనే లేవు. అయినా.. సీఎం జిల్లాలో అమలు చేశారు. ప్రత్యేక నిధులు కూడా మంజూరు చేసి అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నారు. – మంత్రి గంగుల కమలాకర్

ఆ...కొడుకెవ్వడు!

- బల్దియాలో ఓ కాంట్రాక్టర్ వీరంగం
- డీఈని ఉద్దేశిస్తూ తిట్లపురాణం
- నాలుగు రోజుల క్రితం ఘటన
- ఆలస్యంగా వెలుగులోకి..

కరీంనగర్ కార్పొరేషన్: 'ఆ...కొడుకెవ్వడు...వాని గురించి నన్ను అడుగుతున్నవా? వాని సంగతి చెబుతా' అంటూ ఓ కాంట్రాక్టర్ కరీంనగర్ నగరపాలకసంస్థ కార్యాలయంలో అధికారులపై వీరంగం సృష్టించిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. సదరు కాంట్రాక్టర్ ఓ డీఈని దూషించిన వ్యవహారం ప్రస్తుతం అధికార వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అత్యంత విశ్వసనీయ వర్గా సమాచారం మేరకు.. నిత్యం కార్యాలయానికి వచ్చే ఓ కాంట్రాక్టర్ షరా మమూలుగానే నాలుగు రోజుల క్రితం నగరపాలకసంస్థ కార్యాలయ మొదటి అంతస్తుకు చేరుకున్నాడు. సమీపంలోనే ఇంజినీరింగ్ అధికారులు విధుల్లో ఉన్నారు. అదే సమయంలో సందర్శకుడు సదరు డీఈ గురించి వాకబు చేశాడు. స్పందించిన కాంట్రాక్టర్ ఆ డీఈని ఉద్దేశిస్తూ తిట్ల పురాణం మొదలు పెట్టాడు. పరుష భాషలో బూతులు తిడుతూ, పెద్దగా అరవడంతో అధికారులు, ఉద్యోగులు ఆందోళనకు గురయ్యారు. ఆ టైంలో సదరు డీఈ కార్యాలయంలో లేనట్లు సమాచారం. కాగా డీఈ స్థాయి అధికారిని నగరపాలకసంస్థ కార్యాలయంలో బూతులు తిట్టడాన్ని అధికారులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఒకవేళ ఆ డీఈ అక్కడే ఉంటే పరిస్థితి చేయిదాటిపోయేదని ఆందోళన చెందుతున్నారు. కాంట్రాక్టర్ వీరంగం సృష్టించిన వ్యవహారాన్ని బల్దియా సిబ్బంది ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

6 నుంచి సదరం క్యాంపులు

కరీంనగర్‌టౌన్: కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో వికలాంగుల కోసం నిర్వహించే సదరం క్యాంపుల షెడ్యూల్‌ను గురువా రం సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణప్రసాద్ రి లీజ్ చేశారు. ఈనెల 6 ఆర్థో, 13న మానసిక రో గులు, 21న కంటి చూపు, 26న వినికిడి, మూగ చెవిటి వికలాంగులకు నిర్ధారణ శిబిరాలు నిర్వహించనున్నారు. అర్హులైన వారు ఈనెల 3న ఉదయం 11.30 గంటల నుంచి మీ కేంద్రంలో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం శిబిరానికి హాజరయ్యే వారు మీసేవలో బుక్ చేసుకున్న రసీదుతో పాటు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో హాజరు కావాలని సూచించారు.

పండుగలా దశాబ్ది ఉత్సవాలు

- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ కర్ణన్



పరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ కర్ణన్, సీపీ సుబ్బరాయుడు

కరీంనగర్: తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ కర్ణన్ సూచించారు. గురువారం పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో ఉత్సవాల ఏర్పాట్లను సీపీ సుబ్బారాయుడుతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఉదయం 08:30కు అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పించి 9గంటలకు పరేడ్‌గ్రౌండ్‌లో బీసీ సంక్షేమ, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. అనంతరం కేబుల్ బ్రిడ్జి పనులు పరిశీలించారు. జూన్ 17న బ్రిడ్జిని ప్రారంభించేలా పనుల్లో వేగం పెంచాలని సూచించారు.

ముస్తాబైన రైతువేదికలు

3న నిర్వహించే రైతు దినోత్సవాన్ని విజయవంతం చేసేలా కరీంనగర్, హుజూరాబాద్, మానకొండూర్, చొప్పదండి నియోజకవర్గాలలోని 76 క్లస్టర్లలో రైతువేదికలను మామిడి తోరణాలు, పూలతో అలంకరించామని కలెక్టర్ కర్ణన్ తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో జూన్ 2వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. జూన్ 3వ తేదిన నిర్వహించనున్న రైతుదినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సర్పంచులు, ప్రత్యేకాధికారులు పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకుని, కార్యక్రమం విజయవంతం చేసేలా కృషి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ జీవీ.శ్యాంప్రసాద్ లాల్, శిక్షణ సంయుక్త కలెక్టర్ నవీన్ నికోలస్, తదితరులు పాల్గొన్నారు.

సబ్ సెంటర్ల పనులు త్వరగా పూర్తిచేయాలి

మన ఊరు–మనబడి, సబ్ సెంటర్ల భవనాల పనులు త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఏఈవోలు, ఎస్ఎంసీ చైర్మన్లతో రివ్యూ నిర్వహించారు. జి ల్లాలో చేపడుతున్న సబ్ సెంటర్లు, పాఠశాలల పునరుద్ధరణ, పెయింటింగ్, లైటింగ్ పనులను పూర్తిచేసి జాతీయ విద్యా దినోత్సవం ఈనెల 20వ తేదీలోగా ప్రారంభానికి సిద్ధం చే యాలన్నారు. ఈనెల 10 నాటికి హెల్త్ సెంటర్ల పనులు పూర్తికావాలన్నారు. సమావేశంలో అదన పు కలెక్టర్ గరిమా అగర్వాల్, డీఈవో జనార్దన్ రావు, డీఎంహెచ్ఓ లలితాదేవి, ఈఈ లు, పబ్లిక్ హెల్త్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కరీంనగర్ ఆస్పత్రికి కాయకల్ప అవార్డు

- హుజూరాబాద్ ఏహెచ్, పీహెచ్‌సీలకు అవార్డులు
- కేంద్ర ప్రభుత్వం నుంచి అందనున్న నగదు పురస్కారం



కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధానాసుపత్రి

కరీంనగర్‌టౌన్: రోగులకు మెరుగైన వైద్యసేవలు, వసతుల కల్పించే ప్రభుత్వాస్పత్రులను ఏటా కేంద్ర ప్రభుత్వం కాయకల్ప పురస్కారాలు అందజేస్తోంది. ఈఏడాది పురస్కారాలను బుధవారం హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ శ్వేతా మహంతి ప్రకటించారు. జిల్లా ఆసుపత్రుల విభాగంలో కరీంనగర్ ప్రభుత్వ ప్రధానాసుపత్రి రాష్ట్రంలో 12వ స్థానాన్ని, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ ఆసుపత్రుల విభాగంలో హుజూరాబాద్ ఏరియా హాస్పిటల్ 23వ స్థానం దక్కించుకున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల విభాగంలో చిగురుమామిడి పీహెచ్‌సీకి బెస్ట్ అవార్డు దక్కింది. ఈ ఆరోగ్య కేంద్రానికి రూ. 2 లక్షల నగదు అందజేయనున్నారు. జిల్లాలోని శంకరపట్నం,కొత్తపల్లి, వీణవంక, రామడుగు, తిమ్మాపూర్, ఇల్లందకుంట పీహెచ్‌సీలు కామెంటేషన్ అవార్డుకు ఎంపికయ్యాయి. వీటికి రూ.50 వేల చొప్పున నగదు అందజేయనున్నారు.

మెరుగైన ప్రతిభ..

అవార్డుల కోసం ఎంపిక చేసేందుకు ప్రత్యేక బృందాలు పలుమార్లు ఆస్పత్రులు, ప్రాథమిక ఆగరోగ్య కేంద్రాలను పరిశీలించాయి. నిర్వహణ, పచ్చదనం, పరిశుభ్రత, ప్రసూతి విభాగాల నిర్వహణ, సేవలను పరిగణలోకి తీసుకున్నాయి. ప్రతిభ కనబరిచిన కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి 72.20 శాతం మార్కులు, హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి 70.1 శాతం మార్కులు వచ్చాయి. కరీంనగర్ హాస్పిటల్‌కు రూ.3 లక్షలు, హుజూరాబాద్ ఆసుపత్రికి రూ.లక్ష నగదు బహుమతి అందనున్నాయి.

బాధ్యత పెరిగింది



అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది. రోగులకు వైద్య సేవలు మెరుగుపరిచాం. మందులు, పరికరాలు అందుబాటులో ఉంచాం. రానున్న రోజుల్లో మొదటి స్థానంలో నిలిచేందుకు కృషిచేస్తాం.
– కృష్ణప్రసాద్, జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్

రేపటి నుంచి బడిబాట

- పాఠశాలల్లో 17 వరకు ప్రత్యేక కార్యక్రమాలు
- విద్యార్థుల నమోదుపై అధికారుల ప్రత్యేక దృష్టి

కరీంనగర్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల నమోదే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా శనివారం నుంచి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభం కానుంది. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కలెక్టర్ ఆర్వీ కర్ణన్ సంబంధిత శాఖ అధికారులకు దిశానిర్దేశనం చేశారు. ఉపాధ్యాయులు ఈనెల 3 నుంచి 17 వరకు రోజుకో కార్యక్రమంతో విద్యార్థులు, తల్లిదండ్రులను కలవనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు, నిష్ణాతులైన ఉపాధ్యాయులతో బోధన, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత దుస్తుల పంపిణీ తదితర సౌకర్యాలు వివరిస్తూ పిల్లలను చేర్పించాలని కోరనున్నారు. మధ్యలో చదువు మానేసిన వారు, బాలకార్మికులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయనున్నారు. ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించడానికి ప్రత్యేక కృషి చేపడుతూనే.. ఐదేళ్లు నిండిన వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోనున్నారు.

కార్యక్రమాలు ఇలా...

- → 3 నుంచి 9వ తేదీ వరకు గ్రామాలు, ఆవాస ప్రాంతాల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమం.
- → 12న 'మన ఊరు మన బడి.. మన బస్తీ మన బడి' కార్యక్రమం. పాఠశాలను మామిడి తోరణాలు, ముగ్గులతో అలంకరించి పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేయడం. తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి సమావేశాన్ని నిర్వహించడం.
- → 13న తొలిమెట్టు కార్యక్రమంపై తల్లిదండ్రులకు అవగాహన. తరగతులు, సబ్జెక్టులవారీగా అభ్యాసన ఫలితాలపై పోస్టర్ల ప్రదర్శన, విద్యార్థుల స్థాయిని తల్లిదండ్రులకు వివరించడం.
- → 14న విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం చేపట్టాలి. ప్రజాప్రతినిధులను ఆహ్వానించి బాలసభలు నిర్వహించి సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలి. పాఠశాలస్థాయి పిల్లల కమిటీలు, క్లబ్‌లు ఏర్పాటుచేయాలి. బోధనాభ్యసన సామగ్రితో ప్రదర్శన ఉంటుంది.
- → 15న ప్రత్యేక అవసరాల పిల్లల నమోదుపై దృష్టిపెట్టాలి. గ్రామాల్లో వివిధ వైకల్యాలతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి పాఠశాలలు, భవిత కేంద్రాల్లో చేర్పించాలి.
- → 16న ఆంగ్ల మాధ్యమతరగతుల నిర్వహణపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన.
- → 17న బాలికావిద్య ప్రాముఖ్యత, ఉన్నత చదువుల ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలి. పదో తరగతి, ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులను ఆహ్వానించి తర్వాత ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సౌకర్యాలపై అవగాహన.



గంగాధర మండలం ఒద్యారంలో ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ప్రచారానికి సన్నాహాలు...

కొన్నేళ్లుగా 'బడిబాట' కార్యక్రమం చేపడుతున్నా.. ఆశించిన మేరకు ఫలితాలు రాలేదు. తెలంగాణ ప్రభుత్వం ఈసారి 'మన ఊరు మనబడి, మన బస్తీ మనబడి' కార్యక్రమం ద్వారా పాఠశాలలను బలోపేతం చేయడం, మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టింది. జిల్లా వ్యాప్తంగా 230 పాఠశాలల్లో మొదటి విడతగా కార్పొరేట్ స్థాయి సదుపాయాలు కల్పించి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేస్తున్నారు. డిజిటల్ క్లాస్‌ల బోధన, పాఠశాలల సుందరీకరణ పనులను ఎస్ఎంసీ కమిటీల ద్వారా పూర్తి చేసేందుకు యంత్రాంగం ప్రత్యేక దృష్టిసారించింది.

ఏర్పాట్లు చేశాం



జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే కలెక్టర్ ద్వారా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు దిశానిర్దేశనం చేశాం. పిల్లల విద్యాభ్యున్నతి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పెద్దఎత్తున అవగాహన కల్పించేందుకు కార్యాచరణ రెడీచేశాం. – జనార్దన్‌రావు, డీఈవో

క్లుప్తంగా

కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు


గాయపడిన బాలుడు

ఇల్లందకుంట(హుజూరాబాద్‌): మండలంలోని రాచపల్లి గ్రామంలో వీధికుక్కల దాడిలో ఆరేళ్ల బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన చెరుకు కేశవరెడ్డి కుమారుడు ఆరుష్‌రెడ్డి గురువారం సాయంత్రం ఇంటి వద్ద ఆడుకుంటున్నాడు. వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో బాలుడి చేయి, భుజంపై గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చిన్నారిని రక్షించి, జమ్మికుంటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సుల్తానాబాద్‌రూరల్‌(పెద్దపల్లి): సుల్తానాబాద్‌ మండలంలోని కాట్నపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్సై విజేందర్‌ కథనం ప్రకారం.. రెబ్బల్‌దేవ్‌పల్లి చెందిన సాయిరాం గురువారం బైక్‌పై కరీంనగర్‌ వెళ్తున్నాడు. కాట్నపల్లి శివారులో వెనుక నుంచి బైక్‌పై వస్తున్న జూలపల్లి మండలం తెలుకుంటకు చెందిన రామస్వామి ఢీకొట్టాడు. ఈ సంఘటనలో ఇద్దరూ గాయపడ్డారు. కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఉరేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

ధర్మారం: మండలంలోని నందిమేడారం గ్రామానికి చెందిన ఆరవేని మల్లయ్య (70) అనారోగ్యంతో గురువారం ఉదయం గ్రామ శివారులోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై శ్రీనివాస్‌ తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మందులు వాడుతున్నా నయం కాకపోవటంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడి కుమారుడు కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లారీ ఢీకొని ఆర్‌ఎంపీ దుర్మరణం

- ఒకరికి గాయాలు


రామస్వామి (ఫైల్‌)

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి పట్టణ శివారులోని బంధంపల్లి వద్ద లారీ ఢీకొన్న ఘటనలో ఆర్‌ఎంపీ జక్కుల రామస్వామి(54) మృతిచెందగా ఒకరికి గాయాలయ్యాయి. ఎస్సై మహేందర్‌ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి మండలంలోని శాంతినగర్‌కు చెందిన రామస్వామి పాలకుర్తి మండలంలోని కొత్తపల్లిలో ఆర్‌ఎంపీగా చేస్తున్నాడు. నిత్యం కొత్తపల్లికి బైక్‌పై వెళ్లి వస్తుంటాడు. రోజు మాదిరిగానే గురువారం ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో లారీ వేగంగా వచ్చి, ద్విచక్ర వాహనాన్ని, ఓ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన మృతిచెందగా ఆటోలో ప్రయాణిస్తున్న పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేటకు చెందిన పిడుగు సతీశ్‌కు గాయాలయ్యాయి. రామస్వామి రెండు నిమిషాలైతే ఇల్లు చేరేవాడని, ఇంతలోనే ఘోరం జరిగిందని స్థానికులు కన్నీరు పెట్టుకున్నారు. మృతుడికి ముగ్గురు కూతుళ్లు కాగా రెండో అమ్మాయి పెళ్లి, నెల రోజుల క్రితమే జరిగిందని తెలిపారు. భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్‌

WANTED

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైమ్‌/ఫుల్‌టైమ్‌ పోస్టల్‌ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్‌. ఫ్రీ బుక్‌లెట్‌ కొరకు 8341371684 [G-786366]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్‌ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌ / డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classifieds, Advertisements Contact:
9951602933
9951602824

మోడల్‌ స్కూళ్లకు డిమాండ్‌

- పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో రాష్ట్రస్థాయి ఫలితాలే కారణం
- జిల్లాలో 11 పాఠశాలలు
- ఈ ఏడాది 1,260 సీట్లకు గాను 2,600 మంది విద్యార్థుల దరఖాస్తు



వీణవంక మోడల్‌ స్కూల్‌

వీణవంక(హుజూరాబాద్‌): ప్రైవేట్‌ పాఠశాలలకు దీటుగా కార్పొరేట్‌ స్థాయిలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన సాగిస్తుండటంతో మోడల్‌ స్కూళ్లలో ప్రవేశాలకు డిమాండ్‌ పెరిగింది. కొన్ని పాఠశాలల్లో సీటు లభించడం కష్టంగా మారింది. జిల్లా, రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాలు సాధిస్తుండటం వల్లే విద్యార్థులు ఈ విద్యాలయాలను ఎంచుకుంటున్నారు. ఇటీవల వెల్లడించిన పదోతరగతి, ఇంటర్మీడియట్‌ ఫలితాల్లో వీటిల్లో చదివిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సత్తాచాటారు.

6వ తరగతి నుంచి ఇంటర్‌ వరకు..

కరీంనగర్‌ జిల్లాలో 11 మోడల్‌ స్కూళ్లు ఉండగా 6,600 మంది విద్యార్థులు 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్‌ వరకు విద్యనభ్యసిస్తున్నారు. హాస్టల్‌ వసతితోపాటు నాణ్యమైన విద్య, పోటీ పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ, అధునాతన ల్యాబ్‌, అన్ని మౌలిక వసతులు ఈ పాఠశాలల్లో ఉన్నాయి. ఈ నెల 12న వేసవి సెలవుల అనంతరం పునఃప్రారంభం కానున్నాయి.

2013లో ప్రారంభించిన కేంద్రం..

ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా నిరుపేద విద్యార్థులకు ఆంగ్లమాధ్యమంలో విద్యనందించడానికి 2013లో కేంద్ర ప్రభుత్వం మోడల్‌ స్కూళ్లను ప్రారంభించింది. అప్పటినుంచి ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ప్రతీ తరగతిలో 100 సీట్ల చొప్పున ఇంటర్‌ విద్యార్థులను కలుపుకొని ఒక్కో పాఠశాలలో 600 మందికి అవకాశం కల్పించారు. ఈ విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు జిల్లా వ్యాప్తంగా 1,260 సీట్లు ఖాళీ ఉండగా 2,600 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీణవంక, తిమ్మాపూర్‌, చొప్పదండి తదితర మండలాల్లోని విద్యాలయాల్లో సీట్లు దొరకడం కష్టమవుతోంది.

నీట్‌, ఎంసెట్‌, జేఈఈకి ప్రాధాన్యం..

కార్పొరేట్‌ పాఠశాలలు, కళాశాలల్లో మాత్రమే జేఈఈ మెయిన్స్‌, ఎంసెట్‌, నీట్‌, ఐఐటీ వంటి కోర్సులకు ప్రాధాన్యత ఇస్తారు. కానీ వీణవంక మండలంలోని ఘన్ముక్కుల తదితర మోడల్‌ స్కూళ్లలో మూడేళ్లుగా విద్యార్థులకు ఈ కోర్సులను అందిస్తున్నారు. 6వ తరగతి నుంచే ఐఐటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ పాఠశాలలో పీహెచ్‌డీ చేసిన ఉపాధ్యాయులు ఉండటం విద్యార్థులకు కలిసొచ్చింది. 6వ తరగతిలో 100 సీట్లకు గాను 256 దరఖాస్తులు వచ్చాయి. ఎనిమిదేళ్లుగా పదోతరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు.

కరపత్రాలు ముద్రించి, ప్రచారం..

కార్పొరేట్‌ పాఠశాలలు మాత్రమే కరపత్రాలు ముద్రించి, గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తుంటాయి. కానీ మోడల్‌ స్కూల్‌ ఉపాధ్యాయులు కూడా కరపత్రాలను ముద్రించి, ఇంటింటికీ వెళ్లి, పాఠశాలల్లో విద్యాబోధనపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో మోడల్‌ స్కూళ్లపై ఆదరణ పెరుగుతోందని చెబుతున్నారు.

సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

ఏటా మోడల్‌ స్కూళ్ల విద్యార్థులు పదో తరగతిలో అత్యుత్తమ జీపీఏ సాధిస్తున్నారు. చాలామంది జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికవుతున్నారు. విశాలమైన వాతావరణంలో పక్కా భవనాలు, హాస్టల్‌ వసతి, పూర్తిస్థాయి సిబ్బంది, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పాఠశాలలు పకడ్బందీగా నడుస్తున్నాయి. అలాగే వొకేషనల్‌ కోర్సులు కూడా అందిస్తున్నారు. రూ.22 లక్షలతో ఇటీవల కొత్తగా అటల్‌ టింకరింగ్‌ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు.

దరఖాస్తులు భారీగా వచ్చాయి



మోడల్‌ స్కూళ్లలో ఖాళీగా ఉన్న సీట్ల కంటే ఈసారి దరఖాస్తులు భారీగా వచ్చాయి. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. మౌలిక వసతులు, మెరుగైన ఫలితాలపై గ్రామాల్లో ఉపాధ్యాయులతో కలిసి ప్రచారం చేస్తున్నాం. దీంతో ప్రవేశాలకు డిమాండ్‌ పెరిగింది.

– డాక్టర్‌ వేణుగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్‌, వీణవంక మోడల్‌ స్కూల్‌

పేద కుటుంబానికి ఇంటి నిర్మాణం

- సొంత ఖర్చులతో నిర్మించిన రామగుండం తహసీల్దార్‌


ఇంటిని ప్రారంభించిన తహసీల్దార్‌ జాహెద్‌పాషా

రామగుండం: పట్టణంలోని ఎస్టీ కాలనీలో ఓ నిరుపేద కుటుంబానికి తహసీల్దార్‌ జాహెద్‌పాషా తన సొంత ఖర్చులతో ఇంటిని నిర్మించి, మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఎస్టీ కాలనీకి చెందిన ధరావత్‌ లచ్చమ్మది పేద కుటుంబం. ఆమె కుమారుడు, కోడలు మృతిచెందగా మనవడు, మనవరాలితో పూరి గుడిసె ఉంది. ఇటీవలి అకాల వర్షాలకు అది కూలిపోయింది. దీంతో వారు తలదాచుకునేందుకు నీడ కరువైంది. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్‌ సంగీత వారికి ఇంటిని నిర్మించి, ఇవ్వాలని రామగుండం తహసీల్దార్‌ జాహెద్‌పాషాకు సూచించారు. ఆయన తన సొంత ఖర్చులతో గుడిసె స్థానంలో అన్ని సౌకర్యాలతో కూడిన ఇల్లు నిర్మించి, గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌ కన్నూరి సతీశ్‌కుమార్‌, స్వచ్ఛంద సంఘాల సలహాదారు దయానంద్‌ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ఇది పట్టా భూమే.. కాదు శిఖం


ట్రాక్టర్లతో దున్నిన భూమి


బైఠాయించిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

- ట్రాక్టర్లతో దున్నించిన కరీంనగర్‌వాసులు
- అక్కడే బైఠాయించిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు
- మానకొండూర్‌ చెరువు వద్ద ఘటన

మానకొండూర్‌: స్థానిక పెద్ద చెరువు పైభాగంలో ఉన్న భూమికి తాము పట్టా కలిగి ఉన్నామని కరీంనగర్‌కు చెందిన కొందరు ట్రాక్టర్లతో గురువారం దున్నారు. ఆర్‌ఐ జయలక్ష్మి, పోలీసు సిబ్బంది అడ్డుకొని, అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ భూమి పట్టాభూమి అంటూ పట్టాదారు చెబుతుండగా శిఖం భూమి అని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు అంటున్నారు. చివరకు దున్నిన భూమిలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు టెంట్‌ వేసి, బైఠాయించారు. వివరాల్లోకి వెళ్తే.. మానకొండూర్‌ పెద్ద చెరువును ప్రభుత్వం మినీ ట్యాంకుబండ్‌గా మార్చాలని భావించింది. దీనికిగాను 2016లో రూ.5.69 లక్షలు కేటాయించింది. చెరువు కట్టను అభివృద్ధి చేయడంతోపాటు, చెరువు శిఖంలో చిల్డ్రన్స్‌ పార్కు కోసం మూడెకరాల పైచిలుకు స్థలంలో వందలాది క్యూబిక్‌ మీటర్ల చెరువు మట్టిని పోసి, చదును చేశారు. గతేడాది గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో క్రీడాప్రాంగణం ఏర్పాటైంది. కాగా కరీంనగర్‌కు చెందిన మంత్రి సతీశ్‌, సుందరమ్మ, జయమ్మ, నాగరాజు, మహిపాల్‌, ఉమాదేవిలు ఈ భూమి తమదేనంటున్నారు. 1274/2, 1274/3, 1274/4 సర్వే నంబర్లలో 9.39 గుంటల భూమిని ఇదే గ్రామానికి చెందిన బొప్పు నర్సయ్య నుంచి 1987లో కొనుగోలు చేశామని, పట్టాదారు పాసుపుస్తకాలతోపాటు, రైతు బంధు, రైతుబీమా పొందుతున్నామని తెలిపారు. 2.34 గుంటల భూమిపై వివాదం ఉండగా హైకోర్టును ఆశ్రయించామని, కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. అందుకే భూమిని దున్నడానికి వచ్చినట్లు తెలిపారు. అధికారులు తహసీల్దార్‌ లక్ష్మారెడ్డికి సమాచారం అందించారు. ఆయన అక్కడికి వచ్చి, పట్టాదారులమని చెప్పుకుంటున్న వారి వద్ద ఉన్న పత్రాలను పరిశీలించారు. 15.06.23 వరకు దీనిపై కోర్టు స్టేటస్‌కో ఉన్నందున అప్పటివరకు ఆగాలని సూచించారు. సీఐ రాజ్‌కుమార్‌ వచ్చి, భూమి దున్నిన వ్యక్తులతో మాట్లాడారు. ఈ స్థలం శిఖం భూమి అని జెడ్పీటీసీ సభ్యుడు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్‌, సర్పంచ్‌ రొడ్డ పృథ్వీరాజ్‌ పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

- 5న కరీంనగర్‌లో మహాసభకు రండి
- ఎమ్మార్పీఎస్‌ జిల్లా కన్వీనర్‌ బెజ్జంకి అనిల్‌

కరీంనగర్‌: ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్‌ జిల్లా కన్వీనర్‌ బెజ్జంకి అనిల్‌, ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ఇంజం వెంకటస్వామిలు డిమాండ్‌ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఈ నెల 5న ఉమ్మడి కరీంనగర్‌ జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని, మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి, విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు గురువారం కరీంనగర్‌లోని కోర్టు చౌరస్తాలో గల అంబేడ్కర్‌ విగ్రహం వద్ద సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తూ వచ్చిన బీజేపీ కర్ణాటక ఎన్నికల సందర్భంగా ఆ రాష్ట్రంలో వర్గీకరణకు తీర్మానం చేయడం, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌ షా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతపై సానుకూల ప్రకటన చేయడం శుభపరిణామని అన్నారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా రూట్‌ మ్యాప్‌ ప్రకటించాలని డిమాండ్‌ చేశారు. ప్రస్తుతం దేశంలో ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికి అనుకూలమైన వాతావరణం ఉందన్నారు. అందుకోసమే ఊరూరా మాదిగలను కదిలించడానికి ఉమ్మడి జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. కలెక్టరేట్‌ ఎదుట ఉన్న రెవెన్యూ గార్డెన్‌లో జరిపే సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్‌ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరవుతారని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్‌, ఎమ్మెస్పీ నాయకులు ఆవునూరి ప్రభాకర్‌, అంబల రాజేందర్‌, చిలుముల రాజయ్య, ఖానాపూర్‌ లక్ష్మణ్‌, రుద్రారం రాంచందర్‌, తుంగ ఆంజనేయులు, చెంచాల నవీన్‌, కనకం అంజయ్య, తడగొండ శంకర్‌, దేవునూరి రవీందర్‌, తిరుమలేష్‌ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్ల సేవలో ఎంపీ, డీసీసీ అధ్యక్షుడు


ఎల్లమ్మతల్లికి పూజలు చేస్తున్న ఎంపీ సంజయ్‌


పెద్దమ్మతల్లి సేవలో డీసీసీ అధ్యక్షుడు సత్యనారాయణ

గన్నేరువరం(మానకొండూర్‌): మండలంలోని మైలారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌, నాయకులు సొల్లు అజయ్‌వర్మ, నగునూరి శంకర్‌లు గురువారం అమ్మవారిని దర్శించుకున్నారు. గునుకుల కొండాపూర్‌ గ్రామంలో పెద్దమ్మ తల్లిని దర్శించుకొని, పూజలు చేశారు. అలాగే డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు.

రైతువేదికలు.. ఇక ప్రజావేదికలు

- వ్యవసాయ శాఖ కీలక నిర్ణయం
- అన్ని ప్రభుత్వ శాఖల సమావేశాలు నిర్వహించుకునేందుకు అవకాశం
- జిల్లాలో 76 వేదికలు


మొగ్దుంపూర్‌ రైతువేదిక

కరీంనగర్‌రూరల్‌: రైతువేదికలు ఇకనుంచి ప్రజావేదికలుగా మారనున్నాయి. వీటిల్లో రైతులకు సంబంధించిన సమావేశాలు, కార్యక్రమాలే కాకుండా అన్ని ప్రభుత్వ శాఖల సమావేశాలు నిర్వహించుకునేందుకు అవకాశం కల్పిస్తూ వ్యవసాయశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కేవలం వ్యవసాయశాఖ సమావేశాలు, రైతులకు అవగాహన కార్యక్రమాలకు రైతువేదికలను రెండు, మూడు నెలలకోసారి ఉపయోగించడంతో నిరుపయోగంగా మారాయి. తాజాగా వ్యవసాయశాఖ తీసుకున్న నిర్ణయంతో అన్ని ప్రభుత్వ శాఖల సమావేశాలు, కార్యక్రమాలు జరగనున్నాయి. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 3 నుంచి రైతు దినోత్సవం పేరిట రైతుల వేదికలను అలంకరించనున్నారు.

ఒక్కోదానికి రూ.24 లక్షలు..

రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాగు విధానంపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వ రైతువేదికల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మూడేళ్ల క్రితం కరీంనగర్‌ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ నిధులు రూ.13.20 కోట్లతో 74 రైతు వేదికలు, కరీంనగర్‌ మండలంలోని మొగ్దుంపూర్‌, కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లిలో మంత్రి గంగుల కమలాకర్‌ తన సొంత నిధులతో రెండు రైతువేదికలు నిర్మించారు. ఒక్కోదానికి రూ.24 లక్షలు ఖర్చు చేశారు. గతేడాది నవంబర్‌లో వాటి నిర్వహణకు ప్రభుత్వం రూ.34 లక్షలు మంజూరు చేసింది.

ఉత్తర్వులు వచ్చాయి...

రైతువేదికల్లో ఇతర ప్రభుత్వ శాఖల కార్యక్రమాలను నిర్వహించేందుకు వీలుగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా శాఖలకు సంబంధించిన సమావేశాలు, కార్యక్రమాల వివరాలను ముందుగా తెలిపినట్లయితే రైతువేదికను ఉపయోగించుకునేందుకు అవకాశమివ్వడం జరుగుతోంది. ప్రభుత్వ కార్యక్రమాలతో రైతువేదికలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తాయి. – బి.సత్యం, కరీంనగర్‌ మండల వ్యవసాయాధికారి

ఆర్జీ–2లో ఆవిర్భావ వేడుకలు లేనట్లేనా?

గోదావరిఖని: ఆర్జీ–2 ఏరియాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఈసారి లేనట్టే కనిపిస్తున్నాయి. రామగుండం రీజియన్‌లో మూడు ఏరియాలు ఉండగా.. ఆర్జీ–2లో మాత్రం వేడుకలను సంస్థ రద్దు చేసినట్లు సమాచారం. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కోసం సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11ఏరియాలకు రూ.3లక్షల చొప్పున యాజమాన్యం కేటాయించింది. అన్ని డిపార్ట్‌మెంట్లను అనుసంధానం చేసుకుని వేడుకలు నిర్వహించాలని సూచించింది. ఇందులో భాగంగా ఈనెల 2నుండి 5వరకు ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించాలని నిర్ణయించారు. ప్రధాన ఉత్సవాన్ని సింగరేణిలోని ఆయా స్టేడియాల్లో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే రెండు ఏరియాలకు ఒకే ఎమ్మెల్యే ఉండటంతో ఆర్జీ–2లో వేడుకలు రద్దు చేసినట్లు తెలుస్తోంది. ఆర్జీ–2 జీఎం ఎ.మనోహర్‌ను ఆర్జీ–3 ఏరియా ఉత్సవాలకు అదనపు ఇన్‌చార్జిగా నియమించారు. ప్రస్తుతం అక్కడ ఉన్న జీఎం ఉద్యోగ విరమణ పొందడం, ఇక్కడ వేడుకలు లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కార్మికులు

ఆవిర్భావ వేడుకలు ఆర్జీ–2లో రద్దు చేయడంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొమ్మిదేళ్లుగా లేని నిబంధన ఇప్పుడు ఎందుకొచ్చిందని ప్రశ్నిస్తున్నారు. సుమారు 3,700మంది పర్మినెంట్‌ ఉద్యోగులు, 2వేలకు పైగా కాంట్రాక్టు ఉద్యోగులు నివాసముంటున్న ఏరియాలో వేడుకలు రద్దు చేయడంపై నిరసన వ్యక్తమవుతోంది. గుర్తింపు సంఘం చేతకాని తనం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు.

ఆర్జీ–2 ఏరియాలో 101 శాతం..


మాట్లాడుతున్న జీఎం అబ్దుల్‌ సలీం

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్‌–2లో 101శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఎస్‌ఓటూ జీఎం అబ్దుల్‌సలీం తెలిపారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మేనెలలో 7.76లక్షల టన్నుల లక్ష్యానికి 7.86లక్షల టన్నులు 101శాతంగా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 49.95లక్షల క్యూబిక్‌ మీటర్ల, ఓబీ వెలికితీతకుగాను 51.74లక్షల క్యూబిక్‌ మీటర్ల ఓబీ తొలగించి 104శాతం సాధించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ప్రాజెక్టు అధికారి మధుసూదన్‌, ఏరియా ఇంజినీర్‌ రాధాక్రిష్ణారావు, రక్షణ అధికారి రవీందర్‌ పాల్గొన్నారు.

ఆర్జీ–3 ఏరియాలో 88 శాతం బొగ్గు ఉత్పత్తి


ఉత్పత్తి వివరాలు తెలుపుతున్న ఏపీఏ జీఎం

కమాన్‌పూర్‌(మంథని):ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలో మే నెలలో 88 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం కె.వెంకటేశ్వర్లు తెలిపారు. తన కార్యాలయంలో గురువారం బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఓసీపీ–1లో 2.6 లక్షల టన్నులకు 2.77టన్నులు సాధించి 107 శాతం, ఓసీపీ–2 1.9 టన్నులకు 1.18 టన్నులతో 62 శాతం సాధించిందన్నారు. ఆర్జీ–3 ఏరియా 3.94 టన్నుల ఉత్పత్తి సాధించి 88 శాతం నమోదు చేసిందన్నారు. సీహెచ్‌పీ, రోడ్డు ద్వారా 6.49 లక్షల టన్నులు రవాణా చేసినట్లు పేర్కొన్నారు. ఆర్జీ–3 డివిజన్‌ నుంచి 29.52 లక్షల క్యూబిక్‌ మీటర్ల మట్టి తొలగించినట్లు తెలిపారు. 107 శాతం బొగ్గు ఉత్పత్తి చేసిన ఓసీపీ–1 ఉద్యోగులను అభినందించారు. కొద్ది రోజుల్లోనే 10వ గని ఓసీపీ–1 కలిసిపోతుందన్నారు. అడ్రియాల ప్రాజెక్టులో కేవీటి, వాటర్‌, రూఫ్‌ సమస్యల వలన ఉత్పత్తి లక్ష్య సాధనలో వెనుకంజలో ఉన్నామని తెలిపారు. సమావేశంలో అధికారులు రాధాకృష్ణ, శ్రీనివాసులు, నరేందర్‌, రఘుపతి, చంద్రశేఖర్‌, విలాస్‌ శ్రీనివాస్‌ పొద్దార్‌, లక్ష్మీనారాయణ, ఐలయ్య, కళ్యాణచక్రవర్తి, రవీందర్‌రెడ్డి, మారుతిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభ



గ్రామసభలో పాల్గొన్న అధికారులు

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం బహాదూర్‌ఖాన్‌పేటలో గురువారం ప్రభుత్వభూమిలో నివేశన స్థలాల మంజూరుకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభ నిర్వహించారు. ఇళ్లస్థలాల కోసం 11మంది దరఖాస్తు చేసుకోగా గ్రామసభలో విచారణ చేసి ఇద్దరికి ఇళ్లు ఉన్నట్లు గుర్తించి అనర్హులుగా ప్రకటించారు. మిగిలిన 9 మందికి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నివేశన స్థలాల పట్టాలను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ కన్నం నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పెట్ల భూమయ్య, ఆర్‌ఐ రజనీకాంత్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఐటీయూ జెండావిష్కరణ



జెండా ఎగురవేసిన నాయకులు

కరీంనగర్‌రూరల్: ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం బొమ్మకల్ బైపాస్‌లో సీఐటీయూ జెండాను ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యజమానులు, రవాణారంగ కార్మికులకు నష్టం కలిగించే 2019 మోటారు వాహన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల ఉత్తర్వు 25 గెజిట్ చేసి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎంకే ఆరీఫ్, మొయినొద్దీన్, రవీందర్, శ్రీనివాస్, సుభానీ, అమీర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి



బుచ్చిరెడ్డిని సన్మానిస్తున్న పాఠశాల బృందం

సప్తగిరికాలనీ: ఉపాధ్యాయులందరూ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని సప్తగిరికాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గొట్టె ప్రమోద అన్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన బడిబాట ప్రణాళిక సమావేశంలో మాట్లాడారు. బడిబాట కార్యక్రమంలో బడి పిల్లల ప్రవేశాలకు ప్రతిరోజూ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న కార్పొరేటర్ బుచ్చిరెడ్డిని పాఠశాల బృందం శాలువాతో సత్కరించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణరావు, శ్రీనివాస్, గీత, శంకరయ్య, నంది శ్రీనివాస్, మంజుల, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

సీతారామ పట్టాభిషేక వార్షికోత్సవాలు



నగరంలోని వేద భవనంలో వికాస తరంగిణి, జెట్ ఆధ్వర్యంలో సీతారామ పట్టాభిషేక నాల్గో వార్షికోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. విష్ణుసహస్రనామ పారాయణం, మత్తికా సేకరణ, అంకురార్పణ, రక్షాబంధనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో వికాస తరంగిణి జిల్లా అధ్యక్షుడు కె.గౌతమరావు, కార్యదర్శి యాద కిషన్, రవీందర్‌రావు, సభ్యులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.
- కరీంనగర్ కల్చరల్

చిత్ర కథ

చెత్తకు నిప్పు.. బోర్‌కు ముప్పు



నగరంలోని గోదాంగడ్డ వద్ద తాగునీటి కోసం వేసిన బోర్‌వెల్ మరమ్మతుకు నోచుకోక పని చేయడం లేదు. దీంతో ఆ ప్రాంత ప్రజలు దాని చుట్టూ చెత్త వేశారు. చెత్తను తగలబెట్టడంతో బోర్‌వెల్ కూడా కాలింది. అయితే బోర్‌వెల్‌ను మరమ్మతు చేసి నీరు వచ్చేలా చేస్తే బాగుండేదని స్థానికులు పేర్కొంటున్నారు.
- సాక్షి ఫొటోగ్రాఫర్, కరీంనగర్

దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన



చామనపల్లి రైతువేదికలో చర్చిస్తున్న ఎంపీపీ, తహసీల్దార్ తదితరులు

కరీంనగర్‌రూరల్: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లను గురువారం ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, ఎంపీడీవో సీహెచ్.జగన్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కన్నం నారాయణ, మండల వ్యవసాయాధికారి బి.సత్యం పరిశీలించారు. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 3న కరీంనగర్ మండలంలోని మొగ్దుంపూర్, నగునూరు, చామనపల్లి, దుర్శేడ్ రైతువేదికల్లో రైతు దినోత్సవం నిర్వహిస్తున్నారు. గురువారం ఆయా రైతువేదికలను పరిశీలించిన అధికారులు చామనపల్లిలో సమావేశమయ్యారు. క్లస్టర్ పరిధిలోని రైతులందరిని సమీకరించి సమావేశానికి హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత ఏఈవోలు, స్థానిక ప్రజాప్రతినిధులపై ఉందని ఎంపీపీ లక్ష్మయ్య అన్నారు. దశాబ్ది ఉత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచులు జక్కం నర్సయ్య, దబ్బెట రమణారెడ్డి, ఆర్‌ఐ రజనీకాంత్, ఏఈవోలు రాకేశ్, స్వర్ణలత, నాయకులు అంజిరెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

రామడుగు: రాష్ట్రప్రభుత్వం రైతును రాజుగా చేయడమే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. మండలంలోని వెలిచాల గ్రామంలో రైతువేదిక, రామడుగులో ఆరోగ్యఉపకేంద్రం, సీసీ రోడ్డు పనులను గురువారం ప్రారంభించి మాట్లాడారు. గ త ప్రభుత్వాలు వ్యవసాయం దండుగంటే నేడు రాష్ట్రప్రభుత్వం పండుగలా మార్చిందన్నారు. ప్రభు త్వం రైతుల కోసం ఏర్పాటుచేసిన రైతు వేదికలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రామడుగు, కొక్కెరకుంట సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, ఒంటెల మురళీకృష్ణారెడ్డి, గో పాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తి రుపతి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, తవు టు మురళీ, జిల్లా రైతుబంధు కమిటీ సభ్యులు వీర్ల సంజీవరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మండల రైతుబంధు కమిటీ కోర్డినేటర్ జూపాక కరుణాకర్, సర్పంచ్ పంజాల ప్రమీల, మ ండల ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు ఎడవెల్లి నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

గంగాధర: అనారోగ్యంతో బాధపడే వారికి వైద్యఖర్చుల నిమిత్తం ఎల్‌వోసీ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని వెంకటాయిపల్లికి చెందిన నందగిరి మధుసూద న్‌రెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.లక్ష విలువైన ఎల్‌వోసీ కాపీని గురువారం అందించారు. నిరుపేద కుటుంబాలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సపొందడాని కి సీఎంఆర్‌ఎఫ్ నుంచి నిధులు మంజూరు చేయించి ఆర్థికంగా అండగా నిలుస్తున్నామన్నారు.

లక్ష్యంపై గురి

- అర్చరీ శిక్షణలో ఉత్సాహంగా చిన్నారులు
- గురిచూసి కొట్టడమే లక్ష్యమంటున్న పలువురు

కరీంనగర్‌స్పోర్ట్స్: చాలా మంది గురి చూసి కొట్టాలంటారు.. కానీ అది సాధ్యం కాదు. ఎంతో సాధన చేస్తే కానీ లక్ష్యాన్ని చేరుకోలేరనేది అక్షర సత్యం. పురాతన కాలంలో విల్లు ఎక్కు పెట్టి బాణాలను సంధించే వారు. నాటి కాలం నుంచి వచ్చిన దానినే నేడు అర్చరీ క్రీడగా ప్రస్తుతం ప్రపంచం మొత్తం ఒక వెలుగు వెలుగుతోంది. అర్చరీ (విలువిద్య) క్రీడలో మన దేశ క్రీడాకారులు ప్రపంచస్థాయిలో పతకాలు కొడుతున్నారు. వారి స్ఫూర్తితో పలువురు చిన్నారులు సైతం అర్చరీపై ఆసక్తిని పెంచుకొని వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నారు. తాము సైతం విల్లు(బౌ)ను ఎక్కు పెట్టి బాణా (ఆరోస్)లను సంధించి పతకాలు కొట్టేందుకు ఆరాటపడుతున్నారు. కరీంనగర్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో భాగంగా అర్చరీలో ఇస్తున్న శిక్షణకు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరవుతున్నారు. శిక్షణలో పాల్గొంటున్న పలువురు చిన్నారులను 'సాక్షి' పలకరించగా వారి మనోభావాలను వెల్లడించారు.



అర్చరీలో శిక్షణ పొందుతున్న చిన్నారులు

అర్చరీలో ఇస్తున్న శిక్షణలు

అర్చరీ శిక్షణ శిబిరానికి హాజరవుతున్న క్రీడాకారులకు కోచ్ అత్యున్నత ప్రమాణాలతో శిక్షణనిస్తున్నారు. ఉదయం రన్నింగ్, ఎక్సర్‌సైజ్‌లు అనంతరం స్కిల్స్‌లో ప్రాక్టీస్ ఇస్తున్నారు. షూటింగ్, మైండ్ ట్రైనింగ్, ఫిట్‌నెస్, రీకర్వ్, హ్యాండ్‌పవర్, బౌ ఎలా పట్టుకోవాలి, హ్యాండ్ షేప్ ఎలా ఉండాలి, బాణాలను ఎలా రిలీజ్ చేయాలి, స్కోరింగ్ ఎలా ఉంటుంది, టార్గెట్ బాక్స్ తదితర వాటిలో శిక్షణనిస్తున్నారు.

ప్రతిరోజూ వస్తున్న..



ప్రతిరోజూ స్టేడియంకు వచ్చి సమ్మర్ క్యాంప్‌లో పాల్గొంటున్న. అర్చరీ గేమ్‌లో ట్రైనింగ్ తీసుకుంటున్న. స్టేట్ లెవల్ మీట్స్‌లో చాంపియన్‌గా నిలవాలని ఉంది. హార్డ్ ప్రాక్టీస్ చేస్తున్న.
- ఎస్.శ్రావిక్

అర్చరీ క్రీడకు ఆదరణ పెరిగింది



అర్చరీ క్రీడకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదరణ పెరిగింది. సమ్మర్ క్యాంప్‌లలో భాగంగా ఏటా పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరవుతున్నారు. మొన్న జరిగిన సీఎం కప్‌లో కూడా జిల్లాకు అర్చరీ గేమ్‌లో రజత పతకం వచ్చింది. సమ్మర్ క్యాంప్‌లో చిన్నారులు హార్డ్ ప్రాక్టీస్ చేస్తున్నారు.
- ఉదయ్, పోలీస్ క్రీడాకారుడు, కోచ్

పతకం సాధించడమే టార్గెట్



అర్చరీలో శిక్షణ చాలా బాగుంది. కోచింగ్ కూడా శిక్షణ ఇస్తున్నారు. గత రెండేళ్లుగా కోచింగ్‌కు వస్తున్న. ఇదివరకు రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొన్న. కానీ పతకం సాధించలేక పోయా. ఈ యేడాది పతకం సాధించడమే టార్గెట్ పెట్టుకున్న.
- బి.శ్రీహంసిని

ఇదే ఫస్ట్ టైం..



సమ్మర్‌క్యాంప్‌లో అర్చరీ గేమ్ ప్రాక్టీస్‌కు ఫస్ట్ టైమ్ వచ్చా. నాకు స్పోర్ట్స్ అంటే ఇష్టం. పెద్ద స్పోర్ట్స్ మెన్ అవుతా. గేమ్ చాలా బాగుంది. బౌ పట్టుకునేందుకు ట్రై చేస్తున్న. వచ్చే సమ్మర్‌క్యాంప్ నాటికి బాగా ఆడుతా.
- అశ్విత్ రెడి

చాంపియన్ కావాలని..



మేమిద్దరం కజిన్ సిస్టర్స్. గతేడాది కూడా శిక్షణ తీసుకున్న. మేమిద్దరం రాష్ట్రస్థాయి అర్చరీ పోటీల్లో పాల్గొన్నాం. సబ్ జూనియర్ విభాగంలో కంపౌండ్ ఈవెంట్‌లో పాల్గొన్నాం. కానీ మా టార్గెట్ నేషనల్ చాంపియన్ కావాలని. దాని కోసం హార్డ్ ప్రాక్టీస్ చేస్తున్నాం. ఈయేడాది తప్పకుండా అడుతామని నమ్మకం ఉంది.
- ఎస్.అమృత ప్రియ, ఎస్.ప్రణవి

ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తున్నారు



ఏటా జరిగే వేసవి శిక్షణ శిబిరాలతో పోలిస్తే ఈయేడు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొంటూ ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తున్నారు. ఈ సంవత్సరం వచ్చిన చిన్నారులకు లర్నింగ్ బేసిక్ స్కిల్స్, గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న చిన్నారులకు అడ్వాన్స్‌డ్ స్కిల్స్‌తో ప్రాక్టీస్ ఇస్తున్నా. వీటితో పాటు కాంపిటీషన్ లో ఎలా పాల్గొనాలి తదితర వాటిపై కూడా శిక్షణనిస్తున్న. ముఖ్యంగా అర్చరీ బౌ, ఆరోస్, హ్యాండ్, టార్గెట్ బాక్స్ మీదనే డిపెండ్ అయి ఉంటుంది.
- అభిషేక్, కోచ్

'ఆక్రమణకు గురవుతున్న ఎర్రకుంటను కాపాడండి'

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం తాహెర్ కొండాపూర్‌లో ఆక్రమణకు గురవుతున్న ఎర్రకుంట చెరువును కాపాడాలని స్థానిక రైతు ఆకుల నవీన్‌తోపాటు పలువురు ఇరిగేషన్ ఎస్‌ఈకి అందజేసిన వినతిపత్రంలో కోరారు. 2015 సంవత్సరంలో ఐతరాజ్‌పల్లెకు చెందిన ఓ రైతు ఎర్రకుంట పరిధిలోని ఏక్‌సాల్ పట్టా ఎకరం 37గుంటలను కొనుగోలు చేసి మట్టి నింపగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు విచారణ చేసి కొంతమేరకు మట్టిని తొలగించినప్పటికీ పూర్తిస్థాయిలో తొలగించలేదని వివరించారు. ఏక్‌సాల్ పట్టాను మార్పిడి చేసి సదరు రైతు తన భార్య పేరిట 2022లో రిజిస్ట్రేషన్ చేయించాడని, వారం రోజుల నుంచి ట్రాక్టర్‌తో భూమిని చదును చేస్తున్నాడని తెలిపారు. మట్టి నింపడంతో మిగితా రైతుల పొలాలకు నీళ్లందక పంటలు ఎండిపోయే ప్రమాదముందని, మట్టిని తొలగించేందుకు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



నగరంలోని కమాన్ నుంచి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే రహదారిలో..



కేడీసీసీ బ్యాంకు



నగరపాలక సంస్థ కార్యాలయం

దశాబ్ది ఉత్సవాలకు ముస్తాబు

రాష్ట్రప్రభుత్వం శుక్రవారం నుంచి నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలకు నగరం ముస్తాబైంది. నగర ప్రధాన రహదారుల వెంట, ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.
- సాక్షి ఫొటోగ్రాఫర్, కరీంనగర్

పల్లెకు పదివేల మొక్కలు

- 17 నర్సరీల్లో పెంపకం
- 1.57లక్షల మొక్కలు నాటడం లక్ష్యం
- తొమ్మిదో విడత హరితహారంకు సన్నద్ధం
- 19న మాస్‌ప్లాంటేషన్‌కు ఏర్పాట్లు

కరీంనగర్‌రూరల్: తొమ్మిదో విడత హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 19న అన్ని గ్రామాల్లో మాస్ ప్లాంటేషన్ పేరిట పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుక ప్రణాళికను సిద్ధం చేశారు. మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలను ఉపాధిహామీ కూలీలతో యుద్ధప్రాతిపదికన తవ్విస్తున్నారు.

ఊరికి పదివేల మొక్కల పెంపకం

కరీంనగర్ మండలంలోని 17గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో నర్సరీలు నిర్వహిస్తున్నారు. తొమ్మిదో విడత హరితహారంలో మొత్తం 1.57లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈమేరకు ఒక్కో నర్సరీలో పదివేల మొక్కల చొప్పున మొత్తం 1.70లక్షల మొక్కలు పెంచుతున్నారు. వీటితోపాటు గతంలో పెంచుతున్న 66వేలు మొక్కలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. నాటిన అనంతరం కొన్ని మొక్కలు ఎండిపోతే వాటి స్థానంలో కొత్తవి నాటేందుకు అందుబాటులో ఉంటాయని అధికారులు అదనంగా మొక్కలు పెంచుతున్నారు. గతనెలలో కురిసిన అకాల వర్షాలకు సుమారు 50వేల మొక్కలకు పైగా ధ్వంసమయ్యాయి. వాటిస్థానంలో మళ్లీ కొత్త మొక్కల పెంపకం చేపట్టారు.



జూబ్లీనగర్ నర్సరీలో పెంచుతున్న మొక్కలు

దశాబ్ది ఉత్సవాల్లో మొక్కలు నాటే కార్యక్రమం

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 19 అన్ని గ్రామాల్లో మాస్ ప్లాంటేషన్ పేరిట పెద్ద ఎత్తున మొక్కలు నాటి తొమ్మిదో విడత హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. మాస్‌ప్లాంటేషన్‌కు అవసరమైన ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు అవసరమైన స్థలాలను గుర్తించి ఉపాధికూలీలతో గుంతలు తవ్విస్తున్నారు. ఇప్పటివరకు 6వేల గుంతలను తవ్వారు.

వేసవిలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు

వేసవికాలంలో నర్సరీల్లోని మొక్కలు ఎండిపోకుండా కూలీలతో ప్రతిరోజూ నీళ్లు పట్టించాం. ఎండల నుంచి సంరక్షణకు నర్సరీలపై గ్రీన్‌షేడ్‌నెట్లను ఏర్పాటు చేశాం. వడగళ్లకు దెబ్బతిన్న 50వేల మొక్కలస్థానంలో కొత్తవి పెంచుతున్నాం.
– సీహెచ్.జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో, కరీంనగర్ మండలం

రోడ్డు పక్కనే చెత్తా చెదారం

- తొలగించిన కార్పొరేటర్ నర్మద నర్సన్న



గౌతమినగర్‌లో తొలగిస్తున్న చెత్త

కరీంనగర్‌కార్పొరేషన్: పారిశుధ్య నిర్వహణ లోపంతో నగర ప్రజానీకం ఇక్కట్లు తీవ్రమవుతున్నాయి. శివారు ప్రాంతాల్లో రోడ్ల పక్కనే చెత్తాచెదారం డంప్ చేస్తుండడంతో అక్కడ మినీ డంపింగ్‌యార్డ్‌లు దర్శనమిస్తున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో చెత్త కనిపించకుండా చేస్తున్నామని అధికారులు గొప్పలకు పోతున్నా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితికి భిన్నంగా ఉంది. తమ డివిజన్ ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో అక్కడక్కడా కార్పొరేటర్లే ముందుకు వచ్చి చెత్తను తొలగించిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. గురువారం నగరంలోని 11వ డివిజన్ గౌతమినగర్‌లో అలాంటి మినీ డంపింగ్‌యార్డ్‌ను కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న చొరవ తీసుకొని తొలగించారు. గౌతమినగర్‌లో రోడ్డుపక్కనే చెత్తాచెదారం గుట్టలుగా పేరుకుపోవడంతో ఆ ప్రాంతం అంతా దుర్గంధం వ్యాపించింది. పాదాచారులు, వాహనదారులు ఆవైపు వెళ్లడానికి కూడా ఇబ్బంది ఎదుర్కొన్నారు. దుర్గంధం తట్టుకోలేని స్థానికులు ఈ సమాచారాన్ని కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్నకు చేరవేశారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు దృష్టికి తీసుకెళ్లి జేసీబీ సహాయంతో చెత్తను తొలగించారు.

పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం

జమ్మికుంట: పట్టణాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామ ని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు అ న్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వాకింగ్‌ట్రాక్ మరమతులు, 23వ వార్డులో డ్రెయినేజీ నిర్మాణం పనులకు భూ మి పూజచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి నిరంతరంగా కొనసాగుతోందని, మున్సిపల్ మంత్రి కేటీఆర్ సహకారంతో ఎంతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మ న్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు పొనగంటి మల్ల య్య, పాతకాల రమేశ్, దయ్యాల శ్రీనివాస్, గాజుల భాస్కర్, పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్‌కు మార్, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, నాయకులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా :
9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : ముండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : ప్రశాంత్ - 7331119941
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▽	194	62,429
నిఫ్టీ ▽	47	18,488

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 ముగింపు)			
నాస్‌డాక్	13,094	▲	159
డోజోన్స్	33,123	▲	215
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,490	▲	44
డాక్స్	15,854	▲	190
షాంఘై	3,205	▲	1
నికాయ్	31,148	▲	260

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో – ముంబై		
బంగారం (99.9 స్వచ్ఛత)	60,157 ▽	233
బంగారం (99.5 స్వచ్ఛత)	59,916 ▽	232
వెండి (కిలో)	71,372 ▲	384

భారతి సిమెంట్
అత్యుత్తమ నాణ్యతకు హామీ.
అల్ట్రాఫాస్ట్
ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్

కోల్ ఇండియా ఆఫర్‌కు డిమాండ్

- ఓఎఫ్‌ఎస్ తొలి రోజు భారీ బిడ్స్
- నేడు రిటైల్ ఇన్వెస్టర్లకు సేల్ షురూ
- 3 శాతం ప్రభుత్వ వాటా విక్రయం



న్యూఢిల్లీ: పీఎస్‌యూ దిగ్గజం కోల్ ఇండియా ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్‌ఎస్)కు తొలి రోజు భారీ డిమాండ్ నెలకొంది. సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి గురువారం ఏకంగా రూ. 6,500 కోట్ల విలువైన బిడ్స్ దాఖలయ్యాయి. కంపెనీలో 3 శాతం వాటా విక్రయించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓఎఫ్‌ఎస్ చేపట్టింది. ఇందుకు రూ. 225 ఫ్లోర్ ధరను నిర్ణయించింది. గురువారం(1)న సంస్థాగత ఇన్వెస్టర్లకు ప్రారంభమైంది, నేడు(శుక్రవారం) రిటైలర్లకు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్‌ఎస్) విండో ఓపెన్ కానుంది. తొలి రోజు ప్రభుత్వం 8.31 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచగా.. 28.76 కోట్ల షేర్ల కోసం బిడ్స్ దాఖలయ్యాయి. అంటే 3.46 రెట్లు అధిక సబ్‌స్క్రిప్షన్ లభించింది. ఓఎఫ్‌ఎస్‌లో భాగంగా కంపెనీ ఈక్విటీలో 3 శాతం వాటాకు సమానమైన మొత్తం 18.48 కోట్లకుపైగా షేర్లను విక్రయించనుంది. ఆఫర్ ధర ప్రకారం ప్రభుత్వానికి రూ. 4,158 కోట్లు అందనున్నాయి. తద్వారా ఈ ఆర్థిక సంవత్సరం (2023-24)లో తొలి పీఎస్‌యూలో డిజిన్వెస్ట్‌మెంట్‌కు తెరలేచింది. ప్రస్తుతం కంపెనీలో ప్రభుత్వానికి 66.13% వాటా ఉంది. ఈ ఏడాది డిజిన్వెస్ట్‌మెంట్ ద్వారా ప్రభుత్వం రూ. 51,000 కోట్ల సమీకరణను లక్ష్యంగా పెట్టుకున్న విషయం విదితమే.

ఓఎఫ్‌ఎస్ నేపథ్యంలో గురువారం కోల్ ఇండియా షేరు బీఎస్‌ఈలో 4.4 శాతం పతనమై రూ. 231 వద్ద ముగిసింది. బుధవారం ధరతో పోలిస్తే 6.7 శాతం డిస్కౌంట్‌లో ప్రభుత్వం ఓఎఫ్‌ఎస్‌ను ప్రకటించింది.

మేలో 'తయారీ' పటిష్టం

పీఎంఐ సూచీ 58.7కు అప్

న్యూఢిల్లీ: తయారీ రంగం మేలో మంచి పురోగతిని కనబరిచినట్లు ఎస్అండ్‌పీ గ్లోబల్ ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) స్పష్టం చేసింది. సూచీ 31 నెలల గరిష్ఠ స్థాయిలో 58.7కు చేరినట్లు ఎస్అండ్‌పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్‌లో ఎకనామిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పోలియానా డీ లిమా పేర్కొన్నారు. ఏప్రిల్‌లో సూచీ 57.2 వద్ద ఉంది. నిజానికి సూచీ 50పైన వుంటే వృద్ధి ధోరణిగా, ఆ లోపునకు పడిపోతే క్షీణతగా పరిగణించడం జరుగుతుంది. ఈ ప్రాతిపదికన సూచీ 50 పైన కొనసాగడం వరుసగా 23వ నెల కావడం గమనార్హం.



ఎస్‌యూవీలకే డిమాండ్

న్యూఢిల్లీ: ఎస్‌యూవీలకు బలమైన డిమాండ్‌తో దేశీయ ప్యాసింజర్ వెహికిల్స్ రంగంలో మే నెలలో విక్రయాల జోరు సాగింది. మారుతీ సుజుకీ ఇండియా, హ్యుందాయ్ మోటార్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, టయోటా కిర్లోస్కర్ మోటార్ బలమైన హోల్‌సేల్ అమ్మకాలను నమోదు చేశాయి. టాటా మోటార్స్, కియా, ఎంజీ మోటార్ ఇండియా వంటి ఇతర తయారీ సంస్థలు సైతం విక్రయాల్లో వృద్ధి సాధించాయి. అగ్రశ్రేణి సంస్థ మారుతీ సుజుకీ ఇండియా మొత్తం దేశీయ ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 15 శాతం పెరిగి 1,43,708 యూనిట్లుగా నమోదయ్యాయి. ఆల్టో, ఎస్-ప్రెస్సోతో కూడిన మినీ కార్ల అమ్మకాలు 30 శాతం తగ్గి 12,236 యూనిట్లకు పడిపోయాయి. స్విఫ్ట్, సెలెరియో, ఇగ్నిస్, బాలెనో, డిజైర్ వంటి మోడళ్ల విక్రయాలు 5 శాతం పెరిగి 71,419 యూనిట్లకు చేరాయి. బ్రెజ్జా, గ్రాండ్ విటారా, ఎర్టిగాతో సహా యుటిలిటీ వాహనాల సేల్స్ 65 శాతం అధికమై 46,243 యూనిట్లకు చేరాయి. గత నెలలో కంపెనీ రెండంకెల అమ్మకాల వృద్ధికి ఎస్‌యూవీలు క్రెటా, వెన్యూ ఆజ్యం పోశాయని హ్యుందాయ్ ఇండియా సీవోవో తరుణ్ గర్గ్ తెలిపారు. టాటా మోటార్స్ అంతర్జాతీయ వ్యాపారంతో సహా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు 66% వృద్ధితో 5,805 యూనిట్లుగా ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంలో 3,505 యూనిట్లు విక్రయించామని కంపెనీ తెలిపింది.



మే నెలలో అమ్మకాలు ఇలా...

కంపెనీ	2022	2023
మారుతీ సుజుకీ	1,24,474	1,43,708
హ్యుందాయ్	42,293	48,601
టాటా మోటార్స్	43,341	45,878
మహీంద్రా	26,904	32,883
కియా	24,079	24,770
టయోటా	10,216	19,379
ఎంజీ మోటార్	4,008	5,006

జీఎస్‌టీ వసూళ్లు @ రూ.1.57 లక్షల కోట్లు

మే గణాంకాల విడుదల • 12% వృద్ధి

న్యూఢిల్లీ: వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) వసూళ్లు వరుసగా మూడో నెల మేలో కూడా రూ. 1.50 లక్షల కోట్లు దాటాయి. సమీక్షా నెల్లో (2022 మే నెలతో పోల్చి) 12 శాతం వృద్ధితో రూ. 1.57 లక్షల కోట్లకు పైగా వసూళ్లు నమోదయినట్లు గురువారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. ఆర్థిక వ్యవస్థ పనితీరు బాగున్నట్లు ఈ ఫలితాలు పేర్కొంటున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మార్చిలో వసూళ్లు రూ.1.60 లక్షల కోట్లుకాగా, ఏప్రిల్‌లో రికార్డు స్థాయిలో (2017 జూలైలో ప్రారంభమైన తర్వాత ఎన్నడూ లేనంతగా) రూ.1.87 లక్షల కోట్ల వసూళ్లు జరిగాయి. ఇక రూ.1.4 లక్షలకోట్ల పైన వసూళ్లు వరుసగా 14వ నెల. తాజా గణాంకాల్లో ముఖ్యాంశాలు చూస్తే...



- మొత్తం వసూళ్లు రూ.1,57,090 కోట్లు.
- సెంట్రల్ జీఎస్‌టీ రూ.28,411 కోట్లు.
- స్టేట్ జీఎస్‌టీ రూ.35,828 కోట్లు.
- ఇంటిగ్రేటెడ్ జీఎస్‌టీ రూ.81,363 కోట్లు.
- సెస్ రూ.11,489 కోట్లు.

ఈ-టూ వీలర్లు ప్రియం

- ధర పెంచిన టీవీఎస్, ఏథర్, ఓలా
- సవరించడం లేదన్న హీరో ఎలక్ట్రిక్

న్యూఢిల్లీ: ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ధరలకు రెక్కలొచ్చాయి. టీవీఎస్ మోటార్ కంపెనీ, ఏథర్ ఎనర్జీ, ఓలా ఎలక్ట్రిక్ తమ ఉత్పత్తుల ధరలను పెంచాయి. సవరించిన ఫేమ్-2 సబ్సిడీ జూన్ 1 నుండి అమలులోకి రావడమే ఇందుకు కారణం. వేరియంట్‌ను బట్టి ఐక్యూబ్ ధరను రూ.17-22 వేల మధ్య పెంచినట్టు టీవీఎస్ మోటార్ కంపెనీ పేర్కొంది. ఢిల్లీ ఎక్స్‌షోరూంలో గతంలో ఐక్యూబ్ బేస్ రూ.1,06,384, ఎస్ ట్రిమ్ ధర రూ.1,16,886 ఉంది. ఏథర్ 450ఎక్స్ ప్రో ధర సుమారు రూ.8,000 అధికం అయింది. దీంతో ఈ మోడల్ ప్రారంభ ధర బెంగళూరు ఎక్స్‌షోరూంలో రూ.1,65,435లకు చేరింది. 'ఫేమ్-2 సవరణ ఫలితంగా సుమారు రూ.32,000 సబ్సిడీ తగ్గింది. అయినప్పటికీ దేశంలో ఈవీ స్వీకరణను వేగవంతం చేయాలనే ఉద్దేశంతో ఈ ధరల ప్రభావంలో భారీ భాగాన్ని కంపెనీ గ్రహిస్తోంది' అని ఏథర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవ్‌నీత్ ఎస్ ఫోకెలా తెలిపారు. ఓలా ఎలక్ట్రిక్ టూ-వీలర్లు రూ.15,000 వరకు ప్రియం అయ్యాయి. దీంతో ఎస్1-ప్రో రూ.1,39,999, ఎస్1 రూ.1,29,999, ఎస్1 ఎయిర్ ధర రూ.1,09,999 పలుకుతోంది. ప్రభుత్వ సబ్సిడీలలో గణనీయ తగ్గింపు ఉన్నప్పటికీ జూన్ నుండి ఉత్పత్తుల ధరలను స్వల్పంగా పెంచామని ఓలా ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు, సీఈవో భవీశ్ అగర్వాల్ చెప్పారు.



ధర పెంచడం లేదు..

ఈ-స్కూటర్ మోడల్స్ ధరలను పెంచబోమని హీరో ఎలక్ట్రిక్ ఒక ప్రకటనలో తెలిపింది. ఎలక్ట్రిక్ టూ-వీలర్ల స్వీకరణను ప్రోత్సహించడానికి, వాటి యాజమాన్య ఖర్చుపై ఉన్న అపోహలను తొలగించడానికి అంకితభావంతో ఉన్నట్లు కంపెనీ తెలిపింది. 'ఎలక్ట్రిక్ వాహన కంపెనీలకు రావాల్సిన సబ్సిడీలు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ వద్ద 15 నెలలకు పైగా నిలిచిపోయాయి. మాపై తీవ్ర ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పటికీ మేము చేయగలిగినంత వరకు మా ప్రస్తుత ధరలను కొనసాగుతాయి. తద్వారా వినియోగదారులకు సరసమైన మొబిలిటీ పరిష్కారాలను అందించడంలో మా వంతు కృషిని కొనసాగిస్తాము' అని హీరో ఎలక్ట్రిక్ సీఈవో సోహిందర్ గిల్ వివరించారు.

లాయల్టీ బెనిఫిట్ ప్రోగ్రామ్..

'రాబోయే కొన్ని త్రైమాసికాలలో ఫేమ్-2 సబ్సిడీ క్రమంగా తగ్గుతుంది. దేశంలోని ద్విచక్ర వాహనాల్లో కాలుష్య రహిత టూ-వీలర్ల వ్యాప్తిని ప్రోత్సహించడానికి కంపెనీ మెరుగైన ఉత్పత్తులు, గొప్ప విలువను అందించడం కొనసాగిస్తుంది' అని టీవీఎస్ మోటార్ కంపెనీ డైరెక్టర్, సీఈవో కేఎస్ రాధాకృష్ణన్ అన్నారు. ఫేమ్-2 సబ్సిడీలో కోత తర్వాత ఖర్చు భారాన్ని తగ్గించడానికి పరిమిత కాలానికి 2023 మే 20 వరకు బుకింగ్స్ చేసిన ఐక్యూబ్ కస్టమర్ల కోసం కంపెనీ లాయల్టీ బెనిఫిట్ ప్రోగ్రామ్‌ను అందిస్తుందని వివరించారు.

ఎక్స్-ఫ్యాక్టరీ ధరలో..

ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు డిమాండ్ ప్రోత్సాహకం కిలోవాట్‌కు రూ.10,000 ఉంటుందని భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. ఈ ప్రోత్సాహకాలపై పరిమితిని ఎక్స్-ఫ్యాక్టరీ ధరలో ప్రస్తుతం ఉన్న 40 శాతం నుండి 15 శాతానికి చేర్చారు. దేశంలో ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాల వినియోగం పెంచేందుకు మూడేళ్ల కాల పరిమితితో ఫేమ్ పథకాన్ని 2019 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి తెచ్చారు. ఆ తర్వాత ఈ పథకాన్ని 2024 మార్చి 31 వరకు పొడిగించారు.

ఆటుపోట్ల మధ్య మళ్లీ నష్టాలు

- సెన్సెక్స్ 194 పాయింట్లు డౌన్
- 62,429 వద్ద ముగింపు
- నిఫ్టీ 47 పాయింట్ల క్షీణత

ముంబై: ప్రపంచ మార్కెట్ల బలహీనతల నేపథ్యంలో వరుసగా రెండో రోజు దేశీ స్టాక్ మార్కెట్లు డీలా పడ్డాయి. సెన్సెక్స్ 194 పాయింట్లు క్షీణించి 62,429 వద్ద ముగిసింది. నిఫ్టీ 47 పాయింట్లు తక్కువగా 18,488 వద్ద స్థిరపడింది. గతేడాదికి అంచనాలను మించి జీడీపీ వృద్ధి నమోదుకావడంతో తొలుత మార్కెట్లు హుషారుగా కదిలాయి. అయితే మిడ్‌సెషన్ నుంచీ అమ్మకాలు అధికంకావడంతో చివరికి నష్టాలతో ముగిశాయి. వెరసి ఇంట్రాడేలో సెన్సెక్స్ 62,762 వద్ద గరిష్టాన్ని, 62,359 వద్ద కనిష్టాన్నీ తాకింది. ఇక నిఫ్టీ 18,580-18,465 పాయింట్ల మధ్య ఆటుపోట్లను చవిచూసింది. మార్కెట్లు వరుసగా 4 రోజుల్లో 1,200 పాయింట్లు పుంజుకోవడంతో బుధవారం ట్రేడర్లు లాభాల స్వీకరణ చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో సెన్సెక్స్ 347 పాయింట్లు నీరసించింది.



బ్యాంకింగ్ వీక్

ఎన్ఎస్ఈలో ప్రధానంగా ప్రయివేట్ బ్యాంక్స్ 0.7 శాతం నీరసించగా.. రియల్టీ, ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్స్, ఐటీ, ఆటో 1-0.4 శాతం మధ్య బలపడ్డాయి. నిఫ్టీ దిగ్గజాలలో కోల్ ఇండియా, కొటక్ బ్యాంక్ 4.5 శాతం చొప్పున పతనంకాగా.. అపోలో హాస్పిటల్స్ 4.4 శాతం జంప్‌చేసింది. ఇతర బ్లూచిప్స్‌లో ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఐసీఐసీఐ, ఐటీసీ, యూపీఎల్, గ్రాసిమ్, టాటా కన్స్యూమర్, బ్రిటానియా, అదానీ పోర్ట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2.7-0.6 శాతం మధ్య క్షీణించగా.. టీవీఎస్, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, హీరో మోటో, ఏషియన్ పెయింట్స్, సిప్లా, సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, టీసీఎస్, విప్రో, హెచ్‌యూఎల్ 2.6-1 శాతం మధ్య ఎగశాయి.

రూపాయి ఖుషీ...

డాలరుతో మారకంలో దేశీ కరెన్సీకి హుషారొచ్చింది. ఇంటర్‌బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్లో రూపాయి 35 పైసలు పుంజుకుంది. 82.40 వద్ద నిలిచింది. జీడీపీ పురోగమనం, స్టాక్స్‌లో విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు వంటి అంశాలు రూపాయికి ప్రోత్సాహాన్నిచ్చినట్లు ఆర్థికవేత్తలు పేర్కొన్నారు.



సాక్షి స్పోర్ట్స్



సెమీఫైనల్లో రష్మిక జోడీ


అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల టోర్నీలో హైదరాబాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక డబుల్స్ విభాగంలో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. థాయ్‌లాండ్‌లో గురువారం జరిగిన డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో రష్మిక-వైదేహి (భారత్) ద్వయం 6-3, 6-2తో చిసా హొసోనుమా (జపాన్)-మాన్ యింగ్ మాగీ (హాంకాంగ్) జోడీపై గెలిచింది. సింగిల్స్ విభాగంలో హైదరాబాద్‌కే చెందిన బవిశెట్టి సౌజన్య పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో సౌజన్య 0-6, 4-6తో భారత్‌కే చెందిన వైదేహి చేతిలో ఓడిపోయింది.

క్వార్టర్ ఫైనల్లో సహజ

ట్యునీషియాలో జరుగుతున్న ఐటీఎఫ్ టోర్నీలో హైదరాబాద్ అమ్మాయి సహజ యామలపల్లి క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. గురువారం జరిగిన సింగిల్స్ రెండో రౌండ్‌లో సహజ 6-1, 6-2తో అంజా వెల్డ్‌గుబెర్ (జర్మనీ)పై విజయం సాధించింది.

క్వార్టర్ ఫైనల్లో కిరణ్, లక్ష్య సేన్

- సైనా నెహ్వాల్‌కు నిరాశ
- సాత్విక్ జోడీ నిష్క్రమణ



బ్యాంకాక్: మరోసారి అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత యువ షట్లర్ కిరణ్ జార్జి తన కెరీర్‌లో తొలిసారి వరల్డ్ టూర్ సూపర్-500 టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. థాయ్‌లాండ్ ఓపెన్ టోర్నీలో భాగంగా గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 59వ ర్యాంకర్ కిరణ్ 21-11, 21-19తో ప్రపంచ 26వ ర్యాంకర్ వెంగ్ హాంగ్ యాంగ్ (చైనా)పై గెలుపొందాడు. క్వాలిఫయింగ్ ద్వారా మెయిన్ 'డ్రా'కు అర్హత పొందిన కిరణ్ నేడు జరిగే క్వార్టర్ ఫైనల్లో తోమా జూనియర్ పొపోవ్ (ఫ్రాన్స్)తో తలపడతాడు. భారత్‌కే చెందిన మరో స్టార్ ప్లేయర్ లక్ష్య సేన్ కూడా క్వార్టర్ ఫైనల్ చేరాడు. ప్రిక్వార్టర్ ఫైనల్లో లక్ష్య సేన్ 21-17, 21-15తో నాలుగో సీడ్ లీ షి ఫెంగ్ (చైనా)పై నెగ్గాడు. నేడు జరిగే క్వార్టర్ ఫైనల్లో క్వాలిఫయర్ లియోంగ్ జున్ హావో (మలేసియా)తో ఆడతాడు.

మహిళల సింగిల్స్‌లో భారత పోరాటం ముగిసింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో సైనా నెహ్వాల్, అష్మిత చాలిహా ఓడిపోయారు. సైనా 11-21, 14-21తో మూడో సీడ్, ప్రపంచ ఐదో ర్యాంకర్ హి బింగ్ జావో (చైనా) చేతిలో... అష్మిత 18-21, 13-21తో మూడుసార్లు ప్రపంచ చాంపియన్ కరోలినా మారిన్ (స్పెయిన్) చేతిలో పరాజయం చవిచూశారు. పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి (భారత్) ద్వయం నిష్క్రమించింది. మొహమ్మద్ షోహిబుల్ ఫిక్రి-మౌలానా బగాస్ (ఇండోనేసియా) జోడీతో 62 నిమిషాలపాటు జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జంట 26-24, 11-21, 17-21తో ఓడిపోయింది. గతంలో ఫిక్రి-మౌలానాతో ఆడిన మూడుసార్లూ నెగ్గిన సాత్విక్-చిరాగ్ నాలుగో ప్రయత్నంలో మాత్రం తొలిసారి ఓటమి పాలయ్యారు.

భారత్‌దే ఆసియా కప్

ఫైనల్లో పాకిస్తాన్‌పై 2-1తో విజయం • ప్రపంచకప్ టోర్నీకి అర్హత



సలాలా (ఒమన్): ఆద్యంతం తమ ఆధిపత్యాన్ని చాటుకున్న భారత హాకీ జట్టు ఆసియా కప్ జూనియర్ టోర్నమెంట్‌లో టైటిల్‌ను నిలబెట్టుకుంది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగిన టీమిండియా గురువారం జరిగిన ఫైనల్లో 2-1 గోల్స్ తేడాతో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ జట్టును ఓడించింది. భారత్ తరఫున అంగద్‌బీర్ సింగ్ (13వ ని.లో), అరైజీత్ సింగ్ హుండల్ (20వ ని.లో) ఒక్కో గోల్ చేయగా... పాకిస్తాన్ జట్టుకు అలీ బషారత్ (38వ ని.లో) ఏకైక గోల్ అందించాడు. ఓవరాల్‌గా ఆసియా కప్ టైటిల్ నెగ్గడం భారత్‌కిది నాలుగోసారి. గతంలో భారత్ 2004, 2008, 2015లలో విజేతగా నిలిచింది. తాజా టైటిల్‌తో ఆసియా కప్‌ను అత్యధికంగా నాలుగుసార్లు నెగ్గిన జట్టుగా భారత్ గుర్తింపు పొందింది. పాకిస్తాన్ మూడుసార్లు చాంపియన్‌గా నిలిచింది. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో దక్షిణ కొరియా 2-1తో మలేసియాపై గెలిచింది. ఆసియా కప్ టోర్నీలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన భారత్, పాకిస్తాన్, కొరియా జట్లు ఈ ఏడాది డిసెంబర్‌లో కౌలాలంపూర్‌లో జరిగే జూనియర్ ప్రపంచకప్ టోర్నమెంట్‌కు అర్హత సాధించాయి. తాజా టోర్నీలో భారత్ సంపూర్ణ ఆధిపత్యాన్ని కనబరిచింది. టోర్నీ మొత్తంలో భారత్ 50 గోల్స్ సాధించి... కేవలం నాలుగు గోల్స్ సమర్పించుకుంది. ఈ టోర్నీలో అజేయంగా నిలిచిన భారత హాకీ జట్టుకు హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ అభినందించారు. జట్టులోని ప్రతి సభ్యుడికి రూ. 2 లక్షలు నగదు పురస్కారం ప్రకటించారు.

5 గంటల 26 నిమిషాలు...



- సుదీర్ఘ పోరులో ఎనిమిదో సీడ్ సినర్ పరాజయం
- రెండు మ్యాచ్ పాయింట్లు కాపాడుకొని నెగ్గిన ఆల్ట్‌మైర్
- మూడో రౌండ్‌లోకి జొకోవిచ్

మ్యాచ్ సాగిందిలా...

ఆల్ట్‌మైర్		సినర్
10	ఏస్‌లు	11
6	డబుల్ ఫాల్ట్‌లు	3
5/9	బ్రేక్ పాయింట్లు	6/21
38/49	నెట్ పాయింట్లు	42/61
70	అనవసర తప్పిదాలు	75
60	విన్నర్లు	62

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ విభాగంలో గురువారం సంచలన ఫలితం నమోదైంది. ప్రపంచ తొమ్మిదో ర్యాంకర్, ఎనిమిదో సీడ్ యానిక్ సినర్ (ఇటలీ) రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. 5 గంటల 26 నిమిషాలపాటు పోరాడిన ప్రపంచ 79వ ర్యాంకర్ డానియల్ ఆల్ట్‌మైర్ (జర్మనీ) రెండు మ్యాచ్ పాయింట్లను కూడా కాపాడుకొని సినర్‌ను బోల్తా కొట్టించి మూడో రౌండ్‌లోకి ప్రవేశించాడు. గురువారం జరిగిన ఈ మారథాన్ సమరంలో ఆల్ట్‌మైర్ 6-7 (0/7), 7-6 (9/7), 1-6, 7-6 (7/4), 7-5తో సినర్‌ను ఓడించాడు. ఈ గెలుపుతో గత ఏడాది యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ తొలి రౌండ్‌లో సినర్ చేతిలో ఎదురైన ఓటమికి ఆల్ట్‌మైర్ బదులు తీర్చుకున్నాడు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో నాలుగో సెట్‌లోనే సినర్ విజయం అంచుల్లో నిలిచాడు. నాలుగో సెట్‌లో 5-4తో ఆధిక్యంలో నిలిచి తన సర్వీస్‌లో రెండుసార్లు మ్యాచ్ పాయింట్లు కూడా సంపాదించాడు. అయితే ఆల్ట్‌మైర్ పట్టుదలతో పోరాడి రెండుసార్లూ మ్యాచ్ పాయింట్లను కాపాడుకున్నాడు. అదే జోరులో సినర్ సర్వీస్‌ను కూడా బ్రేక్ చేసి స్కోరును 5-5తో సమం చేశాడు. ఆ తర్వాత ఇద్దరూ తమ సర్వీస్‌లను కాపాడుకోవడంతో టైబ్రేక్ అనివార్యమైంది. టైబ్రేక్‌లో ఆల్ట్‌మైర్ పైచేయి సాధించి సెట్‌ను దక్కించుకున్నాడు. నాలుగో సెట్ ఏకంగా 93 నిమిషాలు జరగడం విశేషం. నిర్ణాయక ఐదో సెట్‌లోని 11వ గేమ్‌లో సినర్ సర్వీస్‌ను బ్రేక్ చేసిన ఆల్ట్‌మైర్ 12వ గేమ్‌లో తన సర్వీస్‌ను నిలబెట్టుకొని విజయం ఖరారు చేసుకున్నాడు. ఈ గేమ్‌లో సినర్‌కు నాలుగుసార్లు ఆల్ట్‌మైర్ సర్వీస్‌ను బ్రేక్ చేసే అవకాశం వచ్చినా వృథా చేసుకున్నాడు.

రూడ్ ముందంజ

పురుషుల సింగిల్స్ ఇతర రెండో రౌండ్ మ్యాచ్‌ల్లో మూడో సీడ్ జొకోవిచ్ (సెర్బియా), నాలుగో సీడ్ కాస్పర్ రూడ్ (నార్వే) మూడో రౌండ్‌లోకి ప్రవేశించారు. జొకోవిచ్ 7-6 (7/2), 6-0, 6-3తో ఫక్సోవిచ్ (హంగేరి)పై, రూడ్ 6-3, 6-2, 4-6, 7-5తో జెపెరి (ఇటలీ)పై నెగ్గారు. మహిళల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఇగా స్వియాటెక్ (పోలాండ్) 6-4, 6-0తో క్లెయిరి లియు (అమెరికా)ను ఓడించి మూడో రౌండ్‌కు చేరింది. నాలుగో సీడ్ రిబాకినా (కజకిస్తాన్), ఏడో సీడ్ ఆన్స్ జబర్ (ట్యునీషియా) కూడా మూడో రౌండ్‌కు చేరారు.

మంజీత్‌కు కాంస్యం

బిష్‌కెక్ (కిర్గిస్తాన్): యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యూడబ్ల్యూడబ్ల్యూ) ర్యాంకింగ్ సిరీస్ టోర్నమెంట్‌లో భారత్ పతకాల బోణీ చేసింది. గురువారం మొదలైన ఈ టోర్నీలో తొలి రోజు జరిగిన పురుషుల గ్రీకో రోమన్ విభాగంలో భారత్‌కు ఒక కాంస్య పతకం లభించింది. 55 కేజీల విభాగంలో భారత రెజ్లర్ మంజీత్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. కాంస్య పతక బౌట్‌లో మంజీత్ 14-9 పాయింట్ల తేడాతో యెర్సిన్ అబీర్ (కజకిస్తాన్)పై విజయం సాధించాడు. అయితే భారత్‌కే చెందిన సుమిత్ (60 కేజీలు), నీరజ్ (67 కేజీలు), సునీల్ కుమార్ (87 కేజీలు), నరేందర్ చీమా (97 కేజీలు), సాహిల్ (130 కేజీలు) విఫలమయ్యారు.



ధోని మోకాలికి శస్త్ర చికిత్స విజయవంతం



ముంబై: భారత మాజీ కెప్టెన్ ధోని ఎడమ మోకాలికి శస్త్ర చికిత్స జరిగింది. ముంబైలోని ప్రముఖ కోకిలాబెన్ హాస్పిటల్‌లో స్పోర్ట్స్ ఆర్థోపెడిక్ స్పెషలిస్టు డాక్టర్ దిన్షా పార్డీవాలా గురువారం ధోని మోకాలికి సర్జరీ చేశారు. ఐపీఎల్ ఫైనల్లో ధోని నేతృత్వంలోని చెన్నై సూపర్‌కింగ్స్ ఐదోసారి విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. అహ్మదాబాద్ నుంచి నేరుగా ముంబై చేరుకున్న ధోని హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. 'సర్జరీ తర్వాత ధోని కోలుకుంటున్నాడు. ఒకట్రెండు రోజులు వైద్యబృందం పర్యవేక్షణలో ఆసుపత్రిలోనే ఉంటాడు. ఆ తర్వాతే డిశ్చార్జిపై నిర్ణయం తీసుకుంటారు. ధోని కొన్నాళ్లు పూర్తిగా విశ్రాంతి తీసుకున్నాకే... పునరావాస శిబిరంలో పాల్గొంటాడు. వచ్చే సీజన్ కల్లా కోలుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది' అని చెన్నై ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.

ఐర్లాండ్ 172 ఆలౌట్

- స్టువర్ట్ బ్రాడ్‌కు 5 వికెట్లు
- ఇంగ్లండ్ 152/1

లండన్: ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌కు ముందు సన్నాహంగా ఐర్లాండ్‌తో ఆడుతున్న ఏకైక టెస్టులో ఇంగ్లండ్ తొలిరోజే అన్ని విభాగాల్లో శాసించింది. టాస్ నెగ్గిన ఇంగ్లండ్ ఫీల్డింగ్ ఎంచుకుంది. ముందుగా తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఐర్లాండ్ 56.2 ఓవర్లలో 172 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ సీమర్ స్టువర్ట్ బ్రాడ్ (5/51) నిప్పులు చెరిగాడు. దీంతో టాపార్డర్‌లో జేమ్స్ (36; 5 ఫోర్లు), పీటర్ మూర్ (10; 2 ఫోర్లు), కెప్టెన్ బాల్బిర్నీ (0) సహా... టెక్టర్ (0), లోయర్ ఆర్డర్‌లో అడెర్ (14; 2 ఫోర్లు)లు బ్రాడ్ పేస్ పదునుకు తలవంచారు. 98 పరుగులకు 5 వికెట్లు కోల్పోగా... ఇందులో 4 వికెట్లు బ్రాడ్‌వే! ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో క్యాంఫర్ (33; 6 ఫోర్లు), పాల్ స్టిర్లింగ్ (30; 5 ఫోర్లు) కాసేపు ఇంగ్లండ్ బౌలింగ్‌కు ఎదురొడ్డి నిలిచారు. స్పిన్నర్ జాక్ లీచ్ 2, మాథ్యూ పాట్స్ 2 వికెట్లు తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఆట నిలిచే సమయానికి 25 ఓవర్లలో వికెట్ నష్టానికి 152 పరుగులు చేసింది. ఓపెనర్లు క్రాలీ (56; 11 ఫోర్లు), డకెట్ (60 బ్యాటింగ్; 8 ఫోర్లు) 16.3 ఓవర్లలోనే వేగంగా 109 పరుగులు జోడించారు. క్రాలీని హ్యాండ్ అవుట్ చేయగా, డకెట్‌తో ఒలీ పోప్ (29 బ్యాటింగ్; 5 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. ఇంగ్లండ్ ఇంకా 20 పరుగుల దూరంలోనే ఉంది. చేతిలో 9 వికెట్లున్నాయి.



Published and Printed by V. Murali, on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527, T.G., and Printed at Jagati Publications Limited Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527 T.G.,
Editor: V. Murali(Responsible for selection of News under the PRB Act), Phone No. 0878 - 2223017, Fax No. 0878 – 2223019. RNI Regn No. TELTEL/2008/23800.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.